ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
30-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 270, పేజీలు : 10+6 వెల : 6.50

**కేరళలో పేలుళ్లు.. ఒకరి మృతి, హై అలర్ట్** 5లో

**31న 'మేరా యువభారత్': మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ**



ఆదివారం రాత్రి విజయనగరం జిల్లా కంటకాపల్లి సమీపంలో జరిగిన రైలు ప్రమాదం దృశ్యం

# రైలును ఢీకొన్న రైలు

## ప్రమాదంలో 8 మంది మృతి!

### విజయనగరం జిల్లా కంటకాపల్లి వద్ద దుర్ఘటన

### 40 మందికిపైగా తీవ్ర గాయాలు

### మృతుల సంఖ్య పెరిగే అవకాశం

### విద్యుత్ వైర్లు తెగిపోవడంతో అంధకారం

### సహాయక చర్యలు చేపట్టిన అధికారులు

**విశాఖసిటీ, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కోరమండల్ రైలు ఘటన మరవకముందే మళ్లీ విజయనగరం జిల్లాలో మరో రైలు ప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి అలమండకు కంటికాపల్లి మధ్యలో రెండు రైళ్లు ఢీ కొన్నాయి. (08504) విశాఖపట్నం- రాయగడ ప్యాసింజర్ సిగ్నల్ కోసం ఆగింది. అదే ట్రాక్‌లో వెనుక నుండి మారో పాసింజర్ రైలు (08532) పలాస నుండి విశాఖపట్నం వస్తూ రాయగడ పాసింజర్‌కు ఢీకొట్టింది. దీంతో చివరి మూడు రైలు బోగీలు పట్టాలు తప్పాయి. ప్రయాణికులు భయాందోళనకు గురైయ్యారు ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందగా 40 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇంకా ఎంతమందికి గాయాలు అయ్యాయి, ఎంత మంది మృతి చెందారో అనేది తెలియాల్సి ఉంది. చీకటి కారణంగా సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో ఆప్రాంతమంతా చీకటి అలుముకుంది. ప్రమాదంపై వివరాలు సేకరిస్తున్నామని వాల్తేరు డీఆర్‌ఎం తెలిపారు. ఘటనా స్థలానికి రైల్వే సిబ్బంది, పోలీసులు చేరుకుని సహాయక ≫2



## చంద్రబాబు హయాం నిర్మాణాల్లో

# భారీగా అవినీతి

### చేసిన నేరాలకే జైలుపాలయ్యారు..

### వ్యవస్థలో పారదర్శకత తెచ్చేలా వైఎస్సార్సీ 53 నెలల పాలన: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ఒక నిర్దిష్టమైన విధానంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అమరావతిలో చంద్రబాబు హయంలో జరిగిన, నిర్మాణాల్లో భారీ అవినీతి జరిగిందన్నారు. సిఎం జగన్ తరచు కార్యకర్తలను కార్యోన్ముఖులుగా చేసేదిశలో క్షేత్రస్థాయి నుంచి వారితో మార్గదర్శనం చేస్తున్నారు. వారికి పార్టీ స్టాండ్ ప్రజా సంక్షేమమేననే విషయాన్ని వివరిస్తున్నారు,వ్యవస్థలపై తమకు అత్యంత గౌరవం ఉందన్నారు. అటువంటి లక్షణం చంద్రబాబుకు ఉందనే విమర్శలున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబు అక్రమాలకు పాల్పడినందునే జైలు పాలయ్యారన్నారు. ఆయనను ఓ గొప్ప నిజాయితీ పరుడని చిత్రీకరించేందుకు టిడిపి,జనసేన వారి అనుకూల పక్షాలు చేస్తున్న ప్రయత్నాలు ఆశ్చర్యం కలిగిస్తున్నట్లు సిఎం జగన్ వ్యాఖ్యానించారు. వ్యవస్థలను మేనేజ్‌చేస్తున్నారంటూ వ్యాఖ్యానించడం చిత్రంగా ఉందనానరు. ప్రజల సంక్షేమం తమ ప్రభుత్వం ఉందన్నారు. రాజకీయమే కీలకమని తమ ప్రభుత్వం భావించలేదన్నారు. రాజకీయాల కతీతంగా అందరికి సంక్షేమంఅందాలని ప్రభుత్వం ఆశించిందన్నారు. సుమారు 32లక్షలమందికి ఉచితంగా నివేశన స్థలాలు,వారికి రెండు దశలో ఇళ్ల నిర్మాణం చేసామన్నారు.ఈ సంవత్సరాంతానికి సుమారు ఆరు లక్షల మందికి ఇళ్ల నిర్మించి ఇస్తున్నామన్నారు ఇతర ఇళ్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయన్నారు.
ఏ నెల్లో ఏ సంక్షేమ కార్యక్రమం నిర్వహిస్తామో అవి ముందుగానే వెల్ఫేర్ క్యాలెండరు ద్వారా వెల్లడిస్తామన్నారు, రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో ఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు. విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హాస్టల్,మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు. ఈ పథకంకింద 18.77లక్షలమంది విద్యార్ధులకు రూ.3,366 కోట్లు పంపిణీ చేసామన్నారు.
కడపలో డాక్టర్ వైఎస్సాఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్శిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు లక్ష్యంలో భాగంగా అయిదు కళాశాలలు ≫2

# ఓటర్ల ముసాయిదా జాబితాపై దృష్టి

## ఎన్నికల పూర్వరంగ కసరత్తులో వైఎస్సార్సీ

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల పూర్వరంగ కసరత్తులో అధికార కాంగ్రెస్ వేగంగా అడుగులు ముందుకు వేస్తోంది.పొంతలేని ఫిర్యాదులతో,సాంకేతిక పొరపాట్లుకు బాధ్యులను చేస్తూ ముసాయిదా జాబితాలో ఓట్లు తొలిగించాలన్న విపక్షాలకు దీటుగా వైఎస్సార్సీ ప్రతిఘటన ఇవ్వనున్నది. ఆ దిశలో వైకాంగ్రెస్ పార్టీ అదికార పార్టీ కార్యకర్తల, నాయకుల చర్యలకు ప్రతిస్పందించి, ఓట్లు తొలిగింపును అడ్డుకునేందుకు సాంకేతికపరమై ఆధారాలతో చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం 4కోట్ల 2 లక్షల 21 వేల 450 మంది ఓటర్లు ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాను ఆయన విడుదల చేశారు. ఇందుకు స్పందించి ముసాయిదా ఓటర్ల జాబితా అంశాలను ప్రస్తావించారు. అభ్యంతరాలు, మార్పులు,చేర్పుల కోసంఓటర్ల జాబితాపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తుందని,ఓటర్ల జాబితా అంశాలపై ప్రత్యేకంగా నియోజక వర్గానికి ఒక ఇంఛార్జిని నియామకం చేసేందుకు యోచిస్తోందని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలిపారు. అయితే ఈ నెల 31న వైఎస్సార్సీ ప్రత్యేకంగా వర్క్‌షాపును నిర్వహిస్తోంది. 175 నియోజక వర్గాల నుండి పార్టీ ఇన్‌ఛార్జిలు హాజరుకానున్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వంలో వర్క్‌షాపుజరుగనుంది. ≫2

## చంద్రబాబు బయటకు రాగానే

# వైఎస్సార్సీకి సమాధి కడతాం

### 50 రోజులు దాటినా, 50 పైసల అవినీతినైనా నిరూపించలేక పోయారు

### 'నిజం గెలవాలి- కళ్లు తెరిపిద్దాం'లో అచ్చెన్నాయుడు



ఆదివారం రాత్రి టిడిపి జాతీయ కార్యాలయంలో కళ్లకు గంతలు కట్టుకుని కళ్లుతెరిపిద్దాం-నిజం గెలవాలి' అంటూ నినాదాలుచేస్తున్న అచ్చెన్నాయుడు, పార్టీ శ్రేణులు

**అమరావతి, అక్టోబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** నిజం గెలవాలి- కళ్లు తెరిపిద్దాం అంటూ టిడిపి నాయకులు ఆదివారం రాత్రి టిడిపి జాతీయ కార్యాలయంలో నినాదాలు చేశారు.. టిడిపి పిలుపు మేరకు జగనాసురుడి కళ్లు తెరిపిద్దాం- నిజం గెలవాలి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పార్టీశ్రేణులు ప్రదర్శన చేసి నినాదాలుచేశారు. టిడిపి కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అచ్చెనాయుడు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థపై టిడిపికి నమ్మకం ఉందని, కడిగిన ముత్యంలా చంద్రబాబుకు న్యాయం జరిగి త్వరలోనే జైలు నుంచి బయటకు వస్తారని అన్నారు. ఏరోజున అయితే చంద్రబాబు బయటకు వస్తారో ఆరోజే వైఎస్సార్సీకి, ఈ ప్రభుత్వానికి సమాధి కట్టటం ఖాయమని అన్నారు.
తమ నాయకుడు చంద్రబాబు నాయుడుపై ప్రభుత్వం అక్రమంగా తప్పుడు కేసు పెట్టి రాజమండ్రి జైలులో పెట్టిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. దేశ చరిత్రను ఒకసారి గమనిస్తే, రాజకీయాల్లో ఎంతోమంది నాయకులు అవినీతి కేసుల్లో అరెస్టయ్యారని, ఏ నాయకుడు అయినా సరే అవినీతి కేసులో అరెస్టయితే ఆయన చేసిన అవినీతి అంతా బయపటడుతుందన్నారు. కానీ తొలిసారిగా చంద్రబాబుపై అక్రమంగా కేసుపెట్టి అరెస్టు చేస్తే, ఈ 51 రోజుల నుంచి ఆయన చేసినటువంటి అభివృద్ధి బయటపడిందన్నారు. ఆయన చేసిన సంక్షేమం బయటపడిందన్నారు. చంద్రబాబుపై ఉన్నటువంటిప్రేమ తెలుగు ≫2

## బిసి సంక్షేమానికి

# సర్కార్ చర్యలు

### సమగ్ర వివరాలను వెల్లడించిన సమాచార శాఖ

**విజయవాడ,అక్టోబరు29,ప్రభావార్తప్రతినిధి:** బిసి సంక్షేమానికి సిఎం జగన్ విప ్లవాత్మక చర్యలు తీసుకున్నారు.పరిపాలనల సామాజిక సమతుల్యత కీలకంగా సిఎం బీసీలు.ఆ వృత్తి నిపుణుల సంక్షేమం చర్యలు తీసుకుంటూ.వారి కనీస ఆదాయ పరిమితి పెంచారు.వృత్తి నిపుణతలున్నా బిసి వర్గాలు అయిదేళ్ల లక్ష్యంగా వార్షిక ఆదాయాన్ని అందిస్తున్నారు. మార్పు కన్పిస్తే అది మన జగనన్న ప్రభుత్వం అనే స్థిరాభిప్రాయం కల్పిస్తున్నారు."అన్న ఉండగా "మన సంక్షేమానికి డోకా లేదనే నమ్మకం కలిగించారు. ఎపి సమాచార, పౌరసంబంధాల శాఖ విడుదల చేసిన వివరాలను అనుసరించి 53 నెలల సిఎం జగన్ పాలనలో బిసి సంక్షేమానికి 1,62,357.86కోట్లు ఖర్చు చేసారు. సిఎం జగన్ ఆయా సందర్భాల్లో మన స్వేచ్ఛను, రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు.. దేవాలయాల బోర్డుల్లో, నామినేటెడ్ పోస్టుల్లో,నామినేటెడ్ కాంట్రా క్టుల్లో అని కులాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, పేదల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతారుకాబట్టి వారికి ఇంగ్లీషు మీడియం చదువులు అందకుండా, ప్రభుత్వోద్యోగాలు తగ్గి జౌట్ సోర్సింగ్ మీద ఆధారపడిన కాలంలో ఉద్యోగాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు రిజర్వేషన్ వర్తింప చేయకుండా, అందులోను ఈ ఉద్యోగాలు పదవులన్నింటిలోను మహిళలకు పగం వాటా ఇవ్వకుండా, అభివృద్ధి ఫలాలను అందరికి అభివృద్ధి ఫలాలను అందరికి పంచే విధంగా అధికార వికేంద్రీకరణ చేయకుండా,సామ్యవాదం ఏలా సాధ్యమని ముఖ్యమంత్రి జగన్ ప్రశ్నించారు. సామ్యవాదం, సమానత్వం, సమన్యాయం వంటివి కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేసి, రాజ్యాంగంలోని మొదటి పేజికే అర్థం లేకుండా,మనం ఏ సమాజాన్ని నిర్మిస్తున్నట్లు అంటూ ముఖ్యమంత్రి ఉద్వేగంతో మాట్లాడారు. అందుకే మనం అభివృద్ధిని కార్యచరణలోకి తీసుకుని వస్తున్నామన్నారు. రాజ్యాంగంలోని మొదటి పేజీలో రాసిన జస్టిస్, లిబర్టీ, ఈక్వాలిటి,ఫ్రెటర్నిటీ అనే పదాలకు నిర్వచనంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు.62శాతం ఉన్న రైతాంగానికి,50శాతం ఉన్న అక్కచెల్లెమ్మలకు అండగా నిలిస్తే వారి జీవితాల్లో ఆర్థిక విప్లవాలు రాకపోయినా మంచిమార్పులు ≫2

## చంద్రబాబు విడుదలకోసం

# హైదరాబాద్‌లో మహాప్రదర్శన

### నినాదాలతో మార్మోగిన గచ్చిబౌలి స్టేడియం



ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్న ఐటి ఉద్యోగులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 29 ప్రభాతవార్త:** జై సిబిఎన్ అంటూ ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియం మారుమ్రోగింది. చంద్రబాబునాయుడుకు మద్దతుగా, హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ సిబిఎన్ గ్రాటిట్యూడ్ పేరిట గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు నాయుడు అభిమానులు, ఐటి ఉద్యోగులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఐ యామ్ విత్ సిబిఎన్ అంటూ నినదించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాక్‌బ్యాండ్ మ్యూజిక్ సంగీత విభావరి ఆలరించింది. అంతకు ముందు ఐయామ్ విత్ సిబిఎన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తు గచ్చిబౌలి అథ్లెటిక్ స్టేడియం ట్రాక్ మీద మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. హైటెక్‌సిటీ సైబర్ టవర్స్ నిర్మాణంచేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఐటిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు.
కార్యక్రమానికి పార్లమెంటు సభ్యుడు రఘురామ కృష్ణంరాజు, మాజీ ఎంపి, నటుడు మురళీ మోహన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్, మాజీ ఇంటలిజెన్స్ ఐజీ వెంకటేశ్వర రావు, సినీ నిర్మాత బండ్ల గణేష్, టిడిపి నాయకులు మహాసేన రాజేష్, నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర, కుమార్తె తేజస్విని, బాలకృష్ణ కుటుంబ సభ్యులు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటి ఉద్యోగులు విజన్ 2020తో హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టినందుకు కృతజ్ఞత తెలు ≫2



## 900 మట్టికలశాలతో

# ఢిల్లీకి ప్రత్యేక రైలు

### 'అమృతవనం'కోసం ప్రతి ఇంటినుంచి మట్టి సేకరణ

### జెండాఊపి రైలును ప్రారంభించిన పురందేశ్వరి

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో అగ్రదేశాల సరసన భారత్‌ను ఉంచిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకి దక్కుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి వ్యాఖ్యానించారు.భారతీయ జనతపార్టీ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నిర్మాణాత్మక పోరాటాన్ని కొనసాగిస్తోందన్నారు.ఢిల్లీలో నిర్మాణం చేపట్టబోయే అమృతవనంలో భాగస్వామ్యం అయ్యేలా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి మట్టిని సేకరించారు.ఇందుకు సంబంధించిన 900 మట్టి కలశాలను ఇవాళ ప్రత్యేక రైలులో విజయవాడ నుంచి ఢిల్లీకి పంపారు.విజయవాడ రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక రైలును పురందేశ్వరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగ అమృతవనంలో ప్రజలు భాగస్వామ్యం అవుతుండటం సంతోషంగా ఉందన్నారు. బడుగు,బలహీన వర్గాల సంక్షేమంతో పాటు విద్యా, ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో నరేంద్ర మోడీ కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి బలీయంగానే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో పొత్తుల విషయంలో తమ జాతీయ నాయకత్వం నిర్ణయాన్ని అనుసరిస్తోందన్నారు.
చంద్రబాబునే కాదు, ఏ నాయకుడినైనా ఆధారాలు, నోటీసులు లేకుండా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఇదే అంశాన్ని తాము చంద్రబాబు విషయంలో ప్రశ్నించామన్నారు.తమ పార్టీ విధానాలపై వైకాంగ్రెస్‌పార్టీ నేతల విమర్శలు వారి విజ్ఞతకు సంబంధించినవన్నారు,ఆ పార్టీ తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. అంతకు ముందు రైల్వే స్టేషన్ వరకు అమృతవనం మట్టి కలశాలను శోభాయాత్రగా తీసుకుని వచ్చారు.

# తిరుమల నడకమార్గంలో మళ్లీ చిరుత, ఎలుగుబంటి!



### నిరంతరాయంగా భద్రతా సిబ్బంది గస్తీ

**తిరుమల, అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండకు భక్తులు ఎంతో విశ్వాసంతో,భక్తితో ఏడుకొండలవాడా గోవిందా.. గోవింద అనే నామంతో కాలినడకన వస్తున్న వారికి ఇప్పుడు ఒకే ఒక చిరుతపులి, ఎలుగుబంటి సంచారంతో ఆందోళన మొదలైంది. గత నెలరోజులుగా వీటి అలజడి లేని శేషాచలం అటవీప్రాంతంలో కాలినడక మార్గంలో మళ్లీ మూడురోజుల క్రిందట చిరుతపులి,ఎలుగుబంటి సంచారంతో టిటిడి, అటవీశాఖ అధికారులు పూర్తిస్థాయి రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అలిపిరి కాలినడక మార్గంలో గాలిగోపురం వద్ద నుండి ≫2



ఆత్మీయ కలయికలో మాట్లాడుతున్న నేతలు

# టిడిపి-జనసేన ప్రభుత్వం ఖాయం

### రెండు పార్టీల 'ఆత్మీయ కలయిక'లో నేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అందించేందుకే టిడిపి జనసేన కలయిక జరిగిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కందుల దుర్గేష్‌లు అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టిడిపి జనసేన పార్టీల ఆత్మీయకలయిక కాకినాడలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ నుండి శివ శంకర్, ముత్తా శశిధర్, బత్తుల బలరామకృష్ణ, టిడిపినుండి యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర, నిమ్మకాయల చిన రాజప్ప, జ్యోతుల నెహ్రూ హాజరై మాట్లాడుతూ సంయమనం సమన్వయంతో కూడిన రెండు పార్టీలు జత కలిసి సైకో ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు భవిష్యత్‌ప్రణాళికపై దిశా ≫2

30-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:29 AM Page 1





ఆదివారం రాత్రి కంటకాపల్లి సమీపంలో జరిగిన రైలు ప్రమాద దృశ్యం

# రైలును ఢీకొన్న రైలు

≫ చర్యలు చేపట్టారు. అంబులెన్సులు ఏర్పాటు చేసి క్షతగాత్రులను విజయనగరం ఆసుపత్రికి తరలిస్తున్నారు. ప్రమాద స్థలంలో విద్యుత్ లేకపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది. భారీగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ టీం, బలగాలు అక్కడకు బయలు దేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనాస్థలానికి విజయనగరంజిల్లా ఎస్పీ, వాల్తేరు డిఆర్ఎం, రైల్వే అధికార యంత్రాంగం చేరుకొని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికుల సమాచారం కోసం 83003,83004,83005, 0891-2746330, 2744619 ఏర్పాటు చేశారు.

**రైలుప్రమాదంపై లోకేష్ దిగ్భ్రాంతి**

విజయనగరం జిల్లా కొత్తవలస మండలం కంటకాపల్లి వద్ద జరిగిన విశాఖ-రాయగడ ప్యాసింజర్ రైలు ప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. ఈ ప్రమాదంలో క్షతగాత్రులైన వారికి ప్రభుత్వం తక్షణమే మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు.. సమీపంలో తెలుగుదేశం పార్టీ కేడర్ తక్షణమే ప్రమాద స్థలానికి వెళ్లి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.. రాయగడ ప్యాసింజర్ రైలు ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని, గాయపడిన, మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం పెద్దమనసుతో ఆదుకోవాల్సిందిగా కోరుతున్నానని లోకేష్ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మహాప్రదర్శన

≫ పుతూ ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని, వెంటనే చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సైబరాబాద్ నిర్మాణంలో చంద్రబాబు నాయుడు పాత్రను వివరిస్తూ రాక్ బ్యాండ్లు ప్రదర్శించిన సంగీత విభావరి సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న నటుడు, మాజీ ఎంపీ మురళీ మోహన్ మాట్లాడుతూ హైటెక్ సిటీ నిర్మాణంతో ఎంతోమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడిదని అన్నారు. సైబర్ టవర్స్ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు కృతజ్ఞత తెలపాల్సింది పోయి, ఆయనను ఎటువంటి ఆధారాలు లేకుండా జైలులో పెట్టడం హేయమన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడిని ఎటువంటి వసతులు లేకుండా జైలులో పెట్టడం ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తెలియజేస్తుందన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు ఎటువంటి మచ్చ లేకుండా బయటకు వస్తారని, చంద్రబాబు నాయుడు సమక్షంలో ఐటి ఉద్యోగులు మరోసారి ఇటువంటి కార్యక్రమం నిర్వహించుకోవాలని అభిలాషించారు. ఐటి ఉద్యోగులు మాట్లాడుతూ నేడు తాము చేస్తున్న ఐటి ఉద్యోగాలు చంద్రబాబు నాయుడు కారణంగానే వచ్చాయని, హైదరాబాద్‌ను ఐటి నగరంగా తీర్చిదిద్దిన ఘనత చం ద్రబాబుదని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఫార్మా రంగం అభివ ృద్ధికి ఎంతో కృషి చేశారని, సిబిఎన్ కృషికారణంగానే హైదరాబాద్ కోవిడ్‌వ్యాక్సి న్‌ను తయారు చేసే విధంగా అభివృద్ధి చెందిందన్నారు.

# భారీగా అవినీతి

≫ అందుబాటులోకి తెచ్చామన్నారు. వచ్చే ఏడాది మరో మూడు వైద్యకళాశాలలు అందుబాటు లోకి వస్తాయన్నారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేసామన్నారు. విజయనగరంలో జెఎన్టీయూ-గురజాడ. ఒంగోలులో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఏర్పాటు చేసామన్నారు. కర్నూలులో క్లస్టర్ యూనివర్సిటీ, ఉన్నత విద్య కోసం 14 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.వైద్యశాల ద్వారా 1.4కోట్ల హెల్త్‌కార్డులు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేసామన్నారు, వారం రెండు రోజులు వైద్యులు ఇంటికి సమీపంలోని విలేజ్ క్లినిక్‌కు వస్తారన్నారు. పీహెచ్‌సీల్లో కచ్చితంగా ఇద్దరు డాక్టర్లు ఉంటార న్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్ల ఇస్తున్నామన్నారు. మహిళల పేరిట 30.65లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. వైఎస్సార్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులు ఏడాదికి రూ.24వేలు,81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్లు పంపిణీ, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం అమలు,జగనన్న చేదోడు ద్వారా 3.36లక్షల మందికి రూ.927,49కోట్లు పంపిణీ చేసామన్నారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, నామినేషన్ పనుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, మహిళల భద్రత కోసం దిశ యాప్ ప్రారంభించా మన్నారు. ఆపదలో ఉన్న మహిళల వద్దకు నిమిషాల్లో పోలీసులు అక్కడికి వస్తారన్నారు. చంద్రబాబు హయాంలో అమరావతి నిర్మాణాల్లో భారీగా అవినీతి జరిగిందన్నారు.మొదటిసారిగా ఐటీ సోదాలు షాపూర్ జీ పల్లోంజీ ప్రతినిధి మనోజ్ అనే వ్యక్తి మీద జరిగాయి. నవంబరు 2019 జరిగాయి.అక్కడి నుంచి ఐటి శాఖకు సమాచారం దొరికిందన్నారు.ఆ తరువాత చంద్ర బాబు పీఏ శ్రీనివాస్‌పై ఐటీ దాడులు చేశారన్నారు.పీఏ శ్రీనివాస్,చంద్రబాబు మనోజ్‌వాసు దేవ్‌తో డీల్‌పై చర్చించారన్నారు.బోగస్ కంపెనీలతో బిల్లులు మళ్లించారన్నారు. ఎల్అండ్‌టీ నుంచి డబ్బులు ఇప్పించేందుకు మనోజ్ ప్రయత్నించారన్నారు. మనోజ్ దుబాయ్‌లో సిబిఐకు రూ.15.14కోట్లు చెల్లించినట్లు తెలుస్తుందన్నారు. ఒ పత్రికాధిపతి కొడుకు వియ్యంకుడు రఘు కూడ డీల్లో భాగస్వామి అని సిఎం జగన్ తెలిపారు. తప్పు చేసిన వారు ప్రజల దృష్టి నుంచి తప్పించు కోలేరన్నారు..దళిత క్రైస్తవులను ఎస్సీలు.బోయ/వాల్మీకి కులాలను ఎస్టీల గుర్తించే విషయంలో తీర్మానం చేసామన్నారు.దీనిపై నియమించిన కమీషన్ రాయలసీమ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు 98.5శాతం అమలు చేసామన్నారు. కులం, మతం, ప్రాంతం,పార్టీని చూడకుండా పథకాలు అమలు చేసామన్నారు. అందరికి మంచి చేసామన్నారు. విలువలు,విశ్వసనీయతే పునాదులుగా పనిచేస్తున్నామన్నారు. కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు,ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు.ఇప్పుడు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయ సహాయకులు అందు బాటులో ఉంటున్నారన్నారు.ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుండే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోనే 9 పంటలకు కనీస గిట్టుబాటు ధరలు ప్రకటించామన్నారు. ఏ పంటకైనా మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు.సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టర్లు అందుబాటులో ఉంటున్నాయన్నారు. ఎవ్వరైనా రైతు ఈ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.

# వైఎస్సార్సీకి సమాధి కడతాం

≫ రాష్ట్రాలే కాకుండా దేశం, ప్రపంచంలో ఉన్న టువంటి ప్రతిఒక్క తెలుగు పౌరుల ప్రేమ, అభిమా నాలు బయటపడ్డాయని అన్నారు. స్కిల్ కేసులో సంబంధంలేనటువంటి చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. 51రోజులలైనావైఎస్సార్సీ మంత్రులు బొత్స, పనికిమాలిన అమర్నాద్, పెది రెడ్డి కుక్కల కంటే దారుణంగా మాట్లాడుతున్నారని అన్నారు. చంద్రబాబు రూ370 కోట్లు అవినీతి చేశారు కాబట్టే జైలులో ఉన్నాయని అంటున్నారని అన్నారు. మీ ఎక్స్ చైర్మన్ అజయ్‌రెడ్డి ఈరాష్ట్రంలో స్కిల్ డెవలప్ కేంద్రాలున్నాయని స్వయానా ఆయన కూడ చెప్పారన్నారు. 370 కోట్ల అవినీతిచేశారని అంటున్నారు. 51 రోజులైనా యాభై పైసలైనా అవినీతి జరిగిందని ఎందుకు నిరూపించలేకపో యారని వారిని వైకాపా మంత్రులను ప్రశ్నిస్తున్నా నని అన్నారు. వ్యవస్థలను మ్యానేజ్ చేసి సంబం ధంలేని వ్యక్తిని జైలులో పెట్టాంచారని దుయ్య బట్టారు. దానికి అనేక ఉదాహరణలు ఈ రాష్ట్రంలో మన కళ్లముందు కన్పిస్తున్నాయన్నారు. లక్షకోట్ల అవినీతి చేసి 16మాసాలు జైలులో ఉండి, బెయిల్‌పై బయట ఉన్న సిఎం జగన్ అయిదేళ్లలో ఒక్కరోజు కూడ కోర్టు మెట్లు ఎక్కకుండా తప్పించు కుంటున్నారంటే ఇవాళ వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారో లేదో అని ప్రజలకు ఒకసారి గమనిం చాలని కోరుతున్నానని అన్నారు.



ఆదివారం చత్తీస్‌ఘడ్ ఎన్నికల ప్రచారంలో వరి కోస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# బిసి సంక్షేమానికి సర్కార్ చర్యలు

≫ వస్తాయని నమ్మా మన్నారు, ఆ దిశలోనే రైతు భరోసా,చేయూత,అమ్మఒడి,ఆసరా వంటి పథకాలు అమలు చేయాలని కంకణం కట్టుకుని కార్యచరణలో పెట్టామన్నారు.ఇంటింటి అవసరాలు, ఆనందాలు నిండాలనే దిశలో పాలన సాగిస్తున్నా మన్నారు.పేదల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించాలని సంక్షేమ పథకాలతో అడుగులు ముందుకు వేస్తున్న ప్రభుత్వం తమదన్నారు.ఆర్థిక ఇబ్బందులున్నా తట్టుకుంటూ సంక్షేమ విషయంలో ముందుకు సాగుతున్నామన్నారు,కేవలం 26నెలల పాలనలోనే వివిధ పథకాలద్వారా దాదాపు రూ.90 వేల కోట్లు ప్రజలకు నేరుగా అందించామని సీఎం జగన్ వివరించారు.చదువే నిజమైన ఆస్తి,సంపద అని నమ్మి విద్యా విధానంలో మార్పులు తీసుకుని వచ్చినట్లు తెలిపారు,ప్రతి పౌరుడు దేశభక్తి పెంచుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు. రాజ్యాంగం, చట్ట ప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.సామాజిక ఆర్థిక భరోసాను రాజ్యాంగం కల్పించింది.ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్న లక్ష్యంతో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.రైతు భరోసా, చేయూత,అమ్మఒడి, ఆసరా పథకాలు తీసుకొచ్చామన్నారు.పేదల సమ స్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగు లేస్తున్నామన్నారు.ఎస్సీ, ఎస్టీలు,మైనార్టీలు మరింతగా అభివృద్ధి చెందాలన్నారు. నామినేడ్ పదవులు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహిళలకు కేటాయించామన్నారు.సమానత్వం అనే పదాన్ని పుస్తకాలకే పరిమితం చేయకూడ దన్నారు,రైతు భరోసాద్వారా రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు.కులం,మతం,పార్టీలకు అతీ తంగా సంక్షేమ పథకాలు చేస్తున్నామన్నారు.వైద్య రంగంలోకి విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు, వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రూ.అయిదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు. నిత్యావసర వస్తువులు సెప్టెంబరు నుంచి పోర్టిఫైడ్ బియ్యం రాష్ట్రమంతటా డోర్‌డెలవరీ చేస్తామన్నారు.రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో రాజీపడం జరుగదన్నారు.ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి, పల్నాడు కరువు నివారణ పథకం, రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులు త్వరలో ప్రారంభిస్తామన్నారు.ఈ సంవత్సరం ఆరు ప్రాధాన ప్రాజెక్టులు వంశధార ఫేజ్-2, వంశధార, నాగావళి అనుసంధానం చేస్తామన్నారు.వెలుగొండ ఫేజ్-1, అవుకు టన్నెల్-2,సంగంబ్యారేజీ,నెల్లూరు బ్యారేజ్ లను త్వరలో పూర్తి చేస్తామన్నారు.పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని సిఎం వైఎస్ జగన్మో హనరెడ్డి అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం అమలు మంచిఫలితాలు ఇస్తోందన్నారు. అనుహ్యంగా గ్రామీణప్రాంత స్వరూపం మారుతుం దన్నారు.ప్రజల అవసరత లకు అనుగుణంగా అన్ని సేవలు,సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.రాష్ట్రంలో ప్రాంతాల వారిగా జరుగుతున్న సామాజిక .సాధికారత బస్సు యాత్రలకు మంచి స్పందప లభిస్తోందని తెలిపారు.

# ముసాయిదా జాబితాపై దృష్టి

≫ పార్టీ సెంట్రల్ ఆఫీసులో కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేయనున్నారు. నియోజక వర్గానికి ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించనున్నారు. ఇక, ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలపై ఫోకస్‌గా ఈ వ్యవస్థ పని చేయనుంది. డిసెంబర్ 9వ తేదీ వరకు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం కనిపిస్తుంది.ఇక ఏపీలో ప్రస్తుతం 4,02,21,450 మంది ఓటర్లు ఉన్నట్లు సిఇఒ ముఖేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాను ఆయన విడుదల చేశారు. దీని ప్రకారం పురుషులు 1,97,66,013 మంది ఉండగా మహిళలు 2,03,83,471 మంది ఉన్నారు. ఇక థర్డ్ జెండర్ 3,808 మంది ఓటర్లుగా నమోదు అయ్యిరు.

**వారం - వర్జ్యం**

తేది : 30-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
విదియ రా.10.23, భరణి ఉ.7.43,
వ.సా.4.21-5.34,
దు.మ.12.14-1.00, 2) మ.2.32-3.18
శుభసమయం ఉ.6.00-7.10, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

# టిడిపి-జనసేన ప్రభుత్వం ఖాయం

≫ నిర్దేశం కావాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా అధికార పార్టీ జనసేన టిడిపిలను విభజించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా వాటిని సంయమనంతో ఎదుర్కొవాలని సూచించారు. 2024లో అధికారమే లక్ష్యంగా గ్రామస్థాయి నుండి ప్రతీ ఒక్కరూ పనిచేయాలని ఇందుకు రెండు పార్టీలు కలిసి కమిటీలను ఏర్పాటు చేసుకోవాల న్నారు. అన్ని వర్గాలను అణిచివేస్తూ జగన్ సైకో పాలన సాగిస్తున్నారని టిడిపి యువనేత యువ గళం పాదయాత్రలో జన ప్రభంజనం సృష్టిస్తూ అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ ముందుకు వెళ్తుంటే మరోవైపు జనసేన పార్టీ అధినేత వారాహి యాత్రతో అధికార పార్టీని ఎండగడుతూ ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించు కుంటూ ప్రభంజనంతో అధికార పార్టీపై వ్యతిరేకత వస్తుంటే చేసేదిలేక వ్యవస్థలను మార్పు చేసి చంద్రబాబును నిర్బంధం చేసి జైలులో పెట్టారని జనసేన టిడిపిలు వైఎస్సార్ పార్టీకి శాశ్వత సమాధి కట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన తీర్మానాలు ప్రకారం జిల్లాలో మరో మూడు తీర్మానాలు టిడిపి జనసేన కలిసి క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలి, ఇసుక, మద్యం, దోపిడిలపై విస్తృత ప్రచారం చేయాలి, టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకుని వెళా ్లలి అనే తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి పార్టీల నియోజకవర్గ ఇంచార్జిలు, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# మళ్లీ చిరుత, ఎలుగుబంటి!

≫ ఏడవమైలు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లకు ఇరువైపులా భద్రత సిబ్బంది అనుక్షణం భద్రతలో లీనమై ఉన్నారు.అంతేగాక దాదాపు 260వరకు సిసి కెమెరాలతో నిరంతరాయంగా ట్రాఫ్ చేస్తూ గమనిస్తున్నారు. మూడునాలుగురోజులుగా ఒకే చిరుత,ఎలుగుబంటి నడకమార్గంలో సంచరిస్తుండటాన్ని సిసి కెమెరాల్లో రికార్డయ్యింది. గతంలో భక్తులపై దాడిచేసిన నడకమార్గంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సమీపంలోనే ఈ రెండు సంచరిస్తున్నట్లు గుర్తించారు. గతంలో కర్నూలుకు చెందిన చిన్నారి పై దాడిచేసి హతమార్చడం, కర్నూలుకు చెందిన మరో నాలుగేళ్ల కౌశిక్‌పై దాడిచేసి గాయపరిచింది. ఈ ఘటనలను గుర్తుచేసుకుని గత రెండునెలలుగా టిటిడి భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నడకమార్గాల్లో భక్తులకు రక్షణగా విధులు నిర్వహిస్తున్నారు. అంతేగాక భక్తులకు రక్షణగా చేతికర్రలు ఇస్తున్న సంగతి తెలిసిందే.ఈ కర్రలు రక్షణగా ఉంటాయని భావిస్తున్నారు. కాగా గత నెలన్నరరోజులుగా తిరుమల నడకమార్గాల్లో చిరుత పులులు, ఎలుగుబంట్లు సంచారం లేకపోవడం, శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగిన సమయంలో కనిపించకపోవడంతో అటు టిటిడి ఇటు భక్తులు కాస్త ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ కాలినడక మార్గంలో వేకువజామున, రాత్రి సమయాల్లో ఈ రెండు జంతువులు కదలికలున్నట్లు గుర్తించారు. తిరుమలకొండకు చేరుకునే నడకమా ర్గాలు శేషాచలం అటవీప్రాంతంలో కొండలకు ఆనుకుని వుండటంతో ఏనుగులు,చిరుత పులుల సంచారంతో భక్తులు హడలిపోతున్నారు. తరచూ భక్తులపై దాడిచేస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికే ఆరు చిరుతలను బంధించారు. వాటిలో రెండింటిని మళ్లీ అడవిలో వదలిపెట్టారు. ఇప్పుడు ఏకంగా మళ్లీ చిరుత సంచారం ఉండటంతో కాలి నడక మార్గంలో వీటి నుండి భక్తులను రక్షించడా నికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. తిరుపతినుంచి తిరుమలకు చేరుకునే అలిపిరి కాలినడక మార్గం సుమారు 8కిలోమీటర్లు ఉంది. ఈమార్గంలో గాలిగోపురంనుంచి లక్ష్మీనరసిం హస్వామి ఆలయం వరకు ఐదుకిలోమీటర్లు వరకు భక్తులకు కొంత క్లిష్టమైన ప్రాంతం.నడకమార్గాలకు సమీపంలో ఉన్న అడవిలో క్రూరమృగాల, వన్యప్రా ణులు సంచారాన్ని గుర్తించేందుకు 300 ట్రాఫ్ కెమెరాలు పనిచేస్తున్నాయి. అడవిలో అలజడి రేగినా, వన్యప్రాణులు సంచరించినా క్షణాల్లో గుర్తించి అక్కడ భద్రత సిబ్బందిని అప్రమత్తం చేస్తు న్నారు. ఇప్పటికీ గాలిగోపురంనుండి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వరకు భక్తులను వందమంది వరకు గుంపులుగా అనుమతిస్తుండటం, నడక మార్గంలో అటవీప్రాంతంవైపు ఫోకస్‌లైట్లు ఏర్పాటు చేసి వన్యప్రాణులు ఇటు రాకుండా చూడటం వంటి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ నడకమార్గంలో పుట్‌ఓవర్ బ్రిడ్జిలు, రక్షణకంచెలు నిర్మాణం శరణ్యమని చర్చ మొదలైంది.

**వార్తాఫలం**

**మేషం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. కాంట్రాక్టులు దక్కించుకొంటారు.

**వృషభం :** సోదరుల నుండి శుభఆహ్వానాలు అందుతాయి. వాహనయోగం. ఆహ్వానాలు.

**మిథునం :** ప్రయాణాలు రద్దు చేసుకొంటారు. శ్రమ ఫలిస్తుంది. స్థిరాస్తి కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. వాహన కొనుగోలు. వాహన యోగం.

**సింహం :** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. నూతన వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

**కన్య :** సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది.

**తుల :** వ్యాపారాలు అభివృద్ధి బాటలో సాగుతాయి. భూముల అమ్మకాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆదాయం మరింతగా పెరుగుతుంది.

**ధనుస్సు :** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వస్తు లాభం.

**మకరం :** వృత్తి ఉద్యోగాలలో పదోన్నతులు పెరుగుతాయి. ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.

**కుంభం :** నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వాటిని ఉపయోగించుకుంటారు.

**మీనం :** ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా పడతాయి. దైవదర్శం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:29/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 459786
2nd Prize Rs.7000/- 93145
3rd Prize Rs.3500/-
20080 23712 39175 42129 59209
67072 73396 79830 83954 92004
4th Prize Rs.200/-
0845 2877 3079 4487 5404 5566 7596
7802 7968 8281
5th Prize Rs.100/-
1303 1380 4477 4568 5696 5826 7757
8069 9361 9658
6th Prize Rs.50/-
0012 1350 2753 4275 5497 7138 8604
0027 1414 2765 4321 5560 7488 8968
0154 1415 2832 4333 5707 7608 9319
0220 1533 2933 4380 6001 7639 9377
0241 1624 2945 4449 6088 7707 9409
0244 1667 2972 4559 6237 7866 9444
0345 1694 3233 4596 6413 7897 9459
0409 1741 3275 4690 6424 8053 9603
0563 1799 3320 4704 6450 8081 9933
0737 1945 3547 4708 6556 8158 9967
0757 2299 3889 4815 6838 8235
0759 2413 4108 5056 6920 8350
0786 2483 4142 5082 6944 8504
0799 2544 4195 5209 7021 8554
1168 2714 4239 5215 7032 8591

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 937421
2nd Prize Rs.7000/- 58882
3rd Prize Rs.3500/-
04273 12084 14644 27665 33252
46705 79601 93369 95628 96420
4th Prize Rs.200/-
2473 3080 4097 4821 6224 7647 8428
8559 9220 9515
5th Prize Rs.100/-
0895 2261 2450 3282 3520 3524 4289
8216 8727 9217
6th Prize Rs.50/-
0009 1644 3823 5203 6704 7836 9492
0066 1649 3937 5317 6713 7913 9542
0137 1987 3971 5604 6846 8005 9764
0682 2040 3973 5701 6895 8199 9794
0707 2101 4031 5710 6939 8238 9817
0801 2521 4058 6003 7123 8448 9838
0834 2993 4073 6062 7377 8534 9890
0923 3126 4109 6083 7438 8651 9898
1067 3475 4165 6135 7464 8672 9936
1157 3481 4166 6243 7510 8822 9995
1235 3544 4592 6255 7514 8897
1297 3607 4960 6288 7577 8922
1352 3608 4963 6440 7744 9168
1448 3641 4974 6596 7758 9184
1546 3784 5183 6663 7827 9399

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:29/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 676590
2nd Prize Rs.7000/- 79415
3rd Prize Rs.3500/-
04718 12738 29097 32125 33515
44780 54352 58206 75220 76655
4th Prize Rs.200/-
0587 1568 1786 2458 2850 4436 5233
6597 9430 9495
5th Prize Rs.100/-
1098 1833 4242 6571 6761 7164 7476
7960 8024 9409
6th Prize Rs.50/-
0024 2024 2860 4309 6444 7729 9002
0048 2081 2911 4345 6475 7745 9194
0435 2144 2919 4382 6497 7770 9313
0625 2162 2969 4417 6570 7813 9339
0649 2217 3201 4516 6706 8089 9388
0668 2314 3211 4835 6816 8317 9449
0879 2343 3223 5061 6899 8353 9589
0959 2345 3453 5435 6975 8422 9803
1207 2479 3732 5647 6999 8513 9870
1244 2542 3776 5654 7093 8641 9872
1510 2620 3802 5923 7103 8773
1706 2732 3812 6215 7276 8811
1760 2801 3869 6239 7487 8820
1966 2826 4095 6398 7595 8898
1972 2857 4112 6426 7639 9000

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 863775
2nd Prize Rs.7000/- 25228
3rd Prize Rs.3500/-
00945 11907 13877 26199 54928
58482 58572 61954 88384 92082
4th Prize Rs.200/-
1247 1921 4139 4226 4507 5045 5135
5430 5593 7420
5th Prize Rs.100/-
0499 0685 1155 2062 2679 3804 4738
4993 5887 8082
6th Prize Rs.50/-
0024 1805 2981 4632 6027 7531 9155
0178 1908 3208 4666 6063 7548 9156
0234 1920 3304 4674 6341 7601 9214
0295 1962 3425 4783 6379 7688 9336
0316 2099 3541 5017 6411 7727 9386
0363 2108 3592 5126 6586 7729 9542
0534 2187 3904 5290 6753 7871 9728
0711 2227 3943 5418 6809 8295 9801
0737 2266 4154 5443 6859 8312 9879
0799 2412 4269 5446 6915 8413 9958
0856 2523 4397 5482 6982 8584
1052 2671 4413 5737 7029 8670
1329 2793 4444 5929 7150 8837
1371 2881 4454 5950 7319 9069
1401 2968 4506 6002 7409 9070

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:29/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 111921
2nd Prize Rs.7000/- 19943
3rd Prize Rs.3500/-
10165 17194 21753 24139 47854
51096 62630 65308 70980 83756
4th Prize Rs.200/-
1216 1294 1347 2503 2575 2952 5110
6165 6226 8347
5th Prize Rs.100/-
0301 0325 0400 1167 3922 5251 5784
6389 6714 8526
6th Prize Rs.50/-
0187 1593 2949 4693 5796 6908 8649
0230 1641 3071 4750 5841 6934 8778
0422 1731 3093 4852 5876 7035 8798
0483 1951 3187 4985 5953 7073 8883
0752 2001 3327 5003 5956 7101 9106
0814 2069 3466 5115 6101 7156 9137
0903 2107 3484 5161 6120 7318 9553
1061 2211 3508 5259 6200 7836 9610
1155 2286 3699 5269 6276 7995 9666
1157 2331 3707 5351 6420 8162 9801
1274 2351 3863 5387 6693 8214
1440 2567 3944 5467 6735 8500
1508 2700 4350 5641 6744 8515
1548 2852 4450 5716 6827 8594
1570 2931 4587 5782 6832 8635

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 351253
2nd Prize Rs.7000/- 33578
3rd Prize Rs.3500/-
00293 07916 15300 26681 26799
68046 69051 85865 90455 92924
4th Prize Rs.200/-
0441 0667 1433 1960 2096 2583 4046
4530 5497 8636
5th Prize Rs.100/-
0382 1697 2618 5037 5271 6174 6887
8203 9159 9842
6th Prize Rs.50/-
0017 1943 2878 4352 5521 6697 8455
0036 2037 2884 4411 5653 6733 8559
0229 2118 2888 4700 5694 6747 8596
0331 2182 2891 4748 5734 6832 8691
0333 2202 2957 4756 5882 7073 8918
0514 2282 3097 4873 5968 7099 9135
0798 2352 3302 4891 5983 7176 9352
1022 2425 3594 5028 6002 7274 9648
1042 2502 3675 5047 6052 7289 9756
1240 2511 3920 5060 6151 7369 9872
1369 2534 4047 5126 6173 7697
1445 2701 4170 5144 6277 8148
1556 2731 4188 5216 6512 8260
1600 2745 4251 5274 6555 8333
1662 2763 4257 5444 6660 8359

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:29/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 166854
2nd Prize Rs.7000/- 00881
3rd Prize Rs.3500/-
00039 08212 10994 12648 21615
23042 23735 26813 30997 63552
4th Prize Rs.200/-
1302 2140 2810 4790 6025 6590 6846
6954 7447 9668
5th Prize Rs.100/-
3708 4416 4945 5381 6777 6970 8740
9109 9409 9762
6th Prize Rs.50/-
0169 2048 3655 4961 6098 8021 9430
0477 2145 3674 4972 6216 8031 9491
0567 2280 3785 5105 6301 8381 9543
0911 2328 3847 5188 6791 8446 9565
0941 2388 4036 5362 6798 8747 9609
1068 2594 4049 5373 6841 8849 9621
1329 2734 4066 5498 7156 8939 9709
1401 2786 4228 5518 7211 9004 9778
1480 2981 4265 5755 7376 9061 9847
1507 3109 4295 5903 7629 9175 9913
1649 3202 4532 5907 7632 9186
1681 3231 4598 6019 7660 9210
1693 3470 4622 6023 7774 9222
1953 3541 4769 6024 7851 9319
2027 3555 4941 6027 7945 9407

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 173398
2nd Prize Rs.7000/- 42428
3rd Prize Rs.3500/-
01688 11293 29166 31764 31867
37638 55747 59153 75261 89245
4th Prize Rs.200/-
0184 0195 0835 2110 4999 5251 7072
9168 9367 9580
5th Prize Rs.100/-
0826 1239 1302 3260 3679 4855 5900
7195 7985 9725
6th Prize Rs.50/-
0191 2576 3495 5089 6249 7956 8985
0608 2712 3533 5138 6358 8033 9022
0870 2824 3981 5163 6441 8057 9085
0973 2832 4201 5176 6545 8181 9131
1096 2938 4279 5226 6564 8350 9149
1360 3008 4365 5441 6966 8379 9172
1403 3046 4381 5667 7231 8430 9296
1430 3061 4406 5736 7336 8443 9636
1789 3071 4422 5767 7603 8483 9712
1801 3097 4446 5824 7652 8564 9722
1846 3108 4515 5919 7739 8566
1884 3150 4559 6025 7751 8607
2197 3273 4734 6094 7819 8616
2337 3330 4810 6189 7822 8796
2439 3369 4879 6235 7850 8936

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:29/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 154800
2nd Prize Rs.7000/- 69901
3rd Prize Rs.3500/-
13784 20449 21703 23052 41544
46468 66812 68461 81542 86054
4th Prize Rs.200/-
1689 3117 3734 3769 5536 6358 6488
6685 6856 9076
5th Prize Rs.100/-
0979 2573 3242 4881 5360 5388 8193
9201 9522 9603
6th Prize Rs.50/-
0011 1174 2777 4291 6040 7496 9151
0079 1191 2785 4495 6136 7539 9157
0089 1193 2846 4537 6153 7587 9333
0098 1354 2870 4633 6285 7596 9551
0219 1579 2887 4761 6394 7628 9557
0264 1580 2997 4956 6436 7694 9586
0301 1606 3252 5028 6439 7814 9746
0316 1688 3341 5108 6622 7966 9783
0327 1733 3353 5236 6677 7973 9914
0388 1775 3506 5332 6729 8290 9975
0439 1818 3601 5376 6766 8306
0505 2121 3653 5688 6790 8436
0612 2215 3717 5862 7044 8639
0681 2347 4198 5880 7390 8810
0998 2672 4289 5933 7454 8827

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 376773
2nd Prize Rs.7000/- 84800
3rd Prize Rs.3500/-
09989 21279 25575 28735 35959
38562 53209 65518 83156 94189
4th Prize Rs.200/-
1685 1906 3639 3854 6031 6778 7939
8009 8417 8533
5th Prize Rs.100/-
2993 2996 3266 3795 5599 5967 7841
7849 8490 8697
6th Prize Rs.50/-
0130 2294 3069 4118 5882 7562 8977
0612 2311 3127 4291 5897 7742 9021
0694 2373 3225 4409 5924 7872 9138
0755 2379 3235 4489 6113 7901 9145
0803 2464 3491 4578 6205 8014 9430
1192 2611 3536 4583 6360 8114 9463
1284 2612 3548 4920 6373 8124 9597
1511 2621 3589 4949 6647 8156 9729
1516 2735 3748 5098 6674 8204 9740
1567 2767 3834 5157 6797 8287 9830
1805 2801 3849 5193 6804 8328
1832 2869 3879 5422 6904 8432
1856 2909 3912 5476 7000 8465
1970 2918 3996 5661 7460 8711
2159 3060 4047 5687 7537 8784

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:29/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 728805
2nd Prize Rs.7000/- 52381
3rd Prize Rs.3500/-
17508 28152 28322 39543 41366
52963 63934 74596 85338 96950
4th Prize Rs.200/-
1587 1913 3481 3600 3689 4133 5498
7767 8739 8835
5th Prize Rs.100/-
1153 1192 2179 2240 5314 5845 7747
8590 9081 9869
6th Prize Rs.50/-
0120 1226 2879 4442 6522 8182 9022
0152 1259 2987 4713 6683 8202 9186
0420 1348 3261 4954 6689 8382 9197
0580 1539 3303 5102 6858 8436 9466
0649 1834 3382 5122 6990 8445 9570
0861 1861 3395 5130 7097 8596 9699
0884 1920 3450 5280 7104 8674 9727
0994 1959 3474 5441 7349 8701 9838
1029 1969 3819 5702 7439 8708 9923
1044 2136 3930 5984 7561 8758 9990
1052 2268 3977 6065 7619 8780
1075 2375 4072 6067 7743 8817
1130 2567 4155 6097 7796 8837
1151 2623 4250 6176 8058 8900
1223 2725 4259 6296 8125 9004

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 638506
2nd Prize Rs.7000/- 51135
3rd Prize Rs.3500/-
16401 27847 38711 49376 51691
62504 73228 73816 84151 95434
4th Prize Rs.200/-
0850 3724 4950 6240 6717 6759 7361
7844 7855 8888
5th Prize Rs.100/-
0202 1858 1906 2198 7536 7539 7624
9150 9636 9860
6th Prize Rs.50/-
0030 1785 3249 4757 6499 8045 9034
0040 1875 3284 4813 6505 8091 9095
0179 1887 3569 5217 6732 8160 9157
0227 1957 3697 5320 6771 8266 9209
0370 1962 3820 5378 6786 8277 9237
0470 2117 3869 5457 7026 8352 9472
0673 2219 3931 5534 7349 8364 9844
0764 2320 4159 5627 7376 8381 9877
0863 2421 4206 5637 7436 8383 9882
0881 2441 4241 5703 7511 8458 9953
0901 2654 4475 5785 7574 8497
0924 2730 4554 5931 7616 8611
0978 2773 4556 5946 7628 8728
1132 2920 4597 5970 7676 8777
1347 3011 4643 6248 7944 8829

30-10Pg3exHMNWJQER:Layout 1 1/1/02 6:29 AM Page 1



# భీమిలిలో రూ. 900 కోట్లతో 'సంక్షేమం'

## సామాజిక సాధికార బస్సుయాత్రలో మాజీ మంత్రి ముత్తంశెట్టి



**విశాఖపట్నం, అక్టోబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న సామాజిక బస్సు యాత్ర ఉత్తరాంధ్ర జిల్లాల్లో విజయవంతంగా సాగుతోంది. ఈనెల 26 నుంచి ప్రారంభం కాగా, శనివారం భీమిలి నియోజకవర్గంలో జరిగినయాత్రకు వేలాది మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ యాత్రకు నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. బస్సు యాత్ర జరుగుతున్న సేపు అభిమానులు, సిఎం జగన్‌కు జేజేలు పలికారు. మాజీమంత్రి. మాజీ శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ బస్సు యాత్రను ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, అవంతి శ్రీనివాసరావు జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ బస్సు యాత్రకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని,భారీ ర్యాలీ నిర్వహించారు. తగరపు వలస బైపాస్ రోడ్డు వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ప్రజా ప్రతినిధులు సుమాంజలి ఘట్టించారు. మధురవాడ జోన్‌లో చంద్రంపాలెం ప్రభుత్వఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆ పాఠశాలలో మౌళిక సదుపా యాలు, విద్యా బోధనపై విద్యార్థుల నుంచి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమం అనంతరం భీమిలి ఎమ్మెల్యే, మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇదీ సామాజిక సాధికారక బస్సు యాత్ర కాదు, సామాజిక సమానత్వంతో కూడిన న్యాయ విప్లవం అని, ఈ సామాజిక విప్లవంలో బడుగు వర్గాల వారిని అభివృద్ధి పథకంలో నడిపించే ఉద్ధేశంతోనే పాలన జరుగుతోందని వివరించారు. ఈ నాలుగున్న రేళ్లలో సిఎం జగన్, బడుగు, పేదవర్గాలకు చేసినట్టు లబ్ధి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేదన్నారు. గత ప్రభుత్వాలు ఏవైతే ఉన్నాయో, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేవలం ఓటు బ్యాంకు గానూ, పార్టీకి సేవలు చేసే కూలీలుగా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఏనాడూ సముచిత స్థానం కల్పించలేదని, అన్ని వర్గాల వారితో పాటు బడుగు బలహీన వర్గాల వారికి నిజమైన సమానత్వ న్యాయం జగనన్న పాలనలో జరిగిందని వివరించారు. భీమిలిలో 900 కోట్ల రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి కింద ఖర్చు చేశామన్నారు.

అంతేకాకుండా మంత్రివర్గం లోనూ, నామినేటెడ్ పదవుల్లో బడుగు వర్గాల వారికీ సముచిత స్థానంకల్పించి పెద్దపీట వేసిన గొప్ప మనసున్న నాయకుడు జగన్‌ని అన్నారు. ప్రజలంతా జగన్‌వైపే ఉన్నారని, ఆయన పాల నకు జైకొడుతున్నారని, రాబోయేది మళ్లీ వైఎస్సార్సీ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో, మూడుజిల్లాల పార్టీ కోఆర్డినేటర్ వైవి. సుబ్బారెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మంత్రి సీదిరి అప్పల రాజు, మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, మంత్రి ఎం.నాగార్జున, తదితర్లు పాల్గొన్నారు.

---

# తిరుమల సమాచారం



## నవంబరు 12న దీపావళి ఆస్థానం

**తిరుమల,అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై దేవదేవుడు వేంకటేశ్వర స్వామి ఆలయంలో నవంబరు 12వతేదీ ఆదివారం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. సాధారణంగా దీపావళి అందరికీ పవిత్రమైన పండుగ. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నవంబరు 12వతేదీ ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవ మూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయం లోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం ఓడు (మట్టి కుండలతో తయారైన వాటిల్లో)దీపాలను వెలిగిస్తారు. ఆలయం ఆవరణలో, పరిసరాల్లో నేతిదీపాలు వెలిగించి స్వామివారిని ఆనందింపజేస్తారు.

### 17న నాగుల చవితి

**17న నాగులచవితి,పెద్దశేషవాహనం:** దీపావళి పర్వదినం నాల్గవరోజు నాగులచవితి పర్వదినాన్ని వేడుకగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా 17వ తేదీ శుక్రవారం సాయంత్రం తిరుమలలో పెద్దశేషవాహన సేవ నిర్వహిస్తారు. ఏడుతలల శేషునిపై మలయప్ప ఉభయదేవేరులతో కలసి ఊరేగుతారు.

## 'పేలింక్ ఎస్ఎంఎస్' చెల్లింపులతో సామాన్యభక్తులకు సులభతర సేవలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల్లోని సామాన్యభక్తులు కూడా తమ ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరుడ్ని మరింత దగ్గరగా దర్శించుకునే భాగ్యం కల్పిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానమ్ తీసుకువచ్చిన ఆఫ్‌లైన్ లక్కీడిప్ విధానంలో సేవాటిక్కెట్ పొందిన భక్తులు ఆన్‌లైన్‌లో "పేలింక్"ఎస్ఎంఎస్ ద్వారా నగదు చెల్లిస్తుండటంతో వెసలుబాటు లభించింది. ఆప్‌లైన్‌లోతిరుమలలో లక్కీడిప్‌లో ప్రతిరోజూ ఆయారోజులకు సంబంధించి కేటాయించే సేవాటిక్కెట్లను పొందిన భక్తులు అదేరోజు రాత్రి 8గంటల లోపు సిఆర్ఒ వద్ద కౌంటర్‌లోనే నగదు చెల్లించి టిక్కెట్ పొందాల్సి ఉంది. దీనివల్ల అదృష్టం కొద్దీ సేవా టిక్కెట్ పొందిన భక్తులు సకాలంలో టిక్కెట్ తీసుకోకపోతే రద్దయ్యేవి. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సామాన్యభక్తులకు మరింతసులభతరంగా లక్కీడిప్ సేవా టిక్కెట్లు పొందడానికి నూతన విధానం అమలుచేస్తూ ఆన్‌లైన్‌లోనే ఆ సేవాటిక్కెట్ ధరను చెల్లించి టిక్కెట్ ప్రింట్ తీసుకుని మరుసటిరోజు ఉదయం సంబంధిత సేవకు హాజరయ్యేలా మార్గం సుగమం చేశారు. నూతన విధానం సామాన్యభక్తులకు మరింత సులభతర సేవగా మారింది. తిరుమలలోని సిఆర్ఒ కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో లక్కీడిప్ విధానంలో ప్రతిరోజూ సుప్రభాతం, కల్యాణోత్సవం, సహస్ర దీపాలంకారసేవ,డోలోత్సవం సేవలకు పరిమితంగా ఆయా రోజుల్లో లభ్యతను బట్టి టిక్కెట్లు విడుదల చేస్తారు. ఇక వారాంతపుసేవలైన మంగళవారం అష్టదళపాదపద్మారాధన, గురువారం తిరుప్పావడ, శుక్రవారం అభిషేకం, మేల్‌ఛాట్ వస్త్రం సేవా టిక్కెట్లు కూడా 2,3వరకు అందుబాటులో ఉంటాయి. ఇలా ఈ టిక్కెట్లు పొందేందుకు భక్తులు ఉదయం 10గంటల నుంచే సిఆర్ఒ ప్రాంగణంలో కౌంటర్‌వద్ద బారులుతీరి నిలబడుతారు. సాయంత్రం సేవాటిక్కెట్లు మంజూరైన భక్తులు పేలింక్‌ద్వారా నగదు చెల్లించి సేవా టిక్కెట్ ఆన్‌లైన్‌లోనే అందుకునే సులభమార్గం సంతృప్తికలిగిస్తోంది.

---

## చంద్రబాబు అక్రమ కేసులో 'నిజం గెలవాలి'

### తిరుపతిలో టిడిపి నేతల వినూత్ననిరసన

**తిరుపతి,అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత,మాజీ సిఎం చంద్రబాబు నాయుడుపై రాష్ట్రప్రభుత్వం కుట్ర,కక్షతో నమోదు చేసిన అక్రమ కేసులు దారుణమని, 51రోజులుగా జైల్లో పెట్టి ముఖ్యమంత్రి జగన్ ఆనందపడుతున్నాడని, ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని, నిజం గెలవాలని టిడిపి నేతలు కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన తెలిపారు. చంద్రబాబుకు అన్యాయం జరుగుతోందంటూ, కేంద్రంలోని కొందరు పెద్దల సహకారంతో వ్యవస్థలన్నీటినీ వైఎస్ జగన్ మేనేజ్‌చేసి ఇబ్బందిపెడుతున్నారని వాపోయారు. చంద్రబాబుకు న్యాయం జరగాలని, నిజం గెలవాలని నినదిస్తూ తిరుపతిలో టిడిపి నాయకులు నరసింహయాదవ్, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, మధు, మహేశ్‌యాదవ్, కంకణాల రజినీకాంత్,కరాటే చంద్ర, శ్రీధర్ తదితరులు కళ్లకు గంతలు కట్టుకుని నిజం గెలవాలని గట్టిగా అరసి నినదించారు.

---

## ఉపాధిని సృష్టించే విధంగా పాలిటెక్నిక్ కోర్సులు

### రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధి సృష్టించేలా పాలిటెక్నిక్ విద్య రూపాంతరం చెందాలని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ అన్నారు. ఉపాధి కోసం విద్య అన్న నానుడిని తిరగరాసే దిశలో ఈ మార్పు జరగాలన్నారు.రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ,సాంకేతిక విద్య శిక్షణా మండలి సంయుక్త అధ్వర్యంలో విజయవాడలో "ప్రపంచ వ్యాప్త పోటీతత్వం దిశగా పాలిటెక్నిక్ విద్యా విధానంలో మార్పు" అనే అంశంపై ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్‌ల ప్రిన్సిపాల్స్‌తో ప్రత్యేక సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సురేష్‌కుమార్ సాంకేతిక విద్యామండలి కమీషనర్ చదలవాడ నాగరాణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసారు.ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజానికి పాలిటెక్నిక్ విద్యార్థుల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.

పాలిటెక్నిక్ అంటే ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశం అనే ధోరణిని విడనాటి స్వతంత్ర పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తన కెరీర్‌ను అద్భుతంగా మలచుకునేందుకు ఆన్‌లైన్ అప్‌డేటెల్ కోర్సులు నేర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చివరి సంవత్సరం పాలిటెక్నిక్ నాటికి ఒక ఆర్టికల్ రాయగలిగిన స్థాయిలో తీర్చిదిద్దబడాలన్నారు. తప్పుదారి ప్రయాణంలో ఎంతదూరం వెళ్లినా విజయం సమకూరదన్న విషయాన్ని విద్యార్థులు మరువరాదన్నారు. యురోపియన్ దేశాల్లో జనాభా తగ్గుతోందని, ఇండియా వంటి దేశాలలో మానవ వనరుల కొరత లేదన్నారు. ఇది రానున్న కాలంలో మనకు మరింతగా అంతర్జాతీయ ఉపాధిని అందిస్తుందని, అయితే నైపుణ్యం కలిగి ఉంటేనే అవకాశాలు దక్కుతాయన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సాంకేతిక విద్యాశాఖ కమీషనర్,సాంకేతిక విద్యా శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రపంచ పారిశ్రామిక రంగంలో అత్యుత్తమ ఉద్యోగులుగా నిలిచేలా జాతీయ విద్యా విధానం-2020 రూపుదిద్దుకుంటుందన్నారు. ఎన్ఎస్‌క్యూఎఫ్ మార్గదర్శకాల కనుగుణంగా యాడ్ ఆన్ కోర్సులను రూపొందిస్తున్నామని,పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆ కోర్సులో ఇంటెన్సివ్ ట్రైనింగ్ పొందే అవకాశం కల్పిస్తామని తెలిపారు.

నేషనల్ క్రెడిట్ ఫ్రేం వర్క్ సూచించిన ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ డాక్టర్ ఏంవీ రామకృష్ణ 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థు.ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ అదనపు సంచాలకులు వి.పద్మారావు,ఎస్‌బీటీఈటీ కార్యదర్శి కెవి రమణబాబు,ఏయూ రీజియన్ ఆర్జెడీ సత్యన్నారాయణమూర్తి,ఎస్వీయూ రీజియన్ ఆర్జెడీ నిర్మల్‌కుమార్ ప్రియ,కేంద్ర కార్యాలయ ఉన్నతాధికారులు విజయభాస్కర్, జానకిరాం, కళ్యాణ్,విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

## సొంతసైన్యంపై నెతన్యాహు వివాదాస్పద వ్యాఖ్యలు, ఆపై క్షమాపణలు

**టెల్అవీవ్, అక్టోబరు 29:** హమాస్‌పై ఇజ్రాయెల్ ప్రతిదాడులతో విరుచుకుపడుతోంది. ఇప్పటికే హమాస్ కీలక కమాండర్లను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ దళాలు ప్రకటించాయి. మరోవైపు తాము రెండో దశ యుద్ధంలోకి అడుగుపెట్టినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన భద్రతా బలగాలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అక్టోబర్ 7న హమాస్ దాడిని గుర్తించడంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ విఫలమైందని, భద్రతాధికారులు దాడి గురించి ఎలాంటి ముందస్తు హెచ్చరికలు జారీ చేయలేదని నెతన్యాహు ట్వీట్ చేశారు. దీనిపై కేబినెట్ సహచరులు, రాజకీయ వర్గాల నుంచి విమర్శలు రావడంతో ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. భద్రతా బలగాలకు క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్న ఆయన, వారికితన పూర్తిమద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భద్రతా బలగాలపై నింద మోపుతూ ప్రధాని బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. హమాస్, హిజ్బుల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్‌రక్షణ దళాలు పోరాడుతున్నాయి. వాళ్లకు మద్దతుగా ఉండాల్సిసమయంలో, సైనిక బలగాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదు అని ఇజ్రాయెల్ ప్రతిపక్ష నేత యైర్ లాపిడ్ అన్నారు. మరోవైపు గాజాలోని అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అల్‌షిఫాకు అతి సమీపంలో ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు చేసింది.

---

## డ్రైవర్‌ను కొట్టిన ముద్దాయిలు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

**నెల్లూరు క్రైమ్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై తీవ్రంగా దాడి చేసిన ఏడుగురు ముద్దాయిలను కావలి పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నెల 26వ తేదీన కృష్ణాజిల్లా విజయవాడ డిపోకు చెందిన ఏపీ 16జెడ్ 0702 అనే నెంబరు గల బస్సును విజయవాడకు కృష్ణా జిల్లాకు చెందిన బొందిలి రామ్‌సింగ్(52) అనే వ్యక్తి డ్రైవర్‌గా బెంగుళూరు నుండి విజయవాడ వెళ్తున్న సమయంలో కావలి పట్టణంలో మార్కెట్ దగ్గర ఆగి ఉన్న కార్లు చూసి హారన్‌మోగించడంతో ఉన్నటువంటి ముద్దాయిలు నలుగురు దిగివచ్చి డ్రైవర్ రామ్‌సింగ్‌తో గొడవ పెట్టుకుని రోడ్డు మీద వాహనం నిలబడితే హార్న్ కొడతావా అంటూ డ్రైవర్ రామ్‌సింగ్‌ను చేతితో కొట్టడంతో అక్కడే ఉన్నటువంటి ప్రయాణికులు మరికొందరు స్థానికులు సర్దుబాటు చేయగా అక్కడ నుంచి ముద్దాయిలు నలుగురు తమ కారును తీసుకొని వెళ్లిపోయారు.

అనంతరం డ్రైవర్ రామ్‌సింగ్ కావలి డిపో నుండి బయలుదేరి నేషనల్ హైవే వైపు వెళ్తుండగా మద్దూరుపాడు సర్వీసు రోడ్డులో రెండు కారులో వచ్చి ముద్దాయిలు బస్సును ఆపి రామ్‌సింగ్‌ను అడ్డగించి గుండెలపైన, కడుపులో, మెడమీద అతికిరాతకంగా కాలితో తన్నడంతో పాటు అతను మరో డ్రైవర్ శ్రీనివాసరావును కూడా కొట్టడం జరిగిందని తెలిపారు. దృశ్యాలను తమ సెల్‌ఫోన్‌లో తీస్తున్న ప్రయాణికుల సెల్‌ఫోన్‌లను కూడా నేలకేసి కొట్టారని తెలిపారు.

### మిగిలిన ముద్దాయిల కోసం గాలిస్తున్న పోలీసులు

### మోసపూరిత మాటలు, బెదరింపులే ముద్దాయిల నైజం

### ఇద్దరు ముద్దాయిలపై గతంలోనే సస్పెక్ట్ షీట్ నమోదు

అనంతరం డ్రైవర్ రామ్‌సింగ్, శ్రీనివాసరావులు రూరల్ పోలీసు స్టేషన్‌లో తమ మీద జరిగిన దాడికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘటన జరిగిన 48 గంటల్లోగా దాడికి పాల్పడిన నేరస్తులు ఏడుగురిని అరెస్టు చేసి మిగతా వారి కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనలో తీవ్రంగా దాడి చేసిన ముద్దాయిలను బడి విల్సన్(42), ఇతను నాలుగు కేసుల్లో నిందితుడిగా అనేక పోలీసు స్టేషన్‌లో ముద్దాయిగా నమోదైనట్లు, పుట్టా శివకుమార్‌రెడ్డి అలియాస్ మహేందర్‌రెడ్డి(24)ఇతను 8 కేసుల్లో ముద్దాయిగా ఉంటూ కావలి పోలీసు స్టేషన్ నందు సస్పెక్ట్ షీట్ కూడా నమోదు అయిందని, షేక్ ఖాజావలి అలియాస్ మల్లి(53), కుప్పాల వంశీ(18), షేక్ కరీ అలియాస్ చోటు(29), షేక్ ఇలియాజ్(35), షేక్ బాజీ(31) వీరందరిని వీడియోల ఆధారంగా గాలిస్తున్నప్పుడు నెంబరు లేని కారును తుమ్మలపెంట రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తున్నప్పుడు కావలి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా జరిగిన నేరం వెల్లడైందని ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి తెలిపారు.

పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులు కోసం కూడా పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు డీఎస్పీ వెంకట రమణ ఆధ్వర్యంలో కావలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ సుమన్, బిట్రగుంట ఎస్సై శేఖర్‌బాబు, సిబ్బందిని ఏర్పాటు చేశారు. నిందితులను పట్టుకున్నందుకు వారిని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

---

## న్యాయం గెలుస్తుంది.. చంద్రబాబు బయటకు వస్తారు

### మాజీ మంత్రి నెట్టెం రఘురాం, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్




కళ్లకు నలుపురంగు రిబ్బన్లు కట్టుకుని న్యాయం గెలవాలి కార్యక్రమంలో నిరసన ప్రదర్శనలో ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, పార్టీ నేతలు

**జగ్గయ్యపేట, అక్టోబరు 29, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో జరుగున్న దారుణాలను దేశవ్యాప్తంగా ఉన్న అన్నిపార్టీల వారు, ప్రజలు గమనిస్తున్నారని, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నియంతృత్వ పోకడలతో అన్యాయంగా, అక్రమంగా చంద్రబాబుపై కేసు నమోదుచేసి జైలుకు పంపిన విషయంలో న్యాయం గెలుస్తుందని, చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)అన్నారు. న్యాయం గెలవాలి కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో ఆదివారం చీకటిపడిన తర్వాత కళ్లకు నలుపురంగు రిబ్బన్లు ధరించి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శనచేశారు. పాత మున్సిపల్ కార్యాలయ భవన సమీపంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద పార్టీ జండాలు చేతపట్టి నాయకులు, కార్యకర్తలు పెద్దపెట్టున నిరసన నినాదాలుచేశారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లాపార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రఘురామ్, రాజగోపాల్ కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ ప్రసంగించారు. చంద్రబాబు తప్పు చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ ఆరోపిస్తే దేశం మొత్తం దాన్ని వ్యతిరేకించిన సంఘటనలు మనకు కన్పిస్తున్నాయన్నారు. జగన్మోహనరెడ్డి 16 నెలలపాటు జైలు శిక్ష అనుభవించి, అలాగే టిడిపివారినికూడా జైలుకు పంపాలన్న దురద్ధేశంతో చంద్రబాబుకు అవినీతి మరకలు అంటించారని, చంద్రబాబును జైల్లోవేస్తే టిడిపి కన్పించకుండా పోతుందని ఆలోచించిన జగన్మోహనరెడ్డికి ఇప్పుడు చుక్కలు కన్పిస్తున్నాయని అన్నారు. టిడిపికివ వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేకపోతున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పరుద్దాం, నిరుద్యోగ యువతకు ఉపాధులు కల్పిద్దాం, పరిశ్రమలను ఆహ్వానిద్దాం అనే ధోరణి లేకుండా ప్రతిపక్షంలో ఉండగా అమరావతి అద్భుత రాజధాని అవుతుందన్న జగన్ అధికారంలోకి వచ్చాక అమరావతిని రాజధాని కాకుండా చేస్తూ మూడుముక్కలుగా రాజధానిని నిర్మిస్తామని ప్రగల్భాలు పలుకుతూ ఒక్క ఇటుక ముక్క కూడా కదల్చలేదని ఎద్దేవాచేశారు. మండలంలోని చిల్లకల్లు, బండిపాలెం గ్రామాల్లో కూడా తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు న్యాయం గెలవాలి కార్యక్రమాలను నిర్వహించారు.

---

## నేడు, ఎల్లుండి విజయవాడలో సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం ఈ నెల30న విజయవాడలో పర్యటించనున్నారు.ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ నరేంద్ర ప్రమాణ కార్యక్రమంలో పాల్గొంటారు.సీఎం జగన్ సాయంత్రం 4.47గంటలకు తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి బయలుదేరి రాజ్‌భవన్‌కు చేరుకుంటారు.

అనంతరం న్యాయమూర్తి జస్టిస్ నరేంద్ర ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు.జస్టిస్ నరేందర్ కర్ణాటక హైకోర్టు బదిలీపై హైకోర్టు న్యాయమూర్తిగా వస్తున్నారు. ఇక సీఎం జగన్ నవంబర్1 విజయవాడలో పర్యటిస్తారు. విజయవాడ ఎ-1 కన్వెన్షన్ సెంటర్‌కు ఉదయం 10.48 గంటలకు చేరుకుంటారు.అక్కడ ఆయన ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో కలిసి వైఎస్సార్ జీవన సాఫల్య, సాఫల్య అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.ఏపీ ప్రభుత్వం 23 మందికి వైఎస్సార్ లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంటు,4గురికి ఎచీవ్‌మెంట్ అవార్డులను ప్రతి ఏటా ఇస్తోంది.

ఈ ఏడాది అవార్డు గ్రహీతలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పురస్కారాలను అందజేస్తారు.వైఎస్సార్ లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంటు అవార్డుదారుకు రూ.10లక్షల నగదు, వైఎస్సార్ జ్ఞాపిక అందజేస్తారు. ఎచీవ్‌మెంటు అవార్డు దారుకు రూ.5లక్షల నగదు,వైఎస్సార్ జ్ఞాపిక అందజేస్తారు.ఈ కార్యక్రమం అనంతర అక్కడి నుంచి మధ్యాహ్నం తరువాత ఆయన బయలుదేరి తాడేపల్లి లోని తన నివాసగృహానికి సీఎం జగన్ చేరుకుంటారు.

---

## టీచర్లపై కక్షసాధింపు జగన్ అరాచకానికి పరాకాష్ట



### మద్యం షాపుల ముందు కాపలా ఉంచి మద్యం అమ్మించిన వైఎస్సార్సీ సర్కార్

### ఉపాధ్యాయులపై పరిమితికి మించి యాప్‌ల భారం

### దొడ్డిదారి బదలీలు, జీఒ 117, అధిక పని ఒత్తిడితో టీచర్ల తీవ్ర ఇబ్బందులు

### టిడిపి సీనియర్ నేత, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ధ్వజం

**అమరావతి, అక్టోబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల్లో జగన్‌రెడ్డి టీచర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వారిపై కక్షసాధింపు చర్యలకుపాల్పడటం దుర్మార్గమని, టిడిపి సీనియర్‌నేత, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. టీచర్లను మద్యం షాపుల ముందు కాపలా ఉంచి, మద్యం అమ్మించారని దుయ్యబట్టారు.. టీచర్లచే బాత్‌రూమ్‌లు కడిగించారని, బదిలీల విషయంలో న్యాయం చేయమని అడిగినందుకు ఉపాధ్యాయులపై లాఠీ ఝుళిపించారన్నారు.. పిఆర్‌సిపై ఆందోళన చేస్తుంటే పోలీసులతో కొట్టించారన్నారు. సిపిఎస్ రద్దు హామీని అమలు చేయమంటే భౌతికంగా దాడులు చేశారని విమర్శించారు.. మూడేళ్లుగా అమలు చేయని బయోమెట్రిక్ విధానాన్ని ఉపాధ్యాయులపై కక్షపూరితంగా అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కరోనా సమయంలో దాదాపు 1500 మంది ఉపాధ్యాయులు చనిపోతే వాళ్లకుటుంబాలను ఆదుకోలేదన్నారు. టీచర్లకు అదనంగా ముఖహాజరు, అనంతరం విద్యార్థుల హాజరు, బాత్‌రూమ్ ఫొటోలు,మధ్యాహ్న భోజనం ఫొటోలు, నాడు-నేడు ఫొటోలు, గుడ్లు, చిక్కీల ఫొటోలు అంటూ టీచర్లపై పరిమితికి మించి యాప్‌ల భారం మోపారన్నారు.

సిపిఎస్ ఉద్యమం చేశారని, అనేక మందిపై బైండోవర్ కేసులు, వంటివి పెట్టారన్నారు.. టీచర్లు, ఉద్యోగులు సిపిఎస్ మీద ఉద్యమం చేశారని బయోమెట్రిక్ విధానం తీసేసి ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్ పెట్టారన్నారు. ఫేస్ రికగ్నేషన్‌కు నెట్‌వర్క్ కావాలని, అందుకు వారి ఫోన్లలోనే డేటాను వాడి అప్‌లోడ్ చేయాలనటం దుర్మార్గ మని అన్నారు.

ఆశా వర్కర్లకి, అంగన్‌వాడీ వాళ్లకుతక్కువ జీతం కాబట్టి టాబ్‌లను ఇచ్చామంటున్నారని, టీచర్లకు ఎక్కువ జీతం కాబట్టి వారి ఫోన్లలోనే అటెండెన్స్‌ను ఇవ్వండని ప్రభుత్వం వింత వాదనను తీసుకురావటం సిగ్గుచేటన్నారు. బైజూస్ ట్యాబ్‌ల్లో విద్యార్థులు ఏం నేర్చుకుంటున్నారో అప్‌లోడ్ చేయలేదని ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పక్షానికి వ్యతిరేకంగా ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వటం సిగ్గుచేటన్నారు.. ఒకరోజు ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయుల విధులు నిర్వహిస్తే వారిబాధలేంటో ఆయనకు తెలుస్తాయన్నారు.. పాఠ్యపుస్తకాల పంపిణీ, నాడు-నేడులో పనుల్లో ప్రభుత్వ లోపాలను టీచర్లపైనెట్టి ఏదో ఒకసాకును బూచీగా చూపించి సస్పెన్షన్లు చేస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రవీణ్ ప్రకాష్ పర్యవేక్షిస్తూ, కుంటి సాకులతో డిఇఒ, నలుగురు పర్యవేక్షణాధికారులను సస్పెండ్ చేశారన్నారు.. దొడ్డిదారి బదిలీలు, జీఒ 117, అధిక పని ఒత్తిడితో టీచర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ఉపాధాయుల్ని ఉక్కుపాదంతో అణచివేస్తున్న ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

వార్త

మంచి అంశాలు సంక్షిప్తంగా ఉంటే వాటి ప్రయోజనం రెట్టింపు అవుతుంది.

-గ్రేషియన్

# వీరిది పోరాటం.. వారిది ఆరాటం!


కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లుగా సాకుతానన్నట్లు కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి ఉంది. శిక్షణా తరగతులంటారు, ధర్నాలంటారు, రాస్తారోకోలంటారు, ఛలో కార్యక్రమాలంటారు, నేతల సమావేశాలకు జనాన్ని తీసుకురావాలంటారు ఇలా ఒక్కటేమిటి ఏదోఒక కార్యక్రమంతో పనిభారం పెడుతూనే ఉంటారు. పైకి ఏమనలేకపోయినా జీతభత్యం లేని ఈసేవలు ఎన్నాళ్లనుకునే వారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. అందుకే అన్ని పార్టీల్లోనూ కార్యకర్తలు దిగువ స్థాయికి తగ్గిపోతున్నారు. అయితే ఏనాటికైనా తమ సేవలను గుర్తించకపోతారా? ఏదో ఒక పదవి రాకుండాపోతుందా?అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు నాయకులు కరవై కార్యకర్తలే నాయకత్వం వహించి పెద్ద పెద్ద పదవులకు ఎదిగారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలోనూ మరెందరో కార్యకర్తలు నాయకులుగా ఉద్భవించారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు చెందినవారు ఎందరో కీలకమైన మంత్రిపదవులను చేపట్టి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి ఎంతో పేరు తెచ్చుకున్నారు. అంతెందుకు తెలంగాణ పోరులో అలుపెరగని పోరాటం చేసి ఎందరో సామాన్య కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత శాసనసభ్యులుగా, మంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ రాను రాను పరిస్థితులు మారిపోతున్నాయి. ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానాలతో పదవులకు ఎంపిక చేసే కాలం చెల్లిపోయింది. ఆర్థికస్తోమత ఉందా? ఖర్చుపెట్టగల శక్తి ఉందా? కులబలం ఏమిటి? ఏ నాయకుడి తోకగా, బాకాగా వ్యవహరిస్తున్నారని చూస్తున్నారే తప్ప ప్రజలకు అంకితభావంతో పార్టీ ప్రతిష్టకు కృషి చేసేవారిని పట్టించుకునే రోజులుపోయాయి. రాజకీయం ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. పెట్టుబడిపెట్టడం, ఆ పెట్టుబడిని రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి ఇలా విషవలయంగా ఏర్పడింది. ఆర్థిక, అంగబలం ఉన్నవారు మాత్రమే ఈ వలయంలో నెగ్గుకురాగలుగుతున్నారు. కార్యకర్తలు ఆవైపు కన్నెత్తి చూసే ధైర్యంకూడా చేయలేకపోతున్నారు. దీనికి తోడు ఇప్పుడు మరొక సంప్రదాయం వికృత రూపం దాలుస్తున్నది. వారసులను దింపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒక కుటుంబంలోనే ఇద్దరికి సీట్లు ఇచ్చే సంప్రదాయానికి మంగళం పాడాలని కాంగ్రెస్ పార్టీ ఉదయ్‌పూర్‌లో జరిగిన సమావేశంలో తీర్మానించింది. కానీ ఆ తీర్మానాన్ని కొంతమేరకు పాటించినా పూర్తిగా ఆచరించలేకపోతున్నారు. ప్రస్తుతం తెలంగాణలో జరగబోతున్న ఎన్నికల్లో ఒకే కుటుంబానికి చెందిన వారికి సీట్లు ఇవ్వని పరిస్థితుల నుంచి తప్పించుకోలేకపోయారు. అంతేకాదు ఇతర పార్టీల్లో ఉన్నవారిని రెడ్‌కార్పెట్‌తో ఆహ్వానించి ఇద్దరికి టిక్కెట్లు ఇచ్చారు. కాంగ్రెస్‌పార్టీయే కాదు. దాదాపు అన్ని పార్టీలు ఇదే సంప్రదాయంలోనే కొనసాగుతున్నాయి. గెలుపే ఏకైక లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. వారసుల రాజకీయం పెరగడంతో కార్యకర్తల్లో నిరాశా నిస్పృహలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో వారసుల ప్రవేశాన్ని చూస్తే ఇక సామాన్య కార్యకర్తలకు శాశ్వతంగా అవకాశాలు ఉండవేమోనన్నట్లుగా కన్పిస్తున్నాయి. దీనికితోడు సినిమా గ్లామర్ కూడా తోడవుతున్నది. ఇది కార్యకర్తలకే కాదు కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా సవాల్‌గా పరిణమిస్తున్నది. కడుపు చించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది పరిస్థితి. మింగలేక, కక్కలేక మానసికంగా నలిగిపోతున్నారు. సినిమా గ్లామర్‌ముందు తమ రాజకీయ అనుభవం, సేవ, ప్రజాసంబంధాలన్నీ దిగదుడుపుగా తయారవుతున్నాయనే ఆందోళన చాలామంది నేతల్లో కన్పిస్తున్నది. మారిన కాలానుగుణంగా రాజకీయాల అర్థం కూడా మారిపోయింది. రాజకీయ పదవుల పరమార్థం, లక్ష్యం, రూటు మారింది. ఎంత సంపాదించారనే చూస్తున్నారు తప్ప ఎలా సంపాదించారనే విషయం పట్టించుకునే పరిస్థితులు కన్పించడంలేదు. లక్ష్మీపుత్రులు పార్టీలోకి వస్తుంటే రెడ్‌కార్పెట్‌తో ఆహ్వానం పలికి కోరిన టిక్కెట్లు ఇచ్చి అందలమెక్కించే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయాల్లో సినిమా గ్లామర్ ఈ రోజు కొత్తగా ప్రారంభమైందని చెప్పడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారపార్టీగా ఉన్న వ్యతిరేకతను తన సినిమా గ్లామర్‌తో కలిపి ప్రజాభిమానాన్ని సంపాదించి అధికారాన్ని దక్కించుకున్నారు. అంతకుముందు చాలా మంది సినిమా ప్రముఖులు రాజకీయాల్లోకి ప్రవేశించినా ఒంగోలు పార్లమెంటు స్థానానికి 1967లో కొంగరజగ్గయ్య పోటీ చేసి ఎంపికయ్యారు. అయితే సినిమా గ్లామర్ ఉపయోగించుకొని రాజకీయ రంగంలోకి రాలేదు. సాహిత్యాన్ని ఒక తపస్సుగా ఆరాధించి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలిని ఆయన పద్యరూపంలో తెనుగీకరించారు. సాహితీ రంగంలో ఆయనకున్న ప్రావీణ్యతను విజ్ఞానాన్ని గుర్తించిన ఆనాటికాంగ్రెస్ నాయకులు కొత్తరఘురామయ్య అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూకు పరిచయం చేయడంతో ఆయన జోక్యంతో టిక్కెట్ కేటాయించారు. ఆయన రాజకీయ ప్రవేశంపట్ల ఆనాడు ఎలాంటి హంగామా, ఆర్భాటాలు లేవు. అలాగే పదవీ అనంతరం నిశ్శబ్దంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు. తమ వారసుడిగా తన కుటుంబ సభ్యులను ఎవ్వరిని ఆ ప్రాంత ప్రజలపై రుద్దేందుకు జగ్గయ్య ప్రయత్నించలేదు. అంతేకాదు తన ఎన్నికల్లో ప్రచారం కోసం ఏ సినిమా యాక్టర్‌ను రమ్మని కోరలేదు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. ఎవరిని ఎలా, ఎక్కడ ఉపయోగించుకోవాలనేదే లక్ష్యంగా పార్టీలు అడుగులు వేయడమే దురదృష్టకరం. ఏదిఏమైనా ఎంత కాలమీ కంచిగరుడసేవ అంటూ కార్యకర్తలు నిరాశా నిస్పృహల్లోనే మునిగితేలుతున్నారు.

ఒక్క శత్రువు కూడా లేని వాడికి ఒక్క మిత్రుడు కూడా ఉండడు.



ఆల్ఫ్రెడ్ టెనిసన్

స్నేహితుడైనప్పటికీ అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### విద్యార్థుల పేర్ల తొలగింపు వివాదం

బీహార్ రాష్ట్రంలో పాఠశాలకు హాజరుకాని లక్షలాది మంది విద్యార్థుల పేర్లను పాఠశాల నుంచి తొలగించాలని తీసుకున్న నిర్ణయంపై వివాదం కొనసాగుతుంది. బీహార్‌లో ఉన్న 75వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలల్లో గత కొన్ని నెలలుగా హాజరు శాతంతగ్గుతుంది. దీంతో పాఠశాలలను తనిఖీచేసిన విద్యాశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి వరుసగా 15రోజులపాటు పాఠశాలకు హాజరు కాలేకపోయినా, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదు చేసుకున్నా, సంక్షేమ పథకాల లబ్ధికోసం చేరి పాఠశాలకు రాకపోయిన విద్యార్థుల పేర్లను గుర్తించి తొలగించాలని సూచించారు. సర్వే చేసిన అధికారులు దాదాపు 20.6లక్షలమంది పేర్లను తొలగించారు. వీరిలో వచ్చేయేడాది బోర్డు పరీక్షలు రాయాల్సి ఉన్న 2.66 లక్షల మందికూడా ఉన్నారు. ఈచర్యను విద్యార్థులు, తల్లి దండ్రులు తప్పుపడుతున్నారు. ఈ విషయంపై పునరాలోచన జరగాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి,కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్ల నిర్మాణం వెంటనే జరగాలి

చాలా చోట్ల బిటి రోడ్లనిర్మాణం కోసం కంకర వేసి పెట్టారు. కంకర అలాగే ఉండటంవల్ల ఆరోడ్లపై తిరిగే వాహనాలు దెబ్బతింటున్నాయి. బిటి రోడ్ల నిర్మాణం కోసం నిధులు విడుదల చేసి అవి పూర్తిఅయ్యే విధంగాచూడాలి. ప్రజలకు ఎదురవుతున్న అవస్థతలను ప్రభుత్వ యంత్రాంగం గమనించి సంబంధిత అధికారులతో పర్యవేక్షణ చేసి మట్టి రోడ్లు, బిటి రోడ్లుగా అయ్యేవిధంగా చూడాలి. అలాగే చాలాప్రాంతాలలో బిటి రోడ్లు దెబ్బతిన్నాయి. ఈ రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేస్తే ప్రజలు పడుతున్న అవస్థలుతొలగిపోతాయి. నిత్యంప్రజలు ప్రయాణంచేసేరోడ్లను బాగుచేయాల్సి న బాధ్యతప్రభుత్వంపై ఉంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ఫార్మసీ రంగంలో లొసుగులు

ఎంతోకాలంగా ఔషధ పరిశ్రమవారు ప్రజారోగ్యరంగ కార్యకర్తలు, దేశ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన జనవిశ్వాస్ బిల్లు పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. కాగా ఈ బిల్లు మొత్తం మీద నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. గతకొన్నేళ్లుగా 1094 నాటి డ్రగ్స్ అండ్ ఫార్మసీ చట్టంలోని అనేక లొసుగుల కారణంగా దేశంలో కల్తీ మందులు, నాసిరకం ఔషధాల తయారీకి దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో అటువంటి ప్రవృత్తికి అడ్డుకట్ట వేస్తుందనుకున్న సదరు బిల్లు మొత్తం మీద నిరుత్సాహపరచింది.

-ఎన్.రాములు, తిరుపతి

### మూడేళ్లు అయినా మారని ధరణి

సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో అన్ని రాజకీయ పార్టీలు దాన్ని రద్దు చేస్తామని ప్రకటిస్తుంటే, దాన్ని సృష్టించి ఆర్థిక వనరుగా వాడుకుంటున్న అధికార బిఆర్ఎస్ మాత్రం దాని టాపిక్ తీయకుండానే ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించడం, ప్రచారంచేయడం ఆశ్చర్యంకలిగిస్తోంది. ధరణి ప్రారంభించి మూడేళ్ల అయినా ఇప్పటివరకు ఇంకా 30 సమస్యలతో వెబ్ సైట్ కొట్టుమిట్టాడుతోంది. ధరణిసమస్యలతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ధరణిని ప్రభుత్వం ఆధునీకరించి దానిలోని మాడ్యూల్ తప్పుల్ని సరిదిద్దాలి. లేదం టే పూర్తిగారద్దుచేసి పాతపద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### అప్పు చేసి పప్పు కూడు

తెలంగాణలోఉచితాలు మరీఎక్కువగా ఉన్నాయి. దళితబంధు, రైతుబంధు, ఆ బంధు, ఈబంధు అంటూ రకరకాల బంధుల పేరుతో కెసిఆర్ అందరికి డబ్బులు ఇచ్చేస్తున్నారు. ఇదీకాక సంక్షేమపథకాల కోసం చాలా డబ్బు ఖర్చు చేస్తున్నారు. తాము ఉచితాలకు వ్యతిరేకం అని చెబుతూనే బిజెపి కూడా ప్రజలకు తాయిలాలు అందించే ప్రయత్నాలు చేస్తోంది. కెసిఆర్ లానే ఆ పార్టీ కూడా ప్రజలకు డబ్బులను ఇస్తోంది. రైతులకు, మహిళల బ్యాంకు ఖాతాల్లో డబ్బులువేస్తోంది. సంక్షేమ పథకాలు అందిస్తోంది. ఓట్లకోసమో, అధికారంకోసమో ప్రజలపై ప్రేమ ఉన్నట్లు నటిస్తోంది. ఎన్నికల ముందు ఇబ్బడిముబ్బడిగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తోంది. కెసిఆర్ అందరికి అన్ని చిటికెలో అందచేస్తున్నారు. అయితే తమ సొంత డబ్బుతో కాదు. అప్పు చేసి లెక్కలేనన్ని ఉచిత సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం ఇన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఏంటి?

-మిథునం, హైదరాబాద్

### నాయకుల తీరు మారాలి!

నాయకులు అనేవారు సామాన్య, పేద ప్రజానీకానికి పెన్నిధిగా నిలవాలి గాని వారి పాలిట శాపంగా మారకూడదు. ఈ రోజు మీరు అనుభవించే పదవులు శాశ్వతం కాదు. వాటిని అడ్డం పెట్టుకొని, మీ సొంత సొత్తుగా భావించి సామాన్య, పేద ప్రజానీకంపై ఎవరైనా నాయకులు అరాచకాలు చేస్తే అయిన దానికి కానిదానికి వేధింపులకు గురిచేస్తే మాత్రం మీరు ప్రజల దృష్టిలోఒక దౌర్జన్యకారులుగా, అప్రజాస్వామిక శక్తులుగా, అభివృద్ధి నిరోధకులుగా మిగిలిపోతారు అనేది ఎవరు కాదనలేని అక్షర సత్యం. కాబట్టి అలాంటి దయనీయమైన పరిస్థితి రాకుండా ప్రజల ఆధారాభిమానాలు ఎల్లవేళలా లభించాలి.

-బి.మధు, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పాలక విధానాలతో దిగజారుతున్న వైద్యవిద్య ప్రతిష్ట

**ఎంబిబిఎస్ కోర్సు వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత గతంలో 50 శాతం మార్కులు సాధించిన వారిని మాత్రమే ఉత్తీర్ణులుగా పరిగణించే వారు. కానీ ఇటీవల ఎంబిబిఎస్ ఉత్తీర్ణతను 40 శాతానికి తగ్గించారు. ప్రతిష్టాత్మకమైన వైద్యవిద్య పరీక్షలకు సాధారణ పరీక్షలలో వలె ఉత్తీర్ణత శాతం తగ్గించడం ఏమీ అవసరమో కమిషన్‌కే తెలియాలి. ఇలా జాతీయ వైద్యకమిషన్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వైద్యవిద్యను సరళీకరిస్తూ, ప్రైవేటైజేషన్ కార్పొరేటీకరణ గావించేందుకు పలుఅసంబద్ధ అసమంజస నిర్ణయాలు తీసుకోవడం కొన్నింటిని సవరించుకోవడం, కొన్నింటిని అమలు చేయాలనుకోవడం సామాన్యులను వైద్యవిద్యకు దూరం చేసే ప్రయత్నం. ఇలాంటి తరుణంలో వైద్యవిద్య సామాన్యులకు అందని ద్రాక్షలా, సంపన్నులకు అంగడి సరుకులాగా మారిపోయింది.**



తండ సదానందం

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. ఆరోగ్యవంతులుగా ఉన్నా వారితోనే ఆరోగ్యవంతమైన సమాజం, తద్వారా దేశాభివృద్ధి పెంపొందించబడుతుంది. అనారోగ్యవంతమైన సమాజంతో దేశాభివృద్ధి మందగిస్తుంది. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అత్యుత్తమ వైద్యవిద్య విధానం పటిష్టంగా, పక్కాప్రణాళికతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడినదిగా ఉండాలి. మనదేశంలో వైద్యవిద్య విధానాన్ని చక్కదిద్దేందుకు విధి విధానాలను నియంత్రించేందుకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను 1933లో స్థాపించారు. నీతి ఆయోగ్ సిఫారసుల మేరకు సెప్టెంబర్ 2020లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేసి జాతీయ మెడికల్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిషన్ ఏర్పాటు నుండి గత విధానాలను సాఫీగా నడుస్తున్న పద్ధతిని తలకిందులు చేసేవిధంగా అనేక అసంబద్ధ విధి విధానాలు ప్రకటించడం, అభాసుపాలవుతూ వెనక్కి తీసుకోవడం తరచుగా జరుగుతుంది. ఈ అసంబద్ధ విధానాలను భరించలేక వైద్య విద్యార్థులు కోర్టుమెట్లు ఎక్కుతున్నారు. దీంతో ప్రతి ప్రక్రియలో జాప్యంపెరిగింది. కొన్నిసార్లు విలువైన విద్యాసంవత్సరాలు కోల్పోవడం జరుగుతుంది. మనదేశంలో 29 రాష్ట్రాలు 8 కేంద్రపాలిత ప్రాంతాలు కలవు. వైద్యవిద్య ప్రవేశాల కోసం గతంలో ఏ రాష్ట్రంవారు, ఆ రాష్ట్ర పరిధిలోనే వారు అనుసరిస్తున్న విద్యా విధానం ప్రకారం సొంతంగా ప్రవేశపరీక్షలు నిర్వహించి, ఆ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రపరిధిలోని రిజర్వేషన్ల ప్రకారం ప్రవేశం కల్పించే వారు. ప్రవేశపరీక్ష స్థానిక భాషలో విద్యార్థులు చదివిన మాధ్యం ప్రకారం ఉండేది. ఈ విధానంలో గ్రామీణ ప్రాంతాల వారుకూడా పోటీపడే అవకాశం ఉండేది. ప్రస్తుతం దేశమంతా ఒకేస్థాయి పరీక్ష నిర్వహించుటకు నీట్ యూజి, నీట్ పిజి పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. నీట్ యూజి పరీక్షలలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన వారు రాణించలేకపోతున్నారు. నీట్ కేవలం పట్టణ ప్రాంతాలవారికి అనుకూలంగా ఉందనే విమర్శలు కూడా తలెత్తుతున్నాయి. దీంతోతమిళనాడు రాష్ట్రం నీట్ పరీక్ష నుండి తమను మినహాయించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. ఆది నుంచి కూడా నీట్ ప్రవేశ పరీక్షను వ్యతిరేకిస్తూ వస్తుంది. ఈ యేడాది నీట్ దరఖాస్తులపరంగా తమిళనాడు మూడో స్థానంలో నిలిచినా ఉత్తీర్ణులైన వారిలో ముఖ్యంగా ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్నవారిలో 30 శాతం మాత్రమే ఉన్నారని, 99 శాతం మంచి కోచింగ్ సెంటర్లలో ఫీజులు చెల్లించి శిక్షణ తీసుకున్న వారికే సంవత్సరాల తరబడి కూర్చొని చదివిన వారే ఉత్తీర్ణులు అయ్యే అవకాశం ఉందని పరిశీలనలు చెబుతున్నాయి. కనుక నీట్ గ్రామీణ విద్యార్థులను వైద్యవిద్యకు దూరం చేసే విధంగా ప్రతిబంధకంగా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నీట్ అర్హత సాధించలేక ఎందరో విద్యార్థులు దేశవ్యాప్తంగా బలవన్మరణాలకు పాల్పడడం అత్యంత విషాదకరం. ఒక తమిళనాడు రాష్ట్రంలోనే నీట్ అర్హత సాధించలేదని ఆందోళనతో తీవ్రఒత్తిడితో 16 మంది ప్రాణాలు తీసుకున్నారని ఆ రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అందువల్ల తమిళనాడు రాష్ట్రాన్ని నీట్ నుండి మినహాయించాలని తీవ్ర ఉద్యమంకొనసాగుతుంది. డిఎంకె ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీట్ ఎగ్జాంపై మద్రాస్‌హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఏకేరాజన్ ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది. ఆ కమిటీ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నీట్‌ప్రవేశ పరీక్ష వైద్యవిద్యలో ప్రవేశించేందుకు ఒక గుదిబండగా మారిందని తేల్చివేసింది. నీట్ పాఠ్యాంశాలకు రాష్ట్రబోర్డు ప్రణాళికలకు చాలా వ్యత్యాసం ఉందని, ఇలా వేర్వేరు విధానాల్లో చదవడం కష్టతరమని నీట్ ప్రవేశపరీక్ష సామాజిక న్యాయానికి విరుద్ధంగా నిర్వహిస్తున్నారని, భారతదేశానికి పనికిరాదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. నీట్ ప్రవేశపరీక్షను వ్యతిరేకిస్తున్న తరుణంలో నీట్ 2024 పరీక్షకు ఒత్తిడి తగ్గించేందుకని సిలబస్ కుదింపు చేయడం కోస



మెరుపు. నీట్‌పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి కౌన్సిలింగ్ దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉంటుంది. దేశంలోని అన్నిరాష్ట్రాలలో ప్రభుత్వ కళాశాలలోని సీట్లలో 15 శాతం సీట్లను ఆల్ ఇండియా కోటాలో భర్తీ చేస్తారు. ఈ భర్తీ చేసే విధానం అయోమయంగా, పారదర్శకంగా ఉండడం లేదు. రిజర్వేషన్ల నిబంధనలు సరిగ్గా పాటించడం లేదు. సీట్ల భర్తీకోసం దేశవ్యాప్తంగా వెబ్‌ఆప్షన్స్ పెట్టుకోవడం పెద్ద ప్రహసనం. ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. ఏమైనా సందేహాలు ఉంటే వాటిని తీర్చుకునే మార్గం ఏమీ లేదు. కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు వెబ్‌సైట్లుసరిగా పనిచేయకపోయినా విలువైనసమయం, డబ్బు, సీటు అన్ని కోల్పోవల్సి వస్తుంది. గత సంవత్సరం ఒబిసిలకు 27శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని, ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని పలుమార్లు ప్రధానమంత్రి చెప్పినను పాటించినట్లు కనబడడంలేదు. ఢిల్లీ కేంద్రంగా ఈ కౌన్సిలింగ్ నిర్వహించడంతో ప్రతిభ కలిగిన వారు మంచి ర్యాంక్‌వచ్చినవారు రిజర్వేషన్ ఫలాలను పొందాలనుకున్నవారు సాధ్యపడక ఆల్ ఇండియా కోటాలో మంచి కాలేజీలో సీటు పొందలేకపోతున్నారు. గతంలో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కాలేజీల అనుమతి శాస్త్రీయంగా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించి ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే ఆ కాలేజీకి అనుమతినిచ్చి అడ్మిషన్ల ప్రక్రియలో చోటుకల్పించేది. కానీ ప్రస్తుతం జాతీయ వైద్యకమిటీ కాలేజీలకు అనుమతి ఇచ్చే నియమనిబంధనలలో పలు సడలింపునిచ్చింది. గత విధానం ప్రకారం అడ్మిషన్ల ప్రక్రియకు ముందే తనిఖీచేపట్టి తగిన ప్రమాణాలు నియమనిబంధనలు అనుసరించి అన్ని వసతులు కలిగిన కాలేజీలకే అడ్మిషన్లు చేసుకునే అవకాశంకల్పించేది. కానీ గత విద్యాసంత్సరం నుండి కాలేజీల నుండి అడ్మిషన్ల ప్రక్రియకు ముందుగా హామీపత్రాలు తీసుకొని అనుమతిస్తారు. అడ్మిషన్లు పూర్తయిన తర్వాత ఆ హామీ పత్రాల మేరకు కాలేజీలో వసతులు ఉన్నాయో లేవో తగినంత మంది ప్రొఫెసర్లు ఉన్నారో లేదో అని పరిశీలించి సరిగ్గా లేనట్లయితే అనుమతి నిరాకరించడం జరుగుతుంది. వాటిలో చేరిన వారిని వేరే కళాశాలలో సర్దుబాటు చేయవలసిందిగాజాతీయ వైద్య కమిషన్ ఆదేశాలు ఇస్తుంది. ఇది చాలా ఇబ్బందికరమైన అంశం. కాలేజీ యాజమాన్యాలు కోర్టుకెక్కుతున్నాయి. మిగతా కళాశాలలో సర్దుబాటు చేయడానికి ఆరోగ్య విశ్వవిద్యాలయాలు తత్సారం చేస్తున్నాయి. కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులు చెల్లించిన ఫీజులను చెల్లించడానికి నిరాకరిస్తున్నాయి. పిజి వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగా వైద్యవిద్య ప్రతిష్టను దిగజార్చేదిగా ఉండడం ఆశ్చర్యకరం. అన్ని విభాగాల్లోనూ సీట్లు భర్తీ కావడం లేదని 100 శాతం సీట్ల భర్తీ లక్ష్యంగా నీట్ పిజి 2023 కౌన్సిలింగ్ అర్హత సున్నా కటాఫ్‌గా చేయడం జరిగింది. దీంతో 800 మార్కులకు నిర్వహించిన పరీక్షలో ఎటువంటిమార్కులు సంపాదించకపోయినా సీట్ల కోసం కౌన్సిలింగ్‌లో పోటీ పడగలిగే అవకాశం అభ్యర్థికి దక్కింది. దేశంలో కొత్త కాలేజీల ఏర్పాటుకు జనాభాతో లింకు పెట్టడం విడ్డూరం. జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి 10 లక్షల జనాభాకు 100 సీట్లతో మాత్రమే నూతన మెడికల్ కాలేజీ మంజూరు చేస్తామని నిర్ణయం. దేశవ్యాప్తంగా ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో తీవ్ర కలకలం చెలరేగింది. తెలంగాణలో 3.5 కోట్ల జనాభాకు 3500 సీట్లుమాత్రమే ఉండాలి. కానీ ప్రస్తుతం మనరాష్ట్రంలో 56 ప్రభుత్వ ప్రైవేట్ కాలేజీలలో మొత్తం 8515 ఎంబిబిఎస్‌సీట్లు ఉన్నాయి. అదేవిధంగా తమిళనాడు రాష్ట్రంలో అత్యధికంగా 74 కాలేజీలు, కర్ణాటకలో70, ఉత్తరప్రదేశ్‌లో 68, మహారాష్ట్రలో 67 కాలేజీలున్నాయి. కనుక ఇక ముందు ఈ రాష్ట్రాలలో కాలేజీలు నెలకొల్పడానికి అనుమతి లభించదు. ఎన్ఎంసి తాజా నిబంధనల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలుగచేస్తుంది. అదనపు మెడిసిన్ సీట్ల అవసరం ఉన్నప్పుడు దానిని తీర్చేందుకు స్తోమత కలిగిన రాష్ట్రాలు ముందుకు వస్తున్నప్పుడు తాజా నిబంధనతో ప్రతిబంధకాలు సృష్టించడం ఎందుకు? ఎంబిబిఎస్ కోర్సు వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణత గతంలో 50 శాతం మార్కులు సాధించిన వారిని మాత్రమే ఉత్తీర్ణులుగా పరిగణించే వారు. కానీ ఇటీవల ఎంబిబిఎస్ ఉత్తీర్ణతను 40 శాతానికి తగ్గించారు. ప్రతిష్టాత్మకమైన వైద్యవిద్య పరీక్షలకు సాధారణ పరీక్షలలో వలె ఉత్తీర్ణత శాతం తగ్గించడం ఏమీ అవసరమో కమిషన్‌కే తెలియాలి. ఇలా జాతీయ వైద్యకమిషన్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వైద్యవిద్యను సరళీకరిస్తూ, ప్రైవేటైజేషన్ కార్పొరేటీకరణ గావించేందుకు పలుఅసంబద్ధ అసమంజస నిర్ణయాలు తీసుకోవడం కొన్నింటిని సవరించుకోవడం, కొన్నింటిని అమలు చేయాలనుకోవడం సామాన్యులను వైద్యవిద్యకు దూరం చేసే ప్రయత్నం. ఇలాంటి తరుణంలో వైద్యవిద్య సామాన్యులకు అందని ద్రాక్షలా, సంపన్నులకు అంగడి సరుకులాగా మారిపోయింది. ●

# నిరుద్యోగులకు భరోసా కల్పించేదెవరు?

**ఫిరోజ్ ఖాన్**

భయంతోనో, ఒత్తిడితోనో, ఆందోళనతోనో చేసుకునే ఆత్మహత్యలన్నీ సామాజిక హత్యలే అంటాడు ఫ్రెడరిక్ ఎంగెల్స్. దేశంలో, రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న నిరుద్యోగుల ఆత్మహత్యలు చూస్తుంటే ఇవి నిజమేననిపిస్తున్నది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాల్సి న పాలకులు పట్టించుకోవడం లేదు. సరైన సొల్యూషన్స్ చూపించాల్సి న విపక్షాలు, దీన్ని రాజకీయ అంశంగా వాడుకుంటున్నాయి. దీంతో యువతలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. అయితే ఈ సూసైడ్స్‌ను ఆపడానికి, నిరుద్యోగుల్లో భరోసా కల్పించడానికి చేపట్టాల్సి న చర్యలపై మాత్రం సరైన చర్చలు జరగడం లేదు. దేశంలో ప్రతియేడు నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. దీనిపై పార్లమెంట్ స్థాయి సంఘం సైతం ఆందోళన వ్యక్తంచేసింది. రైతుల ఆత్మహత్యలను జాతీయ సంక్షోభంగా అభివర్ణిస్తున్నప్పటికీ విద్యార్థుల మరణాలు మాత్రం ఎవ్వరిదృష్టినీ ఆకర్షించడం లేదని పేర్కొంది. కాగా 1995 తర్వాత నిరుద్యోగుల ఆత్మహత్యలు రెట్టింపయ్యాయి. నేషనల్ రికార్డుబ్యూరో విడుదలచేసిన డేటా ప్రకారం 2019లో దేశవ్యాప్తంగా 1,39,123 మంది ఆత్మహ్యలు చేసుకోగా, వీటిలో 14,019 మంది నిరుద్యోగులే ఉన్నారు. 2018లో 1,34,516 మంది ఆత్మహత్య చేసుకోగా, వీటిలో 12,936 (9.6శాతం) నిరుద్యోగులు ఉన్నారు. 2017లో 1,29,788 మంది ఆత్మహత్య చేసుకున్న వారిలో నిరుద్యోగుల శాతం 8.2 కాగా, 2014లో 7.5 శాతముంది కాగా, 2021లో రైతుల ఆత్మహత్యల సంఖ్య 10,881ఉంటే ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల సంఖ్య 13089 ఉందని పార్లమెంట్ స్థాయి సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో 80,039 పోస్టులు ఖాళీలున్నాయని సిఎం ప్రకటించారు. 11,103 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ప్రకటించారు. మొత్తంగా ఈ రెండు కలుపుకుని 91,142 పోస్టులు భర్తీ అవుతాయని చెప్పారు. ఆ తర్వాత వరుసగా గ్రూప్స్, టీఆర్టీ, ఎస్ఐ, కానిస్టేబుల్‌సహా వివిధ పోస్టులకు నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ మొదలైంది. పరీక్ష నిర్వహించిన తర్వాత పేపర్‌లీకేజీ కారణంగా గ్రూప్ -1 రద్దయింది. ఆ తర్వాత మరోసారి పరీక్ష నిర్వహించగా, బయోమెట్రిక్ తీసుకోలేదన్న వివాదంతో మరోసారి పరీక్షను రద్దుచేయాలని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-2 పరీక్ష ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడింది. నవంబర్‌లో జరగాల్సి న డిఎస్సీని కూడా వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో అన్ని రకాల పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న సుమారు 30 లక్షల మంది నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహాలకు లోనవుతున్నది. ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి ఆ తర్వాత పట్టించుకోవడం మానేస్తున్నాయి. గత ఎలక్షన్ టైమ్‌లో నిరుద్యోగ యువతకు రూ.3,016 భృతి ఇస్తామని బిఆర్ఎస్ హామీ ఇచ్చింది. 2019-20 బడ్జెట్‌లోరూ.1,810 కోట్లుకేటాయించినా ఆ తర్వాత ఆ హామీని నెరవేర్చలేకపోయింది. దీంతో యువతను ఓటు బ్యాంకుగా చూస్తున్న వివిధ పార్టీలు, ఈ ఎన్నికల సమయంలోనూ అనేక హామీలు ఇస్తున్నా, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అనే మీమాంసలో యువత ఉన్నది. పార్లమెంట్ స్థాయి సంఘం సూచించిన విధంగా పోటీ పరీక్షల్లో విఫలమైనవారికి ప్రభుత్వాలు ప్రత్యేకకౌన్సిలింగ్ సెంటర్ల అందుబాటులో ఉంచితేమంచిది. అలాగే మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రత్యేకఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి న అవసరమున్నది. మరోవైపు ఆత్మహత్యలకు దారితీస్తున్న కారణాలు, ధోరణులను కనిపెట్టడానికి ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ఏ సమస్యకైనా ఆత్మహత్య అనేది పరిష్కారం కాదని యువతలో నమ్మకం నింపగలిగేది సమాజం మాత్రమే. ●

# త్రిముఖ పోటీలో ఎవరికి ఎవరు బి టీం?

**డాక్టర్ తిరునావారి శేషు**

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోతున్న ఎన్నికలలో రాజకీయ పార్టీల విమర్శలలో బి టీం అనే విమర్శ ప్రధానంగా విస్తృతంగా వినపడుతుంది. ఈసారి ఎన్నికలలో బి టీం అనే ప్రధాన విమర్శనాస్త్రం ఏ పార్టీకి నష్టం చేయబోతుంది, ఏ పార్టీ లాభపడుతుందనే చర్చ కూడా రాజకీయ వర్గాలలో జరుగుతుంది. గత రెండు శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ద్విముఖ పోరుజరగడం వలన పెద్దగా ఇలాంటి ఆరోపణలు రాలేదు. కానీ మూడోసారి జరగబోతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో త్రిముఖపోరు జరగబోతున్న నేపథ్యంలో గతంలో వినపడిన కోవర్టులు అనే విమర్శస్థానంలో బి టీం అనే విమర్శ గేమ్‌చేంజర్‌గా మారబోతుందా అనే విశ్లేషణలుకూడా జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రధాన పోటీదారులైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మూడు పార్టీలు ఇప్పటికే ప్రారంభమైన ప్రచారంలో బి టీం అనే విమర్శను పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళుతున్నాయి. మూడు పార్టీలు ఒకరిపై ఒకరు బి టీం అనే ఆరోపణలు చేసుకుంటున్న నేపథ్యంలో ప్రజలలో కూడా ఈ విషయంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. బిఆర్ఎస్‌కి బిజెపికి మధ్య అంతర్గత ఒప్పందం ఉంది. బిఆర్ఎస్ కేంద్రంలోని బిజెపికి బి టీంగా వ్యవహరిస్తుందనే ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లగలిగింది. ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌లో ఆరోపణలుఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కుమార్తె కల్వకుంట్ల కవితను అరెస్టు చేయకపోవడానికి ప్రధాన కారణం రెండు పార్టీల మధ్యఉన్న అవగాహన అని కాంగ్రెస్‌పార్టీ ప్రధానంగా ఆరోపిస్తుంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో అవగాహనతో పనిచేస్తున్న బిఆర్ఎస్, ఎంఐఎంల బంధాన్ని కూడా చూపెడుతూ బీహార్, బెంగాల్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలో కాంగ్రెస్‌ని ఓడించడానికి ఎంఐఎం భారతీయ జనతాపార్టీకి సహకరించిందనే ఆరోపణలు చేస్తూ బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు రెండుబిజెపికి బి టీంగా పనిచేస్తున్నాయనే ఆరోపణలను కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేస్తుంది. రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు బిఆర్ఎస్, ఎంఐఎంలు బిజెపికి బి టీంగా వ్యవహరిస్తున్నాయి అని బలంగా ప్రచారంచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న బి టీం ఆరోపణలను బిజెపి తిప్పి కొట్టలేకపోతుందనే అభిప్రాయం రాజకీయ వర్గాలలో వ్యక్తం అవుతుంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులైన ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, వినయ్ నాయర్, సంజయ్ సింగ్‌లను అరెస్టు చేసి కవితను అరెస్టు చేయకపోవడంతో బిజెపిపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. అయితే బి టీం ఆరోపణలను తిప్పి కొట్టడానికి గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు రాష్ట్రస్థాయిలో పొత్తుపెట్టుకుని ప్రభుత్వాలలో భాగస్వాములైన విషయాలను బయటకు తీస్తూ కాంగ్రెస్ బిఆర్ఎస్, ఎంఐఎం డిఎన్ఏ ఒక్కటే అని బిజెపి విమర్శిస్తుంది. బిఆర్ఎస్‌తో బిజెపి ఎప్పుడు కలిసే అవకాశంలేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా పదేపదే ప్రస్తావించాల్సి వస్తుందంటే బిఆర్ఎస్, బిజెపికి బి టీం అనే ఆరోపణ బిజెపిని ఎంత ఉక్కిరిబిక్కిరి చేస్తుందో అర్థంచేసుకోవచ్చు. తెలంగాణ నుండి వచ్చిన డబ్బులతోటే కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ గెలిచింది. కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ గెలుపులో బిఆర్ఎస్‌సహకరించింది అనే విమర్శలను స్వాక్షాత్తు ప్రధానమంత్రి చేస్తుండటం విశేషం. బిఆర్ఎస్ బిజెపికి బి టీం అని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు బిఆర్ఎస్ కాంగ్రెస్‌కి బి టీం అని బిజెపి చేస్తున్న ఆరోపణల మధ్య బిఆర్ఎస్ ఆత్మరక్షణలో పడిపోయింది. కాబట్టే మేము ఎవరికీ బి టీం కాదు. మేము ప్రజలకి ఏటీం అనే సమాధాన్ని చెప్పే ప్రయత్నం బిఆర్ఎస్ చేస్తుంది. తెలంగాణలో మేమే బలమైన పార్టీ కాబట్టి బిజెపితో కానీ కాంగ్రెస్‌తో కానీ అవగాహనకి రావలసిన అసవరం మాకు లేదని బిఆర్ఎస్ వాదిస్తుంది. రెండు పార్టీలకు సమదూరం పాటిస్తున్నాం కాబట్టే అటు ఎన్డీయే కూటమికి ఇటు ఇండియా కూటమికి దూరంగా ఉంటున్నామని చెబుతూ బి టీం ఆరోపణల నుండి బయటపడటానికి బిఆర్ఎస్ ప్రయత్నిస్తుంది. రాహుల్ బి టీం ఆరోపణలను తిప్పి కొట్టే క్రమంలో కాంగ్రెస్ పార్టీకి దేశానికి సి టీం అని బిఆర్ఎస్ విమర్శిస్తుంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో త్రిముఖ పోరు జరగబోతున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు బిజెపి, కాంగ్రెస్ మధ్య చేలకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్, బిజెపికి బి టీం అనే బలమైన విమర్శని తన రాజకీయ అస్త్రంగా పదేపదే ఉపయోగిస్తుంది. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలకుపైగా అధికారంలో ఉన్న పాలక బిఆర్ఎస్‌పై సహజంగా ప్రజలలో కొంత వ్యతిరేకత ఏర్పడుతుంది. ఆ వ్యతిరేక ఓట్లలో చీలిక ఏర్పడితే మళ్లీ అధికార పార్టీకి అనుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుంది. కాబట్టి కాంగ్రెస్ వేస్తున్న ఎత్తుగడలలో బిటీం కీలకమైంది. ఓటు బిఆర్ఎస్‌కి వేసినా బిజెపికి వేసినా ఒకటే. రెండుపార్టీలు కలిసి పని చేస్తున్నాయి అని ప్రజలలోకి తీసుకుపోగలిగితే మెజార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు తన సొంతం చేసుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. అందుకే బి టీంని ప్రచారాస్త్రంగా వాడుకుంటుంది. అయితే ఇక్కడ మనం గమనించాల్సి న విషయం ఏమిటంటే కర్ణాటక ఎన్నికలలో జనతాదళ్ సెక్యులర్ పార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటుని చీల్చలేకపోయింది. కాబట్టి కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వాలు పనిచేయలేదని ప్రజలు భావించిన పక్షంలో ఎన్ని పార్టీలు పోటీ చేస్తున్నా ప్రజలు ఆ ప్రభుత్వాన్ని ఓడించడానికి ఎవరైతే బలంగా పనిచేస్తారోవాళ్లకు ఓటు వేసినటువంటి ఉదంతాలను చూశాం. ఇదే విధానం అన్నిసార్లు నిజమవుతుందని కూడా చెప్పలేం. గుజరాత్ ఎన్నికలలో ఆమ్‌ఆద్మీ పార్టీ చీల్చిన ఓట్లతో కాంగ్రెస్‌పార్టీ ఘోరమైన పరాజయాన్ని పొందింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండటానికి వేస్తున్న బి టీం ఎత్తుగడ కూడా ఎంత వరకు ఫలిస్తుందో ఎన్నికల ఫలితాలు వరకు వేచి చూడాల్సిందే. ఎవరు ఎవరికి బి టీం అనే గందరగోళ విషయాన్ని ఏపార్టీ ఏ విధంగా ప్రజలను నమ్మిస్తుంది. కానీ బలమైన త్రిముఖ పోరు జరిగి ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో ప్రభుత్వ ఏర్పాటుకి ఏ రెండు పార్టీలు కలిసి ముందుకు వస్తాయనేది ఆసక్తికరమైన అంశమే. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిపార్టీలు ప్రభుత్వ ఏర్పాటుకి కలిసే అవకాశమే లేదు. కాబట్టి ప్రభుత్వ ఏర్పాటుకు ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారనే విషయం కూడా ఆసక్తి రేపుతుంది. బి టీం ఆరోపణలలో కేంద్రంగా మారిన బిఆర్ఎస్ పార్టీ రేపు ప్రభుత్వ ఏర్పాటులో కూడా కీలకంగా మారే అవకాశం లేకపోలేదు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలు పుని మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సందర్భంలో ఈసారి గెలిచే పార్టీకి రాజకీయంగా అటు రాష్ట్రంలోనూ ఇటు దేశంలోనూ కలిసి వచ్చే అంశమే. ●

30-10Pg5:Layout 1 1/1/02 6:30 AM Page 1



# కేరళలో పేలుళ్లు.. ఢిల్లీ, ముంబాయి నగరాలలో హై అలర్ట్

## హైదరాబాద్‌లో భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** కేరళలో ఒక వర్గాన్ని టార్గెట్ చేసి ఆదివారం ఉదయం జరిగిన వరుస పేలుళ్ల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఆర్థిక రాజధాని ముంబాయిలో హైఅలర్ట్ ప్రకటించారు. ఇజ్రాయిల్‌పై దాడిచేసిన హమాస్ ఉగ్రవాద సంస్థకు అనుకూలంగా కేరళలో శనివారం నాడు ర్యాలీ జరగడం, ఈ ర్యాలీలో గాజా స్ట్రిప్ నుంచి హమాస్ నేత ఒకరు వర్చువల్‌గా మాట్లాడిన మరుసటి రోజే కేరళలో మూడు వరుస పేలుళ్లు సంభవించడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపిం ది. హమాస్‌కు అనుకూలంగా కేరళలో ర్యాలీ జరగడంపై బిజెపితో సహా పలు పార్టీలు విమర్శలు చేయగా దీనిపై కేంద్ర హోం శాఖ ఆరాతీస్తున్న తరుణంలోనే ఈ పే లుళ్లు జరిగాయి. కేరళలోని కొచ్చి నగరానికి పది కిలోమీటర్ల దూరంలో గల కలమస్సెరి పట్టణంలో జమ్రా ఇంటర్నేషనల్ కన్వెన్షన్, ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఒకవర్గంవారు శుక్రవారం నుంచి ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమం ఆదివారంతో ముగియనుండగా చివరి రోజు ప్రార్థనలు ఉదయం తొమ్మిది గంటలకు మొదలు కాగా ఆ సమయంలో రెండువేల మంది వరకు అక్కడ వున్నారు. టిఫిన్ బాక్స్‌లో అమర్చిన ఐఈడీబాంబు ఉదయం తొమ్మిది గంటల 40 నిమిషాల సమయంలో పేలింది. ఈ సమయంలో ఈ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు వేల మంది కళ్లు మూసుకుని ప్రార్థనలు చేస్తున్నారు. ఒకదాని తరువాత ఒకటి వరుసగా మూడు సార్లు పేలుళ్లు సంభవించినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. ఈ పేలుళ్లలో మొదటిది తీవ్రంగా వుండగా మిగతా రెండు స్వల్పంగానే వున్నాయని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో ఒకరు మరణించగా 36 మంది గాయపడ్డారు. వీరిలో ఐదుగురి పరిస్థితి తీవ్రంగా వుంది. కాగా ఈ పేలుళ్ల తరువాత కేంద్ర హోంశాఖ ఒక్కసారిగా అప్రమత్తమై జాతీయ దర్యాప్తుసంస్థ అధికారులతో పాటు నేషనల్ సెక్యూరిటీ గార్డులను రంగంలో దింపి విచారణకు ఆదేశించింది. ఈ పేలుడు ఇజ్రాయిల్ దేశస్తులకు వ్యతిరేకంగా జరిగినట్లు కేంద్ర హోంశాఖ అనుమానిస్తోంది. దీంతో ఢిల్లీతో పాటు ముంబాయిలో ఇజ్రాయిల్ దేశస్తులు వుండే ప్రాంతాలలో భద్రత కట్టుదిట్టం చేశారు. ఈ రెండు నగరాలలో ఇజ్రాయిల్ వాసులు వుండే ప్రాంతాలలో భద్రతను పెంచడంతో పాటు ఆదేశానికి చెందిన వారు ఒంటరిగా బయటకు రావద్దని హెచ్చరించారు. గతంలో గణతంత్ర దినోత్సవం సమయంలో ఇజ్రాయిల్ రాయబార కార్యాలయం అధికారుల కారువద్ద పేలుడు జరగడం తెలిసిందే. హై సెక్యూరిటీ జోన్‌గా పిలువబడే ఢిల్లీలోని ప్రధాని, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు వుండే ప్రాంతంలో జరిగిన ఈ పేలుడు అప్పట్లో సంచలనం రేపింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకున్నా భద్రతా వైఫల్యం వెలుగు చూసింది.

### నిందితుడి లొంగుబాటు

కేరళలో వరుస పేలుళ్ల ఘటనలో నిందితుడు డోమినిక్ మార్టిన్ అనే వ్యక్తి పోలీసులకు లొంగిపోయాడు. త్రిసూర్ రూరల్‌లోని కొడకరా పోలీసు స్టేషన్‌లో మార్టిన్ ఆదివారం సాయంత్రం లొంగిపోయినట్లు కేరళ శాంతిభద్రతల అదనపు డిజి అజిత్ కుమార్ మీడియాకు తెలిపారు. మార్టిన్ ఇదే ప్రాంతానికి చెందినవాడుగా ఆయన వెల్లడించారు. పేలుళ్లకు తానే బాధ్యుడినని అతను చెప్పాడని అదనపు డిజిపి తెలిపారు.

# 31న మేరా యువభారత్

## దేశవ్యాప్తంగా ప్రారంభం: మన్‌కిబాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 29:** సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా యువత కోసం అక్టోబరు 31న దేశవ్యాప్తంగా మేరా యువభారత్ వేదికను ప్రారంభించనున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించేందుకు ఇది అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఆదివారం ప్రధాని మోడీ మన్ కీ బాత్‌లో మాట్లాడారు. గత నెలలో ఢిల్లీలో ఖాదీ దుస్తుల అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగాయని, ఈ నెల పండుగ సీజన్‌లో కూడా దేశవ్యాప్తంగా ప్రజలు అధికసంఖ్యలో ఖాదీ దుస్తులు, స్థానికంగా తయారైన ఉత్పత్తులు కొనుగోలు చేశారని ప్రధాని అన్నారు. రాబోయే పండుగలకు కూడా ఇదే స్ఫూర్తితో స్థానికంగా తయారైన ఉత్పత్తులు కొనుగోలు చేయాలని దేశ ప్రజలనుకోరారు. లోకల్ ఫర్ వోకల్ నినాదానికి ఇది ఎంతో బలాన్నిస్తుందని మోడీ అభిప్రాయపడ్డారు. దేశంలోని యువత మై భారత్ జిఒవి.ఇన్‌లో తమ పేర్లను తప్పక రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. అక్టోబరు 31న దేశంలో అతిపెద్దసంస్థను ప్రారంభించబోతున్నాం.దాని పేరే మై యంగ్ ఇండియా. దేశాభివృద్ధి కోసం నిర్వహించే కార్యక్రమాల్లో యువత కీలక పాత్ర పోషించేందుకు మై భారత్ అవకాశాలను కల్పిస్తుంది. అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించేందుకు దేశంలోని యువశక్తిని ఏకీకృతం చేయడానికి ఇదో వినూత్న ప్రయత్నం అని ప్రధాని తెలిపారు. అమృత్ కలశ్ యాత్ర పేరుతో ప్రతి గ్రామం నుంచి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో అమృత్ వాటిక నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలోని వివిధ గ్రామాల నుంచి ప్రారంభమైన అమృత్‌కలశ్ యాత్ర త్వరలో ఢిల్లీకి చేరుకుంటుందన్నారు. అక్టోబరు 31 మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమెకు నివాళులు అర్పించాలని దేశ ప్రజలను కోరారు. ఇకపై ప్రతి భారతీయుడు దేశంలోని పర్యాటక స్థలాలకు వెళ్లిన ప్రతిసారి స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గాజాలో రెండో దశకు చేరిన యుద్ధం

## ఇజ్రాయెల్ ఉనికికే ఇది పరీక్ష : ప్రధాని బెంజిమన్ నెతన్యాహు





**జెరూసలేం, అక్టోబరు 29:** గాజాలోని హమాస్ ఉగ్రవాదులపై యుద్ధం రెండో దశకు చేరిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు శనివారం సాయంత్రంప్రకటించారు. భూతల పోరాటం విస్తరణతో హమాస్ స్థావరాలను ధ్వంసం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రక్షణమంత్రి గాల్లార్ ఆయన వెంట ఉన్నారు. ఈ ఆపరేషన్‌ను ఇజ్రాయెల్ వార్ కేబినెట్, సెక్యూరిటీ కెబినెట్‌ల ఏకాభిప్రాయంతో చేపట్టినట్లు పేర్కొన్నారు. అంతేకాదు.. బందీలను వెనక్కి తీసుకురావాలన్న తమ లక్ష్యానికి భిన్నంగా భూతల దాడుల ఉండవని చెప్పారు. మా కమాండర్లు, సైనికులు శత్రు భూభాగంలో ఉండి పోరాడుతున్నారు. వారికి దేశం, దేశ నాయకత్వం అండగాఉన్నాయి. మన ఉనికిని కాపాడుకొనేందుకు, ఈ ప్రపంచం నుంచి చెడును తొలగించేందుకు వారు పోరాడుతున్నారు. మానవజాతి కోసం అని కూడా నేను అంటాను. పౌరులను బందీలుగా చేసుకోవడం మానవజాతి పట్ల నేరం. మా సైనికులు యుద్ధ నేరాలకు పాల్పడ్డారనడాన్ని ఆత్మవంచనగా చెబుతాను' అని ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యానించారు. ఇటీవల హమాస్ నాయకులు పిలుపునిచ్చిన ఆల్ ఫర్ ఆల్' డీల్‌పై కూడా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందించారు. ఈ డీల్ ప్రకారం ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయాలంటే పాలస్తీనా బందీలను విడుదల చేయాలి. దీనిపై నెతన్యాహు మాట్లాడుతూ ఈ విషయమై మేం చర్చిస్తున్నాం' అని ముక్తసరిగా సమాధానం ఇచ్చారు. కేబినెట్‌లో చర్చించే ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన అంశాలను ఇక్కడ చెప్పడం భావ్యం కాదన్నారు. అంతేకాదు ఇది ఏ రకంగా ప్రయోజనకరం కాదని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ రక్షణమంత్రి గాల్లాంట్ మాట్లాడుతూ తమ ఆపరేషన్ దెబ్బకు గాజాలో భూమి కంపిస్తోందన్నారు. బందీలను వెనక్కి తీసుకురావడానికి ఇజ్రాయెల్ తన ప్రయత్నాలు మొత్తం చేస్తుందన్నారు. అది తమకు తక్కువ ప్రాధాన్యమున్న అంశం కాదని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడుల తీవ్రతకు హమాస్ దిగొచ్చి బందీలను విడుదల చేస్తుందన్నారు. శుక్రవారం రాత్రి భూతలదాడుల్లో భాగంగా ఇజ్రాయెల్ ట్యాంకు, కాంబాట్ ఇంజినీరింగ్ ఫోర్స్, ట్యాంకులు గాజాలోకి ప్రవేశించాయి. శనివారం కూడా అక్కడే ఉన్నాయి. హమాస్ కార్యకలాపాలు జరిపే ప్రాంతాల్లో ఇవి దాడులు చేపట్టాయి.

### గాజాలో ఆకలి కేకలు.. గోదాముల్లో చొరబడుతోన్న వేల మంది నిస్సహాయులు

**గాజా, అక్టోబరు 29:** గాజాను నిర్బంధించిన ఇజ్రాయెల్ దళాలు భూతల దాడులను ఉధృతం చేశాయి. దీంతో దేశం విడిచి బయటకు వెళ్లలేక అక్కడ సురక్షితంగా తలదాచుకోలేక 23 లక్షల మంది గాజా ప్రజలు మూడు వారాలుగా నలిగిపోతున్నారు. ముఖ్యంగా అన్నపానీయాలతోపాటు ఇతర అత్యవసర సామగ్రి లేక అల్లాడుతున్నారు. ఈ క్రమంలో వీరికి సాయం చేసేందుకు అంతర్జాతీయ సంస్థలు ఏర్పాటు చేసిన గోదాంలలోకి వేల మంది నిస్సహాయులు చొరబడి ఆహార పదార్థాలను తీసుకెళుతున్నారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య జరుగుతోన్న పోరు మరింత తీవ్రమవుతోంది. ఈ క్రమంలో దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న వేల మంది గాజావాసులకు అత్యవసర వస్తువులను పాలస్తీనాలోని ఐక్యరాజ్యసమితికి చెందిన సహాయ, మానవతా విభాగం అందిస్తోంది. దాని ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలను వసతి గృహాలుగా మార్చింది. వీటిల్లో వేల సంఖ్యలో పునరావాసం పొందుతున్నారు. అయితే ఇరువైపుల దాడులతో దిక్కుతోచని స్థితిలో ఉన్న గాజావాసుల కోసం ఈజిప్టు నుంచి పరిమిత స్థాయిలో సాయం అందుతోంది. ఈ క్రమంలో దీనస్థితిని ఎదుర్కొంటున్న వేలాది మంది నిస్సహాయులు గోదాంలలోకి చొరబడి గోధుమలు, పిండి, ఇతర నిత్యావసర వస్తువులు తీసుకెళ్లినట్లు యూఎన్ఆర్‌డబ్ల్యుఎ వెల్లడించింది. ఇలా గోదాముల్లోకి చొరబడటం ఆందోళనకర అంశమని, స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటుందనడానికి ఇది సంకేతమని యూఎన్ఆర్‌డబ్ల్యుఎ గాజా డైరెక్టర్ థామస్ వైట్ పేర్కొన్నారు. భయం, ఆందోళన, నిరాశతో ఉన్న గాజావాసుల్లో ఓపిక నశిస్తుందనడానికి ఇది అద్దం పడుతోందన్నారు. ఈజిప్టు నుంచి ట్రక్కుల్లో వస్తోన్న మానవతాసాయం సరిపడ స్థాయిలో లేదని, మార్కెట్లో వీటి నిల్వలు నిండుకుంటున్నాయని అన్నారు. మరోవైపు ప్రత్యేక షెల్టర్లు కిక్కిరిసిపోతున్నాయని, ఒక్కో షెల్టర్లో సాధారణం కంటే 12 రెట్లు ఎక్కువ జనం తలదాచుకుంటున్నారని అన్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య జరుగుతోన్న యుద్ధంలో భారీ స్థాయిలో ప్రాణనష్టం జరుగుతోంది. ఈ రక్తపాతానికి ముగింపు పలకాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ మరోసారి విజప్తి చేశారు. గాజాలో పరిస్థితులు గంట గంటకు క్షీణిస్తున్నాయని అంతర్జాతీయ మానవతా సాయం అవసరమైన వేళ ఇజ్రాయెల్ సైనిక దాడులు పెరగడం పట్ల చింతిస్తున్నానని అన్నారు.

# ప్రజలు చనిపోతున్నారు, చర్చలు జరపండి : బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో



**మిన్స్క్, అక్టోబరు 29:** రష్యా ప్రత్యేక సైనిక చర్య పేరిట కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌పై భీకర దాడులు చేస్తోంది. అదే తీరులో ఉక్రెయిన్ కూడా స్పందిస్తోంది. ఈ యుద్ధంతో ఏ దేశానికి విజయం దక్కదని బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఉక్రెయిన్, రష్యా మధ్య కొన్ని నెలలుగా జరుగుతున్న ఈ యుద్ధంలో ఫలితం తేలని పరిస్థితి నెలకొందని లుకషెంకో అభిప్రాయపడ్డారు. యుద్ధం కారణంగా ఇరుదేశాలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయి. కొన్ని నెలలుగా సాగుతున్న ఈ పోరు ఫలితంగా ఎన్నో సమస్యలు తలెత్తాయి. అయినప్పటికీ, రెండుదేశాలు కూడా హోరాహోరీగా తలపడుతూనే ఉన్నాయి. దీని వల్ల ఎంతో మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ యుద్ధ ఫలితంపై ప్రతిష్టంభన నెలకొంది. ఎవరూ పూర్తిస్థాయిలో పుంజుకోలేరు. కాబట్టి, రెండు దేశాలు కూడా చర్చల ద్వారా రాజీ ఒప్పందం కుదుర్చుకోవాలి అంటూ లుకషెంకో పిలుపునిచ్చారు. యుద్ధం ప్రారంభ సమయంలో బెలారస్ మీదుగా కూడా రష్యా దళాలు ఉక్రెయిన్ వైపు వెళ్లాయి. ఆ సమయంలో తమ సరిహద్దుల నుంచి రష్యా బలగాలను వెనక్కి పంపించేయాలని ఉక్రెయిన్ కోరిందని లుకషెంకో వెల్లడించారు. ఈ అంశంపై కూడా చర్చిస్తామని అన్నారు. ఈ చర్చలకు ఎలాంటి ముందస్తు షరతులు అవసరం లేదన్నారు.



# శ్రీనగర్‌లో ఉగ్రవాదుల ఘాతుకం: ఇన్‌స్పెక్టర్‌పై కాల్పులు

**శ్రీనగర్, అక్టోబరు 29:** జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు మళ్లీ తెగబడ్డారు. శ్రీనగర్‌లోని ఈద్గా సమీపంలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్‌పై కాల్పులు జరిపారు. కాగా, ఈ కాల్పుల్లో గాయపడిన ఇన్‌స్పెక్టర్ మస్రూర్ అహ్మద్‌వనిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈద్గా మైదానంలో పిల్లలతో కలిసి క్రికెట్ ఆడుతుండగా అహ్మద్ వనిపై టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. సమాచారం తెలిసిన వెంటనే ఘటనాస్థలాన్ని భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఈద్గా పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఉగ్రవాదులు కాల్పులకు ఒక పిస్తోల్ వాడినట్లు తెలుస్తోందని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని కశ్మీర్ జోన్ పోలీసులు ఒక ట్వీట్‌లో తెలిపారు.

# పశ్చిమాసియాలో తాజా స్థితిగతులపై ప్రధాని మోడీ వాకబు

## ఈజిప్టు అధ్యక్షుడితో చర్చలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ఇజ్రాయెల్ హమాస్ ఉద్రిక్తతలపై ఉన్న ఆందోళనలను ఈజిప్టు అధ్యక్షుడితో ప్రధానమంత్రి మోడీ పంచుకున్నారు. వీలైనంత త్వరగా శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించాలని ఇరువురు నేతలు పిలుపునిచ్చారు. పశ్చిమాసియాలో రోజురోజుకు దిగజారుతున్న పరిస్థితులు మానవతా సంక్షోభంపై ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసితో ఫోన్‌లో చర్చించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉగ్రవాదం, హింస, సామాన్య పౌరుల మరణాలపై ఇరువురు నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో వారు ఈ మేరకు శుక్రవారం చర్చలు జరిపారు. పశ్చిమాసియాలో వెంటనే శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించి స్థిరత్వాన్ని సాధించాల్సిన అవసరం ఉందని మోడీ, ఎల్-సిసి పిలుపునిచ్చారు. తాజా ఉద్రిక్తతల వల్ల ప్రభావితమైన బాధితులకు మానవతా సాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. గాజాలో ఇజ్రాయెల్ సైనిక కార్యకలాపాలపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు ఈజిప్టు అధ్యక్ష కార్యాలయ అధికార ప్రతినిధి తెలిపారు. పరిస్థితులు మరింత దిగజారితే వచ్చే ముప్పుపైనా చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. సామాన్య పౌరుల జీవితాలు, ప్రాంతీయ భద్రతపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండనుందో చర్చించినట్లు తెలిపారు. ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఆకస్మికంగాదాడి చేసిన విషయం విదితమే. ఈ దాడిలో 1,400మంది మరణించారు. వీరిలో సామాన్యులే అధికమని ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ప్రతీకాంగా ఇజ్రాయెల్ సైన్యం కూడా హమాస్ నియంత్రణలో ఉన్న గాజాపై దాడి చేస్తోంది. ఇటీవలి వరకు వైమానిక దాడులు చేసిన ఇజ్రాయెల్ తాజాగా భూతలదాడులనూ ప్రారంభించింది. దీంతో నగర వీధుల్లో ఇరుపక్షాలు ప్రత్యక్షంగా పోరాటం చేస్తున్నాయి. అయితే ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో తమపౌరులు వేలాది మంది మరణించినట్లు హమాస్ చెబుతోంది. మరోవైపు గాజాకు మానవతా సాయంపై ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. తీర్మానంలో హమాస్ దాడిని ఖండిస్తూ ఎలాంటి ప్రస్తావనలేదని అందుకే ఓటింగ్‌కు గైర్హాజరయ్యామని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. గాజాలో మరణాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నాయి. ప్రత్యేకించి పిల్లలు, మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశాయి. మానవతా సంక్షోభాన్ని తప్పనిసరిగా పరిష్కరించాలని పిలుపునిచ్చాయి. మానవతా సాయం కోసం,ఘర్షణలను తగ్గించేందుకు అంతర్జాతీయ సమాజం చేస్తున్న కృషిని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశాయి.

# అంతరిక్ష కేంద్రంలో ఎలుక పిండాల అభివృద్ధి!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 29:** అంతరిక్ష అన్వేషణలో భాగంగా శాస్త్రవేత్తలు మరో సరికొత్త విషయాన్ని కను గొన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఎలుక పిండాలను అభివృద్ధి చేసి ఔరా అనిపించారు. అంత రిక్షంలో మానవుల పునరుత్పత్తి సాధ్యపడుతుందా అనే కోణంలో ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టామని జపనీస్ శాస్త్రవేత్తల బృందం వెల్లడించింది. 2021 ఆగస్టులో ఓ రాకెట్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి గడ్డకట్టిన స్థితిలో ఉన్న ఎలుక పిండాలను పంపించారు. జపాన్ ఏరోస్పేస్ ఏజెన్సీ బృందం, యమనాశి అడ్వాన్స్‌డ్ బయో టెక్నాలజీ సెంటర్‌కు చెందిన ప్రొఫెసర్ తెరుహికో వకయమా ఆ క్రతువులో పాలు పంచుకున్నారు. అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు ప్రత్యేకంగా రూపొందించిన పరికరం సాయంతో ప్రారంభదశలో ఉన్న పిండాలపై మంచును కరిగించి, వాటిని నాలుగు రోజులపాటు అంత రిక్షంలో పెంచారు. మైక్రోగ్రావిటీ పెరిగిన పరి స్థితుల్లోనూ పిండాలు అభివృద్ధి చెందాయి అని శాస్త్ర వేత్తలు తెలిపారు. గురుత్వాకర్షణశక్తి సంతానోత్పత్తిపై గణనీయమైన ప్రభావం చూపబోదని ఈ ప్రయోగం ద్వారా తెలుస్తోందనే అభిప్రాయాన్ని పరిశోధకులు వ్యక్తం చేశారు. వారు విశ్లేషించిన పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌జర్నల్ ఐసైన్సెస్‌లో ప్రచురించారు. అంతరిక్షంలో అభివృద్ధి చెందిన పిండాల డీఎన్ఎ, జన్యువుల పరిస్థితిలో ఎలాంటి గణనీయమైన మార్పులు చోటు చేసుకోలేదని పరిశోధకులు తమ పరిశో ధనా పత్రంలో పేర్కొన్నారు. భూమిపై ఉన్న ప్రయో గశాలలో బ్లాస్టోసిస్ట్‌లను విశ్లేషించిన తరువాత ఈ విషయం నిర్ధారణ అయిందని తెలిపారు. క్షీరదాలు అంతరిక్షంలోనూ అభివృద్ధి చెందగలవని నిరూపించే మొట్టమొదటి అధ్యయనం ఇదేనని యమనాశి యూనివర్సిటీ, నేషనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రికెన్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. అంతరిక్షంలో అభివృద్ధి చెందిన పిండాలను తిరిగి ఎలుకల్లో ప్రవేశపెడితే పుట్టుక సాధ్యమవుతుందా? లేదా అనే విషయాన్ని పరిశీలిస్తామని వెల్లడించాయి. భవిష్య త్తులో చేపట్టబోయే అంతరిక్ష అన్వేషణ యాత్రలకు, కాలనైజేషన్ మిషన్లకు ఈ పరిశోధన ఫలితాలు ఉపయోగపడతాయని తెలిపాయి.

# గాజాకు ఇంటర్నెట్ పునరుద్ధరించవద్దు





**జెరూసలెం, అక్టోబర్ 29:** గాజా ఇంటర్నెట్ కనెక్టివిటీ తెగిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు అంధకారంలో మగ్గుతున్నారు. ఇలాంటి సమయంలో ఇజ్రాయెల్ స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కి వార్నింగ్ ఇచ్చింది. గాజాకు స్పేస్‌ఎక్స్ శాటిలైట్‌ల ద్వారా ఇంటర్నెట్ సదుపాయం కల్పించకూడదని లేదంటే స్టార్ లింక్‌తో ఇజ్రాయెల్ ప్రభుత్వం సంబంధాలు తెంచుకుంటుందని హెచ్చరించింది. ఇందుకు సంబంధించిన కామెంట్స్ ఇప్పుడు ఎక్స్‌లో హాట్ టాపిక్ అయ్యాయి. కమ్యూనికేషన్ లింకులను ఉపయోగించుకుని హమాస్ మిలిటెంట్లు ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడవచ్చని ఆ దేశ కమ్యూనికేషన్ శాఖ మంత్రి ష్లోమో కర్హి ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ గాజా కమ్యూనికేషన్ వ్యవస్థను దెబ్బతీయడంతో దాదాపు 2.3 మిలియన్ల ప్రజలకు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. గాజాలో ఇప్పటికే పరిస్థితి దయనీయంగా మారిందని, పరిస్థితి మరింత దిగజార్చకుండ కమ్యూనికేషన్‌ని పురుద్ధరించాలని అంతర్జాతీయ మానవతా సంస్థలు కోరుతున్నాయి. కమ్యూనికేషన్ కట్ అవడం మెడికల్ ఎమర్జెన్సీ నంబర్ 101 పై ప్రభావం చూపుతుందని అన్నారు. తద్వారా వైమానిక దాడులలో గాయపడిన వారికి సహాయం చేయడానికి అంబులెన్స్‌ల రాక ఆలస్యానికి కారణమయ్యి క్షతగాత్రుల ప్రాణాలు పోయే ఛాన్స్ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎలాన్ మస్క్‌ని హెచ్చరించిన ఇజ్రాయెల్

అయితే ఇజ్రాయెల్ వార్నింగ్ పై ఎలాన్ మస్క్ స్పందించలేదు. గాజా పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ జరిపిన వైమానిక దాడుల్లో గాజా వ్యాప్తంగా ఉన్న కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కొన్నాళ్లుగా కరెంటులేక నీటికి కటకటలాడుతున్న గాజా వాసులకు ఇప్పుడు ఇంటర్నెట్ సదుపాయం నిలిచిపోయింది. సెల్‌ఫోన్లు, ల్యాండ్‌లైన్ ఫోన్లు మూగబోయాయి. ప్రపంచంతో గాజాకు సమాచార వ్యవస్థ కట్ అయింది. గాజాలో శాటిలైట్ ఫోన్లు తప్ప ఎలాంటి కమ్యూనికేషన్ వ్యవస్థ లేదు. ప్రపంచంతో గాజాకు సమాచార సంబంధాలు కట్ అయ్యాయి అని పాలస్తీనా టెలికాం కంపెనీ జవ్వాల్, వెస్ట్‌ఎండ్, గాజాలో అతిపెద్ద సెల్ ఆపరేటర్ పాల్‌టెల్ పేర్కొన్నట్లు సిఎన్ఎన్ ఓ కథనాన్ని ప్రసారం చేసింది. మరోవైపు గాజాలోని కీలక నగరాలు తుడిచిపెట్టుకుపోయాయని, ఆకాశహర్మ్యాలు నేలకూలాయని, అక్కడక్కడా మొండిగోడలే కనిపిస్తున్నాయని పేర్కొంటూ అమెరికాకు చెందిన మ్యాక్సర్ టెక్నాలజీస్ పలు ఉపగ్రహ చిత్రాలను విడుదల చేసింది. గాజాలో గ్రౌండ్ వార్‌ను సూత్రప్రాయంగా ప్రారంభించిన ఐడిఎఫ్ పూర్తిస్థాయిలో గాజాలోకి చొచ్చుకువెళ్లేందుకు అనుగుణంగా కమ్యూనికేషన్ వ్యవస్థపై దాడి చేసినట్లు స్పష్టమవుతోంది. 250 టార్గెట్లపై దాడి చేసినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. ఈ దాడుల్లో హమాస్ ఎయిర్ చీఫ్ ఇసాం అబూ రుక్బే హతమైనట్లు తెలిపింది. హమాస్‌కు చెందిన 150 సొరంగాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. గాజాలోని అతిపెద్ద ఆసుపత్రి అల్ షిఫాలో హమాస్ కీలక స్థావరం ఉన్నట్లు ఐడిఎఫ్ చెప్పింది. అందుకు సంబంధించిన ఆధారాలను మీడియాకు ఇచ్చింది. ఇజ్రాయెల్‌ను దీటుగా ఎదుర్కొంటామని హమాస్ ప్రకటించింది.తామూ సిద్ధమని అల్ ఖాసమ్ బ్రిగేడ్, పాలస్తీనా రెసిస్టెన్స్ ఫోర్సెస్ ప్రకటించాయి. మరోవైపు హమాస్ కీలకనేత గాజీ అహ్మద్ మాట్లాడుతూ కేవలం ఇజ్రాయెల్ సైన్యాన్ని లక్ష్యంగా చేసుకోవాలకున్నామని చెప్పారు. ఇజ్రాయెల్ సైనికులను మాత్రమే కిడ్నాప్ చేయాలనుకున్నట్లు తెలిపారు. ఈ దాడితో తాము పాలస్తీనా అంశాన్ని మళ్లీ తెరపైకి తెచ్చామని వ్యాఖ్యానించారు. కాగా ఇజ్రాయెల్ తన చెరలోని ఖైదీలందరినీ వదిలిపెడితే, తమ వద్ద ఉన్న బందీలను విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నామని హమాస్ సాయుధ దళం ప్రకటించింది. హమాస్ ఇలాంటి షరతులు విధించడం ఇదే తొలిసారి కాదు. ఇజ్రాయెల్ జైళ్లలో ప్రస్తుతం 10 వేల మంది పాలస్తీనియన్లు ఉన్నట్లు అంచనా.

# ఇంటి నుంచే ఓటేసిన 102 యేళ్ల బామ్మ



**ఛత్తీస్‌గఢ్, అక్టోబరు 29:** కాంకేర్ జిల్లాలో 102 యేళ్ల బామ్మ బుధియారి కౌడస్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుని ఇంటి నుంచే ఓటేశారు.ఈ జిల్లాలోని కాంకేర్, అంతాగఢ్, భానుప్రతాప్‌పుర్ నియోజకవర్గాల్లో 306 మంది ఓటర్లు 80ఏళ్లు పైబడినవారు, దివ్యాంగులు ఉన్నట్లు పోలింగ్ అధికారి శిఖర్ సోనీ తెలిపారు. వీరిలో బుధియారితోపాటు మరో 57 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. చత్తీస్గఢ్‌లో నవంబరు 7,17 తేదీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. వృద్ధులు, వికలాంగులు ముందుగా తమ ప్రాంత బూత్ లెవర్ అధికారికి సమాచారమిస్తే ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయం కల్పిస్తారు. అధికారులు ఓటరు ఇంటికి వెళ్లి ఫారం 12డీని అందచేస్తారు. ఓటరు దీన్ని పూరించి తిరిగి బిఎల్‌వోకు అందచేస్తారు. బిఎల్‌వో ఈ దరఖాస్తును ఆర్‌వోకు పంపుతారు. దరఖాస్తు ఆధారంగా వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే పోస్టల్ బ్యాలెట్ పంపిస్తారు. ఇలా ఇంటి వద్దనే ఓటు వేయాలని దరఖాస్తు చేసుకునేవారి ఇంటికి ఎన్నికలసిబ్బంది మొబైల్‌వ్యానులో చేరుకుంటారు. ఇందులో ఇద్దరు పోలింగ్ అధికారులు, ఓ వీడియోగ్రాఫర్, మరో రక్షణ అధికారి ఉంటారు. ఓటరుకు పోస్టల్ బ్యాలెట్ అందచేశాక అధికారులు నిర్దేశించిన పోలింగ్ కంపార్ట్‌మెంట్‌లో ఓటరు రహస్యంగా ఓటువేసి బ్యాలెట్ బాక్సులో వేస్తారు. ఈ వ్యవహారం మొత్తాన్ని వీడియో తీస్తారు. సాధారణ ఎన్నికలకు ఒకరోజుముందుగానే ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేస్తారు.

30-10Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:31 AM Page 1





ఆలయాధికారులకు 113 గ్రాముల బంగారు హారాన్ని, అన్నదాన పథకానికి విరాళమందిస్తున్న దాతలు

## ఆలయ కవాట ఉద్ఘాటనతో భక్తుల రద్దీ

### దుర్గమ్మకు 113 గ్రాముల బంగారు ముత్యాలహారం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ప్రధాన మరియు ఉపాలయాల కవాట ఉద్ఘాటన గావించి దేవతామూర్తులకు స్నపనాది కార్యక్రమాలు నిర్వర్తించి ఉదయం 9 గంటల నుండి భక్తులనుదర్శనానికి అనుమతించారు. ఆదివారం లోక కళ్యాణార్ధం ఆలయార్చకులు సూర్యోపాసన సేవ నిర్వర్తింపచేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతోఆలయాధికారులు భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**అన్నదాన పథకానికి విరాళాలు :** హైదరబాద్ జూబ్లీహిల్స్ కు చెందిన బి.సతీష్‌కుమార్ కుటుంబ సభ్యులతో సహా అమ్మవారి అలంకార నిమిత్తం 113గ్రాముల బంగారు ముత్యాలహారాన్ని ఆలయాధికారులకు విరాళముగా అందచేశారు. అదే క్రమంలో మాచవరానికి చెందిన రావినూతన భవానీచౌదరి రూ.1,16,116/-లు మరియు అయ్యప్పనగర్‌కు చెందిన ఎన్.ప్రవీణ్ కుమార్ రూ.1,00,001/-లు విరాళాన్ని ఆలయాధికారులకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం,వేదపండితులుఆశీర్వచనం చేసి, శేషవస్త్రము, అమ్మఎరిచిత్రపటం అందచేశారు.

## అండర్-16 సెంట్రల్ జోన్ క్రికెట్ జట్టుకు జగ్గయ్యపేట క్రీడాకారులు రాజేష్, చరణ్ ఎంపిక

**జగ్గయ్యపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఎన్ రాజేష్, జి చరణ్ అండర్-16 సెంట్రల్ జోన్ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు. బిరుదుగడ్డ విద్యాసాగర్ (బివి సాగర్) స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రికెట్ శిక్షణ పొందిన రాజేష్ స్థానిక అమ్మాణి కాలేజీలో ప్రధమ ఇంటర్ చదువుతుండగా, శ్రీనాగార్జున హైస్కూలులో 9వ తరగతి చదువుతున్న జి చరణ్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్‌గా ఎంపికైనట్లు కోచ్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. వీరు నవంబర్ 1 నుండి 10వ తేదీ వరకు నెల్లూరులో జరుగనున్న ఇంటర్ జోనల్ మ్యాచ్‌లలో నార్త్‌జోన్, సౌత్‌జోన్ జట్లతో తలపడనున్నట్లు వివరించారు.





## యువత సాంస్కృతిక, క్రీడారంగాల్లో రాణించాలి

### ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను



కూచిపూడి నాట్య ప్రదర్శనలో ప్రపంచ రికార్డు సాధించిన చిన్నారులను అభినందిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** యువతకు రాబోవు రోజుల్లో మరింతగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, తమ సామర్థ్యాలను మెరుగుపర్చుకుంటూ సాంస్కృతిక క్రీడా రంగాల్లో రాణించి ఖ్యాతి గడించాలని ప్రభుత్వవిప్, టిటిడి పాలకవర్గ సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆకాంక్షించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో ఆదివారం కలుసుకున్న ఇంటర్నేషనల్ క్లాసికల్ డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమి నిర్వహించిన కూచిపూడి నాట్యవిభాగంలో విజేతలుగా నిలిచిన చిన్నారులను ఆయన అభినందించారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన త్రినేత్ర ఆర్ట్స్ అకాడమికి చెందిన విద్యార్థులు ఐసిఎండిఏ వారు కర్నాటకలో ఈనెల 15వ తేదీన నిర్వహించిన కూచిపూడి నాట్యవిభాగంలో అయిగిరినందిని అనే గీతానికి అత్యద్భుతంగా నృత్యంచేశారు. పది మంది విద్యార్థులు పాల్గొని ప్రపంచ రికార్డు సాధించారు. అశ్రిత, భవ్యశ్రీ, కుందన ప్రియ, దక్షిణ్య, పర్మిక, చరణి ఆన్‌లైన్ నృత్య తరగతుల్లో ప్రతిభ కనపర్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావు, త్రినేత్ర ఆర్ట్స్ అకాడమి నిర్వాహకురాలు, నృత్య శిక్షణ ఉపాధ్యాయిని భారతీదేవి తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

**క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు:** యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని, వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్నారు. పెనుగంచిప్రోలు కెవిఆర్ జెడ్‌పిహెచ్‌ఎస్ లో సామినేని విశ్వనాథం-పద్మావతిల జ్ఞాపకార్థ పిసిసి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుండి నిర్వహిస్తున్న జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌లో విజేతలకు ఆదివారం ఉదయభాను బహుమతి ప్రదానంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత దేశంలోని ఏరాష్ట్రంలో కూడా లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావు, పెనుగంచిప్రోలు గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఎంపిపి అధ్యక్షులు మార్కపూడి గాంధీ, జెడ్‌పిటిసి వూట్ల నాగమణి, నాయకులు కనకపూడి భాస్కరరావు, వేల్పుల రవికుమార్, బత్తుల రామారావు, గుంటుపల్లి వాసు, గింజుపల్లి నరసయ్య, కాకాని పద్మ తదితరులు పాల్గొన్నారు.



పెనుగంచిప్రోలులో క్రికెట్ టోర్నమెంట్స్ విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

# తెలంగాణను అప్పులపాలు చేసిన ఘనత సిఎందే

### ● రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : మధుయాష్కిగౌడ్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మధుయాష్కిగౌడ్

**హైదరాబాద్ (వనస్థలిపురం), అక్టోబరు 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అండదం డలతో రెండుసార్లు ఎమ్మెల్యేగా పదవులు అనుభవించి, తన అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన మనస్త త్వం బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిదని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కిగౌడ్ విమర్శించారు. వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానికత గురించి మాట్లాడే కేటీఆర్, సుధీర్‌రెడ్డిలు ఎక్కడినుంచి వచ్చి పోటీ చేస్తున్నారో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్‌నగర్ గడ్డపై పుట్టి పెరిగిన తన గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు కానీ సుధీర్‌రెడ్డికిగానీ లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేసినప్పుడు కేటీఆర్, సుధీర్‌రెడ్డి ఎక్కడ ఉన్నారని మండపడ్డారు. తెలంగాణ ఏర్పాటుకు తన వంతు కృషి చేశానని తల్లి సోనియా గాంధీకి కల్వకుంట్ల కుటుంబం రుణపడి ఉందన్నారు. కేసీఆర్ మహబూబ్‌నగర్ నుండి, కేటీఆర్ సిరిసిల్లనుండి పోటీ చేసినప్పుడు స్థానికత గుర్తు రాలేదా అని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య దేశంలో పుట్టిన వ్యక్తి ఎక్కడినుండి అయినా ఎన్నికల్లో పోటీ చేయవచ్చని జ్ఞానం మంత్రికి తెలియదా అని విమర్శించారు. ఎల్బీనగర్లో దౌర్జన్యా లకు, భూకబ్జాలకు, అవినీతికి పాల్పడే సుధీర్‌రెడ్డికి ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. రాష్ట్రాన్ని అవినీతిమయంగా మార్చి కోట్లాది రూపా యల అప్పుల ఊబిలోకి తెచ్చిన కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు నిలదీసే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. తెలంగాణకు ముందు జనం మనం అన్న వీరు గెలిచాక ధనం మనం అంటు న్నారు. ప్రజల గుండెల్లో ఎన్ని బాధలు ఉన్న, ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేద్దామన్నా... ఎవరికీ చెప్పుకోవాలో తెలియని స్థితిలో ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు ఉన్నారని అన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కల్వకుంట్ల అవినీతిని బట్టబయలు చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రాంత బిడ్డగా మీలో ఒకడిగా ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉంటానని, ప్రజల ఆశీర్వదించి అవకాశం ఇస్తే అవినీతిలేని నియో జకవర్గంగా ఎల్బీనగర్‌ను తీర్చిదిద్దుతానన్నారు. ఈ సమావేశంలో లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్‌గౌడ్, నాయ కులు శేఖర్‌గౌడ్, కళ్లెం సుజాతరెడ్డి, వెదిరె యోగేశ్వం రెడ్డి, మకుటం సదాశివుడు, సామ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో జగ్గారెడ్డిది కీలక పాత్ర

### ● టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాబోయో అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఏర్పాటు కాబోయో కాంగ్రెస్ ప్రభుత్వంలో జగ్గారెడ్డి కీలక పాత్ర పోషించే నాయకుడని తెలంగాణపిసిసి అధ్యక్షులు రెవంత్‌రెడ్డి పెర్కోన్నారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ విజయబేరి యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో ఆమలవుతున్న పథకాలపై బిఆర్‌ఎస్ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కిరాయి పనుషులతో దుష్ప్రచారం చేస్తూందని, స్థానికులు నిలదీయడంతో అసలు విషయ బయటపడిందని అన్నారు. సిఎం కెసిఆర్‌కు సూటిగా సవాల విసురు తున్న మా కర్ణాటక ఉపముఖ్యమంత్రి విసిరిన సవాల్‌కు సిద్దామా అని ప్రశ్నిం చారు. కెసిఆర్ అవినీతిపై విచార జరిపితే కెసిఆర్‌కు కుక్కకూడే గతి అవుతుందని రెవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

లక్ష కోట్లతో నిర్మాణం చేసిన మెడిగడ్డ ప్రభుత్వ అవినీతికి నిదర్శనంగా నిలిచిందని గుర్తుచేశారు. కర్ణాటక గ్యారంటి స్కీమ్‌ల అమలును పరిశీలించడానికి, కాంగ్రెస్‌పార్టీ బస్సు సిద్దంగా ఉందని, తీసు కొని ప్రగతిభవన్‌కు రవాల్నా, ఫామ్‌హౌజ్‌కు రావాల్నా అంటూ ప్రశ్నించారు. అదే బస్సులో మేడిగడ్డ బ్యారేజిని పరిశీలించి, కర్ణాటకకు పోదామని సవాల్ విసిరారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు గడిచినా, తెలంగాణ ప్రజా ఆకాంక్షలు నెరవేరలేదని రెవంత్‌రెడ్డి ఆరోపించారు.

నిరుద్యోగులకు నిరేద్యోగబృతి, దళీతులకు 3ఎకరాలు భూమి, మహిళా సంఘాలకు పావాల వడ్డీకాలేదని, డబుల్‌బెడ్‌రూమ్‌లు, లక్ష ఎకరాలకు సాగునీరు, 12శాతం రిజర్వేషన్లు ఆమలు చేయలేదని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఆరు గ్యారంటీ స్కీమ్‌లు ఖచ్చితంగా ఆమలుచేస్తామని హామీ ఇచ్చారు. జగ్గారెడ్డిని యాబైవేల మెజారిటితో గెలిపించాలని కోరారు. సమావేశానికి ముందు మల్లికార్జునఖర్గేను హెలిప్యాడ్ నుండి పాతబస్టాండ్ గంజీమైదాన్ వరకు బైకుర్యాలీతో స్వాగతం పలికారు.



ఆదివారం సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

# జై సిబిఎన్ నినాదాలతో మార్మోగిన గచ్చిబౌలి స్టేడియం

### ఆకట్టుకున్న రాక్‌బ్యాండ్ మ్యూజిక్



చంద్రబాబుకు మద్దతుగా ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 29, ప్రభాతవార్త:** జై సిబిఎన్ అంటూ ఆది వారం గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియం మారుమ్రోగింది. చంద్ర బాబుకు మద్దతుగా, హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ సిబిఎన్ గ్రాటి ట్యూడ్ పేరిట గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు నాయుడు అభిమానులు, ఐటి ఉద్యోగులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఐ యామ్ విత్ సిబిఎన్ అంటూ నినదించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాక్‌బ్యాండ్ మ్యూజిక్ సంగీత విభావరి ఆలరించింది. అంతకుముందు ఐయామ్ విత్ సిబిఎన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తు గచ్చిబౌలి అథ్లెటిక్ స్టేడియం ట్రాక్ మీద మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. హైటెక్‌సిటీ సైబర్ టవర్స్ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఐటిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్ర మానికి పార్లమెంటు సభ్యుడు రఘురామక్రిష్ణం రాజు, మాజీ ఎంపి, నటుడు మురళీమోహన్, శేరి లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, శేరి లింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్, మాజీ ఇంటలిజెన్స్ ఐజీ వెంకటేశ్వర రావు, సినీ నిర్మాత బండ్ల గణేష్, టిడిపి నాయకులు మహాసేన రాజేష్, నటుడు, ఎమ్మెల్యే బాలక్రిష్ణ సతీమణి వసుందర, కుమార్తె తేజస్విని, బాలక్రిష్ణ కుటుంబ సభ్యులు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటి ఉద్యోగులు విజన్ 2020తో హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టినందుకు కృతజ్ఞత తెలుపుతూ ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని, వెంటనే చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సైబరాబాద్ నిర్మాణంలో చంద్రబాబు నాయుడు పాత్రను వివరిస్తూ రాక్ బ్యాండ్‌లు ప్రదర్శించిన సంగీత విభావరి సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న నటుడు, మాజీ ఎంపి మురళీమోహన్ మాట్లాడుతూ హైటెక్‌సిటీ నిర్మాణంతో ఎంతోమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడిదని అన్నారు.

సైబర్ టవర్స్ నిర్మాణం చేపట్టి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా చంద్రబాబుకు కృతజ్ఞత తెలుపాల్సింది పోయి, ఆయనను ఎటువంటి ఆధారాలు లేకుండా జైలులో పెట్టడం హేయమన్నారు. 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పనిచేసిన నాయకుడిని ఎటువంటి వసతులు లేకుండా జైలులో పెట్టడం ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తెలియజేస్తుందన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు ఎటువంటి మచ్చ లేకుండా బయటకు వస్తారని, చంద్రబాబు నాయుడు సమక్షంలో ఐటి ఉద్యోగులు మరోసారి ఇటువంటి కార్యక్రమం నిర్వహించుకోవాలని అభిలాషిం చారు. పలువురు ఐటి ఉద్యోగులు మాట్లాడుతూ నేడు తాము చేస్తున్న ఐటి ఉద్యోగాలు చంద్రబాబు నాయుడు కారణంగానే వచ్చాయని, హైదరాబాద్‌ను ఐటి నగరంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుదని అన్నారు. చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ఫార్మా రంగం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, సిబిఎన్ కృషి కారణంగానే నేడు హైదరాబాద్ కోవిడ్ వ్యాక్సిన్‌ను తయారుచేసే విధంగా అభివృద్ధి చెందిందని అన్నారు.

# రెండో రోజు టిఎస్ సెట్ పరీక్షల్లో 76 శాతం హాజరు

### నేడు ముగియనున్న పరీక్షలు
### 40,838 మంది దరఖాస్తు
### సెట్ మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్) పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం ప్రారంభమైన పరీక్షలు నేటి(సోమవారం)తో ముగియనున్నాయి. రెండో రోజైన ఆదివారం కామర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, సోషియాలజీ మరియు ఉర్దూ విభాగాల్లో మొదటి సెషన్‌లో పరీక్షలు జరిగినట్టు అధికారులు తెలిపారు.

ఉదయం 33 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. ఉదయం సెషన్‌కు 77.66 శాతం విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్ పరీఓలు 32 పరీక్షా కేంద్రాల్లఓ జరిగాయని టీఎస్ సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో సెషన్ పరీక్షకు 75.80 శాతం మంది హాజరయ్యారు. పరీక్షలకు 40,838 మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణలోని హైదరబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కర్నూల్, వైజాగ్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను రోజుకు 2 సెషన్‌లలో నిర్వహిస్తున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నారు. టీఎస్ సెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో నిర్వహించనున్నారు.

## కాంగ్రెస్ విజయభేరి బస్సుయాత్రకు బ్రేక్

**హైదరాబాద్, అక్టోబరు 29,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న విజయభేరి బస్సుయాత్ర తాత్కాలికంగా బ్రేక్ పడింది. సోమవారం భువనగిరి పార్లమెంటు పరిధిలో జనగామ, ఆలేరు, భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాత్ర నిర్వహించాల్సి వుంది. అనివార్య కారణాలతో యాత్రను వాయిదా వేస్తున్నామని టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తిరిగి ఎప్పుడు నిర్వహిస్తామన్న విషయం తరువాత తెలియజేస్తామని వివరించారు. అయితే అనివార్యకారణాల వల్లనే యాత్ర వాయిదా వేసినట్లు చెబుతున్నప్పటికి టికెట్టురాని నాయకులు తీవ్రంగా స్పందిస్తుండడం,కొందరు రాజీనామాలు చేస్తుండటంతో ముందుగా వాటిని నివారించాలని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసింది.

# వర్గీకరణకు మద్దతిచ్చే పార్టీలకే మా మద్దతు

### ● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపే పార్టీలకే తమమద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ స్పష్టం చేశారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 18న, హైదరాబాద్‌లో ఎస్సీ వర్గీకరణ కోరుతూ మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభ దేశంలోనే గుర్తుండిపోయేలా నిర్వహిస్తామని అన్నారు.

దేశంలోని ఎస్సీ ఉపకులాల వారందరు హాజరవుతారని అన్నారు. తమ మమాసభలోపు రాజకీయపార్టీలు ఎస్సీ వర్గీకరణ ఆమలుపై తమ స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తమ వైఖరి తెలియజేస్తామని అన్నారు.

ప్రధాని మోడీ, సిఎం కెసిఆర్‌లు స్వయంగా ఇచ్చిన హామీల అమలులో శ్రద్ధ చూపడం లేదని ఆదారలను చూపిం చారు.

# బిజెపి అభ్యర్థి ఈటల ఎంట్రీతో గజ్వేల్‌లో మొదలైన ఎన్నికల వార్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీమంత్రి, ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ గజ్వేల్ నియోజకవర్గంలో ఎంట్రీతో ఎన్నికల వార్ మొదలైంది. బిఆర్ ఎస్‌లో ఉన్నంత కాలం సిఎం కెసిఆర్‌తో సన్నిహితంగా ఉన్న ఈటల రాజేందర్ నాడు అదే సిఎంకు పోటీ దారుడుగా బరిలోకి దిగుతున్నారు. ఈటల రాకతో ఈ సారి గజ్వేల్ నియోజకవర్గం నీదా..నాదా అన్న రీతిలో పోరు రసవత్తరంగా సాగే పరిస్థితులు కనబడుతున్నా యని ప్రజలు చర్చించుకుం టున్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014లో గజ్వేల్ నుంచి కెసిఆర్ మొదటిసారి పోటీ చేసి విజయం సాధించి సిఎం అయ్యారు. తిరిగి 2018లో జరిగిన ఎన్నికల్లో సైతం సిఎం కెసిఆర్ గజ్వేల్ నుంచి రెండోసారి పోటీచేసి గెలుపొంది సిఎంగా బాధ్యతలు స్వీకరించారు. మూడోసారి ముచ్చటగా సిఎం కెసిఅర్ బిఅర్‌ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. ఈ క్రమంలో ఇటీవల సిఎం కెసిఅర్ శామీర్‌పేటలో గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి మీ అందరి అశీర్వాదం మరో సారి అందించాలని కోరిన విషయం తెలిసిందే. గజ్వేల్‌ని ఎంతో అభివృద్ధి చేశా..మరింత అభివృద్ధి చేయడంతోపాటు ప్రతి నెలకొమారు మీతో కలిసి సాదక బాదకలు తెలుసు కుంటానని ప్రజాప్రతినిధుల్లో, పార్టీ శ్రేణుల్లో సిఎం కెసిఅర్ కొత్త జోస్ నింపారు. కాగా ఈటల రాజేందర్ మాత్రం తనకు గజ్వేల్ నుంచి చాల యేండ్ల నుంచి అభినవభావ సంబంధాలు ఉన్నాయని..తన వ్యాపారాలు ఇక్కడ నుంచి ప్రారం భించానని ఈసారి నన్ను గెలిపించాలని పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు పిలుపునిస్తున్నారు. మొత్తం మీద ఈటెల రాజేందర్ ఎంట్రీతో గజ్వేల్ నియోజకవర్గంలో ఎన్ని కల వార్ వేడెక్కుతుంది. గజ్వేల్ నియోజక వర్గంలోని పలువురు బిఅర్‌ఎస్ మాజీ ప్రతినిధులు గాడిపల్లి భాస్కర్, సత్తయ్య, సురేష్‌గౌడ్, రాంరెడ్డి, సుభాష్‌చంద్ర బోస్, రాంచంద్రాచారిలు అ పార్టీకి రాజీనామా చేసి ఈటెల సమక్షంలో కాషాయపు కండువాలు కప్పుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు జశ్వంత్‌రెడ్డి సైతం అ పార్టీకి రాజీనామా చేసి కాషాయపు తీర్థం పుచ్చుకున్నారు. దీంతో బిఅర్‌ఎస్‌కు కొంత మేరకు దెబ్బ తగిలిందని చెప్పక తప్పదు. కాగా కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డిని అపార్టీ అధిష్టానం బరిలోకి దింపింది. నర్సారెడ్డి సైతం తానేమి తక్కువ కాదన్న రీతిలో ఎన్నికల వార్‌లోకి వెళ్తున్నారు. మొత్తం మీద గజ్వేల్‌లో గతంలో ఎన్నాడు లేనివిధంగా పోరు రసవత్తరంగా సాగే పరిస్థితులునెలకొన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



## గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని కలిసిన ఎంపీ జీవీఎల్




## జగనాసురుడి కళ్లు తెరిపిద్దాం

-టీడీపీ విశాఖ పార్లమెంటరీ ఇంచార్జి శ్రీభరత్ వెల్లడి






## నిజం గెలవాలని కళ్లకు గంతలు కొట్టుకొని నిరసన


-మాజీ మంత్రి గంటా ఆధ్వర్యంలో టీడీపీ నేతలు నిర్వహణ




# రెండు రైళ్లు ఢీ

**విజయనగరం జిల్లా కంటకాపల్లి వద్ద ఘోర ప్రమాదం**

- ఎనిమిది మంది మృతి ?
- 40 మందికి పైగా తీవ్ర గాయాలు
- విద్యుత్ వైర్లు తెగిపోవడంతో అంధకారం
- మరింత మంది మృతులు పెరిగే అవకాశం
- సహాయక చర్యలు చేపట్టిన రైల్వే అధికారులు, పోలీసులు







**విశాఖసిటీ, ప్రభాతవార్త**

కోరమండల్ రైలు ఘటన మరవకముందే మళ్ళీ విజయనగరం జిల్లాలో మరో రైలు ప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి అలమండ- కంటికాపల్లి మధ్యలో రెండు రైళ్ల ఢీ కొన్నాయి. (08504) విశాఖపట్నం-రాయగడ ప్యాసింజర్ సిగ్నల్ కోసం ఆగింది. అదే ట్రాక్‌లో వెనుక నుండి మరో పాసింజర్ రైలు (08532) పలాస నుండి విశాఖపట్నం వస్తూ రాయగడ పాసింజర్‌ను ఢీకొట్టింది. దీంతో చివరి మూడు రైలు బోగీలు పట్టాలు తప్పాయి. ప్రయాణికులు భయాందోళనకు గురైయ్యారు ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందగా 40 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇంకా ఎంత మంది కి గాయాలు అయ్యాయి, ఎంత మంది మృతి చెందారో అనేది తెలియ్యాల్సి ఉంది. చీకటికారణంగా సహాయక చర్యలకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. దీంతో విద్యుత్ వైర్లు తెగిపోవ దంతో ఆప్రాంతమంతా చీకటి అలుముకుంది. ప్రమాదంపై వివరాలు సేకరిస్తున్నామని వాల్తేరు డీఆర్ఎం తెలిపారు. ఘటనా స్థలానికి రైల్వే సిబ్బంది, పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఆంబులెన్సులు ఏర్పాటు చేసి క్షతగాత్రులను విజయనగరం ఆసుపత్రికి తరలిస్తున్నారు. ప్రమాద స్థలంలో విద్యుత్ లేకపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది. భారీగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ టీం, బలగాలు అక్కడకు బయలు దేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనాస్థలానికి విజయనగరంజిల్లా ఎస్సీ, వాల్తేరు డిఆర్ఎం, రైల్వే అధికార యంత్రాంగం చేరుకొని సహాయక చర్యలు పవర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికుల సమాచారం కోసం 83003, 83004,83005, 0891-2746330, 2744619 ఏర్పాటు చేశారు.

## టీడీపీ సూపర్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరిట హామీ ఇచ్చిన ఆరు పథకాల సూపర్ సిక్స్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. ఉత్తర నియోజకరవర్గం లో టీడీపీ నేతలు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరువ కావాలన్నారు. మాజీ సీఎం చంద్రబాబు త్వరలోనే విడుదలై మళ్ళీ ముఖ్యమంత్రి అయితీరుతారన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు -మిగతా 8లో

## ఆశేష ప్రజానీకంతో అంబరాన్నింటిన సంబరం

- ఘనంగా భీమిలిలో సామాజిక సాధికార బస్సుయాత్ర

-రూ. 900 కోట్లతో నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు : మాజీమంత్రి ముత్తంశెట్టి



**విశాఖపట్నం, అక్టో బర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిషా ్టత్మకంగా తీసుకుని చేపడుతున్న సామాజిక బస్సు యాత్ర ఉత్తరాంధ్ర జిల్లాల్లో విజయవంతంగా సాగుతోంది. ఈనెల 26 నుంచి ప్రారంభం కాగా, శనివారం భీమిలి నియోజకవర్గంలో జరిగిన యాత్రకు వేలాది మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ యాత్రకు నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. బస్సు యాత్ర -మిగతా 8లో

## ప్రజలకు మంచి చేయడానికి మళ్లీ జగన్‌నే సిఎం చేయాలి

-ఎంపి విజయ సాయిరెడ్డి



**జగదాంబ, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

ప్రజలకు మరింత మంచి చేయడానికి మళ్ళీ జగన్ రావాల్సిన అవసరం ఉందని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే (వై ఎపి నీడ్స్ జగన్) కార్యక్రంపై ఆదవారం సోషల్ మీడియాలో స్పందించారు...ఎన్నికల ముం దు ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టు కున్న ఏకైక పార్టీ దేశంలో వైసిపి మాత్రమేనని అన్నారు. పేదవాడికి సంక్షేమ పథకాలు మరింతలా అందాలంటే మళ్ళీ వైసిపి అధికారంలోకి రావాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమలులో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ప్రధమ స్థానంలో ఉందన్నారు.

**అభివృద్ధికి రోడ్ మ్యాప్:**

రాష్ట్రంలో నగరాలు, పట్టణాల్లోని రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారని విజయసాయిరెడ్డి చెప్పారు. ప్రస్తుతం వర్షాకాలం ముగియడంతో పనుల సీజన్ మొదలయ్యిందని, వివిధ దశల్లో కొనసాగుతున్న పనులను వేగంగా పూర్తిచేయడంతో పాటు ప్రత్యేక డ్రైవ్ ద్వారా రోడ్లను సుందరంగా తీర్చిదిద్దాలని సిఎం ఆదేశించినట్టు విజయసాయిరెడ్డి చెప్పారు.

## రైలు ప్రమాదంపై వైవీ సుబ్బారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి



**విశాఖసిటీ, ప్రభాతవార్త**

విజయనగరం జిల్లా అలమండ కటకాపల్లి వద్ద జరిగిన రైలు ప్రమాదంపై వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లా సన్వయ కర్త వైవీ సుబ్బారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రైల్వే అధికారులను, పోలీసులు, రెవిన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడంపై ఆయన ఆరా తీసారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. మంత్రి బొత్స సత్యనారాయణతో కూడా ఆయన మాట్లాడి వివరాలు తెలుసుకొని పలు సూచనలు చేసారు.

## చెన్నైటు సింగపూర్..వయా వైజాగ్

- ఇకపై జాలీగా ట్రిప్పులకు వెళ్లొచ్చు



**(విశాఖపట్నం,అక్టోబర్ 29, ప్రభాతవార్త)**

జ్యువెల్ ఆఫ్ ది ఈస్ట్‌కోస్ట్, టీ ఫ్ డెస్టినీ విశాఖపట్నం ఇక విహార ప్రపంచానికి కూడా సరికొత్త డెస్టినీగా అవతరించబోతోంది. అద్భుత అందాలతో పులకరింపచేసే విశాఖ నగరం మీదుగా క్రూయిజ్‌లను నడిపేందుకు అత్యంత విలాసవంతమైన కూయిజ్ షిప్పుల సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. ముల్లోకాలను మైమరిపించే అందాలు ఉన్న విశాఖ నుంచి ప్రంచంలోని పలు నగరాలకు క్రూయిజ్‌లను..నడిపేందుకు ప్రపంచ ప్రఖ్యాత క్రూయిజ్ సంస్థ లిట్లోరల్ క్రూయిజ్స్ ఆసక్తిగా ఉంది. కేవలం ఆసక్తిమాత్రమే కాదు ఆ దిశగా కార్యాచరణలోకి కూడా దిగేసింది. ఇటీవలే అద్భుతమైన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ తో విశాఖలో నిర్మించిన అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ మీదుగా డిసెంబర్ నుంచే తొలిసర్వీస్ ప్రారంభించేందుకు వడివడిగా అడుగులు వేసో ్తంది. లిట్టోరల్ క్రూయిజ్ సంస్థ లిట్లోరల్‌క్రూయిజ్స్ మొదట చెన్నై నుంచి సింగపూర్‌కు విలాసవంతమైన క్రూయిజ్‌సేవలు అందించేందుకు సిద్దమైంది. తొలి సర్వీసు నడిపేందుకు ప్రణాళికలు కూడా సిద్దంచేసిన లిట్టోరల్ తాజాగా ఆ రూట్‌ను మారు ్చచేసుకుని మరింత ఎనర్జిటిక్‌గా ముందకు వస్తోంది. ఆ కొత్త రూట్ మన విశాఖ మీదుగా ప్రారంభం కానున్న మరో క్రూయిజ్ సర్వీస్ కూడా ఆ రూట్‌లో విశాఖను కూడా కలపాలని నిర్ణయించడం విశేషం. ఆయా టూరిస్ట్ క్రూయిజ్ షిప్ ప్రతినిధులు విశాఖపట్నం పోర్టు అథారిటి అధికారులతో పాటు కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర పర్యాటక శాఖతో సంప్రదింపులు జరిపి ఒప్పందాలు కూడా కుదుర్చుకోవడం విశేషం. ఆయా క్రూయిజ్‌ల విహారానికి అవసరమైన అనుమతులు కూడా ఇచ్చేందుకు వైజాగ్ పోర్టు అంగీకారం తెలిపింది. అతి త్వరలోనే ప్రారంభం కానున్న ఈ సర్వీసుల వివరాల్ని వెల్లడించేందుకు చెన్నైకి చెందిన లిట్లోరల్ క్రూయిజ్ సంస్థ సన్నద్ధమవుతుంది.

**గ్లోబల్ మారిటైమ్ ఇండియా సమ్మిట్-2023లో ఒప్పందం..**

ముంబైలో ఈనెల 17 నుంచి 19 వరకు గ్లోబల్ మారిటైమ్ ఇండియా -మిగతా 10లో

## వచ్చే నెల 26న జరిగే రాధాకృష్ణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

వైసీపీ నేత, శాసన మండలి సభ్యుడు వంశీకృష్ణ యాదవ్




## కొండకర్ల రిసార్ట్ స్విమ్మింగ్ పూల్‌లో పడి విజయనగరం వాసి మృతి

- మద్యం మత్తులో తోసేసిన తోటి స్నేహితుడు




## గంజాయి రవాణాపై టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం

-కేజీ గంజాయి నూనె స్వాధీనం- ముగ్గురి అరెస్టు




## మోదకొండమ్మగుడికి పోటెత్తిన భక్తజనం



**మాడుగుల, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం మాడుగుల ప్రాంతం ఇలవేల్పు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్త జనం పోటెత్తారు. స్థానికులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పండుగలు చేయడంతో ఆలయ ప్రాంగణం అంతా పండుగ వాతావరణం కూడుకుంది. అయితే ప్రతీ ఆదివారం కూడా ఈ ఆలయం భక్తజనంతో సందడిగా ఉంటుంది. జిల్లా నల్గొండ నుంచి జిల్లా యాత్ర ప్రాంతాల నుంచికూడా పెద్దఎత్తున భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. అలాగే పండుగలు కూడా నిర్వహించుకుంటారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తులకు నిదర్శనం కల్పిస్తూ... అందర్నీ చల్లగా చూస్తున్న మోదకొండమ్మ అమ్మవారిని ఎన్నిసార్లు దర్శించుకున్న తనివి తీరదంటూ భక్తులు చెబుతుంటారు. దీంతో ఈ ఆలయం నిత్యం యాత్రస్థలంగా రూపుదిద్దుకుంది.

# అల్యూమినియం దిమ్మలు చోరీ...?

## -పోలీసుల అదుపులో నిందుతులు

ములగాడ,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త

అచ్చెంనాయుడులోవ టిడ్కో ఇండ్ల వద్ద అల్యూమినియం దిమ్మల చోరీ ఘటన చోటు చేసుకుంది. చోరీకి పాల్పడిన ఇద్దరు నిందుతులను మల్కాపురం పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. మల్కాపురం క్రైం పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.... .మల్కాపురం పోలీస్టేషన్ పరిధి అచ్చెన్నాయుడులోవ వద్ద ఆదివారం ఉదయం శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు తెల్లవారుజామున బహిర్భూమికని అచ్చెన్నాయుడు తోట వద్దకు వచ్చి అక్కడ తుంపలలో ఉన్న అల్యూమినియం దిమ్మలను చోరీ చేసారు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో మల్కాపురం క్రైం పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి నిందుతులను అదుపులోనికి తీసుకున్నారు. పూర్తి వివరాలు తెలియవలసిఉందని, దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

# వేగంగా వెళ్తున్న వాహనంపై కేసు నమోదు

## ఎస్ఐ టి.రఘునాధరావు

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో ఆదివారం ఎస్ఐ టి.రఘునాధరావు ఆద్వర్యంలో వాహన తనిఖీలను నిర్వహించారు. ఆటోలో అధిక లోడుతో వేగంగా వెళ్తుండగా ఆపి తనిఖీ చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. అధికలోడుతో అజాగ్రత్తతో వేగంగా వెళ్ళడంతో బాటు ఏవిధమైన వాహన రికార్డులు లేవన్నారు. సెక్షన్ 336 క్రింద కేసు నమోదు చేసామని ఎస్ఐ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ టి.రఘునాధరావు, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, హోంగార్డు అప్పారావు, ఎపియస్‌పి సిబ్బంది విధులు నిర్వహించారు.

# నేడు రెండు పంచాయతీల్లో ఉపాధిహామీ పనుల గుర్తింపు గ్రామసభలు

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి, లబ్బర్తి సచివాలయాల వద్ద సోమవారం 2024..25సం.లో చేపట్టనున్న ఉపాధిహామీ పనుల గుర్తింపునకు గ్రామసభలు జరుగుతాయని ఏపిఓ సురేష్‌కుమార్ తెలిపారు. ఈరెండు పంచాయతీలు పరిధిలో గల ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ వేతనదారులు, అందరూ హాజరు కావాలని ఏపిఓ కోరుతున్నారు.

# స్వర్ణోత్సవ వేడుకలపై సమావేశం



రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో డిసెంబరు 2, 3 తేదీల్లో నిర్వహించనున్న స్వర్ణోత్సవ వేడుకల నిర్వహణపై ఆదివారం కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. స్టాట్యూ, నిర్మాణం, పైలాన్ నిర్మాణం, కార్యక్రమానికి వచ్చే వారందరికీ బోజన వసతులు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్టేజీ, మెమొంటోలు, పాఠశాల ప్రహరీగోడ నిర్మాణం వంటి పలు అంశాలపై దంతులూరి శివరామచంద్రరాజు, చీడిపల్లి అప్పారావు, వేటూరి సత్యప్రభాకర్, లూథర్‌బాబు, కింద్ర సూరిబాబు మాష్టారులు చర్చించడం జరిగింది. సన్మానాలు ఏర్పాట్లపై లూథర్‌బాబు ఆమోదం తెలిపారు. ప్రహరీగోడ మరమ్మత్తులకు తన వంతు సహాకారాన్ని అందిస్తానని దాత పెదిరెడ్ల రాఘవ ముందుకు వచ్చారు. 1989సం., 1991సం.1997సం.లో చదివిన పూర్వ విద్యార్థులు రూ.2.63 వేలు విరాళాలను స్వర్ణోత్సవ ఫైనాన్స్ కమిటీకి అందించారన్నారు. పాఠశాలల్లో చదివిన పూర్వ విద్యార్ధులు, దాతలు కాని వస్తు, ధన సహాయం చేసేవారు కమిటీని సంద్రించాలని తెలియజేస్తున్నారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణార్ధం పోలీసు బ్యాండ్ నిర్వహించిన జిల్లాపోలీసులు

విశాఖపట్నం అక్టోబర్ 29, ప్రభాతవార్త



అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపును పురష్కరించుకుని అనకాపల్లి జిల్లా పోలీసులు ఆదివారం నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద పోలీస్ బ్యాండ్ నిర్వహించారు. దేశభక్తి పాటలు, వీనుల విందైన సంగీతాన్ని వినిపించారు. ప్రజలు ఆస్వాదించారు. ఈసందర్భంగా పురష్కరించుకొని అనకాపల్లి టౌన్ ఎస్సై సింహాచలం మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలను కొనియాడారు. వారి త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏటా పోలీసు అమరవీరుల వారోత్సవాలను నిర్వహించడం అనవాయితీగా వస్తోందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎంతోమంది పోలీసులు అమరులయ్యారన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలంటూ అమరులైన పోలీసులకు జోహార్లు అర్పించారు పోలీసు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# క్యాన్సర్ భాదితలురాలైన చిన్నారి డిస్మిత కుటుంబానికి ఆర్ధిక సహాయం



అగనంపూడి , అక్టోబర్ 29, ప్రభాతవార్త

బ్లడ్ క్యాన్సర్ తో హోమి బాబా క్యాన్సర్ హస్పిటల్లో వైద్యం పొందుతున్న భరిణికం గ్రామం చెందిన రెండేళ్ళ చిన్నారి సపప డిస్మితను ఆదుకునేందుకు జనసేన నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు ముందుకు వచ్చారు. సమాచార హక్కు చట్టం ఉద్యమకర్త పట్టా రామఅప్పారావు పిలుపు మేరకు బలిరెడ్డి నాగేశ్వరరావు స్పందించి డిస్మిత వైద్య ఖర్చుల నిమిత్తం ఆమె కుంటుంబ సభ్యులకు 10,వేల రూపాయలు నగదు అందజేశారు. రామ అప్పారావు పిలుపుకి స్పందించి ఇప్పటి వరక సుమారు 40వేల రూపాయలు ధన, వస్తు రూపేణా సహాయం అందించిన దాతలకు పట్టా రామ అప్పారావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో భరణికం సర్పంచ్ పెద్దిశెట్టి శేఖర్, సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరా మస్తాన్ రెడ్డి, వెస్ చైర్మన్ కడిమి హనుమంతురావు ట్రస్ట వ్యవస్థాపకుడు గుదే సుశీల గజేంద్రరావు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్ర గవర్నర్ పర్యటన

## ఘనంగా వీడ్కోలు పలికిన అధికారులు

విశాఖసిటీ ప్రభాతవార్త

విశాఖజిల్లాలో ఆంధ్రావైద్య కళాశాల శతాబ్ది వేడుకల్లో పాల్గొనేందుకు ఈ నెల 27న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్, జిల్లాకు వచ్చిన సంగతి తెలిసిందే. పర్యటన ముగియడంతో ఆయన ఆదివారం సాయంత్రం విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్ ప్రత్యేక ఉప కలెక్టర్ వెంకటేశ్వర్లు , రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్‌సాహెబ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ధంతేరాస్ స్టోర్‌తో అదృష్టాన్ని ఆహ్వానించండి

జగదాంబ, అక్టోబర్ 29,ప్రభాతవార్త

'ధంతేరాస్‌స్టోర్‌తో సంవత్సరంలోని అత్యంత సంపన్నమైన సమయంలోకి మిమ్మల్ని స్వాగతిస్తున్నాం. వినియోగదారులు ఇక్కడ బంగారం, వెండి నాణేలు, పండుగ ఆభరణాలు, పూజా వస్తువులు, కిరాణా సరుకులు , గృహావసర వస్తువులు, ఎలక్ట్రానిక్స్ భారీ పరిమాణంలోని ఉపకరణాలు స్మార్ట్‌ఫోన్లు, డిజిటల్ బంగారంతోసహా ఏర్చికూర్చిన ఉత్పత్తుల విస్త్రత ఎంపిక నుండి ఎంచుకోవచ్చు. కెంట్ హెల్త్‌కేర్‌ప్రొడక్ట్స్ నుండి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నుండి ఆభరణాలు, గివా, పిసిచంద్ర, డబ్ల్యూహెచ్‌పి, ఒఎంటిసి, బిఆర్‌పిఎల్ జెయాబై కుందన్, ఎన్ గాడ్జిల్, ఎలోరా మరెన్నో బ్రాండ్‌ల నుండి కూడా వినాయెగదారులు ఎంచుకోవచ్చు.ఎస్‌బిఐ క్రెడిట్, మరియు డెబిట్‌కార్డ్‌లు, ఇఎంఐ లావాదేవీల మీద 10 శాతం తక్షణ తగ్గింపుతోపాటు ఇతర అద్భుతమైన ఆఫేలతో సహా ప్రయోజనాలను వినియోగదారులు అందుకోవచ్చు.

# జగనాసుర చీకటి పాలనకు నిరసనగా కళ్ళకు గంతలతో నిరసన

జగదాంబ, అక్టోబర్29, ప్రభాతవార్త



టి డిపి అధినేత, ప్రధాన ప్రతిపక్ష నేత, రా చంద్ర బాబు నాయుడుని అక్రమ అరెస్టుతో వేసిన సంకెళ్లు బద్దలు కావాలి. అది జరగాలంటే జగనాసురునికి కనువిప్పు కలిగేలా రాష్ట్రంలో అరాచక పాలన సాగిసున్న జగనాసురుడికి కనువిప్పు కలిగేలా రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగనాసురుడికి 'కళ్ళు తెరిపిద్దాం' అనే కార్యక్రమంలోటిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, 33వ వార్డుక్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్రబిసి గవర సామాజిక వర్గం సాధికారికసమితి సభ్యురాలు తిరుమలదేవిచక్రవర్తి ఆద్వర్యంలో 33వ వార్డు టిడిపి కార్యాలయం బయట ఆదివారం రాత్రిఏడు గంటలకు బయటకు వచ్చి జగనాసుర చీకటిపాలనకు నిరసనగా కళ్ళకు గంతలు కట్టుకుని చంద్రబాబుకుమద్దతుగా 'నిజం గెలవాలి' అని, అరాచక విధ్వంస పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని నినదించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్లు గందసత్య, తు ప్రెసిడెంట్లు సంగంపల్లిమాధవి, లంకా కనకదుర్గ, పొట్నూరు మీనాక్షి, రజిని, ఎండి శెల్మా, రాణి, ఒకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డయాబిటిస్ వ్యాధిపై గెలుపునకు అవగాహన అవసరం

జగదాంబ, అక్టోబర్ 29, ప్రభాతవార్త

సెంటర్ ఫర్ ఎండోక్రైనాలజి వైద్యులు డాక్టర్ కిరణ్‌కుమార్ గోళ్ళ, అవ్యాన్ స్కిన్ హెయిర్ లేజర్ క్లినిక్ వైద్యురాలు ఎర్రోజు శ్వేతామాధవి సంయుక్తంగా డయాబిటిస్ వ్యాధిగ్రస్తుల లో మానసిక ఉల్లాసాన్ని, ఆత్మస్థయి ర్యాన్ని పెంపొదించాలనే సంకల్పంతో డయాబెటిస్‌కేర్ ఇన్‌స్పోర్ట్స్ అండ్ ఎక్సర్‌సైజెస్ పేరుతో ఆదివారం ఉదయం నగరంలోని పోర్టుస్టేడియం లో పలు కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా డయాబెటిస్ వ్యాధిగ్రస్తులతో క్రికెట్ మ్యాచ్, డయాబెటిస్‌పై అవగాహన సదస్సు, ఉచిత రక్త, న్యూరోపతి పరీక్షల నిర్వహణలతో పాటు వ్యాధిగ్రస్తులకు డయాబెటిస్ మేనేజ్మెంట్ కిట్‌లను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ టైప్‌వన్ డయాబెటిస్ వ్యాధిగ్రస్తులలో అవగాహన పెంపొందించేందుకు ఈరోజున వకి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందని, ఈ టైప్ వ్యాధిగ్రస్తులు ఇన్సులిన్ వాడుతుంటారని రోజుకు 3నుండి 4సార్లు ఇన్సులిన్ వాడాల్సిన అవసరం ఉంటుందన్నారు.ఇటువంటి వారిలో షుగర్ ఫ్లకు య్వేషన్స్ ఉంటాయని, వారు ఏదన్నా క్రీడల్లో పల్గొంటే వారి శరీరంఓ సుగర్‌స్థాయి అసమానంగా తగ్గుతుందని అటువంటి సమయాల్లో ఎటువటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపేందుకుఈ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నా మని తెలిపారు.డాక్టర్ ఎర్రోజుశ్వేతామాధవి మాట్లాడుతూ ఈ వాగాహన కార్యక్రమంలో భాగంగా యాబిటిక్ రోగులకు పలరకాల వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. వాటి రిపోర్టుల ఆధారంగా సూచనలు, సలహాలు ఇస్తున్నామన్నారు. వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు కాశీ విశ్వనాథ్, మైరా మీడియా ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి ఉదయ్‌కొల్లి, వందమందికి పైగా డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

# విజయనగరంలో రైలు ప్రమాదం బాధాకరం

## మృతులకు క్షతగాత్రులకు దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

జగదాంబ, అక్టోబర్ 29, ప్రభాతవార్త



విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ విజయన గరం సమీ పంలో రైలు ప్రమాద ఘటనపై విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎంవివి సత్యనా రాయణ ఆదివారం సాయంత్రం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్థానిక ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు, మరియు రైల్వే డిఆర్ఎంతో ఆ ప్రాంతంలో సహాయక చర్యల పై ద్వారా చరవాణి ద్వారా మాట్లాడడం జరిగిందని, అదేవిధంగా స్థానిక పార్టీ శ్రేణులతో మాట్లాడి ఆ ప్రాం తంలో సత్వర సహాయక చర్యల గురించి మాట్లాడామని, ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని పత్రికా ముఖంగా ప్రకటన ద్వారా ఎంవివి తెలిపారు.

# రైల్వే ప్రమాదంతో పలు రైలు రద్దు ..

విశాఖసిటీ ప్రభాతవార్త

విజయనగరం జిల్లా లో కంటకాపల్లి వద్ద జరిగిన రైలు ప్రమాదంతో పలు రైలు రద్దు చేసి మరికొన్ని రైలు దారిమళ్ళించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైలు నెంబరు 08527 రాయపూర్- విశాఖపట్నం ప్యాసింజర్ ఈ నెల 30 సోమవారం రాయపూర్‌లో బయలుదేరు తుంది. 08528 విశాఖపట్నం - రాయపూర్ ఫ్యాసింజర్ ఈ నెల 30 సోమవారం విశాఖపట్నం నుండి బయలుదేరవలసిన రైలు రద్దు చేసారు. మరికొన్ని రైలు దారి మళ్లించి నడుపన్నురు. విశాఖపట్నం - విజయవాడకు బదులుగా టిట్లాగఢ్ - రాయ్‌పూర్ - నాగ్‌పూర్- బ్లార్షా - విజయవాడ మీదుగా మళ్లించి నడుపుతున్నారు. 03357 బరూని-కోయంబత్తూరు స్పెషనల్ ఎక్స్‌ప్రెస్ దారి మళ్లించి నడుపుతున్నారు. 18189 టాటా నుండి బయలుదేరే టాటా- ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ దారిమళ్ళించి నడుపుతున్నారు. రైలు నెంబరు 11020 భువనేశ్వర్ - సిఎస్‌టి ముంబై - కోణార్క్ ఎక్స్‌ప్రెస్ భువనేశ్వర్‌లో బయలు దేరుతుంది. రైలు నెంబరు 12703 హౌరా- సికింద్రాబాద్ ఫాల్కనుమా ఎక్స్‌ప్రెస్ హౌరా నుండి బయలుదేరుతుంది. రైలు నెంబరు 12245 హౌరా- ఎస్‌విఎమ్ బెంగుళూరు దురంతో ఎక్స్‌ప్రెస్ హౌరా నుండి బయలుదేరుతుంది. ప్రయాణికులు ఈ మార్పులు గమనించగలరని రైల్వే అధికారలు కోరారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని కలిసిన ఎంపీ జీవీఎల్

విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

బిజెపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు విశాఖపట్నంల పర్యటనలో ఉన్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని కలిసి విశాఖపట్నంలో నాలుగు లక్షలకు పైగా ఉన్న బ్రహ్మణ సామాజిక వర్గానికి లబ్ధి చేకూరేలా ఏడేళ్ల క్రితం విశాఖలో అంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ లిమిటెడ్ కు పరశురామ భవన నిర్మాణం నిమిత్తం గోపాలపట్నం మండలం మాధవధార గ్రామంలో కేటాయించబడి సర్వే నంబర్ 61ఏ/1లోని 0.22 సెంట్ల స్థలం బదలాయింపులో ఉద్దేపూర్వక జాప్యం జరిగిందని దీనిపై చొరవ తీసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయవలసినదిగా గవర్నర్ ని అభ్యర్థించారు. విశాఖపట్నం జిల్లా బ్రహ్మణ సామాజిక వర్గ ప్రతినిధులను రాష్ట్ర గవర్నర్ వద్దకు తీసుకువెళ్లి వారిచేసంబంధిత సమస్యపై వినతి పత్రాన్ని అందించడం జరిగింది. దీనిపై రాష్ట్ర గవర్నర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో హాట్లాడాలని కోరడం జరిగింది. దీనిపై బ్రహ్మణ సామాజిక వర్గ ప్రతినిధులు అందరూ హర్షం వెలిబుచ్చారు. ఈస్థాయిలో బ్రాహ్మణ సామాజిక వర్గం కోసం ఎంపీ జీవీఎల్ ప్రయత్నం చేసి గవర్నర్ దగ్గర సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్న ఎంపీ జీవీఎల్ కి సామాజిక వర్గ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# టీడీపీ సూపర్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

7వ పేజీ తరువాయి..

క్షేత్రస్థాయిలో పాటు పడాల న్నారు. క్షేత్రస్థాయిలో పాటు పడాలన్నారు. ఓటర్ వెరిఫికేషన్‌పై దృష్టి సారించి ప్రజల్ని చైతన్యపరిచే బాధ్యత అందిరిపైనా ఉందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి విజయ్‌బాబు, పార్టీ ముఖ్య నేతలు వార్డు ప్రెసిడెంట్లు సెక్రటరీలు క్లస్టర్ ఇన్‌చార్జిలు యూనిట్ ఇన్‌చార్జిలు బూత్ ఇన్‌చార్జిలు జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

# ఆశేష ప్రజానీకంతో అంబరాన్నింటిన సంబరం

7వ పేజీ తరువాయి..

జరుగుతున్న సేపు అభిమానులు , సీఎం జగన్‌కు జేజేలు పలికారు. మాజీమంత్రి. మాజీ శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ బస్సు యాత్రను ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, అవంతి శ్రీనివాసరావు జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ బస్సుయాత్రకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ,భారీ రా ్యలీ నిర్వహించారు.తగరపు వలస బైపాస్ రోడ్డు వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ప్రజా ప్రతినిధులు సుమాంజలి ఘట్టించారు.మధురవాడ జోన్‌లో చంద్రంపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆ పాఠశాలలో మౌళిక సదుపాయాలు , విద్యా బోధనపై విద్యార్థుల నుంచి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం భీమిలి ఎమ్మెల్యే , మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇదీ సామాజిక సాధికారక బస్సుయాత్ర కాదు, సామాజిక సమానత్వంతో కూడిన న్యాయ విప్లవం అని, ఈ సామాజిక విప్లవంలో బడుగు వర్గాల వారిని అభివృద్ధి పథకంలో నడిపించే ఉద్దేశంతోనే పాలన జరుగుతోందని వివరించారు. ఈ నాలుగున్నరేళ్లలో సీఎం జగన్, బడుగు, పేద వర్గాలకు చేసినట్టు లబ్ధి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేదన్నారు. గత ప్రభుత్వాలు ఏవైతే ఉన్నాయో ,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేవలం ఓటు బ్యాంకు గానూ, పార్టీకి సేవలు చేసే కూలీలుగా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఏనాడూ సముచిత స్థానం కల్పించలేదని, అన్ని వర్గాల వారితో పాటు బడుగు బలహీన వర్గాల వారికి నిజమైన సమానత్వ న్యాయం జగనన్న పాలనలో జరిగిందని వివరించారు. భీమిలిలో 900 కోట్ల రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి కింద ఖర్చు చేశామన్నారు. అంతేకాకుండా మంత్రివర్గంలోనూ, నామినేటెడ్ పదవుల్లో బడుగు వర్గాల వారికీ సముచిత స్థానం కల్పించి పెద్ద పీట వేసిన గొప్ప మనసున్న నాయకుడు జగన్‌ని అన్నారు. ప్రజలంతా జగన్ వైపే ఉన్నారని, ఆయన పాలనకు జై కొడుతున్నారని , రాబోయేది మళ్లీ వైసీపీ ప్రభుత్వమేనన్నారు.ప్రజలు చల్లని దీవెనలతో రాబోయే ఎన్నికల్లో గెలిచి , మరిన్ని సేవలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో, మూడు జిల్లాల పార్టీ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, రా ష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మంత్రి సీదిరి అప్పలరాజు, మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, మంత్రి ఎం.నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# జగనాసురుడి కళ్లు తెరిపిద్దాం

విశాఖపట్నం అక్టోబర్ 29, ప్రభాతవార్త:

జగనాసురుడి కళ్ళు తెరిపిద్దాం పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో విశాఖ పార్లమెంటరీ ఇంచార్జి గీతం యూనివర్సిటీ అధ్యక్షుడు శ్రీభరత్ పాల్గొన్నారు. సాగర్‌నగర్, భీమిలి నియోజకవర్గం నాయకులతో కలిసి ఆయన జగనాసురు చీకటి పాలనకు నిరసనగా కళ్ళకు గంతలు కట్టుకొని నిజం గెలవాలి అనే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో రౌడీ ముఖ్యమంత్రి జగన్‌కు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి అని అన్నారు.

# నిజం గెలవాలని కళ్లకు గంతలు కొట్టుకొని నిరసన

విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

చంద్రబాబు పై తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా జైల్లో పెట్టారు. చంద్రబాబు తప్పు చేశారంటే ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితి లేదు. ఆయన ప్రజల కోసం ఏం చేశారనేది ఆదివారం హైదరాబాదులో ఆయన మద్దతుగా చేస్తున్న కార్యక్రమం నిదర్శనం..ఇప్పటికైనా గుడ్డి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలి అని సామాజిక వర్గాలను జగన్మోహన్‌రెడ్డి మోసం చేసి సామాజిక బస్సు యాత్ర చేస్తున్నవా వైసీపీ నేతలు సిగ్గుపడాలి అని అన్నారు. వచ్చిన జనాలు కూడా పారిపోతున్నారు. అంటే వారి పరిస్థితి ఏంటో అర్థమవుతుంది. ఆదివారం రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. మహమ్మద్ బిన్ తుగ్లక్ రాజధానులు మార్చి చరిత్రలో మిగిలిపోయారు. జగన్మోహన్‌రెడ్డి కూడా అలాగే మిగిలిపోతాడు. నవంబర్ 1నుంచి జనసేన టిడిపి కలిసి ఉమ్మడి కార్యాచరణతో ప్రజల్లోకి వెళ్తున్నాయి.

# బస్సుయాత్ర 'హిట్'చేస్తే..ప్రతిపక్షాలు 'ఫట్'..!

## పార్టీశ్రేణులకు అరకుఎంపి గొడ్డేటిమాధవి పిలుపు

కొయ్యూరు, అక్టోబర్29, ప్రభాతవార్త



సామాజిక సాధికారిక బస్సుయాత్రను విజయవంతం చేయడంద్వారా రాష్ట్రప్రభుత్వంపై లేనిపోని విమర్శలు గుప్పిస్తున్న ప్రతిపక్షాలకు చెక్‌పెట్టవచ్చునని, ఇది గుర్తించి సమయం ఆసన్నమైంది కావున పార్టీశ్రేణులంతా బస్సుయాత్ర విజయవంతానికి కృషిచేయాలని అరకుపార్లమెంటు సభ్యురాలు గొడ్డేటిమాధవి పిలుపునిచ్చారు.జగనన్న పిలుపుమేరకు పేదసామాజికవర్గాల కోసం ఎస్టీ,ఎస్సీ,బిసి, మైనార్టీవర్గాలవారందరినీ కలుపుకుని రాష్ట్రనలుమూలల నుండి బస్సుయాత్ర ప్రారంభమైన విషయం విధితమేనన్నారు. ఇందులోభాగంగా ఈనెల30నుండి పాడేరు నియోజకవర్గంలో ప్రారంభంకానున్న సామాజికసాధికారిక బస్సుయాత్రలో పార్టీశ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొని తద్వారా ప్రతిపక్షాలకు గిరిజనుల అలాగే వైసిపి పవర్ చూపించాల్సిన అవసరం ఉందన్నారు. పాడేరు,అరకు నియోజకవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులు, జెడ్పీటిసి, ఎంపిపి, ఎంపిటిసి, సర్పంచ్‌లు మరియు వైసిపి జిల్లా,మండల,పంచాయితీ, గ్రామస్థాయి నేతలు, కార్యకర్తలు, వార్డుమెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, బూత్‌కన్వీనర్లు, కమిటిసభ్యులు ప్రతీఒక్కరూ సామాజికసాధికారిక బస్సుయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపి మాధవి కోరారు.

# వర్షాభావం..రైతుకు సాగునీటి కష్టం..!

## వాటర్‌మోటార్లతో వరిచేళ్లకు నీటిని అందిస్తున్న రైతులు



కొయ్యూరు, అక్టోబర్29, ప్రభాతవార్త

వర్షాభావం ఏర్పడటంతో సాగునీరులేక రైతు విలవిలలాడిపోతున్నాడు. రేపోమాపో పంటచేతి కొస్తుందనుకుంటున్న సమయంలో పొట్టదశలో ఉన్న 'వరి' సాగునీరు అందక కళ్లముందే ఎండిపోతుండటంతో కన్నీరుమున్నీరవుతున్నాడు. ప్రతీఏడాదికి భిన్నంగా ఈ ఏడాది ఏర్పడిన వర్షాభావపరిస్తితి వరిరైతును కంటతడి పెట్టిస్తోంది. వాననీటిపై ఆశ లేక, పంటకాలువల్లోని నీరందక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారు. కొంతమంది రైతులు తప్పక అవకాశమున్నంతవరకు వాటర్‌మోటార్లను వినియోగిస్తూ కాలువలనుండి నీటిని పొలాలకు అందించే ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యవసాయశాఖ గణాంకాల ప్రకారం ప్రతీఏడాది మండలంలో సుమారు 1400హెక్టార్లకుపైగా రైతులు వరిని సాగుచేస్తూఉంటారు. ఈ ఏడాది కూడా రైతులు సుమారు 1800హెక్టార్లకుపైగా సాగుభూమిలో వరిని సాగుచేసినట్టు సమాచారం. అయితే ఒక్క మర్రివాడ,దొడ్డవరం,తాళ్లపాలెం గ్రామాల్లో మాత్రం పంటకాలువ వంతెన కూలిపోవడంతో రైతులు వరిసాగుకు నోచుకోలేకపోయారు. అయితే మిగతా కొయ్యూరు, రేవళ్ల, శనివారపుపాడు, డౌనూరు, బాలారం, కంఠారం, రావణాపల్లి, మంప, శరభన్నపాలెం, చిట్టింపాడు తదితర ప్రాంతాల్లో రైతులు వరిని ఆశాజనకస్థాయిలో సాగుకు దిగారు. ప్రస్తుతం వరిపొలాలు పొట్టదశలో ఉన్నాయి. అయితే గతకొద్దిరోజులుగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడటంతో సాగునీరు ఏమాత్రం అందక రైతులు విలవిలలాడిపోతున్నారు. కొన్నిప్రాంతాల్లో తవ్విన వ్యవసాయచెరువులు, నిర్మించిన చెక్‌డ్యాంలు మరమ్మతులకునోచుక నిరుపయోగంగా ఉండటంతో సాగునీరు నిలవక రైతులకు నీరందక మరింత ఇబ్బంది ఎదురైంది. దీనితో రూ.లక్షల్లో పెట్టుబడులు పెట్టుకున్న రైతులు ప్రస్తుతం ఆకాశంవైపు ఆశగా ఎదురుస్తూ చినుకుకై వరుణదేవుడ్ని వేడుకుంటున్నారు.

# అధికారపార్టీ 'కళ్లు తెరిపిద్దాం'..!

## కళ్లుకుగంతలు కట్టుకుని టిడిపినేతల నిరశన



కొయ్యూరు, అక్టోబర్29, ప్రభాతవార్త

టిడిపిఅధినేత చంద్రబాబుపై అధికార అంధకారం తో అక్రమకేసులు బనాయించిన వైసిపి ప్రభుత్వానికి నిరశనల ద్వారా కళ్లుతెరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపినేత, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ అన్నారు. ఆదివారం రాత్రి కొయ్యూరు గాంధీబొమ్మ సెంటర్‌లో ఎంవివిప్రసాద్ నేతృత్వంలో స్థానిక టిడిపినేతలు సర్పంచ్ మాకాడ బాలరాజు, మేడిబోయిన చక్రరావు, వాసంరాము, రేవళ్లఅప్పారావు, మొట్టడంవీరయ్యదొర, గాలిరాజు, పడాల భద్రరావు, బసతాతబ్బాయి. ముప్పిడిసూరిబాబు, ఉబ్బలమరిదయ్య, ఆకుల అప్పారావు, వార్డుమెంబర్లు ఎం.వరలక్ష్మి, సాగినలక్ష్మి. సురబోయినరామలక్ష్మి, రాజశేఖర్, ఎ.నాగేశ్వ రావు, వజ్రపుసత్తిబాబు, జనసేనకార్యకర్తలు అనిశెట్టినాని, జి.నగేష్, శివ, ధనుష్ తదితరులు గాంధీ విగ్రహం ఎదుట కళ్లకు నల్లగుడ్డతో గంతలు కట్టుకుని నిరశన వ్యక్తంచేసారు. జగనాసురపాలనకు నిరశనగా గంతలు కట్టుకున్నట్టు నేతలు తెలిపారు. ప్రజల్లో నిరశన వ్యక్తమైతే అధికారపార్టీ కళ్లుతెరుచుకుంటా యన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వతీరుకు వ్యతిరేకంగా టిడిపినేతలు పెద్దఎత్తున నినాదాలు చేసారు.

# అనకాపల్లి నియోజకవర్గ ప్రతినిధిగా శ్రీధర్ రాజు నియోమకం..

## 31 న జరిగే శిక్షణా కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానం

కశింకోట,అక్టోబర్ 29 ప్రభాతవార్త



అనకాపల్లి నియోజకవర్గ ప్రతినిధిగా దంతులూరి శ్రీధర్ రాజును పార్టీ అధిష్టానం నియమించింది. శ్రీధర్ రాజు పేరును రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ సూచించారు.రానున్న ఎన్నికలకు సంబంధించి ఓటర్ల సవరణ,ఎన్నికల నిర్వహణ ప్రక్రియ నిమిత్తం శ్రీధర్ రాజును నియమించింది.అత్యంత కీలకమైన,బాధ్యతాయుతమైన పదవి శ్రీధర్ రాజు కు దక్కడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.కాగా ఈ నెల 31వ తేదీన తాడేపల్లిలో 175 నియోజకవర్గాల ప్రతినిధులకు జరిగే శిక్షణ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా శ్రీధర్ రాజుకు అధిష్టానం ఆహ్వానం పంపింది.ఈ సమావేశంలో ఓటర్ల సమరణ ఎన్నికల నిర్వహణ అంశంపై నియోజకవర్గ ప్రతినిధులకు శిక్షణ ఇవ్వనున్నారు.

# ఎం.మాకవరం,కొయ్యూరులో 'కళ్లు తెరిపిద్దాం'!

కొయ్యూరు, అక్టోబర్29, ప్రభాతవార్త



టిడిపి జాతీయఅధికారప్రతినిధి నారాలోకేష్ పిలుపుమేరకు ఆదివారం మండలంలోని కొయ్యూరులో మండల టిడిపి ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, ఎం.మాకవరంలో కొర్రురామమూర్తి, పొటుకూరిసన్యాసిరావుల నేతృత్వంలో వేర్వేరుగా 'కళ్లు తెరిపిద్దాం' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికార వైసిపితీరుకు వ్యతిరేకంగా, చంద్రబాబుకు మద్దతుగా పెద్దఎత్తున నినాదాలు చేసారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో కొయ్యూరులో మేడిబోయి నసత్తిబాబు,వాసంరాంబాబు, వజ్రపురమణ, జనసేననేతలు అనిశెట్టినాని, నరుకులధనుష్, జిలకర్రశ్రీను, గేదెలభాస్కరావు తదితరులు, ఎం.మాకవరంలో మాజీపిఎసిఎస్‌చైర్మన్ లోతావీర్రాజు, కొర్రుపుల్లయ్య,లోతామల్లేశ్వరావు, లోతాచిన్నారావు, దుచ్చరిసత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత వార్త
రిపోర్టర్లు కావలెను
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన
రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు
అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి,, అనంతగిరి
అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 31-10-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.
'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## సెవెన్ హిల్స్ ఆధ్వర్యంలో ప్రపంచ స్ట్రోక్ డే వేడుకలు

ఆరిలోవ, అక్టోబర్ 29, ప్రభాతవార్త :



ప్రపంచ స్ట్రోక్ డే సందర్భంగా సెవెన్ హిల్స్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ స్ట్రోక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజల్లో స్ట్రోక్‌పై అవగాహన కల్పిస్తూ సెవెన్ హిల్స్ హాస్పటల్స్ నుంచి సెంట్రల్ పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెవెన్ హిల్స్ హాస్పటల్స్ సీనియర్ న్యూరో ఫిజీషియన్ డా॥ ఆర్.వి. నారాయణ, న్యూరో ఫిజీషియన్ డా॥ కార్ల ప్రదీప్ మాట్లాడుతూ స్ట్రోక్ నివారణ చర్యలు, స్ట్రోక్ రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఆహారపు అలవాట్లల్లో మార్పులు, మద్యం సేవించడం, పొగతాగడం వంటి అలవాటు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరిగా చేసినట్లయితే స్ట్రోక్‌ను నియంత్రించవచ్చునని సూచించారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదానం చేసిన డా.పోల ఉమామహేశ్వరరావు



విశాఖపట్నం అక్టోబర్ 29, ప్రభాతవార్త

జిల్లెల మూడి అమ్మ సేవా సమితి విశాఖపట్నం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఆదివారం ప్రభుత్వ ఐయస్ టి హాస్పిటల్ ప్రాంగణంలో డాక్టర్ వియస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు తల్లిదండ్రులు చిన్నం నాయుడు అప్పమ్మ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వాలాంటిరిస్ జిల్లెలమూడి అమ్మ అన్నదాన ప్రసాద వితరణ జరిగింది. జిల్లెలమూడి అమ్మ సేవా సమితి సభ్యులు ఎం ఉమామహేశ్వరరావు కె ఆదినారాయణ దత్తి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## 3న క్రైమ్ కామెడీ థ్రిల్లర్ కీడ కోలా చిత్రం రిలీజ్

### -హీరో చైతన్యరావు



విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

కీడ కోలా సినిమా బృందం విశాఖ నగరంలో సందడి చేసింది. ప్రముఖ హీరో రానా దగ్గుపాటి సమర్పణలో విజి సిన్మా బ్యానర్ పై వివేక్ సదస్సు సాయి కృష్ణ గద్వాల్ ఉపేంద్ర వర్మ నిర్మాతలుగా పెళ్లి చూపులు, ఈ నగరానికి ఏమైంది వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల డైరెక్టర్ తరుణ్ భాస్కర్ దాస్యం మూడో చిత్రంగా కీడ కోలా చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా శనివారం ఎంవీపీ కాలనీలో గల ఒక హోటల్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. హీరో చైతన్యరావు మాదాడి మాట్లాడుతూ నవంబర్ మూడో తేదీన విడుదల అవుతుందన్నారు. విశాఖలో చిత్ర ప్రమోషన్ కోసం వచ్చామని అన్నారు. కీడా అంటే లక్ష్మమన్నారు. బ్రహ్మానందం వంటి సీనియర్ నటునితో నటించడం ఆనందంగా ఉందని అన్నారు. గతంలో తనకు అన్నపూర్ణఫోటో స్టూడియో తిమ్మరసు ప్రేమ వంటి సినిమాలు గుర్తుచేసుకున్నారు. నటుడు రాగమయు మాట్లాడుతూ ఇది మంచి వినోదాత్మక చిత్రమన్నారు. నటుడు విష్ణు మాట్లాడుతూ తాను వేమ్ సినిమాలో నటించడం జరిగిందన్నారు. ఈ సినిమాతో నవ్వుల సినిమా మొదలు అవుతుందన్నారు. మధ్య తరగతి కుటుంబాలకు చెందిన నలుగురు వ్యక్తులు డబ్బు అవసరాలు నేపథ్యంలో సినిమా కథ అద్భుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఎనిమిది పాటలు తో వివేక్ సాగర్ సంగీతం అందించారు. ప్రేక్షకులు తప్పకుండా ఈ చిత్రాన్ని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కుటుంబ సమేతంగా చూసే సినిమా నరకాసుర

### - హీరో రక్షిత్



విశాఖపట్నం అక్టోబర్ 29, ప్రభాతవార్త

సుముఖ క్రియేషన్స్ బ్యానర్ పై పలాస ఫేమ్ రక్షిత్ హీరోగా అపర్ణ జనార్దన్ హీరోయిన్ గా నటించిన నరకాసుర చిత్ర యూనిట్ బృందం విశాఖ సందడి చేసింది. సినిమా ప్రమోషన్ టూర్లో భాగంగా సిరిపురంలో మీడియా సమావేశం జరిగింది. ఈసందర్భంగా హీరో రక్షిత్ మాట్లాడుతూ నరకాసుర సినిమాతో నవంబర్ మూడున ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ప్రేక్షకులు కొన్న టికెట్‌కు పైసా వసూల్ వంటి సినిమా అని అభివర్ణించారు. సాంఘిక ఇతివృత్తం మీద తీసిన కుటుంబ సమేతంగా చూసే సినిమా అన్నారు. నాఫెల్ రాజ్ సంగీతం లో మూడు పాటలు వుంటాయి అన్నారు. హీరోయిన్ సంకీర్తన మాట్లాడుతూ ఇది పక్కా వినోద చిత్రం తనకు తెలుగులో ఇదే మొదటి సినిమా అని తెలిపారు. దర్శకుడు సెబాస్టియన్ మాట్లాడుతూ రెండున్నర ఏళ్ల కష్టంతో చిత్రం తీశామని అన్నారు. పలాస ను మించిన మూవీ ఇది అని అన్నారు. రొటీన్ కథకు భిన్నంగా ఈ సినిమా వుంటుంది అని విభాగాలలో టెక్నాలజీ ఉపయోగించి తీశామని అన్నారు. ఇది డివోషనల్ టచ్ వున్న సినిమా అన్నారు. మధ్య ప్రదేశ్ జబల్‌పూర్, అంబసింగి ఒడిస్సా, తెలంగాణ రాష్ట్రాలలో షూటింగ్ చేసామని అన్నారు. దర్శకులు రాజామౌళి గుణశేఖర్ వద్ద అసిస్టెంట్ గా పనిచేసిన అనుభవంతో దర్శకుడు అయ్యాను అన్నారు. ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అన్నారు. పలు ప్రాంతాల్లో సినిమా ప్రమోషన్ టూర్లు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ఘనంగా కెఎల్ హెచ్ అవిన్య, కెల్ సమ్యక్ మెగా వార్షిక ఫెస్టులు

జగదాంబ, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ప్రముఖ విద్యాసంస్థ కెఎల్ డీమ్డ్ టుబి యూనివర్సిటీ, తమ క్యాంపస్‌లలో విద్యార్థుల అభివృద్ధిపైన విజయవంతంగా ప్రకాశిస్తూ, విద్యార్థుల నేతృత్వంలో 'అవిన్య'సమ్యక్ అనే రెండు అద్భుతమైన వార్షిక ఫెస్టులను ఘనంగా నిర్వహించారు. కెలెహెచ్ హైదరాబాద్ క్యాంపస్ కెలెహెచ్ అవిన్య 2023 వార్షిక సాంకేతిక-సాంస్కృతిక (టెక్నోకల్చరల్) ఉత్సవంలో పెంటగాన్ ర్గోన్‌సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిఇఓ,ఎండి డాక్టర్ ఎన్.మణికందన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డేటా ప్రాసెసింగ్ ఛాలెంజ్, బేసిక్ సర్క్యూట్ బిల్డింగ్, సర్క్యూట్-ఎ-థాన్, డీబగ్గింగ్ బగ్, స్మార్ట్ వీడియో హ్యాకథాన్‌వెబ్ డెవలప్‌మెంట్, ఇమేజ్ క్లాసిఫికేషన్ ఛాలెంజ్, సోల్డరింగ్ వర్క్‌షాప్ మరెన్ని సహా సాంకేతిక ఈవెంటులు , వర్క్‌షాపులు విస్తృత శ్రేణి పోటీలను నిర్వహించారు.

## గాయనీ, గాయకుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

విశాఖ గాయని గాయకుల సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమీపంలో ఆదివారం ఉదయం రక్తదాన శిబిరం నిర్వహించారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లాపరిషత్ సమీపంలో గల రెడ్‌క్రాస్ కార్యాలయం ఆవరణలో శిబిరంలో పాల్గొన్నారు. ఈమేరకు దాతలకు సర్టిఫికేట్లను సంస్థ కార్యదర్శి రెడ్ క్రాస్ కార్యదర్శి రవికుమార్ అందించారు. విశాఖ గాయని, గాయకుల సాంస్కృతిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు భయ్యా శ్రీనివాస్, భూపతి రావు సర్వహకుల సంస్థ ప్రతినిధులు వర్రె నారాయణయ్య ఎంపిటి నాగేశ్వరరావు, సన్‌మూర్తి, ఫణిస్వామి, పట్టం వెంకటేష్ రాధారాణి తదితరులు పాల్గొని రక్తదాతలకు గోపాలకృష్ణ, సంతోష్‌కుమార్, సతీష్, తదితరులు మాట్లాడుతూ ఇటువంటి సామాజిక కార్యక్రమంలో తాము పాల్గొనడం ఆనందదాయకమన్నారు. సంస్థ అధ్యక్ష కార్యదర్శులు భయ్యా శ్రీనివాస్ భూపతి మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం ప్రారంభమైన తమ సంఘం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అనతి కాలంలోనే 8కార్యక్రమాలు నిర్వహించి వితరణకు ముందుకు వచ్చి వారందరినీ ప్రోత్సహిస్తున్నామన్నారు. కార్యక్రమలో రక్తదాన శిబిరంలో యోగా భాస్కర్, పలువురు రెడ్ క్రాస్‌ప్రతినిధులు, కోఆర్డినేటర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.


ప్రభాత వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 31-10-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


## బిజెపిని గద్దె దింపి ప్రభుత్వ రంగాన్ని రక్షించుకోవాలి

విశాఖసిటీ ప్రభాతవార్త



రాబోవు ఎన్నికలలో కేంద్రంలో బిజెపిని రాష్ట్రంలో దానికి మద్దతు ఇచ్చే రాజకీయపార్టీలను ఓడించి, విశాఖ ఉక్కు ప్రభుత్వరంగ సంస్థలను రక్షించుకోవాలని పలువురు ప్రముఖులు ప్రజలకు పిలుపునిచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థల రక్షణకై సీపీఎం పార్టీ రాష్ట్ర సదస్సు ఆదివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞానకేంద్రంలో జరిగింది. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.జగ్గునాయుడు అధ్యక్షతన జరిగిన సదస్సులో మాజీమంత్రి , కిసాన్‌సంయుక్త మోర్చా రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాధీశ్వరరావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజల ఆస్తీ ప్రజల పన్నులతో ఏర్పడిన సంస్థలుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వేలకోట్ల రూపాయలు పన్నులు, డివిడెంట్లు చెల్లిస్తున్న సంస్థలు స్టీల్‌ప్లాంట్ కోసం 32 మంది ప్రాణత్యాగం చేశారు. రైతులు 22వేల ఎకరాల భూములు ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థల వలన విశాఖపట్నం అభివృద్ధి అయింది. రాష్ట్ర పారిశ్రామిక ఆర్థిక రాజధానిగా ఉన్నదని స్టీల్ ప్లాంట్ ను అమ్మే హక్కు మోడీ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారు అని ప్రశ్నంచారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోల్ బిజెపి ఏమైనా పేర్కొందా విశాఖకు రాష్ట్రానికి కేంద్రం ఇంత ద్రోహం చేస్తుంటే రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఎందుకు బిజెపిని నిలదీయడం లేదని ఆయన ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ కార్మికులు వెయ్యి రోజులుగా పోరాడుతున్నారని రాష్ట్ర ప్రజలు అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఆయినా కేంద్రం వెనక్కి తగ్గకపోవడం దుర్మార్గం అని రాబోవు ఎన్నికల్లో బిజెపిని ఆ పార్టీని మద్దతు ఇచ్చిన పార్టీలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పుడే స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగానికి రక్షణ ఉంటుందని కార్మికులు ప్రజలు ఈ రాజకీయ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. పోర్టులను ఆదానికి ఆయిల్ రంగాన్ని అంబానీకి అత్యంతకారు చౌకగా కట్టబెట్టి ప్రజల సంపదను దోచిపెట్టాడానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నదని ప్రజలు తమ ఓటు ద్వారా దీనిని నిలువరిచాలని పిలుపునిచ్చారు. ద్రవిడ యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య కేఎస్‌చలం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యా నంతరం పారిశ్రామిక విధానములో భాగంగా అనాటి ప్రభుత్వం , ప్రభుత్వ రంగ ప్రాధాన్యతను గుర్తించి దేశంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పరిచిందని అన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో సహితం అనేక సంక్షోభాలు వచ్చినా భారతదేశం ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రధాన కారణం ప్రభుత్వరంగ సంస్థలే అని అన్నారు. ప్రభుత్వ రంగ పునాదిగా ప్రైవేట్ రంగం అభివృజరిగిందన్నారు. ఆర్థిక అభివృద్ధిలో ప్రభుత్వరంగం కీలక పాత్ర పోషిస్తోందని అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెద్ద ఎత్తున ఉందని కానీ భారతదేశంలో ఉన్న ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడం పర్మినెంట్ ఉపాధిని హరించడం అత్యంత ఆందోళనకరమన్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఉన్న కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్‌కోడ్‌లు తీసుకురావడం, పారిశ్రామిక సంబంధాలు దేశభివృద్ధికి తీవ్ర నష్టమన్నారు. ఉత్తరాంధ్ర నిలవాలంటే స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వ రంగ రక్షణ ప్రతీ ఒక్కరి భాద్యత అని అన్నారు. సీఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ పోరాటం ద్వారానే స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోగలం అన్నారు. కార్మికులు ప్రజా పోరాటం ద్వారా డిసిఐ, బిహెచ్‌పివి, షిప్‌యార్డులను కాపాడుకున్న చరిత్ర విశాఖ కార్మిక వర్గానికి ప్రజలకు ఉందన్నారు. విశాఖ ఉక్కును కూడా ఇదే స్ఫూర్తితో కాపాడుకోవడానికి వెయ్యిరోజులుగా పోరాడుతున్నారన్నారు. ఈ ఉద్యమం విజయం సాధించి తీరుతుందన్నారు. వివిధ ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు విడివిడిగా చేస్తున్న పోరాటాలు భవిష్యత్తులో ఉమ్మడి ఐక్య ఉద్యమాలుగా తీర్చిదిద్దాలని తద్వారా ప్రభుత్వరంగ సంస్థలను కార్మిక హక్కులను విశాఖ అభివృద్ధిని కాపాడుకోవాలన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఇంత ద్రోహం చేస్తుంటే ప్రజలు ప్రయోజనాలను కాపాడవలసిన అధికార వైసీపీ , ప్రతిపక్ష టీడీపీ ,జనసేనలు తమ రాజరీయ అవసరాలకు ప్రజల ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నారన్నారు. ప్రజల అసలు సమస్యలు రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీల ప్రధాన ఎజెండాలుగా రూపొందించేందుకు 15న విజయవాడలో పెద్ద ఎత్తున సభలను నిర్వహిస్తున్నామని ప్రజలను కార్మికులను దీనికి పెద్ద ఎత్తున సమీకరించాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్‌శర్మ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యమం ప్రజల సాంస్కృతిక ఉద్యమంగామారాలన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీల ఎజెండాగా చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్యం , ఉపాధి హామీపై దాడి తీవ్రం చేస్తోందని ప్రభుత్వ రంగ ఉద్యోగులు ఈ ప్రజల సమస్యల పైన ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ప్రజల వద్దకు గడపగడపకు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు వెళ్లాలని కోరారు. ప్రజా ఉద్యమం ద్వారా స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుని తీరతామని విశ్వాసం వ్యక్తంచేశారు. చిన్న,మధ్య తరహాపరిశ్రమల సంఘం జిల్లా అధ్యక్షులు ఏ బాలాజీ మాట్లాడుతూ చైనా తరహా పారిశ్రామిక అభివృద్ధి జరగాలని పాలకులు చెబుతున్నారని తెలిపారు. అచరణలో ఈ పరిశ్రమల అభివృద్ధి కి అవసరమైన తోడ్పాటు సక్రమంగా అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా అనేక యూనిట్లు మూతపడి గోదాములు, సేవా కేంద్రాలుగా మారిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ రంగం బలహీనపడితే వీటి ప్రతికూల ప్రభావం ఈ సంస్థల పైపడి వేలాదిమంది ఉన్న ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేఎం శ్రీనివాస్, ఆర్‌కే ఎస్‌వి కుమార్, సిపిఎం విశాఖ జిల్లా కమిటీ సభ్యులు పివిఎస్ బి.శ్రీనివాసరాజు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థల రక్షణకై సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం నిర్వహిస్తున్నదని దీనిలో భాగంగా నవంబరు మూడు నాలుగు తేదీల్లో విశాఖలో పర్యటించే రాష్ట్ర బస్సు యాత్రను విజయవాడలో నవంబరు 15న జరిగే ప్రదర్శన బహిరంగ సభలను కార్మికులు ప్రజలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎయు గ్రౌండ్స్ వేదికగా అయ్యప్ప మహాసంగమం



### 24 నుంచి మూడురోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు

### ఉత్తరాంధ్ర నుండి వేలాది భక్తులు రాక

జగదాంబ, అక్టోబర్ 29, ప్రభాతవార్త

వచ్చేనెల 24,25,26 తేదీల్లో విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటి గ్రౌండ్స్ (ఊర్జ)లో అయ్య ప్ప మహాసంగమం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు శ్రీపూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్టు, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం శంకరమఠంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ట్రస్టు చైర్మన్ డా.పైలా ఆదిమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తొలుత రైల్వేగ్రౌండ్స్‌లో ఈకార్యక్రమాన్ని నిర్వహించాలని భావించినప్పటికి సాంకేతిక కారణాల వల్ల ఎయు గ్రౌండ్స్‌కు మార్చాల్సి వచ్చిందన్నారు. త్తరాంధ్రలో వేల సంఖ్యలో అయ్యప్ప భక్తులు ఈ మహా సంగమానికి హాజరు కానున్నారన్నారు. 25న విలక్ ఉత్సవం, 26న పడిపూజతో పాటు విద్యాహోమం, సంతాన సాఫల్యహోమం, పార్వతి ఓమం జరుపుతామన్నారు. స్వాములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శబిరిమల ప్రాంగణాన్ని తలపించేలా సెట్‌లు ఉంటాయని, ఆధ్యాత్మిక పరిమళాలు వికసించేలా దేదీప్యమానంగా ఆవరణను తీర్చిదిద్దినట్టు తెలిపారు. కేరళ నుంచి శబరిమల ప్రధాన తంత్రి కంఠరరు రాజీవరు, తంత్రి కంఠరరు బ్రహ్మదత్తన్, 15 మంది మేల్ శాంతిలు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అత్యంత వేడుకగా జర గనున్న ఈ మహా సంగమంలో భక్తులు పాల్గొనిఆ అయ్యప్ప కృపకు పాత్రులు కావాలని ఆదిమోహ న్‌రెడ్డి కోరారు. ఈ సమావేశంలో శ్రీపూర్ణ పుష్కల అయ్యప్ప సేఆ ట్రస్ట్ చైర్మన్ ఎం.కిష్టయ్య, ప్రెసిడెంట్ బి.నాగేశ్వరరావు, పూజా కోర్‌కమిటి వైస్‌ప్రెసిడెంట్ ధర్మాల శ్రీనివాసరెడ్డి, చైర్మన్ ఆదిమూలపు నాగరాజు, కార్యదర్శి గాదు తాతినాయుడు, వైస్‌చైర్మన్ టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ భాదితలురాలైన చిన్నారి డిస్మిత కుటుంబానికి ఆర్థిక సహాయం

అగనంపూడి , అక్టోబర్ 29, ప్రభాతవార్త

బ్లడ్ క్యాన్సర్ తో హోమి బాబా క్యాన్సర్ హస్పిటల్లో వైద్యం పొందుతున్న భరిణికం గ్రామం చెందిన రెండేళ్ళ చిన్నారి సపప డిస్మిత ను ఆదుకునేందుకు జనసేన నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు ముందుకు వచ్చారు. సమాచార హక్కు చట్టం ఉద్యమకర్త పట్టా రామఅప్పారావు పిలుపు మేరకు బలిరెడ్డి నాగేశ్వరరావు స్పందించి డిష్మిత వైద్య ఖర్చుల నిమిత్తం ఆమె కుంటుంబ సభ్యులకు 10,వేల రూపాయలు నగదు అందజేశారు. రామ అప్పారావు పిలుపుకి స్పందించి ఇప్పటి వరక సుమారు 40వేల రూపాయలు ధన, వస్తు రూపేణా సహాయం అందించిన దాతలకు పట్టా రామ అప్పారావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో భరణికం సర్పంచ్ పెద్దిశెట్టి శేఖర్, సర్వహిత చారిటబుల్ ట్రస్ట చైర్మన్ మరా మస్తాన్ రెడ్డి, వెస్ చైర్మన్ కడిమి హనుమంతురావు ట్రస్ట వ్యవస్థాపకుడు గుదే సుశీల గజేంద్రరావు పాల్గొన్నారు.

## గవర్నర్ గా కెవిఎన్ఆర్ సేవలు నిరూపమానం

### కొనియాడిన వక్తలు

విశాఖసిటీ ప్రభాతవార్త



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్సిటీలోని డాక్టర్ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో 24వ వార్షిక జిల్లా సదస్సు (శివశక్తి) జరిగింది. సదస్సును కందుల నాగిరెడ్డిజ్యోతి ప్రజల్వనంతో ప్రారంభించారు. ఈ సదస్సుకు ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్, ముఖ్య అతిథిగా హాజరు కాగా వాసవి క్లబ్ అంతర్జాతీయ పరిశీలకులు నాగభూషణం హాజర య్యారు. ఈ సందర్భంగా ఆర్.రవిచంద్రన్ మాట్లాడుతూ 11 మందితో ప్రారంభమైన వాసవి క్లబ్ నేడు లక్ష మందికి చేరుకుందన్నారు. దేశ విదేశాలల్లో రెండు వేలకు పైగా క్లబ్స్ తో పురోగతి దశలో ముందుకు సాగుతుందన్నారు. ఇండిపెండెంట్ కార్పొరేటర్‌గా విజయం సాధించిన కందుల నాగరాజు ఉన్నత శిఖిరాలకు చేరు కోవాలని ఆకాక్షించారు. వాసవి క్లబ్ గవర్న ర్ డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ గత 30 నుంచి నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు వివరించారు. 30 ఏళ్ళు నుంచి రాజకీయాల్లోవున్నా కుళ్ళిరాజకీయాలు అంటే తెలియవని ప్రజలకు సేవ చేయాల న్నాదే తన తపన అని చెప్పారు. పరమశివుని ఆశీస్సులతో 30 ఏళ్ళు నుంచి సేవ చేస్తున్న అంటే తన కుటుంబ సభ్యులు అందిస్తున్న సహకా రమేన న్నారు. ఈ సందర్భంగా 2024 కు వాసవి క్లబ్ జిల్లా నూతన గవర్నర్ గుప్తా నియామకాన్ని ఘనంగా చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి కె.మో హనలక్ష్మి (కీర్తన), రీజియన్ చైర్‌పర్సన్‌లు డాక్టర్ పి.వి.ఎన్. ఎస్.వి. సాంబమూర్తి, వరిగల విఆర్‌మూర్తి (పాండు) మామిడి శివరామకృష్ణ , చెక్క బంగారురాజు కాన్ఫరెన్స్ చైర్‌పర్సన్ బిఎన్‌వి కమల, కాన్ఫరెన్స్, కార్ఫరెన్స్ కో-చైర్‌పర్సన్, మానేపల్లి సుగుణ కుమారి సుగ్గశివకుమార్ అడ్డగళ్ల సునీతా దేవి తదితరులు పాల్గోన్నారు.

## యూత్ రెడ్ క్రాస్ వలంటీర్లుగా చేరండి

### -యుతకు రెడ్ క్రాస్ పిలుపు




విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

యూత్ రెడ్ క్రాస్ వలంటీర్లగా చేరేందుకు యువత ముందుకు రావాలని ఏపీ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర ఎ శ్రీధర్‌రెడ్డి సీఈవో ఏకే ఫరీడా ఉపాధ్యక్షులు పి జగన్‌మోహన్‌రావు, కోశాధికారి సీహెచ్ వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. విశాఖ రెడ్ క్రాస్ యూనిట్ సిబ్బందితో కలిసి నగరం లోని కార్యాలయంలో సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ డిజిటల్ యాప్ లోని విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రజల సేవాలు అందజేయడం కాక ప్లాంటేషన్ , ఫస్ట్‌ఎయిడ్ పై ట్రయినింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కోవిడ్ సమయంలో కూడా రెడ్‌క్రాస్ సంస్థ విస్తృత సేవలను అందించామని తెలిపారు. విపత్తుకర పరిస్థితుల్లో కూడా ముందుగా ప్రజలకు గుర్తుకు వచ్చేది రెడ్‌క్రాస్ సంస్థ అని అన్నారు. కొన్ని గ్రామాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఈ డిజిటల్ యాప్ ద్వారా 10లక్షలమంది విద్యార్థులను ఎన్‌రోల్ చేయడానికి నిర్ణయం జరిగిందన్నారు. కార్మికులు ఏవిధంగా జాగ్రత్తగా వుండాలి వంటి అంశంలపై 3వేల మందికి ఫస్ట్ఎయిడ్ అనే అంశంపై ట్రైనింగ్ ఇస్తారు అని తెలిపారు. యూత్ రెడ్ క్రాస్ వలంటీర్లుగా చేరాలని పిలుపు నిచ్చారు.

## యువతలో పెరుగుతున్న మెదడువాతం

జగదాంబ, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మనిషిలోని ముఖ్యమైన అవయవాల్లో మెదడు ఒకటని, శరీరం మొత్తాన్ని నడిపించేది ఈ అవయవమే. మెదడు ఆరోగ్యంగా ఉన్నప్పుడు శరీరం అదుపు తప్పకుండా పనిచేస్తుందని మెడికవర్ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ కె.సత్యారావు అన్నారు. బ్రెయిన్‌స్ట్రోక్ డేను పురస్కరించుకుని జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రెయిన్‌స్ట్రోక్‌పై ప్రజల్లో అవగాహన తక్కువగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 29న వరల్డ్ స్ట్రోక్ డే అని అంటారన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తారు. మెదడులో చిన్న సమస్య తలెత్తినా బ్రెయిన్‌స్ట్రోక్ ఏర్పడుతుంది. ఎలాంటి ముందస్తు సూచనలు లేకుండా వచ్చేదే బ్రెయిన్‌స్ట్రోక్. రక్తప్రసరణలో అవరోధం కలగడం నరాలుచిట్లడం ప్రధానకారణాలన్నారు. మెదడుకు ఆక్సిజన్, పోషకాలు తీసుకొనివెళ్లే రక్తనరాలు చిట్లడం, రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడడడం వలన , మెదడులో ఆ భాగం కణ మరణానికి దారితీసి స్ట్రోక్‌కి కారణం కావచ్చునని న్యూరాలజిస్ట్ డాక్టర్ కె.సత్యారావు తెలిపారు. బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చిన మొదటి గంట అంటే 60 నిమిషాల్లో ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందేలా చేస్తే ప్రాణాపాయం తప్పినట్లే. బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురైన వారి ప్రాణాలు కాపాడడానికి ప్రతి నిమిషమూ, పతీ క్షణం విలువైనదే. ఒక్క క్షణం ఆలస్యం చేసినా పరిస్థితి విషమించవచ్చు. కొన్ని సందర్భాల్లో పరిస్థితి చేయిదాటిపోవచ్చు. స్ట్రోక్ లక్షణాలు గుర్తించిన మొదటి గంటలోపు ఆస్పత్రి చేరితే ప్రాణాపాయంతో పాటు వైకల్యం నుంచి కాపాడవచ్చునని తెలిపారు. ఒకప్పుడు 50 ఏళ్ళు దాటితేనే ఇటువంటి సమస్య వచ్చేది కాదని, ఇప్పుడు అలా కాకుండా 25 ఏండ్ల వయసు దాటిన ప్రతి నలుగురిలో ఒకరు తమ జీవనకాలంలో స్ట్రోక్ బారిన పడుతున్నారన్నారు. చిన్న వయసు వారు స్ట్రోక్ రెండు రకాల ఇస్కీమిక్‌స్ట్రోక్, ఎమరైజ్డ్ స్ట్రోక్. మెదడులోని రక్తనాళాల్లో రక్తప్రసరణ సక్రమంగా లేకపోవడంవల్ల శరీరంలోని కొన్ని భాగాలు చచ్చుబడిపోతాయన్నారు. దీన్నే ఇస్కీమిక్ స్ట్రోక్ అంటారు. మెదడులోని రక్తనాళాలు చిట్లినప్పుడు అంతర్లీనంగా రక్తస్రావం జరుగుతుంది. దీన్నే హెమరేజిక్‌స్ట్రోక్ అంటారు. ప్రతి ఒక్కరు స్ట్రోక్ లక్షణాలను ఫాస్ట్ అనబడే శబ్దంతో గుర్తుపెట్టుకోవడంతోపాటు గమనించవ్చన్నారు.

**స్ట్రోక్ లక్షనాలు:**

అకస్మాత్తుగా ముఖం, చేయి, కాలులో తిమ్మిర్లు లేదా బలహీనంగా అనిపించడం అకస్మాత్తుగా మాట్లాడటంలో ఇబ్బంది విషయాలు అర్థం చేసుకోలేకపోవడం ఎటువంటి కారణం లేకుండా విపరీతమైన తలనొప్పి కనిపిస్తుంటాయన్నారు. యువతలో స్ట్రోక్‌కి కారణాలు పనిలో వత్తిడి, ఇష్టానుసారంగా స్మోకింగ్, మద్యపానం అలవాట్లువల్ల స్ట్రోక్‌కి గురవుతున్నారన్నారు. గుండెజబ్బులు ఉన్నవాఇకి బ్రెయిన్‌స్ట్రోక్ రావచ్చున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్లస్ట్రోక్ నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని, దీంతోపాటు ఇతరులను కూడా కాపాడవచ్చని డాక్టర్ కె.సత్యారావు తెలిపారు.

## ప్రధాని మోడీ 106వ మన్ కి బాత్...

### -లక్ష్యసాధనకు పేదరికం అడ్డు కాదు -ప్రధాని మోడీ

విశాఖపట్నం అక్టోబర్ 29, ప్రభాతవార్త

శ్రీ గాయిత్రీ వెలే ఫ్ర్ కల్చరల్ యూత్ అకాడమీ రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ ప్రకృతి చికిత్సలయం ఆవరణలో 106వ మన్‌కి బాత్ లో పాల్గొన్న రూపాకుల రవికుమార్ మన్ కి బాత్ ప్రసంగాన్ని వీక్షకులకు విశ్లేషించారు. ప్రధాని ప్రసంగిస్తూ రేపు సమైక్యత దినోత్సవం జరుపుకుంటున్నామని భారత్‌ను స్వయం సమృద్ధి దేశంగా రూపొందించాలని వోకల్ లోకల్ ద్వారా మేక్ ఇన్ ఇండియా ని ప్రోత్సహించాలని అన్నారు. గాంధీ జయంతి రోజు ఢీల్లిలోని కన్నాడ్ ప్రాంతంలో ఖాదీ బండార్‌లలో కొటిన్నర రూపయాలకు పైగా విక్రయములు జరిగాయిని దీనివలన చేనేత చేతి వృత్తుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతివారు దేశంలోని ఏ ప్రాంతంనకు వెళ్లిన లోకల్ ఉత్పత్తులను కొని ప్రోత స్రహించాలని కోరారు. సర్దార్ పటేల్ జయంతి ఏక్తా దివాస్ జరుపుకుంటామని పటేల్ దేశ సమైఖ్యత కోసము 540సంస్థానాలను దేశంలో విలీనం చేశారని అన్నారు. ఆజాది క అమృత్ మహోత్సవ్ నా భూమి నాదేశం నేల తల్లికి వందనం కార్యక్రమాల ద్వారా సమరయోధులను త్యాగదనులను గుర్తు చేసుకున్నామని అన్నారు. ఏషియన్ గేమ్స్ పారా ఏషియన్ గేమ్స్ లో క్రీడాకారులు భారత్ కీర్తి ప్రతిష్టలు పెంచారని లక్ష్యసాధనకు పేదరికం అంగవైకల్యం అడ్డు రాదుఅని అన్నారు. గుజరాత్ లోని అంబాజీ శక్తిపీఠంలో అనేక కళాకృతులను రూపొందించారని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కు విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే అవగాహన పెంపొందించాలని అన్నారు. నారీ శక్తికి ఉదాహరణ మీరాబాయి, ఒక కాంతి పుంజ సమాజంలో సంస్కృతిని పెంచారని కొనియాడారు.

## అనకాపల్లి మండలంలో జగనన్న ఇళ్లలో భారీ అవినితి...

### -నిబంధనలను విరుద్ధంగా స్థలాలు కేటాయింపు.. -సూత్రధారి ఎంపిపి...?

విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

రాజు తలుచుకుంటే దెబ్బల కరువ అన్న సామెత ఎప్పుడో మన చిన్నప్పుడు చదివాం ఒకప్పుడు అతడు కాంగ్రెస్ పార్టీలో ఒక కార్యకర్త నేడు అధికార పార్టీకి చెందిన ఎంపీపీ పదవి అంటే ప్రజలకు సేవ చేయడం మరిచిన అయ్య మాత్రం దండుకోవడంలో సూత్రధారీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ అవినితి జరిగితే సహించేది లేదని పదే పదే చెబుతున్నా మండలంలో పులు జగనన్న కాలనీలలో అవినీతి మాత్రం తారాస్థాయి చేరింది అధికారులు ప్రజాప్రతినిధి కలిసి లక్షల రూపాయలు దోచుకున్నారు. వివరాల్లోకెళ్తే అనకాపల్లి మండలం మారేడుపూడి, అక్కిరెడ్డిపాలెం గోపాలపురం కోడూరు రేబాక పాపయ్య సంతపాలం మామిడిపాలెం ఊడేరు కొంచంగి తగరంపూడి అనేక గ్రామంలో వేసిన జగనన్న లే అవుట్ లో నిబంధనలకు విరుద్ధంగా కొంతమందికి స్థలాలు కేటాయించారు. అనేక మంది దగ్గర లక్షలాది రూపాయలు వసూలు చేశారని బహరంగంగానే విమర్శలు వినిపిస్తు న్నాయితాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ ఎండిఓ ఆఫీస్‌లో కొంతమంది అధికా రులు కుమ్మక్కై సచివాలయం సిబ్బందిని బెదరించి అనేకమందికి ఇళ్ళ స్థలాలు ఇప్పించిన ఘనుడు . ఇప్పటికే జగనన్న ఇళ్లలో అవినీతిపై హౌసింగ్ పీడిని సస్పెండ్ చేశారు. కలెక్టర్ అయినా సరే లెక్కలే కుండా కింద స్థాయి సిబ్బందిని తన చెప్పు చేతల్లో పెట్టుకుని అవినీతికి అంతులేకుండా రాజ్య మేలు తున్నారు. నిఘా వర్గాలుతో పూర్తిగా విచారణ చేయిస్తె నిజ నిజాలు నిగ్గు తలేలనున్నయి జగనన్న ఆశయాలను నిర్వీర్యం చేస్తునన ఎంపీపీ పై ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే జగనన్న కాలనీలో ఎంత అవినీతి జరిగిందో ఇట్టే అర్థమవుతుంది జరిగిందో ఇట్టే అర్థమవుతుంది ఇప్పటికైనా ఉన్నతాధికారులు జగనన్న కాలనీలపై పూర్తి సమాచారం సేకరించి అవినీతిని గుట్టురట్టు చేయాలని పలువురు కోరుతున్నారు.

## వైసిపి సాధికార సామాజిక బస్సు యాత్ర ఏర్పాట్లు పరిశీలన

### పర్యవేక్షించిన వైసిపి నియోజకవర్గ పరిశీలకు ఫరూఖ్ - నేడు పాడేరులో సామాజిక బస్సు బస్సు యాత్ర

పాడేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం పాడేరు కేంద్రంలో జరగనున్న వైసిపి సాధికార సామాజిక బస్సు యాత్ర పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరగనుంది. ఈ బస్సు యాత్ర ను పార్టీ అదిష్టాణం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడవంతో భారీ ఎత్తున జనసమీకరణ చేస్తున్నారు. ఈబస్సు యాత్ర సందర్భంగా పాడేరు మెయిన్ రోడ్డులో భారీ సభావేధికను ఏర్పాటు చేస్తున్నారు. వైసిపి సాదికార సామాజిక బస్సు యాత్ర దిగ్విజయంగా జరిగేందుకు పార్టీ శ్రేణులంతా సమన్వయంతో యాత్ర విజయవంతం అయ్యేలా కృషి చేయడానికి నియోజకవర్గ పార్టీ పరిశీలకు ఫరూఖ్ ఆదివారం పాడేరు చేరుకుని బస్సు యాత్ర ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. పాడేరు మెయిన్ రోడ్డులో భారీ స్థాయిలో సభావేధికను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో కలిసి దగ్గరుండి పర్యవేక్షిస్తూ పలు సూచనలు సలహాలు చేసారు. బస్సు యాత్ర ఏవిధంగా విజయవంతం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని జనసమీకరరణ ఏవిధంగా చేయాలి తదితర ఏర్పాట్లపై పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి పార్టీ పరిశీలకులు ఫరూఖ్ పలు సూచనలు సలహాలు ఇస్తూ బస్సు యాత్ర విజయవంతానికి తన వంతుగా సలహాలు ఇస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులుగా ఎమ్మెల్యేకు దగ్గరుంచి పలు సూచనలు చేస్తూ సభావేధిక ఏ విధంగా ఉండాలనేదానిపై అలాగే వేధిక ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఈ బస్సు యాత్ర విజయవంతం అయ్యేందుకు పార్టీ పరిశీలకులుగా తన వంతుగా పాడేరుకు ముందు రోజే వచ్చి ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఫరూఖ్ తన వంతు కృషి చేస్తున్నారు. ఆదివారం సాయత్రం నుంచి పాడేరు మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేస్తున్న సభావేధిక ఏర్పాట్లను రాత్రి వరకూ దగ్గరుండి ఫరూఖ్ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో ఉంటూ పర్యవేక్షించారు.

## విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో సీతం విద్యార్థులు రోబోట్స్, డ్రోన్ ప్రదర్శన



మాధవధార, అక్టోబర్ 29, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారు సిరిమాను ఉత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలను కోటలో ఉన్న ఎంఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రాంగణంలో నిర్వహించారు. అందులో భాగంగా అనేక విద్యాసంస్థలు నుంచి విద్యార్థి బృందాలు రూపొందించిన నమూనాలను ప్రదర్శించడం జరిగింది. స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాల నుంచి విద్యార్థులు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాంకేతికతతో కూడిన రోబోటిక్ మోడల్, డ్రోన్, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రదర్శించడం జరిగింది. ఇటీవలే ఐకార రోబోటిక్ పరిశ్రమ మరియు సీతంఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నూతన రోబోటిక్ ల్యాబ్ అలాగే డ్రోన్ టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్ శంకుస్థాపన జరిగింది. సీతంకళాశాల విద్యార్థులచే నిజ సమయంలో ప్రయోగాలు కోసం రూపొందించిన ప్రోటోటైప్ రోబోట్‌లను, పర్యావరణ పరిస్థితులను పర్యవేక్షించగలిగి అనుగుణంగా వ్యవసాయ, యుద్ధ కాలంలో ఉపయోగపడే డ్రోన్ టెక్నాలజీ నమూనాలను, అనేక సాంకేతిక అవసరాలలో ఉపయోగపడే విద్యుత్ వాహనాలను సీతం విద్యార్థులు ప్రదర్శించారు. ఈ రోబోట్‌లు ఐ.ఓ.టి సాంకేతికత డేటాను సేకరించి, ప్రసారం చేయడానికి ప్రోగ్రామ్ చేయబడి ఉన్నాయని విద్యార్థులు తెలిపారు. నాల్గోవ తరగతి నుంచి ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు, తల్లిదండ్రులు వరకు ఆసక్తిగా ప్రదర్శనలను తిలకించి వారి సాంకేతిక సందేహాలను విద్యార్థి బృందాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శనలో ప్రముఖ జిల్లా విద్యాశాఖ అధికారి బి.లింగేశ్వర రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విజ్ఞానయాత్ర ప్రయోగ ఉపయోగ ప్రాధాన్యత కొరకు రోబోటిక్స్, డ్రోన్ మోడల్‌లను ప్రదర్శించడం ద్వారా సాంకేతికతను ఆలోచనాత్మకంగా ఉపయోగించినప్పుడు, అభ్యాస అనుభవాన్ని ఈ ప్రదర్శనలు విజ్ఞాన విద్య మెరుగుపరచడానికి ఒక శక్తివంతమైన సాధనం కాగలదనే ఆలోచనను ఇది బలపరుస్తుందని అలాగే కాంపిటీషన్‌లో భాగంగా పాఠశాలలు, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఆకర్షణ కలిగించేలా విధంగా ఇది ఒక అద్భుతమైన ప్రదర్శన అని అభినందించారు. అలాగే ఈ కార్యక్రమంలో సీతం విద్యాసంస్థల డైరక్టర్ డా.మజ్జి శశి భూషణరావు ప్రదర్శనను ఉద్దేశిస్తూ విద్యా రంగంలో రోబోటిక్స్, ఐ.ఓ.టి వినూత్న వినియోగం పట్ల అపారమైన ప్రశంసలను వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో విద్యార్థులు సంక్లిష్టమైన విషయాలను నేర్చుకునే, గ్రహించే విధానాన్ని విప్లవాత్మకంగా మార్చగల సామర్థ్యాన్ని ఇటువంటి కార్యక్రమాలులో కలిగి ఉన్నాయని తెలుపుతూ పాల్గొన్న ఇతర కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి రామమూర్తి, డీన్ డాక్టర్ నరేంద్ర, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

యలమంచిలి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణములో స్థానిక పి.వి. కాంప్లెక్స్‌లో ది టైలర్స్ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం టైలర్స్ సంక్షేమం కోసం జగనన్న చేదోడు పథకాన్ని ప్రవేశపెట్టి ఆ పథకం ద్వారా సంత్సరానికి పది వేల రూపాయలు అందిస్తూ ఆర్థికంగా ఆదు కుంటున్నందుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నదని ఆ పథకాలు ద్వారా ప్రజలు ఎంతో సంతోష పడుతున్నారని ఇలాంటి ముఖ్య మంత్రి ఉండడం మన అదృష్టం అని అన్నారు. రాష్ట్రంలో వున్న అన్ని వర్గాలకు పథకాలు అందించే గొప్ప ముఖ్యమంత్రిగా పేరు పొందారని అన్నారు. ఉత్తరాంధ్ర టైలర్స్ వేదిక వ్యవస్థాపకులు, అతికిని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు టైలర్స్ ఎటువంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాతనే మా వృత్తికి గుర్తింపు దక్కిందని, జగనన్న చెదోడు ద్వారా పది వేల రూపాయలు అందించడం వలన టైలర్స్‌ను ఆర్థికంగా ఆదుకున్నందున ముఖ్యమంత్రి ధన్యవాదములు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఋణ పడివుంటామన్నారు. అలాగే పనులు లేక ఇబ్బందులు పడుత్తున్న ప్రస్తుత పరిస్థితులలో పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న స్కూల్ యూనిఫామ్స్ కూడా స్థానికంగా వున్న టైలర్స్ ద్వారా కుట్టించుకోవాలని ఆదేశించినందున పనికి లోటు లేకుండా సహకారం అందించి ఆర్థికంగా మాకు ప్రభుత్వం సహకారం అందిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ప్రభుత్వానికి మా సంపూర్ణ మద్దత్తు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. సొసైటీ అధ్యక్షులు వియ్యపు సత్యనారాయణ మాట్లాడుతూ టైలర్స్‌కు 50 సం.లు దాటినవారికి పింఛన్లు ఇప్పించాలని, టైలర్ షాప్‌లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, కమ్యూనిటీ హెూల్ నిర్మించాలని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అరెపు గుప్తా పట్టణ వైఎస్సార్ పార్టీఅధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, సొసైటీ కార్యదర్శి, డి.శేషుబాబు, మళ్ల శ్రీనివాస్, కారుకొండ భద్రరావు, వద్దిపర్తి, సత్యనారాయణ, గిడుతూరి అప్పారావు, రైవాడ శంకరావు, వేగి విజయ పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్‌ను క్రీడాకారులు తయారు చేయడమే లక్ష్యం

యలమంచిలి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



గ్రామీణ స్థాయి నుండి ఫుట్‌బాల్‌ను క్రీడాకారులు తయారు చేయడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గంలోనూ స్నేహపూర్వక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుట్‌బాల్ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీధర్ ఎంపీ తెలియజేశారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి పట్టణంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీధర్ ఎంపీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి ఫుట్‌బాల్ క్రీడను ప్రతిష్ట చేయు స్నేహపూర్వ ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, స్థానిక చార్టెడ్ అకౌంటెంట్ సత్య బంగారు శెట్టి, సుష్మిత ఆర్.రాజేష్ ఎం.శేష ఎన్ఐఎస్ చీఫ్ కోచ్ నీలాద్రి కోనసీమ ప్రెసిడెంట్ ఏ.గోవిందరావు అనకాపల్లి ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.రామకృష్ణ సెక్రటరీ క్రీడాకారులు పాల్గొన్నారు.



## పెండింగ్ బకాయిల కోసం నేడు జనసేన ధర్నా

చోడవరం అక్టోబర్ 29, ప్రభాతవార్త

గోవా షుగర్ సభ్య రైతులకు చెల్లించవలసిన పన్నెండు కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసూ 30వ తేదీ ఉదయం 10:30 గం.కు గోవాడ చక్కర కర్మాగారం వద్ద రైతుల పక్షాన ధర్నా నిర్వహించినట్టు చోడవరం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పివిఎస్ ఎన్.రాజు ఆదివారం తెలిపారు. బకాయిలు చెల్లిస్తామని చెప్పి నెల రోజు లైనా చెల్లించలేదని కాబట్టి ప్రభుత్వం తగుచర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## శుద్ధితో తెరుచుకున్న ఆలయం

నక్కపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం రాత్రి సంభవించిన పాక్షిక రాహుగ్రస్త చంద్రగ్రహణం అనంతరం ఆదివారం తెల్లవారుజామున అర్చకులు శుద్ధి కార్యక్రమము నిర్వహించడంతో ఆలయము తెరుచుకుంది. దీనిలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున 5:30గం.కు స్వామివారి ఆలయ క్షేత్రపాలకుడు తేనెగోపాల స్వామి వారి సన్నిధిలో ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవచనము నిర్వహించిన తర్వాత అర్చకులు సిబ్బంది ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కార్యక్రమములు, అర్చకులు యథావిధిగా నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, అర్చకులు భగవాతం గోపాలాచార్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం ప్రజా రక్షణ భేరి యాత్రను జయప్రదం చేయండి

మునగపాక, అక్టోబర్ 29 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారానికై, మెరుగైన సమాజం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 30 నుంచి జరుగుతున్న ప్రజారక్షణ భేరి యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మునగపాక శాఖ పిలుపునిచ్చింది. ఈ మేరకు గోడ పత్రికను సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి పాలనలో కార్మిక, రైతు, సామాన్య ప్రజలకు రక్షణ లేకుండా పోయింది, అధిక ధరలతో ప్రజలు సతమతమవు తున్నారని, రాబోయే కాలంలో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి తీవ్రంగా అన్యాయం చేసిన బిజెపికి రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా చేయాలన్నారు. దేశవ్యాప్తంగా సహజ వనరులను, ప్రభుత్వరంగ సంస్థలను బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్న బిజెపి విధానాలను వ్యతిరేకంగా ప్రజలు సమాయత్తం కావాలన్నారు. రాష్ట్రంలో ఇప్పుడున్న పాలకవర్గాలకు ధీటుగా ప్రజా ప్రణాళికతో సిపిఎం పార్టీ ప్రజల ముందుకు వస్తున్నదన్నారు. ప్రజా రక్షణ కోసం ఈ భేరి యాత్రను నిర్వహిస్తున్నదన్నారు. ఈ యాత్ర అనకాపల్లి జిల్లాలో ఈనెల 5వ తేదీకి చేరుకుంటున్న సందర్భంగా ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తుందన్నారు. అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రజా రక్షణ భేరీ యాత్ర ముగింపుగా నవంబర్ 15న విజయవాడలో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు ప్రజలు కదలిరావాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల శాఖ కార్యదర్శి టెక్కలి జగ్గారావు, సోట్నాన బ్రహ్మాజీ, నాయకులు పెంకోటి సత్యనారాయణ, లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జగనాసుర చీకటిపాలనకు నిరసనగా కళ్ళు తెరిపిద్దాం

### మండల టీడీపీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



మునగపాక,అక్టోబర్ 29, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసిన కారణంగా రాష్ట్ర టీడీపీ పార్టీ ఆదేశాలతో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పిలుపు మేరకు మునగపాక మండల తెలుగుదేశం పార్టీ దొడ్డి శ్రీనివాస రావు క్యాంపు కార్యాలయం దగ్గర కళ్ళు తెరిపిద్దాం అను కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు గాని, కార్యకర్తలు గాని అయోమయానికి గురి చేయాలని వైసిపి సైకో నాయకులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 2024 వచ్చే ఎన్నికల్లో ఎంత ప్రయత్నం చేసిన చంద్రబాబు నాయుడును తిరిగి ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజల్లో చైతన్య వచ్చింది అని, వైసిపి దుర్మార్గ ప్రభుత్వాన్ని ఒక్కసారి గెలిపించినందుకు, రాష్ట్ర అభివృద్ధి 40 సంవత్సరాల వెనక్కి వెళ్ళిపోయిందని అన్నారు. ప్రస్తుతం పరిస్థితుల్లో ఆర్థిక సంక్షోభం నుండి బయటి పడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ద్వారానే అది సాధ్యమని ప్రజల అభిప్రాయానికి వచ్చారని అన్నారు. గ్రామశాఖ అధ్యక్షులు కార్యదర్శులు పొలమరశెట్టి నాగు, మళ్ళ అప్పలనాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్ పి.రాజు నాయుడు, మాజీ ఉప సర్పంచ్ మొల్లేటి ఆదినారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు భీమిశెట్టి సత్యనారాయణ, పంచాయతీ వార్డు మెంబర్లు, గోసాల గోవిందు, రాపేటి శ్రీను, రంగాల మురళి, కోరబిల్లి రాము, రామేశ్వరరావు, పెతకం శెట్టి చినరాజు, దొడ్డి వెంకట అప్పారావు, దొడ్డి వీర వెంకటరావు, గుల్లపల్లి సత్యబాబు, మళ్ళ గోవిందు, కొణతాల జగ్గా, మళ్ళ శివ, ఆడారి నాగేశ్వర రావు, బొద్దేడ కాశి, దొడ్డి రామనాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నాను.

## టిడిపి నిరసన...

నక్కపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పాయకరావుపేట మాజీ శాసన సభ్యురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నక్కపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద వినూత్నమైన రీతిలో కళ్ళ గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సారధ్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నిజం గెలవాలి ఈ ముఖ్యమంత్రికి కనువిప్పు కావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిహెచ్ ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు), మీసాల ఉమామహేశ్వరరావు, కర్రీ వెంకట సత్యనారాయణ, పెద్దిరెడ్డి రమేష్, నగిరెడ్డి వెంకటరమణ, అడ్డూరి లోవ రాజు భూషణం, అల్లాడ తాతరావు, సన్యాసిరావు, రాము మీగడ సత్యనారాయణమూర్తి, నున్న కాశీ విశ్వనాథ్, కోసూరు శీను, టైలర్ అప్పన్నలతోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొనగా రాజయ్యపేట గ్రామంలో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాజయ్యపేటతో పాటు మండలంలోని ఉద్దండపురం ఉపమాక, డిఎల్ పురం, దేవవరం, గుడిచర్ల, తదితర గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, గింజల లక్ష్మణరావు, వైబోయిన వెంకటరమణ, దేవర సత్యనారాయణ, కొప్పిశెట్టి బుజ్జి, పొడగట్ల దివాణం, వెంకటరమణ, గింజల శ్రీనివాసరావు, కొంద్రకాసులతో పాటు ఈ కార్యక్రమంలో రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, పీక్కి దేవుడు, దైలపల్లి శ్రీను, వాసపల్లి శివాజీ, పీక్కి కొదండరావు, పీక్కి జగ్గ, గరికిన జగ్గ, రంగాల జగదీష్, అప్పలరాజు, పీక్కి రమేష్ పాల్గొన్నారు.

## నిజం గెలవాలి కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమం

యలమంచిలి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డుపై ఆదివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు ఆధ్వర్యంలో నిజం గెలవాలి కళ్ళు తెరిపిద్దాం అను కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్లకు గంతలు కట్టుకుని చంద్రబాబు నాయుడు మద్దతుగా నిజం గెలవాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఏ తప్పు చేయకుండా అక్రమంగా 50 రోజులు అరెస్టు చేసి జైల్లో నిర్బంధించాలని వెంటనే చంద్రబాబు నాయుడు విడుదల చేయాలంటూ పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరు విజయబాబు ఎలమంచిలి పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు గొర్ల నానాజీ, జనసేన పట్టణ అధ్యక్షుడు శ్రీను, కోటూరు సాంబ ఆడారి ఆదిమూర్తి రమణబాబు కరణం రవి, భారీగా తెలుగుదేశం జనసేన పార్టీకి సంబంధించిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గొట్లాంలో దేశం నిజం గెలవాలి

మాడుగుల, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం, కే.కోటపాడు మండలం, గొట్లాం గ్రామములో పార్టీ పిలుపుమేరకు ఆదివారం రాత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమం నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి పివిజి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా కళ్ళకు గంతలు కట్టుకొని నిజం గెలవాలని నినాదాలు చేస్తూ ఈ సైకో జగన్ చీకటి పాలనకు నిరసనగా నారా చంద్రబాబునాయుడుకి మద్దతుగా నిరసన తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కుమార్, సీనియర్ నాయకులు పైల ప్రసాదరావు మాట్లాడుతూ ఈ సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేస్తు 50 రోజులు అక్రమంగా అరెస్ట్ చేయించి, నిర్బందించి ఎటువంటి తీర్పు రానివ్వకుండా చంద్రబాబుని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. చివరికి ఎప్పటికియిన న్యాయం, ధర్మమే గెలవాలి అన్నారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం యొక్క ఆరాచకాలను ప్రజలు అందరూ గ్రహించారు. రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, ఎక్స్ ఎంపీపీ సబ్బవరపు రాము నాయుడు, ఎక్స్ సర్పంచ్ రుద్ర ఈశ్వరరావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కంచిపాటీ వెంకటరావు, నారాయణ మూర్తి, అప్పారావు, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇంఛార్జి జురెడ్డి రాము, క్లస్టర్ ఇంఛార్జి కన్నురు సూర్య నారాయణ, యూనిట్ ఇంఛార్జి లు యాళ్ళ నాయుడు, రెడ్డి ప్రభాకర్ రావు, ఎక్స్ సర్పంచ్ రొంగలి అప్పల నాయుడు, సర్పంచ్ వెలగల పైడంనాయుడు, నియోజకవర్గం తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ వాకడ చిన్న, నారెం తాతబాబు, పింద్రంగి రమణ, జనసేన కార్యకర్త నూకరాజు, జనసేన పార్టీ నాయుకులు, కార్యకర్తలు, మహిళలు, తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## 1నవంబర్‌న నక్కపల్లికి జిల్లా కలెక్టర్ రాక.! జగనన్నకి చెబుదాం కార్యక్రమం

నక్కపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతిష్టాత్మంగా జరుగుతున్న జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి సంబంధించి పూర్తిస్థాయిలో ప్రజలను భాగస్వాములు చేసి వారి సమస్యలు తెలుసుకునేందుకు కార్యక్రమాన్ని ఆ మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా 1నవంబర్‌న నక్కపల్లిలో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి కలెక్టర్ రవిపటాన్ శెట్టి ప్రత్యేకంగా పాల్గొంటున్నారు. మండలంలో ఇప్పటివరకు జగన్ అన్నకు చెబుదాం వినతులు ఎంత మేరకు వచ్చాయి. ఎన్ని పరిష్కారమయ్యాయి.. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా... అనే విషయంపై నేరుగా ఆయనే సమీక్షించనున్నారు. ఆ సందర్భంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి పలు సమస్యలపై వినతుల సేకరించినన్నారు. అందుకు ఆ ఆ కార్యక్రమం జరిగే ప్రదేశంలో అన్ని విభాగాలకు చెందిన సెక్షన్లులను ఏర్పాటు చేస్తారు. ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మండల స్థాయిలో అధికారులతో పాటు డివిజన్ స్థాయిలో అధికారులు హాజరు కావాల్సి ఉంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విషయంలో సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రత్యేక నివేదికలతో సిద్ధం కావాలని ఆదేశాలు అందాయి. ఈ మేరకు తహశీల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి 1నవంబర్‌న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

## నిజం గెలవాలి... టిడిపి కళ్ళకు గంతలతో నిరసన

గొలుగొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండలంలో అన్ని గ్రామ పంచాయితీల్లో ప్రధాన కూడళ్ళ వద్ద నిజం గెలవాలి అంటూ టిడిపి శ్రేణులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఏఎల్ పురం, చోద్యం, కొత్త మల్లంపేట, గొలుగొండ, చీడిగుమ్మల, కొత్త ఎల్లవరం, గుండు పాల ఏటి గైరంపేటతో పాటు అన్ని గ్రామంలో నిజం గెలవాలి నిరసన తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు అడిగారు అప్పలనాయుడు పిలుపుమేరకు నాయకులు కార్యకర్తల, అభిమానులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేస్తూ ప్రభుత్వ విధానాలపై దియబెట్టారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తెలుగు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కళ్ళకు గంతలు కట్టుకొని టిడిపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు నిరసన



పాడేరు,అక్టోబర్29, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు నిజం గెలవాలి నిజమే గెలవాలి సత్యమేవ జయతే అని నినదీస్తూ బాబుని క్షేమంగా నిండు ఆరోగ్యంతో జైలు నుంచి బయటికి వచ్చి ఆంధ్ర ప్రజలను మళ్లీ 20సం.లు పరిపాలించాలని కోరుకుంటూ పాడేరు మండలం కిండంగి గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు నివాసంలో కళ్ళకు నల్ల గంతలు కట్టుకొని నిరసన చేసారు. పార్టీ అధినేత చంద్రబాబు కడిగిన ముత్యంలా జైలు నుంచి అర్ధవంతంగా బయటకురావాలని నాగరాజు కోరారు.

## జోగుంపేట హైస్కూల్లో... గురువుకు వందనం

### 1992 టెన్త్ పూర్వ విద్యార్థుల కలయికలో....



గొలుగొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త

జోగుంపేట హైస్కూల్లో 1987-1992 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు పదో తరగతి బ్యాచ్ ఆదివారం అపూర్వ కలయిక ఏర్పాటు చేశారు. 1992లో పదో తరగతి పరీక్షలు అనంతరం వివిధ ప్రాంతాలకు చదువులకు, భవిష్యత్తుకు బాటలు వేసుకొని దూరమైన విద్యార్థులు 31 సంవత్సరాల తర్వాత తిరిగి తాము చదివిన హైస్కూల్లోనే కలుసుకొని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటిలో తమకు విద్యను అందించిన ఉపాధ్యాయులను స్మరిస్తూ ఆహ్వానం పలికి ఘనంగా గురువుకు వందనం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు ప్రకాష్ మాస్టార్ ని సత్కరించారు. జోగుంపేట హైస్కూల్లో పదో తరగతి వరకు కలసి చదివి వివిధ ప్రాంతాలవారమైన చిన్ననాటి స్నేహితులుగా ఇప్పటికీ అప్పటి చేష్టలను మర్చిపోలేమంటూ కేరింతలు కొట్టారు. పూర్వ విద్యార్థుల కలయికకు కృషిచేసిన అడిగర్ల వరహాల నాయుడు, జామి నానాజీ, సత్యనారాయణ, ధారబాబు తమ స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. వ్యాఖ్యాతగా జక్కు చిన్న వ్యవహరించారు. మరో కలయికలో కుటుంబ సమేతంగా కలుద్దాం అంటూ క్లాస్మేట్ బంటు వెంకటరమణ ముందస్తు చూచిన స్నేహితులకు ఇచ్చాడు. స్నేహితులంతా ఉపాధ్యాయునితో కలిసి గ్రూప్ ఫోటోతో బాయ్ బాయ్.. వచ్చే సంవత్సరం కలుద్దాం అంటూ తిరుగు ప్రయాణమయ్యారు.

## గంజాయి రవాణాపై టాస్క్ ఫోర్స్ ఉక్కుపాదం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయి రవాణాపై దృష్టి సారించిన పోలీసులు నిఘా కట్టుదిట్టం చేసి గంజాయి నూనెను రవాణా జరుపుతున్న నిందితులపై ఉక్కుపాదం మోపారు. పోలీస్ కమిషనర్ రవి శంకర్ అయ్యన్నార్ ఎస్బి ఎడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు ఆదివారం కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధి, తిక్కవానిపాలెం కాలనీ, వినాయకుని గుడి దగ్గిరలో అక్రమంగా గంజాయి నూనె రవాణా జరుగుతున్నట్టు టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన సమాచారంతో సదరు ప్రదేశంలో దాడి చేశారు. ఈ మేరకు ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి నుండి కేజీ వీడ్ ఆయిల్, మూడు సెల్ ఫోన్స్‌ను స్వాధీనపరచుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం నిందితులను కంచరపాలెం పోలీసులకు అప్పగించారు.

## వచ్చే నెల 26న జరిగే శ్రీరాధాకృష్ణ మహోత్సవంను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ -పండుగా ఘనంగా నిర్వహించుటలో యువత మహిళలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 26న శ్రీరాధాకృష్ణ మహోత్సవంలు అత్యంత వైబవంగా నిర్వహిస్తున్నారని సవేరా ఫంక్షన్ హాల్‌లో యాదవ సంఘ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజు పాలు, పెరుగు యదుమేళా యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ప్రతి సంవత్సరమువలె తమ వంతు సహకారం, బాధ్యత అందిస్తానని హామీ ఇచ్చారు. మన పండుగ, మనం అందరం జరుపుకునే ఈ పండుగను నిర్వహించాలని, చిన్న చిన్న అభిప్రాయ బేధాలు వుంటే పెద్దలు సమక్షంలో సర్దిద్దుకోవాలని అన్నారు. యాదవ సంఘం అధ్యక్షులు, కార్యవర్గం, కుల పెద్దలు, కుల నాయకులు, పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో చేయి చేయి కలుపుదాం నిజాన్ని గెలిపిద్దాం

పీఎం పాలెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి అరెస్టును ఖండిస్తూ పార్టీ ఆదేశాలు మేరకు చేయి చేయి కలుపుదాం నిజాన్ని గెలిపి ద్దాం పేరిట తెలుగు యువత ఉపాధ్య క్షులు గర్ గురునాథ్ ఆధ్వర్యంలో పిఎం పాలెం రెండవ బస్ స్టాప్ వద్ద కార్యక్రమం చేపట్టారు. టిడిపి అభిమానులు అందరూ కళ్ళకి నల్ల కల్లగంతలు కట్టుకొని నిరసన తెలిపారు. 6వ వార్డు బిసి సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారయణ, సెక్రెటరీ పోలిశెట్టి నాగేశ్వరరావు, బాబ్జీ, రామకృష్ణ, తాడేల శ్రీను, బాషా, సుజాత, లక్ష్మి, చిన్నారావు, సూరిరెడ్డి టిడిపి నాయకులతో నిరసన కార్యక్రమం చేపట్టారు.

## జగన్‌కు రాజకీయ సమాధి కట్టాలి : కార్పొరేటర్ మొల్లి హేమలత

### 5వ వార్డులో నిజం గెలవాలి పేరుతో కళ్ళకు గంతలతో వినూత్న రీతిలో నిరసన

పీఎం పాలెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



అబద్దాల కోరు సీఎం జగన్ కు రాజకీయ సమాధి కట్టాలని 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు అక్రమ అరెస్ట్ నేపథ్యంలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు పిలుపు మేరకు జీవీఎంసీ 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత ఆధ్వర్యంలో లినిజం గెలవాలి... చంద్రబాబుకు వేసిన సంకెళ్లు బద్దలు కావాలిలి పేరుతో 5వ వార్డ్ టిడిపి శ్రేణులు కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో చంద్రబాబుకు మద్దతుగా లినిజం గెలవాలని నినాదాలు చేయడం జరిగింది. కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ సమసమాజం అన్న మాటకు కనీసం అర్థం తెలీని వ్యక్తి జగన్ అని చెబుతూ ఇప్పుడు సామాజిక న్యాయం, సాధికారికత అంటూ బస్సుతో బయలు దేరడం సిగ్గు చేటు అని ఆమె అన్నారు. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, భీమిలి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, వార్డు ప్రధాన కార్యదర్శి ఈగల రవికుమార్, ఉపాధ్యక్షులు, వియ్యపు నాయుడు, వంటాకుల శ్రీను, కంబపు కామరాజు, యువత అధ్యక్షులు కొండపు రాజు, ఎస్టీ సెల్ నాయకులు దాలిందోర, ఐటిడి పి మోకర రవికుమార్, ఐటిడి పి మాదాల విజయ్, మహిళ నాయకురాలు సరస్వతి, వనిత, సీనియర్ నాయకులు జోగేశ్వరరావు, పాత్రో, నమ్మి సూర్య అప్పారావు, బొట్ట సురేష్, నమ్మి పెద్ద రమణ, కర్మోజు గోవిందరావు, ఆవాల నారాయణరావు, సంపత్ రావు వెంకట రమణ, చక్రి, పిల్ల వెంకట్రావు, ఏర్రం నాయుడు,సంభాన సుజీవరావు, గురయ్యా రెడ్డి, రామకృష్ణ, బొట్ట కోటి, నాగోతి అప్పలరాజు, ఇమంది అప్పలరాజు, జ్ఞానేశ్వర్ రావ్, చిన్న రమణ, బొట్ట అప్పలరాజు, వి రమణ, మంగరాజు, నమ్మి సంతోష్, సబ్బి మురళి, నమ్మి తరుణ్ పాల్గొన్నారు.

## కొండకర్ల రిసార్ట్‌లో స్విమ్మింగ్ పూల్‌లో పడి విజయనగరం వాసి మృతి

### పార్టీలో ఎంజాయ్ చేస్తూ మద్యం మత్తులో పూల్‌లోకి తోసేసిన మరో స్నేహితుడు - సీసీ పుటేజ్ చూశాక తేలిన నిజం

విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మద్యం మైకంలో ఏం చేస్తున్నారో తెలియని స్థితిలో తోటి స్నేహితుని మరణానికి కారణమయ్యారు మరో స్నేహితుడు. పీకల దాకా తాగిన మైకం ఎందరికో శోకాన్ని మిగులుస్తోంది. శనివారం రాత్రి స్విమ్మింగ్ పూల్‌లోకి నెట్టివేయబడిన విజయనగరానికి చెందిన సాయివర్మ మృతి చెందాడు. దీనికి సంబంధించిన పరవాడ డీఎస్పీ శ్రీనివాసరావు అందించిన వివరాల ప్రకారం ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్న 30 మంది స్నేహితులు కొండకర్లతో ఒక ప్రైవేటు రిసార్ట్‌లో శనివారం సందడి చేశారు. అనంతరం వారి కుటుంబీకులు వెళ్లిపోగా 30 మంది స్నేహితుల్లో కొందరు మద్యం సేవించి స్విమ్మింగ్ పూల్ వద్ద నృత్యాలు చేస్తూ సాయివర్మను మరో స్నేహితుడు స్విమ్మింగ్ పూల్‌లోకి తోసివేయగా సాయివర్మకు ఈత రాకపోవడంతో మృతి చెందాడు. మృతుని కుటుంబీకులు చర్చించిన అనంతరం సీసీ పుటేజ్ దృశ్యాలను చూసిన తర్వాత జరిగిన తప్పిదాన్ని గుర్తించారు. సాయంత్రం కేసు నమోదు పోలీసులు చేశారు.

## చెన్నై టు సింగపూర్ ... వయా వైజాగ్

7వ పేజీ తరువాయి....

సమ్మిట్-జిఎంఐఎస్-2023 జరిగింది. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమ్మిట్‌లో పలు ఒప్పందాలు జరి గాయి. ఈ సమ్మిట్‌లో పాల్గొన్న లిట్టోరల్ క్రూయిజెస్ లిమిటెడ్ ప్రమోటర్ రాజావైజ్‌తోపాటు చెన్నైకి చెందిన వోక్ పోర్టు అథారిటి, ట్యుటికోరిన్ పోర్టులు పరస్పర అంగీకార ఒప్పందంపై సంతకాలు కూడా అయ్యాయి. వీటి ప్రకారం చెన్నై కేంద్రంగా విశాఖ మీదుగా రెండు క్రూయిజ్‌లు నడపాలని నిర్ణయం తీసుకున్నారు. వాటిలో ఒకటి చెన్నై టు సింగపూర్ వయా వైజాగ్ విశాఖలో కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ, విశాఖ పోర్టు అథారిటీ ఇటీవలే సంయు క్తంగా నిర్మించిన ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెరి ్మనల్‌ను కేద్ర ఓడరేవ్లు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బా నంద సోనోవాల్ ఈ ఏడాది సెప్టెంబర్ 2న ప్రారంభించారు. ఆ అధునాతన టెర్మినల్ అందుబాటులోకి రావడం తో విశాఖ అంతర్జాతీయ డెస్టినేషన్గఆ మారింది. క్రూయిజ్‌లో విహరించేవారికి అవసరమైన అన్ని సైకర్యాలుం టాయన కారణంతో ఈ సర్వీస్‌ను విశాఖ మీదుగా నడపాలని భావించినట్టు లిట్టోరల్ క్రూయిజ్ ప్రకటించడం విశేషం. జిఎంఐఎస్-2023లో జరిగిన మరో ఒప్పందంలో సుమారు 1,200 కోట్ల రూపాయల పెట్టుబడితో భారత్-శ్రీలంక మాల్దీవ్షల మధ్య మరో లగ్జరీ క్రూయిజ్ సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభం అయ్యాయి. ఈ సర్వీసును కూడా లిట్టోరల్ సంస్థనే అందివ్వనుంది. ఈప్రాజెక్టుల ద్వారా 3 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నట్టు ఒప్పంద సంస్థ తెలిపింది. ఒక్కొక్క క్రూయిజ్‌లో 10 అంతస్థులు...విశాఖ నుంచి చెన్నైకు గతంలో అంతర్జాతీయ క్రూయిజ్ టెరి ్మనల్ నిర్మాణం కాకమునుపే ప్రముఖ క్రూయిజ్ షిప్ సంస్థ కార్డెలియా 11 అంతస్తులు ఉన్న విలాస వంతమైన క్రూయిజ్‌లను నడిపింది. అప్పట్లో వాటికి విపరీతమైన గిరాకీ ఉండేది. టెరి ్మనల్ లేకపోవడం తో పార్కింగ్‌తోపాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న కార్డలియా తన గమ్యస్థానాలను మార్చుకుంది. దీతో ప్రస్తుతం వస్తుందని ఆశిస్తు లిట్టోరల్ సంస్థ నిర్వహించ నున్న క్రూయిజ్ షిప్ 10 లంతస్తుల మేర ఉండనుంది. వీటిలో 1200 నుంచి 1500 మంది వరకు ప్రయాణిం చవచ్చు ఫుడ్‌కోర్టులు, మల్టీకుజైన్ రెస్టారెంట్లు, లాసవంతమైన బార్లు, ఆహ్లాదాన్ని పంచే స్పా, గొప్ప సౌండ్ సిస్టమ్స్ ఉన్న థియేటర్, అంతకు మించిన నైట్‌క్లబ్, స్విమ్మింగ్ పూల్స్, ఫిట్‌నెస్ సెంటర్, కిడ్స్‌ప్లే సెంటర్‌లు ఒకటేమిటి స్వర్గం అంతా అక్కడే ఉండబోతోందట. ఇవన్నీ ఒప్పందాల స్థాయి దాటి సేవలు ప్రారంభం అయితే మాత్రం విశాఖ ప్రతిష్ట అంతర్జాతీయ పటాలపై మారుమ్రోగనుంది.

## ప్రపంచ స్ట్రోక్ దినముపై అవగాహన : డా.కుప్పిలి సురేష్ బాబు



పీఎం పాలెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మెదడులోని ఒక ప్రాంతానికి రక్తాన్ని సరఫరా చేసే నాళాలు మూసుకుపోవడం వలన ఈ స్ట్రోక్ వచ్చును. అయితే సకాలంలో చికిత్స అందిస్తే వ్యక్తులు మరణించే అవకాశం చాలా తక్కువ. స్ట్రోక్ లేదా మెదడు పోటును రెండు రకాలుగా చెప్పవచ్చు, రక్తనాళము చిట్లడాన్ని హెమరేజిక్ స్ట్రోక్ అని, రక్తనాళాల్లో క్లాట్స్ లేదా గడ్డలు ఏర్పడడాన్ని ఇస్కిమిక్ స్ట్రోక్ అని అంటారు. ప్రస్తుత కేసుల్లో హెమరేజిక్ స్ట్రోక్ 15 శాతం అయితే, ఇస్కిమిక్ స్ట్రోక్ 85 శాతం ఉంటుందని శాస్త్రజ్ఞులు అంచనా. అయితే సమాజ సేవలో భాగంగా ది పిపిఏ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ విశాఖ శాఖ ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబు స్ట్రోక్ అవగాహనలో భాగంగా మాట్లాడుతూ పక్షవాతం వచ్చిన వ్యక్తికి శరీరంలో అవయవాలు పని చెయ్యవు. మెదడులో రక్త ప్రసరణలో తేడాలు వచ్చినప్పుడు బట్టి ఈ పక్షవాతం వచ్చును. ఒకప్పుడు 50 సం.పై బడిన వారికి వచ్చిన ఇప్పోకు ఇప్పుడు 30 నుండి 50సం.ల మధ్యలో ఉన్నవారికి కూడా వస్తుంది. మన శరీరంలో ప్రతి భాగానికి రక్త ప్రసారం అవసరం ఎందుకంటే శరీర భాగాలలో వచ్చే రక్తంలో ఆక్సిజన్, పోషకాహారాలు ప్రతి భాగానికి ఎంతో అవసరం అలాగే మెదడుకు రక్త ప్రసరణ కూడా ఎంతో అవసరం. స్ట్రోక్ లక్షణాలు ఏమనగా రక్తనాళాల లోపలి భాగాలలో కొలెస్ట్రాల్ గడ్డలుగా చేరడం వలన లోపలి భాగము దెబ్బతింటుంది. ఆకస్మాత్తుగా చెయ్యి కాలు పనిచేయకపోవడం, మాట ముద్దగా నత్తిగా రావడము, ముఖము ఒకవైపు వంకరగా ఉండటం, స్పృహ కోల్పోవడము, చూపు తగ్గడం, అయోమయ స్థితిలో ఉండటం, శరీరము నియంత్రణ తప్పడము. ఇలా ఏ రకంగా సమస్యలు వచ్చినా ఇది పక్షవాతం అని గుర్తించి వైద్యుల్ని వీలైనంత త్వరలో సంప్రదించాలి .పక్షవాతం అనేది మెదడులోని రక్త సరఫరా ఆగిన చోటును బట్టి ఆధారపడి ఉంటుంది. పక్షవాతం చాలా ప్రమాదకరమైన జబ్బు. మెదడులో కణాలు ఒకసారి నశించాయి అంటే ఆ నష్టం శాశ్వతంగా ఉంటుంది. పక్షవాతం వలన కాళ్లు చేతులు చచ్చుబడి పోతే అవి సాధారణ స్థితికి రావడం అసంభవము. స్ట్రోకు చిన్నది అయితే దాని వలన మెదడు కాళ్లు కొద్దిగా ప్రభావితమవుతాయి. అదే పెద్ద స్ట్రోకు అయితే రోగికి ఒకవైపు భాగమంతా చచ్చుబడడం, మాట్లాడే సామర్థ్యం తగ్గడం, అర్థపక్షవాతం ఇంకొంతమందికి స్ట్రోక్ తరువాత కొన్ని కణాలు కొన్ని కొన్ని గంటలు లేదా నిమిషాలలో తిరిగి రక్తప్రసరణ జరుగును దీనిని మినీ స్ట్రోక్ అంటారు. దీనివలన మెదడు పూర్తిగా దెబ్బతినగా పోవడం వలన స్ట్రోక్ హెచ్చరిక చిహ్నలు కొన్ని నిమిషాలు లేదా గంటలలోనే తెలుసుకోనవచ్చును. కారణాలు ఏమనగా అధిక రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు, పొగ త్రాగడం, ఆల్కహాలు, మత్తు పదార్థాలు వాడటం, స్థూలకాయము, అతి బరువు, గురక వ్యాధి, శారీరక శ్రమ లేకపోవడం, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం, కొంతమందిలో జన్యుపరంగా, కొన్ని ప్రమాదాల వలన మెదడులో ఇన్ఫెక్షన్ లేదా ట్యూమర్స్ వలన వచ్చును. స్ట్రోక్ రాకుండా ఏం చేయాలి అనగా స్ట్రోకు ఒకసారి వచ్చిన వారికి మరల రావచ్చును .ఒకసారి వచ్చిన వారికి వైద్యులు మందులు రాసి ఇస్తారు, కానీ కొంతమంది బాగుంది కదా అని ఆ మందులు ఆపేస్తారు, మరికొంతమంది బాగాలేదని మందులు మానేస్తారు. అసలు మొదటి సారి కూడా రాకుండా ఉండాలి అంటే మధుమేహం రక్తపోటును అదుపులో పెట్టుకోవాలి, పొగత్రాగడం త్రాగడం మానేయాలి, నిద్ర నిద్ర కనీసం ఆరు గంటలు ఉండాలి, కొంతమందికి నిద్రలో గురక వచ్చి నిద్ర మత్తుగా పట్టదు, కానీ ఇది వారికి తెలియక పోవడం వలన పగలు అయ్యేసరికి మగతగా తూలుతూ ఉంటారు.నిర్ధారణ వైద్య పరీక్షలు ఏమనగా సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, ఈసీజీ పరీక్ష, సర్వో కండక్షన్ స్టడీ పరీక్ష, నివారణ చికిత్స ఏమనగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన వారిలో ప్రాణాలు కాపాడడంలో ప్రతి నిమిషం కూడా విలువైనదే, మొదటి స్ట్రోక్ లక్షణాలు గుర్తించిన మొదటి గంట లోపు కనీసము నాలుగున్నర గంటల లోపు ఆసుపత్రికి చేరితే ప్రాణాపాయం తొలగిపోతే వైకల్యం నుండి కూడా కాపాడవచ్చును. పై విధంగా డాక్టర్ సురేష్ స్ట్రోక్ పై అవగాహనను తెలియజేశారు.

## సిపిఎం బస్సుయాత్ర బహిరంగ సభను జయప్రదం చేయండి



### సిపిఎం జిల్లా నేత పూనెం సత్యనారాయణ

వి.ఆర్.పురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

సిపిఎం ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర, బహిరంగ సభను జయప్రదం చేయాలని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, ఆ పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రం రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనంలో, సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ, చిన్నబాబులు మాట్లాడారు. సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నాయకత్వంలో ప్రస్తుతపుర్వం జిల్లా, సీతంపేటలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రారంభించనున్న ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర, నవంబర్ 5న మండలానికి చేరుకుంటుందన్నారు. 5న మండలంలో జరిగే బస్సుయాత్రలో సిపిఎం నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల సభ్యులు, సిపిఎం సానుభూతి పరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సిపిఎం మండల నాయకులు కుంజా నాగిరెడ్డి, నవలం మారయ్య, పిరపు తాతబాబు, నాల్లవరపు ప్రకాష్ రావు, అచ్చుతరావు, గుండిపుడి లక్ష్మణ్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దమట్టపల్లి నుండి బూర్గువాడ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

## ఎంపిటిసి పూనెం ప్రతీప్ కుమార్



వి.ఆర్.పురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

పెద్దమట్టపల్లి గ్రామం నుండి బూర్గువాడ గ్రామం వరకు ప్రభుత్వం తక్షణమే బీటీ రోడ్డు నిర్మించాలని, పెద్దమట్టపల్లి ఎంపిటిసి పూనెం ప్రతీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఈ మేరకు ప్రతీప్ కుమార్ ప్రభాతవార్తతో మాట్లాడారు. రహదారి సౌకర్యం లేక అత్యవసర వేళల్లో ఎటు వెళ్లాల్సి వచ్చిన బూర్గువాడ, సంభవింత పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు. బూర్గువాడ రహదారి సమస్యను శనివారం మండల పర్యటనకు వచ్చిన చింతూరు ఐటీడీఏ పిఓ కావూరి చైతన్య కు వినతి పత్రం అందించి వివరించినట్లు ప్రతీప్ కుమార్ తెలిపారు. నూతిగూడెం గ్రామ ప్రజలు ఫ్లోరైడ్ నీరు తాగుతూ కిడ్నీ సమస్యల బారిన పడుతున్నారని పిఓ దృష్టికి తీసుకొని వెళ్ళాన్నారు. పెద్దమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పట్ల పిఓ సానుకూలంగా స్పందించారు. పిఓ సకాలంలో పెద్దమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కళ్ళకు గంతలు కట్టుకొని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నిరసన

హుకుంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆదివారం హుకుంపేట మండల కేంద్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కళ్ళకు గంతలు కట్టుకుని తమ నిరసనను తెలియజేశారు. అరకులోయ నియోజక వర్గం హుకుంపేట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు తులసీరావు ఆధ్వర్యంలో కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమం లో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి నేటికీ సుమారు 50 రోజులు అవుతుందని, కుట్ర పూరితంగా చంద్ర బాబుని జైలులో పెట్టారన్నారు. నిజమే గెలుస్తుందని, రాబోయేది టీడీపీ ప్రభుత్వం అని, వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు చూస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట మండల అధ్యక్షుడు తులసీరావు ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ ఎంపీటీసీ కొమ్ము రమ సర్పంచులు వెంకట రమణ రాజు గబ్బల ప్రకాష్ పాండు రంగ స్వామి క్లస్టర్ ఇంచార్జీ మురళి వార్డు సభ్యులు లక్ష్మి నారాయణ ఏసీ సెల్ సభ్యులు శంకర్ మాజీ సర్పంచ్ రామలింగం టీడీపీ నాయకులు బాబూరావు కేశవ్ సమరెడ్డి కొండలరావు కోటి స్వామి వికాస్ ప్రసాద్ తదితరులున్నారు.

## జిల్లా స్థాయి మాస్టర్ అథ్లెట్ విజేతలకు సర్టిఫికెట్లు అందజేత



గాజువాక, అక్టోబర్ 29,ప్రభాతవార్త

విశాఖ పోలీసు బ్యారెక్స్ మైదానంలో వెటరన్ అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మాస్టర్ అథ్లెట్ పోటీలు ఆదివారం జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ నాయకులు విశాఖ విమానాశ్రయం సలహాదారు కమిటీ సభ్యులు కరణంరెడ్డి నరసింగరావు విజేతలకు మెడల్స్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ముప్పై ఏళ్ల నుండి తొంభై ఏళ్ల వయస్సు వున్న మహిళలు పురుషులు రెండు వందల మంది పాల్గొన్నారని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులను మెడల్స్ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారు డిశంబరులో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మాస్టర్ అథ్లెట్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బాబూరావు, మంగా వరప్రసాద్, ఆర్య గోవింద్, రాజారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. గెలుపొందినవారు మహిళలు ఉమ కీర్తి వీణ వరలక్ష్మి నిర్మల, లక్ష్మీదేవి, సరోజిని, రూప్సి, విజయలక్ష్మి, విమల, పద్మావతి,అనుపమ, రమణ, పురుషులు యాకబ్,సత్యారావు, ముత్యాలు, కిరణ్,రాజు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ప్లాంట్ పరిరక్షణకు ఎంతటి త్యాగాలకైన సిద్ధం



గాజువాక, అక్టోబర్ 29,ప్రభాతవార్త

విశాఖ స్టీల్ప్లాంట్ పరిరక్షణకు ఎంతటి త్యాగాలకైన సిద్ధమని కూర్మన్నపాలెం శిబిరంలో పాల్గొన్న శిష్ట్రపరిరక్షణ అసోసియేషన్ కార్యదర్శి డి. సత్యారావు అన్నారు. ఉక్కు ఉద్యమం వెయ్యి రోజులకు చేరుకుంటున్న క్రమంలో నవంబరు 8న చేపట్టనున్న ఉద్యమంలో పాల్గొనాలని పేర్కొంటూ ఆదివారం కూర్మన్నపాలెంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ప్లాంట్ ఇక్కడ నిర్మితమైనది కాబట్టి విశాఖ మరింత అభివృద్ధి చెందిందని, అదే విధంగా అన్ని వర్గాల వారికి ఇక్కడ ఉపాధి లభిస్తుందన్నారు. ప్లాంట్ కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు ఇంకా పూర్తి స్థాయిలో ఉపాధి లభించలేదని, వీరికి ఉపాధి కల్పించి న్యాయం చేయాలన్నారు. అధ్యక్షుడు పీఎస్ఏఎన్ గోపాల్ మాట్లాడుతూ ఉక్కు ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయాలని పిలుపునిచ్చారు. కూర్మన్నపాలెం శిష్ట్రపరిరక్షణ సంఘం సభ్యులు తమ కుటుంబ సభ్యులతో ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ప్రతినిధులు కె.రవీంద్ర, గద్దల నాగేశ్వర రావు, దబ్బీరు గురునాధరావు, డి.కృష్ణారావు, మానాపురం శ్రీనివాస పట్నాయక్, శేఖరమంత్రి వరలక్ష్మి, రామచంద్రరావు, ప్రసాదరావు, వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణ, బీవీ ఎం. కృష్ణ పాల్గొన్నారు.

## రంగులపై కాదు........రోడ్లుపై దృష్టిపెట్టండి




### వైకాపా ప్రభుత్వంపై మండిపడ్డ జనసేన

ములగాడ,అక్టోబర్29,ప్రభాతవార్త

ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పచ్చని చెట్లపై పార్టీ రంగులు వేసి శునకానందం పొందడం మానుకోవాలని, శిధిలావస్థకు చేరుకున్న ప్రధాన రహదారుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ వైకాపా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం ప్రధాన రహదారి అత్యంత అధ్వానంగా ఉందని దానిని తక్షణమే పునరుద్ధరణ చేయాలని వైకాపా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పశ్చిమ నియోజకవర్గం జనసేనపార్టీ నిరసనకార్యక్రమం చేపట్టింది. జనసేన నేత ముప్పిన ధర్మేంద్ర ఆధ్వర్యంలో జింక్ రహదారి వద్ద చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతం ప్రధాన కూడలి గత కొన్ని నెలలుగా రోడ్లు తవ్వేసి వదిలేయడంతో ప్రమాదాలు, ట్రాఫిక్ కూడా పెరిగిందని అన్నారు. వైసీపీ నాయకులుకి ఇవి ఏవి కనిపించకపోవడంతో వారికి కళ్ళు తెరిపించడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. చెట్లుకి వైసీపీ రంగులు వేయడాన్ని కూడా తీవ్రంగా ఖండించారు. పది రోజులు సమయంలో రోడ్లు మరమ్మతులు చెయ్యని పక్షంలో మిత్రపక్షం అయినా టీడీపీతో కలిసి పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేప్పటం జరుగుతుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ముఖ్య నాయకులు పీలా రామకృష్ణ, పెతకం శెట్టి శ్యామ్ సుధాకర్, 61వ వార్డు నాయకులు దుంగ దేవన్ రాజు, పార్టీ శ్రేణులు ఆళ్ల శ్రీకాంత్, బంగార్రాజు, నగేష్, గణేష్, లక్ష్మణ్, శేఖర్, అనిల్, లోకేష్, ప్రభ, నాయిడు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం ప్రచార భేరీ బస్సుయాత్రను జయప్రదం చేయండి

### నవంబరు 5న చింతూరులో ప్రచారభేరీ యాత్ర

చింతూరు, అక్టోబరు29, ప్రభాతవార్త



దేశంలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ వామపక్ష పార్టీలను ప్రజలు బలపరచాలని కోరుతూ జరుగుతున్న సిపిఎం ప్రచార భేరీ బస్సుయాత్ర అక్టోబర్ 30న ప్రారంభమై నవంబర్ 5న చింతూరు మండలానికి చేరుకుంటున్న బస్సు యాత్రను జయప్రదం చేయవలసిందిగా సిపిఎం చింతూరు మండల కార్యదర్శి సిసం సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం మండల కార్యాలయంలో పోడియం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో సిసం సురేష్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విడిచి ప్రజలపై నిరంతరం భారాలు మోపుతూ ప్రజల ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అంబానీ ఆధానీలకు దోసి పెట్టాలని తొమ్మిదేళ్లుగా కేంద్రంలోని బిజెపి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. విభజన సందర్భంలో రాష్ట్రానికి విభజన చట్టం ప్రకారం అనేక హామీలను పార్లమెంట్ సాక్షిగా అధికార ప్రతిపక్ష పార్టీలు ఆనాడు ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి బిజెపి వచ్చి రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఉక్కు పరిశ్రమలు, పోలవరం జాతీయ ప్రాజెక్టు అనేక హామీలను రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ద్రోహం చేస్తుందని 9 ఏళ్లగా తెలుగుదేశం చంద్రబాబు నాయుడు, వైఎస్సార్సీపి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటూ రాష్ట్ర ప్రజలను కేంద్రం చేస్తున్న ద్రోహాన్ని మభ్యపెడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని వారి మోసాలను ఎండగట్టేందుకే సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను చైతన్యవంతం చేసేటందుకు రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సు యాత్రలు ప్రారంభమయ్యాయని ఏజెన్సీ ప్రాంతాన్ని బస్సు యాత్రలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీ శ్రీనివాస రావు నాయకత్వంలో అక్టోబర్ 30న సీతంపేటలో ప్రారంభమై చింతూరు మండలానికి నవంబర్ 5న చేరుకుంటుందని ఈ బస్సుయాత్రకు స్వాగతం పలికేతందుకు మండల ప్రజానీకం అత్యధికంగా పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేస్తున్న ద్రోహాన్ని వివరిస్తూ వామపక్షాలను దేశవ్యాప్తంగా ప్రజలు బలపరచాల్సిన అవసరం ఉందని ప్రజా సమస్యలు ప్రస్తావించడంలో పరిష్కరించడంలో వామపక్షాల పాత్ర ఎంతైనా అవసరం అని 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని బలపరుస్తున్న వైఎస్సార్సీపి తెలుగుదేశం జనసేన పార్టీల వైఖరిని ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందని ఈ బస్సు యాత్రలో వివరిస్తున్నారని ఈ బస్సు యాత్రకు స్వాగతం పలికేందుకు చింతూరు సెంటర్ నందు జరిగే సభకు అత్యధికంగా ప్రజలు పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పల్లపు వెంకట్ మడకం రమేష్ ముర్రం రంగమ్మ ముట్టం రాజయ్య కారం సుబ్బారావు సవలం కన్నయ్య దిలిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పైల ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్.. ఇసుక రీచ్‌లు పరిశీలన

మాడుగుల, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు ఇటీవల చీడికాడలో జిల్లా కలెక్టర్ రవి సుభాష్ కి నియోజకవర్గ పరిధిలో సాగుతున్న ఇసుక త్రవ్వకాలు, అక్రమాలపై చేసిన ఫిర్యాదుపై జిల్లా యంత్రాంగం స్పందించింది. ఈ మేరకు ఆదివారం ఉదయం జిల్లా రాయల్టీ విభాగం అధికారి స్వాతి ఆధ్వర్యంలో అధికార బృందం దేవరాపల్లి మండలం కలిగొట్ల, వేచలం ఇసుక రీచ్‌లను సందర్శించి, ఇసుక అక్రమ తవ్వకాలను గుర్తించి ప్రొక్లేన్, ట్రాక్టర్‌లను సీజ్ చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు దొరికితే కటింగ్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి దొగ్గ దేముడు నాయుడు, మలిరెడ్డి రాజునాయుడు, కొటకల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డూరు ఇష్టాగోష్టిలో పాల్గొన్న ధర్మశ్రీ



చోడవరం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

చోడవరం మండలం అడ్డూరు గ్రామంలో ఆదివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ స్థానిక కార్యకర్తలతో ఇష్టాగస్టు సమావేశం నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం వార్డుల్లో నెలకొన్న సమస్యలు, చేపడుతున్న పనులు తెలుసుకునేందుకు మార్నింగ్ వాక్ పేరుతో ఇష్టాగోష్టి సమావేశాలు నిర్వహించి సమస్యలపై చర్చిస్తున్నారు. వార్డుల్లో కొత్తగా వచ్చిన సమస్యలను అధికారులు దృష్టి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యరావు, స్థానిక నాయకులు బి.సూర్యానారాయణ, సిమ్ము నాయుడు, తదితర నాయకులు,వార్డు ప్రజలు పాల్గొంటున్నారు.

## వాకార్స్ క్లబ్ అభివృద్ధికి చేయూత

చోడవరం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



చోడవరం వాకర్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ హాజరయ్యారు. క్లబ్ వాతావరణం, నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికీ వ్యాయామం అవసరమని చెప్పారు. ఆరోగ్యంగా ఉండాలని అభిలషించారు. ఈ సందర్భంగా క్లబ్ భవనం పై మొదటి అంతస్తు నిర్మాణానికి రూ.50,116లు నగదు, నిర్మాణ పనులకు అవసరమయ్యే ఇసుక ఇస్తాననని ధర్మశ్రీ ప్రకటించారు. ఎ.సి కూడా క్లబ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా ఏ సహాయం అవసరమైన చేస్తానునని తెలిపారు.క్లబ్ ఆవరణలో నిర్మించిన చేతి బోరును ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించారు. సభ్యులు, సామాజిక కార్యకర్తయిన పసుమర్తి మల్లిక్ స్లాబ్ కు పిక్క ఇస్తాను నని చెప్పారు. కామిరెడ్డి జగన్నాధం రూ.10 విరాళంగా ప్రకటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్, ఎ.పి.పి. వి.వెంకటరావులను ఈ సందర్భంగా సత్కరించారు. క్లబ్ కు ఇన్వెర్టర్ బహుకరించిన బొడిగ శ్రీనివాసరావు, వీధి దీపాలు ఏర్పాటు కు సహకరించిన లైన్ ఇన్స్పెక్టర్ కనిశెట్టి నాగ అప్పారావు, క్లబ్ నకు సేవలందించే కార్పెంటర్ రాజు, యోగా శ్రీను, కొమ్మిరెడ్డి భాస్కరరావు, కె.నాగేశ్వరరావు, విస్సారపు నాగూర్ లను విప్ ధర్మశ్రీ శాలువా కప్పి సత్కరించారు. ఈ సమావేశంలో క్లబ్ సంయుక్త కార్యదర్శి ఎం.జి.మనోహర్ సమన్వయ కర్త టి.వి.రమణ జాజుల జగ్గారావు, తటవర్తి సూర్యనారాయణ, సీనియర్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, వాకర్స్ ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి పిలుపు



మాడుగుల, అక్టోబర్ 29, ప్రభాతవార్త

నవంబర్ 1వ తేది నుంచి బాబు షూరిటీ భవిష్యత్‌కి గ్యారంటీ కార్యక్రమం 45 రోజుల పాటు నియోజకవర్గంలో చేయడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే రామానాయుడు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులంతా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం మాడుగుల మండలం ఘాటి రోడ్డు జంక్షన్లో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటర్ లిస్ట్ అంత కూడా సవరణ లు చేసి కొత్తగా నమోదు కార్యక్రమం కూడా చేయడం జరుగుతుంది అని అన్నారు. రానున్న రోజుల్లో 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుంది మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అవబోతున్నారని అన్నారు. మాడుగుల నియోజకవర్గంలో వైసిపి ఓటమి ఖాయం, మాడుగుల కోటపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురుతుందని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంల బయటకి తిరిగి వస్తారనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలు అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, రైతు నాయకులు, యువత, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన వైసిపి కుటుంబాలు



మాడుగుల, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గంలో గల మాడుగుల మండలం వంటర్లపాలెం గ్రామం నుంచి 20 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు సమక్షంలో ఆదివారం వైసీపీ పార్టీ నుంచి టీడీపీలో చేరారు. దాటి రోడ్డు జంక్షన్‌లో జరిగిన కార్యక్రమంలో వంటర్లపాలెం టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు చోడపల్లి శ్రీనుతో పాటు 20 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరడంతో వారిని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామా నాయుడు వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండవలు కప్పి అభినందించారు. ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునీ అక్రమ అరెస్ట్ చేయించిన జగన్ రెడ్డి ప్రభుత్వం విధానాలు నచ్చక టీడీపీ లో చేరుతున్నాం అని వారు ప్రకటించారు. మండల అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, కార్యదర్శి ఉండూరు దేముడు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, మాడుగుల మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీకి అల్లూరి జిల్లా మట్టి



పాడేరు,అక్టోబర్29,ప్రభాతవార్త

దేశ నలుమూలల నుండి సేకరించిన మట్టితో ఢిల్లీలో ఏర్పాటు చేయనున్న అమృత వాటికకు రాష్ట్రం నుండి 900 అమృత కళాశాల్లో సేకరించిన మట్టితో బయలుదేరారని బీజేపీ నాయకులు, కార్యకర్తలు నేడు విజయవాడ నుంచి తరలి వెళ్లారని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు తెలిపారు. అల్లూరి జిల్లాలోని పలు ప్రముఖ ప్రదేశాలకు చెందిన మట్టిని సేకరించి మూడు నియోజకవర్గాల నుంచి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో బాగాస్వామ్యం అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రత్యేక రైలులో గిరిజన నాయకులను పంపించానని పేర్కొన్నారు. ఈ మట్టితో కేంద్ర ప్రభుత్వం అమృత స్మృతి వనంను నిర్మిస్తారని అన్నారు. అల్లూరి జిల్లా మట్టి కూడా ఈ స్మృతి వనం నిర్మాణంలో భాగం కావడం ఆనందకరం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దృష్టికి సచివాలయ సమస్యలు

పాడేరు, అక్టోబర్ 29,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామ సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్నటువంటి వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ ఛానల్ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, సిగ్నల్ లేని సచివాలయాలలో బయోమెట్రిక్ హాజరు మినహాయింపు ఇవ్వాలని, వార్సిక ఇంక్రిమెంట్ రాని వారికి ఇంక్రిమెంట్ ఆర్డర్స్ ఇచ్చేలాగా చూడాలని కోరడం జరిగింది. మహిళా ఉద్యోగులకు ఏర్పాటు చేసిన ప్రసూతి సెలవులు, చైల్డ్ కేర్ సెలవులు అమలు అయ్యేలాగా, జిల్లా కేంద్రంలో ఉన్న సచివాల యాలకు హెచ్ఆర్ఏ పెంపు త్వరగా అమలు చేసేలాగా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సత్వరం న్యాయం జరిగేలాగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లకే నాని పాత్రుడు, కార్యదర్శి చంద్రశేఖర్ ఉపాధ్యక్షురాలు పూజారి సత్యవతి కోశాధికారి పాంగి రవికుమార్, లకే సత్యనారాయణ, సభ్యులు కిషోర్, రాజేష్, మత్య రాజు, కిరణ్ మై, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన జాతి ఆస్తిత్వంపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వైసీపీ ప్రభుత్వం

పాడేరు, అక్టోబర్29, ప్రభాతవార్త



గిరిజన జాతి ఆస్తిత్వంపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వైసీపీ ప్రభుత్వం, గిరిజన ప్రజాప్రతినిధులు బస్‌యాత్ర చేసే నైతిక హక్కు కోల్పోయారని, వైసీపీ గిరిజన ప్రజాప్రతినిధులు గిరిజన జాతికి ఏమి చేసారని బస్‌యాత్ర చేస్తారో ప్రజలకు తెలియజేయా లని జనసెన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జి వంపూరు గంగులయ్య తీవ్ర స్థాయిలో విమర్శిం చారు. బహుశ బీసీ ఉపకులాలైన బోయవాల్మీకిలను, బెంథోరియలను ఎస్టీ జాబితాలో చేర్చి అసలైన గిరిజన జాతి అస్తిత్వానికి అత్యాచారం చేశామని, అందుకు విజయసూచికగా బస్‌యాత్ర చేస్తున్నామనా? గిరిజన నిరుద్యోగుల కల్పతరువు జీవో నెం.3ని రివ్యూ పిటిషన్ వేసి రక్షించినందుకు విజయ దరహాసంతో బస్‌యాత్ర చేస్తారా? గిరిజన హక్కులు, చట్టాలు నిర్వీర్యమై పోతున్న పట్టించుకోకుండా ప్రభుత్వాలకు ప్రశ్నించకుండా కట్టుబానిసత్వం ప్రకటించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని స్వేచ్ఛను తాకట్టు పెట్టినందుకు బస్ యాత్ర చేస్తారా? గిరిజన ప్రాంతాల్లో అంతకంతకూ పెరుగుతున్న మాత శిశు మరణాలు అరికట్టి ప్రజారోగ్యవ్యవస్తను సక్రమంగా అమలు చేసినందుకుగాను బస్‌యాత్ర చేస్తారా? గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినులు మరణాలు పెరుగుతుంటే ప్రజాప్రతినిధులు సంతోష సంబరాలతో బస్‌యాత్ర చేస్తున్నారా? విద్యార్థులకు పసి ప్రాయంలోనే ఉపకులాల సిచ్చు అంటే ఏమిటో నేర్పించాలని చైల్డ్ ఇన్ఫోలో ఉపకులాల సిచ్చు పెట్టి రాక్షసనందం పొందినందుకుగాను బస్‌యాత్ర చేస్తున్నారా? అంటూ గంగులయ్య అన్నారు. సంవత్సరానికి ఒక డిఎస్సి తీసి నిరుద్యోగులను అదుకున్నందుకు గాను బస్‌యాత్ర చేస్తున్నారా అంటూ గంగులయ్య ప్రశ్నించారు.

## అట్టహాసంగా ముగిసిన భూసమేతుని ఆలయంలో ధర్మప్రచార వారోత్సవాలు

మాధవధార, అక్టోబర్ 29, ప్రభాతవార్త



స్థానిక అప్పయ్యనగర్‌లో శ్రీ భూ సమేత విజయ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధర్మ ప్రచార వారోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ క్రమంలో ఈ వారం రోజులు పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించబడిన ధర్మ ప్రచార వారోత్సవాల్లో పలువురు భక్తులు విశేషంగా పాల్గొన్నారు. శనివారం ఆఖరి రోజు శ్రీ భూ సమేత భజన బృందం వారిచే పారాయణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోలవరం భక్తులు ఈ కార్యక్రమానికి హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి పి సత్యనారాయణమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు, అప్పయ్య నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## 31న ఆళ్వార్ దాస్ 93వ జయంతి వేడుక




మాధవధార, అక్టోబర్ 29, ప్రభాతవార్త

వాకర్స్ ఇంటర్నేషనల్ టివి అధ్యక్షులు డా.ఎస్.పి.రవీంద్ర ఆధ్వర్యంలో వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు స్వర్గీయ సుంకరి ఆళ్వార్ దాస్ 93వ జయంతి వేడుకలను అక్టోబర్ 31, మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. నాటి కార్యక్రమంలో భాగంగా ఎంవిపి కాలనీలోని ఎ ఎస్ రాజా గ్రౌండ్స్‌లో ఉదయం 6గం.కు జిల్లాలోని వాకర్ సభ్యులందరికీ 40-50, 51-60, 61-70, 70 అంతకంటే ఎక్కువ వయసు గలపురుషులు, మహిళలకు నడక పోటీలను నిర్వహించి ఐఐఏఎం కాలేజ్ ఆడిటోరియంలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ ఉప్పలపాటి శుభ సౌజన్యంతో బహుమతుల ప్రధానం చేయను న్నారు. ఈ ప్రాంగణంలోనే మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించను న్నారు. అనంతరం వాకర్స్ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత స్వర్గీయ ఆళ్వార్ దాస్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు ఆర్పిస్తారు. ఉదయం 10గం.కు సాగర్ నగర్‌లోని బ్లైండ్ స్కూల్ పిల్లలకు పళ్ళు, స్వీట్స్ అందించనున్నారు. డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ ఉప్పలపాటి శుభ పర్యవేక్షణలో జరిగే ఈ వేడుకలలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ డా.డిడి నాయుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ పిఆర్ఓ కమల్ బైద్, ఎలెక్ట్ గవర్నర్ టి.రంగారావు, సిహెచ్.శ్రీనివాసరాజు క్యాబినెట్ కోర్ కమిటీ అలాగ, నగరంలోగల వాకర్స్ క్లబ్స్ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు ఈ జయంతి వేడుకలలో పాల్గొంటున్నట్లు వాకర్స్ ఇంటర్నేషనల్ కార్యదర్శి కె ద్వారకానాథ్ తెలిపారు.

## సేవ్ డెమోక్రసీ ఇన్ డేంజరస్ కార్యక్రమంపై సమావేశం

యలమంచిలి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



స్థానిక టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సేవ్ డెమోక్రసీ ఇన్ డేంజరస్ అనే కార్యక్రమంపై అఖిలపక్ష సమావేశాన్ని ఏ కిషోర్ కుమార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోని తెలుగుదేశం పార్టీ నుండి సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు జనసేన పార్టీ నుండి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్‌కుమార్ కాంగ్రెస్ వామపక్షాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అ ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తుందని ఏ తప్పు చేయకున్నా తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి 74సం.ల వయసు ఉన్న చంద్రబాబునాయుడుని 50 రోజుల నుంచి జైలులో నిర్బంధించారని ఇది ఎంతవరకు సమంజసమని ప్రజలు కోరే విధంగా ప్రభుత్వాలు పనితీరు చేసుకోవాలి తప్ప ప్రతిపక్ష నాయకులపై కక్ష పూర్వకంగా వ్యవహరించరాదని అన్నారు. జనసేన నాయకులు సుందర్ విజయకుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి అంటూ చేయకుండా ప్రతిపక్షాలను అణిచివేసే దూరంలో వివరిస్తుందని ఇది ఇంకా ఎంతో కాలం లేదని చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కలయికతో రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పలు పార్టీలకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

30-10Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:38 AM Page 1



## అదనపు కలెక్టర్ క్యాంప్ క్లర్క్ అనుమానాస్పద మృతి

**సంగారెడ్డి టౌన్, కొండాపూర్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి వద్ద సిసి (క్యాంప్ క్లర్క్)గా విధులు



**అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన అదనపు కలెక్టర్ క్యాంప్ క్లర్క్ విష్ణువర్ధన్ (ఫైల్)**

నిర్వహిస్తున్న గడీల విష్ణువర్ధన్ (44) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.. ఆదివారం ఉదయం జిల్లాలోని కొండాపూర్ మండలం మల్కాపూర్ పరిధిలో గల తెలంగాణ టౌన్‌షిప్ రాఘవేంద్ర కాలనీకి చెందిన గడీల హర్షవర్ధన్ పూర్తిగా కాలిపోయిన స్థితిలో మల్కాపూర్ శివారులో పట్లోళ్ల మనోజ్‌రెడ్డికి చెందిన బీడు భూమిలో పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఉన్నాడన్నారు. మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ సంగారెడ్డి జిల్లా జాయిం ట్ కలెక్టర్ వద్ద పిఏగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు. శనివారం మధ్యాహ్నం నుంచి విష్ణువర్ధన్ ఇంటికి వెళ్లలేదు. విష్ణువర్ధన్‌కు భార్య శివ కృష్ణకుమారి, కుమార్తె వైష్ణవి (18), కుమారుడు హర్షవర్ధన్ (16)లు ఉన్నారు. రాత్రికి భార్య ఫోన్‌చేస్తే విష్ణువర్ధన్ మాట్లాడినట్లు సమా చారం. అనారోగ్య (గుండె ఆపరేషన్) కారణాలతో గత నెల రోజులుగా సెల వుపై ఉన్నట్లు కలెక్టరేట్ కార్యాలయ వర్గాల ద్వార తెలసింది. ఈ నెల 28న మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో తన కారు (ఎపి 10 బిఎ 3205)పై బయటకు వెళ్లిన విష్ణువర్ధన్ రాత్రికి ఇంటికి రాలేదన్నారు. విష్ణువర్ధన్‌ది హత్యా, ఆత్మహత్యానా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాలా, అనారోగ్యమంతోనే మృతి చెందాడా అన్న అను మానాలు వ్యక్తం చేస్తూ విచారణ చేపడుతున్నారు. మృతుడి తండ్రి నారాయణరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## కరెంట్ షాక్‌తో ఇద్దరు రైతుల మృతి

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కరెంట్ షాక్‌తో ఇద్దరు రైతులు మృతి చెందారు. రంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని దేవర్ పసల్వాద్ గ్రామంలో పొలంలో ఈ సంఘటన జరిగింది. నట్ట మొగులప్ప (54) అనే రైతు తన పొలంలోని పంటలకు నీటిని పెట్టేందుకు వెళ్లారు. పొలంలోని మోటార్‌ను ఆన్ చేసే సమయంలో ప్రమాదవశాత్తూ కరెంట్ షాక్ తగిలి కిందపడిపోయారు. అయితే అతన్ని కాపాడేందుకని ఎల్జీ తండాకు చెందిన గోబ్యా నాయక్ వెళ్లగా ఆయనకు కూడా కరెంట్ షాక్ తగిలింది. దీంతో ఆయన కూడా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## ఘాటెక్కిన ఉల్లి

### రాష్ట్రంలో కిలో రూ.80కు చేరిన ధర

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉల్లిగడ్డల ధర ఘాటెక్కింది. మొన్నటి వరకూ కిలో 50 రూపాయలకు అమ్ముతుండగా, ప్రస్తుతం 60 రూపాయల నుండి 80 రూపాయలకు పెరిగింది. అగస్టులో 100 రూపాయలకు 6 కేజీలు, కొన్ని చోట్ల 7 కేజీలు ఇవ్వగా, సెప్టెంబరు నెలకు వచ్చేసరికి 4 కేజీలకు చేరింది. ఇక మొన్నటి వరకూ ఉల్లి ధర కిలో 50 రూపాయల వరకూ విక్రయించారు. ఇప్పుడు ఏకంగా రాష్ట్రంలోని నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో 80 రూపాయల వరకూ పెరిగింది. అగస్టు నెలలో కిలో 16 నుండి 18 రూపాయల వరకూ ఉన్న ధర ఇప్పుడు 80 రూపాయలకు చేరడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. హైదరాబాద్‌కు 80 నుండి 100 లారీల ఉల్లి పంట రావాల్సి ఉండగా, ప్రస్తుతం 29 లారీల ఉల్లి మాత్రమే వచ్చాయని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

# మంత్రి హరీశ్‌రావు మాటలు అభ్యంతరకరం

### ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలి

### బిజెపి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధర్‌రావు



**ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధరావు**

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రాకపోతే హైదరాబాద్ సంకనాకి పోతుందంటూ మంత్రి హరీశ్‌రావు మాట్లాడిన మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయని వ్యాఖ్యానించడం సరి కాదని బిజెపి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధరావు అన్నారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ దృష్టిసారించాలని అన్నారు. ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డా.ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డిలతో కలిసి మాట్లాడారు. బిఆర్ ఎస్ ఓడిపోతుందన్నప్పుడు బూతులు మాట్లాడటం బిఆర్ఎస్ నాయకులకు అలవాటేనని, హరీష్‌రావు ఆయన మామ పుట్టుక ముందు నుంచే హైదరాబాద్ నగరం ఉందని చురకలు అంటించారు.

నిజాం కంటే ముందు కూడా హైదరాబాద్ ఉందన్నారు. అనేక సాంస్కృతిక, సాంప్రదయాలకు హైదరాబాద్ కేంద్రమన్నారు. దీనిపై చర్చకు బిఆర్ఎస్ నేతలు రావాలంటూ సవాల్ విసిరారు. హైదరాబాద్ పేరు ప్రతిష్టను బిఆర్ఎస్ దొంగిలిస్తామంటే ప్రజలు ఒప్పుకోరు అన్నారు. తెలంగాణ ప్రజలు కష్టపడితే నగరం ఈ స్థాయికి చేరుకుందన్నారు. టాలివుడ్ సినిమాలకు కేరాఫ్ హైదరాబాద్ అన్నారు. ముంబై కంటే దీటుగా అతి తక్కువ రోజుల్లో సినిమాలకు నిర్మించగలిగే సత్తా టాలివుడ్ ఇంద్రస్టీకి ఉందన్నారు. దీనికి బిఆర్ఎస్‌కు ఏం సంబంధం అన్నారు. జనరిక్ మెడిసిన్ ఉత్పత్తిలో భారతదేశంలో అతి ముఖ్యమైన నగరం హైదరాబాద్ అన్నారు. ఇందులో బిఆర్ఎస్ పాత్ర ఏమిటన్నారు. విశ్వవిద్యాలయాల హబ్‌గా ఉన్న నగరం హైదరాబాద్ మారడంలో బిఆర్ఎసన పాత్రం ఏమిటన్నారు. హమాస్‌కు మద్దతు ఇస్తామంటే భారతదేశంలో అసుదుద్దిన్‌కు స్థానం లేదన్నారు. అసుదుద్దిన్ పాలస్తీనాకు వెళ్లి మద్దతు ఇవ్వాలన్నారు. హైదరాబాద్‌లో హమాస్ ఉగ్ర సంస్తకు మద్దతుగా ర్యాలీలు తీస్తుంటే కెసిఆర్ ప్రభుత్వం ఆ ర్యాలీలను ప్రోత్స హిస్తోందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు హమాస్‌కు మద్దతిస్తున్న మజ్లీస్ రాజకీయాలకు మద్దతిస్తున్నాయన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే హమాన్‌కు మద్దతుగా ర్యాలీలు ఉండవన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుట్రపూరితంగా చేసుకుంటున్న పొత్తులు తెలంగాణాకు నష్టం అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే అన్నారు. భారతదేశ చరిత్రలో ఈ స్థాయి వెనుకబడిన వర్గాలకు చెందిన నేతలు కేంద్ర మంత్రులుగా లేదన్నారు. దేశంలో వెనుకబడిన వర్గాలకు చేయూత నిచ్చేందుకు నరేంద్రమోడి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.

## నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా వాటర్ సరఫరా ఫథకం రెండవ దశలో పటాన్‌చెరువు నుంచి హైదర్‌నగర్ వరకు ఉన్న 1500 ఎంఎం డయా పిఎస్‌పి పంపింగ్ మెయిన్‌కు భారీ లీకేజీ ఏర్పడింది. ఈ లీకేజీ అరికట్టేందుకు మరమత్తు పనులు చేపట్టనున్నారు. ఈపనులు నవంబరు 1వ తేది ఉదయం 6గంటల నుంచి మరుసటి రోజు నవంబరు 2వ తేది ఉదయం 6గంటల వరకు జరగనున్నారు. ఈ నేపథ్యంలో జలమండలి పరిధిలోని పలు డివిజన్‌లలో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని అధికారులు ప్రకటించారు.

1.ఓ అండ్ ఎం డివిజన్.6 ఎర్రగడ్డ, ఎస్‌ఆర్‌నగర్, అమీర్‌పేట్ ప్రాంతాలలో లో ప్రెజర్‌తో నీటి సరఫరా జరుగుతుంది. 2. ఓ అండ్ ఎం డివిజన్ 8 హాఫ్ టేక్ పాయింట్లు, బల్క్ కనెక్షన్‌లు. 3. ఓ అండ్ ఎం డివిజన్.9 కెపిహెచ్‌బి కాలనీ, కుకట్‌పల్లి, భాగ్యనగర్ కాలనీ, వసంత్‌నగర్. 4. ఓ అండ్ ఎం డివిజన్. 15 ఆర్సీ పురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, దీప్తిశ్రీనగర్, మదీనాగూడ, మియాపూర్. 5. ఓ అండ్ ఎం డివిజన్.24 బీరంగూడ, అమీన్‌పూర్, బొల్లారం.

## ఎసిబి వలలో మామడ ఎస్ఐ రాజు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లా మామడ మండల పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్ ఓ.రాజు పదివేల రూపాయల లంచం తీసు కుంటూ ఏసీబీకి చిక్కాడు. వివరాల్లోకి వెళితే మామడ మండంలోని అనంతపేట్ గ్రామానికి చెందిన సల్కం సతీష్ అనే యువకుడికి అదే గ్రామంలో మరొకరితో గొడవ జరిగింది. 323, 341,291 సెక్షన్లతో ఎఫ్ఐఆర్ చేశారు. రిమాండ్ చేస్తామని చెప్పడంతో స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి ఎస్ఐ పదివేల రూపాయల లంచం డిమాండ్ చేయగా ఇవ్వడానికి ఒప్పుకున్నాడు. బాధితుడి తమ్ముడు ఏసీబీకి సమాచారం ఇచ్చాడు. లంచం తీసుకుం టుండగా అధికారులు వలపన్ని ఆయనను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# టిఎస్ఆర్టీసి విలీనం సరే.. పెండింగ్ డిమాండ్ల పరిస్థితి ఏమిటి?

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త :** టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ పూర్తయినప్పటికీ అంతకంటే ముందు పెండింగ్ డిమాండ్ల పరిస్థితి ఏమిటని ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ పూర్తయింది. అయితే, దీనికి సంబంధించి విధి విధానాలు, ఉద్యోగులకు వేతనాలు ఎంత పెంచాలి ? ప్రమోషన్లు ఏ విధంగా ఉండాలి? అనే విషయంపై విధివిధానాలు ఖరారు చేయడానికి ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ఇదిలా ఉండగా, ఎప్పటి నుంచో పరిష్కారం కాకుండా ఎన్నో డిమాండ్లు ఉన్నాయి. 2017 నుంచి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రావాల్సి న వేతన సవరణ అప్పటి బేసిక్ పేకు 31.1 డిఏ కలుపుతూ 4 ఏళ్ల ఏరియర్స్ చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. 2013 వేతన సవరణ ఏరియర్స్ 50 శాతానికి సంబంధించి బాండ్ల డబ్బులు ఇప్పటి వరకు 8.75 శాతం వడ్డీతో కలిపి చెల్లించాలి. ఇక ఆర్టీసీ కార్మికులకు సంబంధించి సీసీఎస్‌కు యాజమాన్యం చెల్లించాల్సి న అసలు వడ్డీతో కలిపి రూ.1078 కోట్లు చెల్లించాలనీ, ప్రతీ నెల రికవరీ చేసిన డబ్బులు అదే నెల చెల్లించాలని కార్మికులు ఎప్పటి నుంచో ప్రభుత్వం, యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఎస్సారబీఎస్ రూ.540 కోట్లు పీఎఫ్ రూ.1270 కోట్లు, ఎస్బీటీకి రూ.140 కోట్లు చెల్లించాలి. దీంతో పాటు రిటైర్ అయిన కార్మికులకు చెల్లించాల్సి న టెర్మినల్ బిల్స్ కూడా వెంటనే చెల్లించాని ఆర్టీసీ కార్మిక సంఘాల నేతల డిమాండ్లుగా ఉన్నాయి. సుదీర్ఘకాలంగా పరిష్కరించకుండా ఉన్న ఈ డిమాండ్లు నెరవేర్చకుండా విలీనం జరిగితే 43000 వేల మంది కార్మికులు తీవ్రంగా నష్టపోతారని కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనానికి ముందుగా ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌లో ఫ్లాగ్ మార్చ్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో నగరంలోని పలుచోట్ల కేంద్ర బలగాలతో కలిసి ఆయా ప్రాంతాల పోలీసులు ఆదివారం నాడు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

దక్షిణ, పశ్చిమ, మధ్య మండలంతో పాటు దక్షిణ, తూర్పు, దక్షిణ, పశ్చిమ మండలాలలో ఈ ఫ్లాగ్ మార్చ్ జరిగింది. పదుల సంఖ్యలో పోలీసులు ఆయుధాలు ధరించి ఆయా ప్రాం తాలలో గల బస్తీల గుండా నడుచుకుంటూ వెళ్లి ప్రజలకు భరోసా కల్పించారు. ఇదే సమయంలో ఆయా జోన్ల డిసిపిలు, ఇతర అధికారులు ప్రజలతో మాట్లాడి శాంతి భద్రతల గురించి, ఇతర సమస్యల గురించి కొద్దిసేపు అడిగి తెలుసుకున్నారు.



**ఎన్నికల నేపథ్యంలో పాతబస్తీలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు**

## సాగర్ ఆయకట్టులో ఎండుతున్న పంటలు

### నీటి విడుదలకు రైతాంగం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది. వానాకాలం సాగు నిమిత్తం సాగర్ నుండి పది రోజుల పాటు అధికారులు నీటిని విడుదల చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం వరి పంట అత్యధిక శాతం పొట్ట దశలో ఉంది. భూగర్భ జలాలు అంతంత మాత్రంగానే ఉండగా, మరో వైపు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. దీనికి తగినట్లుగా ఇప్పుడు సాగర్ నీటి విడుదలను కూడా నిలిపేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగర్ ఎడమ కాల్వ కింద దాదాపు 2.50 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారు. ఇందులో ముందస్తుగా దాదాపు 80 వేల ఎకరాల్లో నాట్లు వేయగా, అవి వరి ఈత, గింజ పోసుకునే దశలో ఉన్నాయి. మరో 1.20 లక్షల ఎకరాల్లో ఆలస్యంగా నాట్లు వేయడంతో అవి చిరు పొట్ట దశలో ఉన్నాయి. వీటికి దాదాపు నవంబరు మొదటి వారం వరకూ నీరు అవసరం ఉంటుంది. అయితే దాదాపు పది రోజులుగా నీటి సరఫరాను నిలిపివేయడంతో పంటలు ఎండిపోయి దిగుబడులు రావని రైతులు చెబుతున్నారు. ఒక్క ఎకరంకు 20 నుండి 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న వరి పంట ఎండిపోతోందని కన్నీటి పర్యాంత మవుతున్నారు. చేతికి వచ్చే సమయంలో నీటిని విడుదల చేయకపోయినట్లయితే ఆరుగాలం పడిన కష్టం, పెట్టిన పెట్టుబడి వృధా అవుతుందని రైతులు వాపోతున్నారు.

### హైదరాబాద్ నగరంలో ఓటింగ్ శాతం పెంపునకు

# వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాం

### జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు వినూత్న చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ తెలిపారు. నామినేషన్ పర్వం ముగిసిన తరువాత ఓటింగ్ తక్కువ సమయం ఉన్న నేపథ్యంలో ఓటర్లకు ముందస్తుగా ఓటింగ్‌లో పాల్గొనేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు వేసేందుకు బూత్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలో ఓటరుగా నమోదు అయిన వారు తప్పనిసరిగా ఓటు వేసేందుకు అవగాహన కార్యక్రమంలో భాగంగా బూత్‌స్థాయి అధికారి ఇంటింటికి వెళ్లి స్టిక్కర్ అతికించడంతో పాటు కరపత్రాన్ని కూడా అందిస్తుననఖనమన్నారు. ఆ స్టిక్కర్‌లో ఒక ఓటరుగా గర్వపడుతున్నాను అనే అంశంపై ఆ ఇంటిలో ఓటరుగా ఉన్న వారు ఓటింగ్ రోజుతో పాటు పోలింగ్ స్టేషన్ వివరించే స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి అంతికించి కరపత్రాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రీ చెక్ యువర్ ఓటు, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా చెక్ చేసుకోండని అదే కరపత్రంలో నవంబరు 30వ తేదిన పోలింగ్ తేదిని సూచిస్తూ ఆ కరపత్రంలో ముద్రించి ఇవ్వడం జరుగుతుంద న్నారు. బిఎల్ఓ తమ పరిధిలో ఇంటింటికి వెళ్లి స్టిక్కర్, కరపత్రాలను పంపిణీ చేసిన వివరాలు రోజువారీగా రిటర్నింగ్ అధికారులకు పంపిస్తున్నామన్నారు. ఓటరు హెల్ప్‌లైన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఓటరు జాబితాలో పేరుందో లేదో తెలుసుకోవడంతో పాటుగా పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకోవచ్చునన్నారు.

**ఓటరు హెల్ప్‌లైన్ యాప్**

ఎఇన్నకల సందర్భంగా ప్రజలకు వివిద రకాల సదుపాయాలు పొందవచ్చు. 18 సంవత్స రాల వయస్సు నిండి వారు ఓటరుగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకొనుటకు, ఓటరు జాబితాలో పేరుతో ఉందో లేదో తెలుసుకునేందుకు ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. ఓటరు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం, ఓటరు కార్డులో సవరణల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం, అసెంబ్లీ నియోజకవర్గం వివరాలను తెలుసుకోచ్చునన్నారు. బూత్‌స్థాయి అధికారి, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సంప్రదింపు వివరాలు ఈ యాప్‌లో ఉంటాయన్నారు.

**రూ.7,50,000 నగదు సీజ్**

ఎన్నికల ప్రవర్తన నియామవళిలో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ ఆదివారం రూ.7,50,000 నగదును సీజ్ చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఇప్పటి వరకు రూ.1,71,59,790 నగదు సీజ్ చేశామని, పోలీసుల అథారిటీగా రూ.50,56,252 సీజ్ చేసినట్లు మొత్తం రూ.43,42,91,814 సీజ్ చేసినట్లు తెలిపార. ఎఫ్ఐఆర్‌లు 26 నమోదు కాగా మొత్తం 423 నమోదు చేయడం జరిగిందన్నారు.

# ఈ ఖరీఫ్‌లో తగ్గనున్న బియ్యం ఉత్పత్తి

### 106.31 మిలియన్ టన్నులకు పరిమితం

### కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఖరీఫ్ సీజనులో దేశంలో బియ్యం ఉత్పత్తి గత ఏడాది కంటే 3.79 శాతం తగ్గే ,అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే 106.31 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తి అయ్యే వీలుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తాజాగా వేసిన అంచనాల్లో పేర్కొంది. గత ఏడాది ఇదే సీజనులో 110.5 మిలియన్ టన్నుల మేర బియ్యం ఉత్పత్తి జరిగింది.

వ్యవసాయ మంత్రిత్వ శాఖ ముందస్తు అంచనాల ప్రకారం ఖరీఫ్ సీజనులో మొక్కజొనన ఉత్పత్తి 22.48 మిలియన్ టన్నులుగా ఉంది. ఇది గత ఏడాది 23.6 మిలియన్ టన్నులగా నమోదైంది. అలాగే పప్పు ధాన్యాలు, తుర్రు ఉత్పత్తి 3.42 మిలియన్ టన్నులకు పెరుగుతుందని, నూనె గింజల ఉత్పత్తి 26.15 మిలియన్ టన్నులు నుండి 21.53 మిలియన్ టన్నులకు తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించింది. ఇక వాణిజ్య పంటల విషయానికి వస్తే చెరుకు ఉత్పత్తి గత ఏడాదితో పోలిస్తే తగ్గనుంది. ఇది 490.53 మిలియన్ టన్నుల నుండి 434.7 మిలియన్ టన్నులకు తగ్గుదల ఉంటుందని అంచనా వేసింది.

అదేవిధంగా పత్తి ఉత్పత్తి 33.6 మిలియన్ బేళ్ల నుండి 31.65 మిలియన్ బేళ్లకు, జనపనార 9.39 మిలియన్ బేళ్ల నుండి 9.19 మిలియన్ బేళ్లకు తగ్గుతుందని పేర్కొంది. గత ఏడాది ఖరీఫ్ సీజనులో ఆహార ధాన్యాల మొత్తం ఉత్పత్తి 155.7 మిలియన్ టన్నులు కాగా, ఈ ఖరీఫ్‌లో అది 148.56 మిలియన్ టన్నులుగా నమోదవుతుందని వ్యవసాయ మంత్రితన శాఖ అంచనాలో పేర్కొంది.

## ఎన్టీపిసికి రూ.3,885 కోట్ల లాభం

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు (ఎన్టీపీసీ) ఈ ఏడాది సెప్టెంబరు నెలతో ముగిసిన రెండో క్వార్టర్‌లో నికర లాభం 16.6 శాతం పెరిగింది. దీంతో 3,885 కోట్ల రూపాయల మేర నికర లాభం వచ్చింది. గత ఏడాది ఇదే కాలంలో 3,331 కోట్లనరూపాయలు రాగా, ఈ సారి దాని కంటే మించి రావడం విశేషం. తాజా క్వార్టర్‌లో కార్యకలాపాల ద్వారా 40,875 కోట్ల రూపాయలు సమకూరాయి. ఇది గత ఏడాది రెండో క్వార్టర్‌లో 41,015 కోట్ల రూపాయలుగా ఉంది.

సెప్టెంబరు క్వార్టర్‌లో కంపెనీ మొత్తం ఆదాయం గత ఏడాది ఇదే కాలంలో 44,681 కోట్ల రూపాయలతో పోల్చితే 45,384.64 కోట్ల రూపాయలకు పెరిగింది. అలాగే ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ లేదా బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్ల సమార్థ్య వినియోగం ఏడాది క్రితం 74.08 శాతం నుండి ఈ కార్వర్‌లో 75.83 శాతానికి మెరుగుపడింది.

# బిఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

### మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 29, ప్రభాతవార్త:** టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ఎట్టకేలకు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని టీఆర్ఎస్ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ మేరకు కేటీఆర్ కండువా కప్పి ఎర్రశేఖర్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. గత కొన్ని రోజులుగా జడ్చర్ల అసెంబ్లీ టికెట్ వస్తుందని ఆశించిన ఎర్రశేఖర్‌కు నిరాశ మిగిలింది. నారాయణపేట టికెట్ ఇస్తారని ప్రచారం జరిగినా అక్కడా మొండి చేయి చూపించడంతో శనివారం మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ రెబె ల్‌గా జడ్చర్ల నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటిం చారు.

ఈ క్రమంలో ఆదివారం కేటీఆర్ సమ క్షంలో పార్టీలో చేరడంతో ఒక్కసారిగా జడ్చర్ల ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఎర్రశేఖర్ మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు అన్యాయం చేసిం దన్నారు. అనంతరం సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు.

## కాంగ్రెస్‌కు అధికారమిస్తే తెలంగాణ అంధకారమే

### డికె విమర్శలపై ట్విట్టర్ ద్వారా కెటిఆర్ కౌంటర్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ వికారాబాద్ కాంగ్రెస్ రోడ్‌షోలో చేసిన విమర్శలపై మంత్రి కెటిఆర్ కౌంటర్ ఇచ్చారు. డికె గారూ కాంగ్రెస్ అధికారమిస్తే అంధకారమే అని కర్ణాటక దుస్థితిని చూసిన తెలంగాణ ప్రజలందరికి అర్థమైపోయిం దన్నారు. రైతులకు 24గంటల ఉచిత కరెంటు అందిస్తున్న మా రాష్ట్రానికి వచ్చి కర్ణాటక ఐదు గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పగా చెప్పు కోవడం సిగ్గుచేటు అన్నారు. మీ రైతులు ఇక్కడికి వచ్చి అన్యాయం వివరిస్తున్నారు. ఓవైపు కర్ణాటక ప్రజలు పుట్టెడు కష్టాలతో పడరాని పాట్లు పడుతుంటే పట్టించుకోకుండా మా దగ్గరికి ఓట్ల వేటకొచ్చారా? కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవడానికి మా ప్రజలు సిద్ధంగా లేరు. ఎందుకంటే ఇది తెలంగాణ గడ్డ చైతన్యానికి అడ్డా అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

## పెరిక సామాజిక వర్గానికి బిజెపి పెద్దపీట

### బిజెపి ఒబిసి మోర్చా జాతీయ సభ్యుడు పెరిక సురేష్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏ పార్టీ పెరిక సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, కేవలం బిజెపి మాత్రమే పెద్ద పీట వేసిందని బిజెపి ఒబిసి మోర్చా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ భారత ప్రధాని చేయని విధంగా మోడి బిసి కమిషన్‌ను రాజ్యాంబద్ధంగా ఏర్పాటు చేశారన్నారు. పెరిక సామాజిక వర్గానికి రెండు సీట్లు ఇచ్చిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. పాయల్‌శంకర్, సంధ్యారాణికి టికెట్లు ఇచ్చారన్నారు. బిజెపి పెరిక సామాజిక వర్గానికి పెద్ద పీట వేసిందన్నారు. పెరిక సామాజిక వర్గం బిజెపికి మద్దతుగా నిలువాల్సి న అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఎలంగాణలో బిసి సిఎం నిర్ణయం హర్షణీయమన్నారు. కల్వకుంట్ల కుటుంబం కబంద హస్తాల్లో నుంచి తెలంగాణను కాపాడే సత్తా బిజెపికి మాత్రమే ఉందన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నా మన్నారు.

## పురుగులు మందు తాగి మహిళ మృతి

రామభద్రపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మండల పరిధిలో పాతరేగ గ్రామానికి చెందిన సబ్బవరం పెంటమ్మ (19) పురుగులు మందు తాగి చనిపోయినట్లు పోలీసులు సమాచారం అందించారు. రామభద్రపురం మండలం సబ్ ఇన్స్పెక్టర్ బి.సురేంద్రనాయుడు అందించిన వివరాలు ప్రకారం ఈ సబ్బవరం పెంటమ్మ 22వ తేదీన పురుగులు మందు తాగింది బందువులు తెలుసుకుని బాడంగి ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. అక్కడ నుంచి వైదుయలు విజయనరం తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విజయనగరం అర్బన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

విజయనగరం ఉత్సవాల్లో భాగంగా ఆనందగజపతి ఆడిటోరియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. మహారాజా సంగీత కళాశాల ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్యాలు, శాస్త్రీయ సంగీతం, జానపద సంగీత కార్యక్రమాలు ప్రారంభమ య్యాయి. రెండు రోజుల పాటు సుమారు 30 బృందాలు ప్రదర్శన ఇవ్వనున్నాయి. ఈ ప్రదర్శనలను మంత్రి బొత్స సత్యనారాయణ, ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మమూర్ అశోక్, ఎస్పీ దీపిక తదితరులు వీక్షించారు. అనంతరం కళాకారులను సన్మానించి మెమెంటోలను అందజేశారు.

**ఆకట్టుకున్న పుష్ప, ఫల్పదర్శనలు :**

మహరాజా సంగీత కళాశాలలో ఏర్పాటు చేసిన పుష ్ప,ఫల ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఈ ప్రదర్శన విజ్ఞానందకంగా నాయనానందకరంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో ప్రెస్ ఫ్లవర్స్, డ్రైఫ్లవర్స్, వెజటుబుల్ కార్వింగ్, సైకథ శిల్పం, నర్సరీ తదతర మొక్కలను ప్రదర్శించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ పలువురుకు ఆకర్షిస్తోంది. పూలు, మొక్కలతో తయారు చేసిన భారతదేశం మాస్, పూల పుట్టగొడుగులు, కాపీ మగ్‌విత్ కప్, పూలతో చేసిన పలు రకాల పక్షులు, జంతువులు బార్పీ డాల్, వాటర్ పౌంటేన్, పిల్లల్లో ఆనందన్ని నింపుతున్నాయి.

## మాజీ పారా మిలటరీ దళాలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

విజయనగరం అర్బన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మాజీ పారా మిలటరీ జవాన్లకు రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్దంగా అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలని విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా మాజీ పారామిలటరీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు శ్రీనివాసరాజు, కాళ్ళ రాజశేఖర్ డిమాండ్ చేశారు. విజయనగరం కలెక్ట్ ఆఫీస్ దగ్గరలో కనపాక వద్ద యూత్ హాస్టల్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశానికి అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల ఎక్స్ పారామిలటరీ సైనికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా సభ్యత్వం తీసుకున్నవారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అద్యక్షులు, శ్రీనివాసరాజు, ప్రదాన కార్యదర్శి కాళ్ళ రాజశేఖర్ మాట్లాడుతూ మాజీ జవాన్లకు రావాల్సిన సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు ఇవ్వలేక పోతున్నారన్నారు. జవాన్లు దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోవుతున్నారని తెలిపారు. అవయాలు కోల్పోతున్నారని అంగవైకల్యంతో జీవించ లేకపోతున్నారని మన రాష్ట్ర ప్రభుత్వం మాజీ జవాన్లకు రావల్సిన సంక్షేమం అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని శ్రీనివాసరాజు, రాజశేఖర్ తెలియజేశారు. ఎటువంటి విద్యాసదుపాయాలు లేవని, సిజిహెచ్ఎస్ డిస్పెనర్షరీ లేదని, పారామిలటరీ సంక్షేమ బోర్డు జిల్లాలో లేదని, మాజీ సిఎపిఎఫ్ కోటా అమలు చేయడం లేదని ఇవన్నీ సాధించడానికి సభ్యులు అందరూ కలిసి రాష్ట్రస్థాయిలో ఏకీకృతంగా మన సమస్యలు పరిష్కరించుకోవాలని వారు సూచించారు. సుబ్రహ్మణ్యం, వర్మ, గోవింద, వెంకటరావు, కాశీ, వెంకటనాయుడు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సిద్ధం కావాలి : కార్యకర్తలకు పిలుపు

గరివిడి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్దం కావాలని చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి జిల్లా టీడీపీ అద్యక్షుడు కిమిడి నాగార్జున కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చంద్రబాబునాయుడుని గెలుపించుకునేందుకు ప్రతీ ఒక్కరూ కార్యోన్ముఖులు కావానలి ఆయన కోరారు.

## శ్రీ సూర్య పీఠంలో మన్యుసూపక్త సర్పసూక్త పారాయణం

పార్వతీపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



స్థానిక శ్రీ సూర్యపీఠంలో బానువార ప్రయుక్త సౌరదీక్షలో సూర్య నమస్కారాలు, పౌర హోమం సందర్శన హోమం అదిత్య పంచాయతన క్షీరాభిషేకం, మిత్ర రవి సూర్య బాను ఖగ పూష హిరణ్యాగర్బ మరిచి అదిత్య సవితృ ఆర్క బాస్కర దేవతలకు పూజలు జరిగాయి. మన్యుసూక్త, సర్పసూక్త మంత్ర పారాయణలు, హోమాలు బ్రహ్మశ్రీ వేమకోటి నరహరిశాస్త్రి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో వేమకోటి వివేకానంద, డి ఉమశర్మ, టి.ఆర్.కృష్ణ వర్మ వైదిక సహకారం అందించారు.

## సమన్వయం భేటీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, అక్టోబర్ 29, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని మయూరి హోటల్‌లో ఆదివారం టీడీపీ నాయకులు బుద్దా వెంకన్న, జనసేన నాయకులు కోన తాతారావు ఆధ్వర్యంలో జరిగిన టీడీపి జనసేన పార్టీల సమన్వయ బేటీ సమావేశంలో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే ధ్యేయంగా టీడీపీ, జనసేన పార్టీలు సమన్వయంతో కలిసి పని చేయాలని అలాగే టీడీపీ, జనసేన పార్టీల పొత్తు విషయంలో నారా లోకేష్, బాలకృష్ణ, పవన్‌కల్యాన్ ప్రకటన చేశారని నాయకులు బుద్దా వెంకన్న, కోన తాతారావులు తెలిపారని సమాచారం. ఉమ్మడి జిల్లాల టీడీపీ మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు నాయకులు పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో గస్తీ పెంపు

గరుగుబిల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



ఏనుగు సంచారంపై రాత్రి వేళల్లో గస్తీ (పెట్రోలింగ్) పెంపు చేశామని జిల్లా అటవీ అధికారి జి.ఎ.పి ప్రసూన తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం అర్ధరాత్రి ఒంటరి ఏనుగు హరి సుదూర ప్రాంతం ప్రయాణం చేసి పార్వతీపురం పట్టణం మీదుగా కొత్త దారిలో అంకులవలస చేరుకుందన్నారు. తన ప్రయాణంలో ఎటువంటి నష్టాన్ని చేయలేదని ఆమె పేర్కొన్నారు. 17 మంది ఏనుగు ట్రాక్టర్లు రెండు బృందాలుగా రేయింబవళ్ల నిశితంగా పర్యవేక్షిస్తున్నారని డిఎఫ్ఒ చెప్పారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా అటవీశాఖ రాత్రి వేళల్లో ప్రత్యేక బృందాలతో గస్తీ పెంచినట్లు తెలిపారు. ఏనుగు కొత్త ప్రాంతాల గుండా సంచరిస్తుందని, ఎవరూ బయట నిద్ర పోరాదని ఆమె విజ్ఞప్తి చేశారు. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్య ంగా ప్రయాణించే సమయంలో పూర్తి సమాచారం పొందాలని ఆమె సూచించారు. రైల్వే ట్రాక్‌ల సమీపంలో ఏనుగులు సంచరిండంతో రైల్వే శాఖను అప్రమత్తం చేశామని ఆమె అన్నారు. ఏడు ఏనుగుల గుంపు గొట్టివలస నుంచి దలైవలసమెట్టకు వెళ్ళాయని, దలైవలస చుట్టు పక్కల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అటవీశాఖ క్షేత్రస్థాయి సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. మరింత సమాచారం కోసం 9493399467 సంప్రదించాలన్నారు.

## కారు ఆటో ఢీకొని అప్పారావుకి తీవ్ర గాయాలు

దత్తిరాజేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని కోమటిపల్లి జాతీయ రహదారిపై కారు ఆటోను ఢీ కొని సత్తి గ్రామానికి చెందిన అప్పారావుకి తీవ్ర గాయాలయ్యాయి. కారు రామభద్రపురం నుంచి విజయనగరం వెళుతుండగా ఆటోస్టాండ్ నుంచి ఆటో హైవే ఎక్కుతుండగా జంక్షన్ వద్ద ఆదివారం ఈ ప్రమాదం జరిగింది. ఆటోడ్రైవర్ అప్పారావుకి తీవ్ర గాయాలవడంతో 108 దా ్వరా గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. తలకి గట్టి దెబ్బ తగలడంతో మెరుగైన వైద్యం కోసం విజయనగరం ఆసుపత్రికి పంపించారు. పెదమానాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముందస్తు సీసీలు ఇస్తేనే బిల్లులా

పాచిపెంట, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మైదాన ప్రాంతాలతో సమానంగా గిరి శిఖర ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులు శరవేగంగా సాగాలనే ప్రదాన ఉద్దేశ్యంతో ప్రభుత్వం కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని స్థానిక సర్పంచ్‌లకు ఎంపిటిసిలకు ఎంపిపిలకు వత్తిడి చేస్తున్న నేపథ్యంలో ఎన్నికలు ముందు బిల్లులు అవుతాయో లేదో అయోమయంలో ఉంటూ కొంతమంది సర్పంచ్‌లు ముందుడుగు వేసి అభివృద్ధి పనులు చేస్తుంటే కొంతమంది అధికారులు మాత్రం వారి దనదాహంతో పర్సంటేజీ ఇస్తే బిల్లులు చెల్లిస్తామని మాట్లాడినటువంటి సంఘటనలు పాచిపెంట మండలంలో కేరంగి పంచాయతీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని కేరంగి పంచాయతీకి సర్పంచ్ సోముల లచ్చయ్య రెండు నెలల క్రితం మండల పరిషత్ నుంచి ఎస్ఆర్ఈజీఎస్ ద్వారా తొమ్మిది లక్షల రూపాయలతో ఇంజనీరింగ్ అధికారుల సమక్షంలో సందేడువలసలో రహదారి నిర్మాణం చేపట్టానని ఈ రహదారికి సంబంధించి ఎంబుక్ రికార్డుచేయాలంలూ పలుమార్లు ఇంజనీరింగ్ అధికారులు చుట్టూ తిరిగినప్పటికీ పంచాయతీరాజ్ డిఈ డబ్బులు ముందుగా ఇస్తేనే ఎంబుక్ రికార్డింగ్ చేస్తామని లేదంటే బిల్లులు చెల్లించే ప్రసక్తి లేదని తనదైనశైలి చెప్పడంతో వెంటనే ఇదే విషయాన్ని స్థానిక జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొరజన్ని సింహచలంతో కలిసి డిప్యూటీ సీ ఎం పీడిక రాజన్న దృష్టికి తీసుకెళ్ళాని మంత్రి చెప్పినప్పటికీ కూడా ఎంబుక్ రికార్డిగ్ విషయంలో తీవ్ర జాప్యం వహిస్తున్నారని, విలేకర్ల ముందు ఆదివారం తన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అయితే గిరిజన ప్రాంతాల అభివృదిద పనులు ఎలా జరుగుతాయని ఏ కాంట్రా3క్టర్ మాత్రం పనులు చేపట్టేందుకు ముందుకు వస్తాడన్నారు. వీటితో పాటు సచివాలయం పరిధిలో నిర్మాణం చేపడుతున్న గ్రామ సచివాలయం ఆర్‌బికె వెల్‌నెస్ సెంటర్‌కు సంబందించి వివిధ స్థాయలో బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ కూడా వాటి విషయంలో కూడా ఎంబుక్ రికార్డింగ చేయకుండా సదరు కాంట్రాక్టర్‌ను ఇబ్బందులకు గురి చేస్తునా ్నడని, ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.

## మంచి మాట దానం లాంటిది... చెడ్డ మాట అప్పులాంటిది

మెంటాడ, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మనిషి తాను తలపెట్టిన ప్రతి కార్యంలోనూ విజయం పొందాలని కాంక్షిస్తాడు. అందుకు మొదటి సంకల్పం చేస్తాడు. ప్రణాళిక వేసుకుంటాడు. ప్రయత్నం చేస్తాడు. సాదన చేస్తాడు. శ్రమిస్తాడు. ఇతరుల విమర్శలను లెక్క చేయడు. ఎంత కాలం పట్టేనా, ఎంత కష్టమైన తన ప్రయాణం మానుకోడు చివరికి గమ్యమం చేరతాడు. విజయం సాధిస్తాడు. అయితే ఒక్కక్కప్పుడు పరాజయం పాలవుతాడు కూడా ఈ ఓటమికి అనేక కారణాలు ఉండవచ్చు. మనిషే తన కోసం చేసే పనులు కొన్ని, ఇతరుల కోసం చేసేవి మరికొన్ని ఉంటాయని ఏ పనులైనా దర్మబద్ధంగా ఉండాలి కేవలం తనకోసమే జీవితం అనుకోవడం స్వార్థం అనిపించుకుంటుంది. పుట్టక నీది, చావు నీది మద్య బతుకు దిశా నిధి అంటాడు ఒక కవి. అవి అక్షర సత్యాలు తన కోసం తన కుటుంబం కోసం క్షమించగా వచ్చిన ఫలితానికి, విజయానికి మనిషి సంతృప్తి చెందాలి. అత్యాశకు పోయి అక్రమార్జన చేసి అంతులేని సంపదను కూడబెట్టుకోవడం విజయం అనిపించె అది సంతృప్తిని ఇవ్వకపోగా దు:ఖానికి దారితీస్తోంది. భయాన్నీ పెంచుతుంది. ప్రేమతో సేవాభావంతో పరులకు చేసే ఉపకారం మనిషికి ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తుంది. అసలైన విజయం అంటే అదే? అటువంటి విజయం మనిషిని శిఖరాగ్రానికి తీసుకెళుతుంది. అఖండమైన ఖ్యాతిని తెచ్చి పెడుతుంది. మనిషిని మహామనిషిని చేస్తుంది. విజయం సత్యమైనది శాశ్వతమైనది. ఆదర్శవంతుమైనది ఓ మంచి ఆలోచనల వల్ల, మాటలవల్ల, ప్రవర్తనవల్ల, పరోపకార ప్రవృత్తివల్ల లభించే ఆనందం, విజయం ఆ జన్మకు సార్థకత చేకూరుస్తాయి. దు:ఖాన్ని సహించడంలో నష్టాన్ని భరించడంలో మనిషికి అనుకువ అలవడుతుంది. ఆ అణుకువే ఆద్భుతమైన విజయాన్ని అందిస్తుంది. మంచిమాట దానం లాంటిది. ప్రతి ఫలంగా పుణ్యం ఇస్తుంది. చెడ్డమాట అప్పులాంటిదాఇ ప్రతిగా వడ్డీ చెల్లించాల ఇస వస్తుంది. నోరు విప్పేవరకు మాటపైన పెత్తనం మనదే నోరు జారితే ఆ మాటే మనవైన పెత్తం చేస్తుంది. కష్టాలను చిరునవ్వుతో, వత్తిడిని మనోబలంతో విమర్శలను ఆత్మవిశ్వాసంతో అదిగమించడే విజయం. విజయ రహస్యాలన్నీ తెలిసి కూడా పని ప్రారంభించని వాడు ఏదీ తెలియని వాడితోనే సమానం. సంశయం, ఆలస్యం, అశ్రద్ద విజయ సాదనకు ప్రదాన అవరోధాలు జయాపజయాలు దైవాదీనాలు అనే నానుడిని మనం తరుచూ వింటుంటాం కార్యశీలుడు ఆద్యాత్మిక చింతన అనే చివరి మెట్టు ఎక్కితే దైవ దీనమేన విజయమే చేతికందుతుందనడంలో అతిశయోక్తి లేదు.

## గొంప రాకతో టీడీపీలో మారిన పరిణామాలు

లక్కవరపుకోట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో ఎన్నికలు జరుగనున్నాయి. అన్నీ పార్టీలు ఎవరి లెక్కలు వారు వేసుకుంటూ ఉన్నారు. ఎస్‌కోట నియోజకవర్గానికి వచ్చేటప్పటికి వైసిపిలో గ్రూప్ ఒక కొలిక్కి వచ్చినప్పటికీ టీడీపీ పార్టీలో మాత్రం ఇంకా ఈ గ్రూప్స్‌లో సయోధ్య కుదరడం లేదు. సీనియర్ నాయకురాలిగా మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి నియోజకవర్గంలో చలామని అవుతున్న గత ఎన్నికల సమయంలో కొందరు టీడీపీ ముఖ్య నాయకుల్లో కష్టపడే వారికి గుర్తింపు ఇవ్వడం లేదని అలిగి పార్టీకి దూరంగా వెళ్ళిపోయారు. ఇటువంటి సమయంలో అదిష్టానం అండతో గొంపకృష్ణ అరగ్రేటం చేయడంతో ఎస్.కోటలో రాజకీయ పరిణామాలు ఒక్కసారి మారిపోయాయి. లలిత కుమారితో విబేదించిన వారందరూ గొప గూటికి చేరిపోయారు. దీంతో ఏమీ చేయాలో తెలియని స్థితిలో లలితకుమారి ఉన్నారు. ఏదోలా ఒక కొల్కిఇక్క తెచ్చుకునే ప్రయత్నం లలితకుమారి చేస్తున్నా ఇంకా సయోధ్య కుదరకపోవడంతో నియోజకవర్గంలో ఇప్పటికే ఇటు గొంప అటు లలితకుమారిలు పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చంద్రబాబు అరెస్టుకి నిరసనగా ఎస్.కోటలోను ఇతర మండలాల్లోను లలితకుమారి వర్గం నేరుగా గొంప కృష్ణ వర్గం దన్నాలు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తూ టీడీపీ కార్యకర్తల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. శనివారం కొత్తవలసలో జరిగిన ఇనయోజకవర్గ స్థాయి సమావేశానికి గొంప కృష్ణకు పిలుపు రాకపోవడంతో అతని మద్దతు దారులు ఎవరు పాల్గొలేదని బోగట్టా. ఎస్.ఆర్.ఐగా టీడీపీలో ఎప్పటి నుంచో సోల్ సర్వీస్ చేస్తూ అదినాయకత్వం వద్ద పలుకుబడి సంపాదించిన గొంప వారి మద్దతుతోనే వెనక్కి తగ్గడం లేదని అందుకే కోళ్లతో సయోధ్యకు రావడం లేదనేది నాయకుల అంచనా. ఈ సారి అతనికి టిక్కెట్ ఇస్తారని భరత్, లోకేష్‌లే వెనుక ఉండి ఇదంతా నడిపిస్తున్నారని కొందరు నాయకులు అనకుంటున్నారు. యువకుడు సమాజ సేవ చేసి యం,ఇ వకచరికగా గొంపకి పేరుంది. ఒకసారి ఇతనికి అవకాశం ఇవ్వాలనేది అదిష్టానం ఆలోచనగా కనిపిస్తోందని కొందరు అంటున్నాఉ. ఎమ్మెల్యేగా కోళ్ళ కూడా పార్టీ తరపున అనేక అభివృద్ధి క్యాక్రమాలు చేశారు. అయినా ఎందుకో వర్గాలు ఏర్పడకుండా అడ్డుకోలేక పోయారు. గొంప కృష్ణతో సయోధ్య కుదిరితే ఈ గందరగోళానికి తెరపడి అవిడకి టిక్కెట్ ఇచ్చేవారిని అందరూ నమ్మేవారు ఇప్పుడు ఎవరికి టిక్కెట్ ఇస్తారో ఎవరు ఖచ్చితంగా చెప్పే పరిస్తిఇ లేక ఎవరితో నడవాల్లో తెలియక టీడీపీ క్యాడర్ ఇబ్బంది పడుతున్నారు. 2019 ఎన్నికల్లో ఓటమికి కొందరు టీడీపీ ముఖ్య నాయకులు అలకె కారణం. టీడీపీ పార్టీకి పట్టుకొమ్మగా ఉండే ఈ నియోజకవర్గంలో ఈసారి కూడా ఈ వర్గాల వల్ల వైసిపి మళ్ళీ అవకావం ఇస్తున్నట్లున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికే సమయం మించి పోతోంది. అలాగే గ్రూప్ కొనసాగితే టీడీపీ కొంప మూలతగడం ఖాయం జనసేన మద్దతు కూడా ఉంది. కనుక అందరూ కలిసి పని చేస్తే టీడీపీ గెలిచే అవకాశం ఎక్కువ ఉంది విడిపోయి పని చేస్తే చెడిపోవడం ఖాయం అనిపిస్తుందది ఇంక నాయకులే తేల్చుకోవాలి.

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలి

విజయనగరం అర్బన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త



క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని డిప్యూటీ స్పీకర్ కోలగగట్ల వీరభద్రస్వామి అన్నారు. పైడితల్లమ్మ ఉత్సవాలు పురస్కరించుకుని వైసిపి నాయకులు కనకల కృష్ణ తన తండ్రి స్వర్గీయ కనకల యర్రయ్య జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను వీరభద్రస్వామి ఆదివారం సాయంత్రం లాంఛనంగ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టీవీ భగవాన్‌దాస్ అధ్యక్షతన జరిగిన సభలో వీరభద్రస్వామి మాట్లాడుతూ 2009లో వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి అప్పటి ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాజీవ్ స్టేడియాన్ని అభివృద్ధి చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. ఆ తరువాత దశలవారీగా వాలీబాల్ కబడ్డీ ఖోఖో హాకీ తదితర క్రీడలకు సంబందించి సదుపాయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాజీవ్‌స్టేడియం ప్రస్తుతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందన్నారు. వైసిపి నాయకులు తన అనుచరుడు, కనకల కృష్ణ తన తండ్రి ఎర్రయ్య పేరిట ఉత్తరాంధ్ర వాలీబాల్ పోటీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. స్టేడియం అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. క్రీడాభివృద్ధికి ప్రతి ఒక ్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్కమంలో పోటీల నిర్వాహకుడు కనకల కృష్ణ, కౌశిక్, ఆశపు వేణు, రకాజేష్, సెట్విజ్ సీఈఓ రాంగోపాల్, వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి భగవాన్‌దాస్, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అద్యక్షుడు సూరిబాబు, కార్యదర్శి కె.వి.ఎ.ఎస్.రాజు, కృష్ణంరాజు, కొటాడ సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజయనగరం తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, బోగాపురం, కొత్తవలస జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలు రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి.

## నవంబర్ 1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ వేడుకలు

విజయనగరం అర్బన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ఆంద్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నవంబర్ 1న కలెక్టరేట్ ఆడిటోరియంలో వేడుకలు నిర్వహించనున్నట్లు డిఆర్ఓ ఎస్.డి అనిత ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు అమరజీవి పొట్టి శ్రీరాములుకి నివాళులు అర్పించడం జాతీయ పతకాన్ని ఎగురవేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, వారి సిబ్బందితో కలిసి తప్పక హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఆకట్టుకున్న నాటికలు ఏకపాత్రులు

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త



విజయనగరం ఉత్సవాల్లో భాగంగా స్థానిక గురజాడ కళాక్షేత్రంలో ప్రదర్శించిన ఏకపాత్రాభినయాలు, సాంఘిక నాటకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ సామాజిక అంశాలపై స్థానిక నాటక సమాజాలు ప్రదర్శించిన అమ్మో బొమ్మ, రుణాల బందం ఒక రాక్షసుడి కథ, ఆఖరి ఉత్తరం, శిక్ష పుటుక్కు జరజర దుబుక్కుమే నాటికలు ఆలోచింపజేశాయి. చాసో స్మారక భవనంలో ప్రదర్శించిన ఏకపాత్రలు అలరించాయమి. ఈ కార్యక్రమాలను వేదిక ఇన్‌చార్జి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.వెంకటేశ్వరరావు ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్.ఎస్.ఎస.ఎస.వి.ఆర్.ఎం రాజు తదితరులు పర్యవేక్షించారు.

## నేడు జగనన్నకు చెబుదాం రద్దు

విజయనగరం అర్బన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వమించు జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర సందర్భంగా సోమవారం అక్టోబర్ 30న జెకెసి రద్దు చేసినట్లు డిఆర్ఓ ఎస్.డి అనిత ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి వినతిదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ పంటల అర్హత జాబితాను రైతులు తెలుసుకోవాలి

దత్తిరాజేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

సామాజిక తనిఖీల్లో భాగంగా ఈ పంట జాబితాను ప్రతి గ్రామంలో రైతులు పేర్లను ప్రచురించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. మండలంలోని పాచలవలస చెరుకుపల్లి కె.కొత్తవలస పెదమానాపురం, రామచంద్రపురం గొబ్యాం గ్రామాల్లో వి.ఎఎలు గ్రామాల్లో ఈ పంట రైతులు పేర్లు రైతుభరో కేంద్రం దగ్గర అంటించి రైతులు పేర్లు చదివి వినిపించారు. ఆదివారంలోగా అన్ని గ్రామాల్లో రైతులు ఆయా జాబితాలను పరిశీలించి తమ పేరు సర్వే నెంబర్లు సాగు చేస్తున్న పంట విస్తీర్ణం తదితర విషయాలను పరిశీలించి అభ్యంతరాలు ఉంటే గ్రామ సహాయక వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాల సవరించినవి వచ్చే నెల ఒకటో తేదీన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సహాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం పథకంపై ఎంపీపీ అసంతృప్తి

దత్తిరాజేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెనూ సక్రమంగా లేదని ఎంపిపి, జడ్పీటీసీ అసంతృప్తి వ్యక్తం చేశారు. హైస్కూల్‌కి వెళ్ళి విద్యార్థులకు పెట్టిన బోజనాలను తనిఖీ చేశారు. స్కూల్లో ఎంత మంది పిల్లలు చదువుతున్నారు. ఎంతమంది వచ్చారని ఎంఈఓని అడిగి తెలుసుకున్నారు. 140 మంది విద్యార్థులకు 68 మంది విద్యార్థులే హాజరయ్యారని ఇంతమంది పిల్లలు ఎందుకు శెలవులు పెట్టారని అండగా పైడితల్లమ్మకు పండగకు శెలవు పెట్టారని ఉపాధ్యాయులు ఎంపిపికి తెలిపారు. పిల్లలకు సరిపడనంత భోజనాలు వండి పెట్టాలని తక్కువ చేస్తే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎంపిడిఒ ఎంఒఒ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రణస్థలంలో నిజం గెలవాలి... కళ్లు తెరిపిద్దాం కార్యక్రమం



రణస్థలం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆక్రమ అరెస్టును ఖండిస్తూ ఆపార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిమిడి కళావెంకటరావు ఆదేశాల మేరకు రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజర్ సెక్రటరీ, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీనాయుడు ఆదివారం రణస్థలం గ్రామంలో నిజం గెలవాలి..కళ్లు తెరిపిద్దాం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబును ఆక్రమంగా ఆరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## చెరువులో మృతదేహం

రణస్థలం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని నడుకుదిటిపాలేం గ్రామం సమీపంలో గల చెరువులో మృతదేహం లభ్యమైంది. ఈ విషయాన్ని ఆదివారం స్థానికులు జెఆర్‌పురం పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ రాజేష్ సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహన్ని బయటకు తీశారు. మృతుడు విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, ఒల్లూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహన్ని శ్రీకాకుళం ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. మృతుడు మద్యం సేవించి వాహనం నడుపడంతో అదుపు తప్పి చెరువులో పడి మృతిచెంది ఉంటాడని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కంటికాపల్లి వద్ద రెండు రైళ్లు ఢీ...


### ప్రమాదంలో ఎనిమిది మంది మృతి? -40 మందికి పైగా తీవ్ర గాయాలు -విద్యుత్ వైర్లు తెగిపోవడంతో అంధకారం -మరింత మంది మృతులు పెరిగే అవకాశం -సహాయక చర్యలు చేపట్టిన రైల్వే అధికారులు, పోలీసులు

విజయనగరం, ప్రభాతవార్త



కోరమండల్ రైలు ఘటన మరవకముందే మళ్ళీ విజయనగరం జిల్లాలో మరో రైలు ప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి అలమండ కు కంటికాపల్లి మధ్యలో రెండు రైళ్లు ఢీ కొన్నాయి. (08504) విశాఖపట్నం-రాయగడ ప్యాసింజర్ సిగ్నల్ కోసం ఆగింది. అదే ట్రాక్‌లో వెనుక నుండి మారో పాసిం జర్ రైలు (08532) పలాస నుండి విశాఖపట్నం వస్తూ రాయగడ పాసింజర్‌కు ఢీకొట్టింది. దీంతో చివరి మూడు రైలు బోగీలు పట్టాలు తప్పాయి. ప్రయాణికులు భయాందోళనకు గురైయ్యారు ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందగా 40 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇంకా ఎంత మంది కి గాయాలు అయ్యాయి, ఎంత మంది మృతి చెందారో అనేది తెలియ్యాల్సి ఉంది. చీకటికారణంగా సహాయక చర్యలకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. దీంతో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో ఆప్రాంతమంతా చీకటి అలుముకుంది. ప్రమాదంపై వివరాలు సేకరిస్తున్నా మని వాల్తేరు డీఆర్‌ఎం తెలిపారు. ఘటనా స్థలానికి రైల్వే సిబ్బంది, పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఆంబులెన్సులు ఏర్పాటు చేసి క్షత్రగాత్రులను విజయనగరం ఆసుపత్రికి తరలిస్తూ న్నారు. ప్రమాద స్థలంలో విద్యుత్ లేకపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది. భారీగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ టీం, బలగాలు అక్కడకు బయలు దేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనాస్థలానికి విజయనగరంజిల్లా ఎస్పీ, వాల్తేరు డిఆర్‌ఎం, రైల్వే అధికార యంత్రాంగం చేరుకొని సహాయక చర్యలు పపర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికుల సమాచారం కోసం 83003,83004,83005, 0891-2746330, 2744619 ఏర్పాటు చేశారు.

# మొటిమలకు కారణం



అద్దంలో చూసుకున్నప్పుడు ఓ మొటిమ కనిపిస్తే చాలు.. విలవిల్లాడిపోతాం. తగ్గించుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తాం. అయితే వయసు, హార్మోన్ల ప్రభావంతో పాటు మొటిమలు రావడానికి ఇతరత్రా వివిధ కారణాలు ఉండచ్చంటున్నారు నిపుణులు.

- అదే పనిగా ఫోన్‌ని మనం చెంపలకు ఆనించి మాట్లాడుతున్నప్పుడు ఫోన్ తెరపై ఉండే బ్యాక్టీరియా ముఖ చర్మంలోకి చేరుతుందట. దాంతో కూడా మొటిమలు వచ్చే అవకాశం ఉందట. కాబట్టి తరచూ ఫోన్ తెరను శుభ్రం చేస్తూ ఉండాలి. అలాగే ఎక్కువసార్లు మాట్లాడాల్సి వస్తే.. ఇయర్ ఫోన్లు వాడడం మంచిది.
- విటమిన్'డి' లోపం ఉన్నా కూడా మొటిమల సమస్య మొదలు కావచ్చు. అందుకే వైద్యుల సలహా మేరకు తగినన్ని పోషకాలు, సప్లిమెంట్లు తీసుకోవడం ద్వారా ఈ సమస్యని అదుపులో ఉంచుకోవచ్చు.
- కాఫీ.. చర్మంలోని పిహెచ్ సమతుల్యతని దెబ్బతీస్తుంది. అందుకే దీనికి బదులుగా గ్రీన్ టీ, మంచి నీళ్లు ఎక్కువగా తాగడం ఉత్తమం.
- మనం వాడే కొన్ని రకాల క్రీమ్స్ చర్మంలో జిడ్డును ఇంకా పెంచుతాయి. క్రమంగా అది మొటిమలకు దారితీస్తుందని మరవకూడదు.
- బలంగా రుద్దితే చర్మంపై చేరిన మృతకణాలు పోయి.. ముఖం బాగా శుభ్రపడుతుందనుకుంటారు కొందరు. కానీ అది పొరపాటు. చర్మాన్ని ఎప్పుడూ సున్నితంగా రుద్ది, కడగాల్సి ఉంటుంది. ❑

# దేశంలోనే తొలి బధిర మహిళా అడ్వకేట్ !



**భారతదేశ తొలి బధిర మహిళా అడ్వకేట్ సారా సన్నీ తాజాగా సుప్రీం కోర్టులో సైన్ లాంగ్వేజ్‌లో వాదన వినిపించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎదుట ఇంటర్‌ప్రెటర్ సహాయంతో ఆమె తన వాదనలు వినిపించి ప్రశంసలు పొందింది. ఇలాంటిది చాలా మునుపే జరగాలి. ఆలస్యం చేశాం అని జస్టిస్ చంద్రచూడ్ సారా సన్నీని ఉద్దేశించి అన్నారు. సారా పరిచయం.**

సెప్టెంబర్ 22 సుప్రీం కోర్టు కేసు నంబర్ పిలువగానే నల్లగౌనులో అడ్వకేట్ సారా సన్ని తన ఇంట్రప్రేటర్ సౌరవ్ రాయ్ చౌదరితో కోర్టు హాల్లోకి ప్రవేశించింది. ధర్మాసన్నంలో సాక్షాత్తు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ఉన్నారు. దివ్యాంగుల హక్కుల కోసం జావేద్ ఆబిది ఫౌండేషన్ వారు వేసిన ఆ కేసులో ఫౌండేషన్ తరపున సారా వాదనలు మొదలెట్టింది. వెంటనే కోర్టు హాలు సైలెంట్ అయ్యింది. ఎందుకంటే సారా సైన్ లాంగ్వేజ్ ద్వారా తన వాదనలు వినిపిస్తుంటే వాటిని అంతే వేగంగా ఇంట్రప్రేటర్ కోర్టుకు విన్నవిస్తున్నాడు. అలాగే కోర్టులో జరుగుతున్న ప్రొసీడింగ్స్‌ను సైన్ లాంగ్వేజ్ ద్వారా సారాకు తెలియచేసి బదులుగా సారా సమాధానాన్ని కోర్టుకు చెబుతున్నాడు. సుప్రీంకోర్టులో మొదటిసారిగా ఇలా ఒక ఒక బధిర అడ్వకేట్ మౌన వాదన వినిపించింది. దీనిని చూసిన జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికైనా ఇది సాధ్యమైంది.. ఎప్పుడో జరగాల్సింది అన్నారు. కోర్టులో ఉన్న అడ్వకేట్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సారాను, ఇంట్ర ప్రెటర్‌ను మెచ్చుకున్నారు. కేసు తదుపరి విచారణకు వాయిదా పడింది. ఒక గొప్ప అనుభూతితో సారా సన్నికోర్టు బయటకు నడిచింది. ఇలాంటి ఘనతను సాధించిన మొదటి మహిళా బధిర అడ్వకేట్ కదా మరి.

**కేరళ అమ్మాయి ...** సారా సన్ని స్వస్థలం కొట్టాయం. ఆమె తండ్రి సన్ని కురువిల్లా చార్టర్డ్ అకౌంటెంట్. తల్లి బెట్టి గృహిణి. ఈ దంపతులకు పుట్టిన అబ్బాయి ప్రతీక్ బధిరుడు. ఆ తర్వాత ఎనిమిదేళ్లకు కవల ఆడపిల్లలు పుట్టారు. ఇద్దరూ మళ్లీ బధిరులే. వారిలో ఒకరు సారా మరొకరు మారియా, ముగ్గురు సంతానం బధిరులే అయినా తల్లిదండ్రులు ఆ లోటు వారికి తెలియనివ్వకుండా పెంచారు. కొడుకు అమెరికాలో బధిరుల స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా, మారియా చార్టర్డ్ అకౌంటెంట్‌గా స్థిరపడ్డారు. సారా మన దేశంలో మొదటి బధిర అడ్వకేట్ అయ్యింది.

**వాదనలు చేస్తూ....** సారా బాల్యం నుంచి అందరితో తెగ వాధించేది. అమెకు చెవుడు ఉండటం వల్ల మాటలు రాలేదు. కాని సైన్ లాంగ్వేజ్‌తో అందరితో తెగ వాదనలు చేసేది. పెద్దయ్యి లాయర్ అవుతుందేమో అని సరదాగా తల్లిదండ్రులు అనుకునేవారు. అన్నట్టుగానే జరిగింది. సారా, మారియా ఇద్దరూ బెంగళూరులో చదువుకున్నారు. అక్కడే బి.కాం. చేసి ఒకరు లా వైపు మరొకరు చార్టెర్డ్ ఇంట్రప్రెటర్‌లకు అనుమతి ఇవ్వలేదు. దానికి కారణం-కోర్టు పరిభాష ఇంట్రప్రెటర్‌లకు తెలియదని కోర్టు భావించడమే. అయితే సారా తన వాదనలను కాగితం మీద రాసి జడ్జికి ఇచ్చేది. ఈ విధానాన్ని జడ్జి ఆశ్చర్యంగా చేసేవారు. మెచ్చుకునేవారు కూడా.

**సుప్రీం కల.....** ఏరోజైనా నేను సుప్రీం కోర్టులో వాదించాలని అనుకున్నాను' అంటుంది సారా. ఆమె కల ఎట్టకేలకు నెరవేరింది. ప్రతిభావంతంగా వాదనలు చేయగలిగింది. దివ్యాంగులు దేనినీ వెలితిగా భావించకూడదు. సాధించాలి. నేను వారికి స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటున్నాను. బధిరులు అడ్వకేట్‌లుగా రాణించగలరు. కాకపోతే వారి కోసం ఇంట్రప్రెటర్‌ల వ్యవస్థను ప్రభుత్వం తయారు చేయాలి. అంతేకాదు ఇంట్రప్రెటర్‌ల ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తే బాగుంటుంది అని కోరుతోంది సారా. ❑

## చెలి చిట్కా

తీపి వంటకాల్లో ఉపయోగించడానికి ఎండు ద్రాక్షలను తరగాలంటే వాటిపై కొద్దిగా బియ్యపు పిండిచల్లండి. కత్తిరించడం సులభమవుతుంది. ❑

# బీట్‌రూట్ పకోడా..



**కావలసినవి :** బీట్‌రూట్ 2 (మీడియం సైజ్, సన్నగా తురుముకోవాలి), అల్లం-వెల్లుల్లి పేస్ట్-1 టీస్పూన్, శనగపిండి-3 టేబుల్‌స్పూన్లు, బియ్యపిండి-1 టేవుల్ స్పూన్, మొక్కజొన్న పిండి- 1 టేబుల్ స్పూన్, కారం - 1 టీ స్పూన్, ఉల్లిపాయలు-2 (చిన్నగా కట్ చేసుకోవాలి), కొత్తిమీర తురుము- కొద్దిగా, ఉప్పు- తగినంత, నూనె- డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో బీట్‌రూట్ తురుము, అల్లం వెల్లుల్లి పేస్ట్, శనగపిండి, బియ్యపిండి, మొక్కజొన్న పిండి, కారం, ఉల్లిపాయ ముక్కలు వేసుకుని ఒకసారి గరిటెతో బాగా కలుపుకోవాలి. దాంట్లో తగినంత ఉప్పు, కొత్తిమీర తురుము వేసుకుని పక్కన పెట్టుకోవాలి. స్టవ్ ఆన్ చేసుకుని నూనె బాగా కాగిన తర్వాత ఆ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని పకోడాలు వేసుకోవాలి. ❑

# పార్లర్లో హెయిర్ వాష్ జాగ్రత్త

ఈ తరహా సిండ్రోమ్ పార్లర్‌లో హెయిర్ వాష్ చేయించుకునేటప్పుడు మాత్రమే కాదు.. దంత పరీక్షలు చేయించుకునేటప్పుడు, టెన్నిస్ ఆడే క్రమంలో, కొన్ని రకాల యోగాసనాలు చేసేటప్పుడు, మధుమేహం- హైపర్‌టెన్షన్.. వంటి అనారోగ్యాలున్నప్పుడు, వంశపారంపర్యంగా.. ఇలాంటి సందర్భాల్లో కూడా ఈ సమస్య తలెత్తచ్చంటు న్నారు నిపుణులు. అందుకే ముందు నుంచే కొన్ని జాగ్రత్తలు పాటించడం ఉత్తమం అని చెబుతు న్నారు.



అవేంటంటే..

- మెడను ఎక్కువ సమయం వెనక్కి వంచే పనులు, హెయిర్ వాష్‌లు, మసాజ్‌లకు దూరంగా ఉండడం మంచిది.
- ఒకవేళ పార్లర్లో హెయిర్ వాష్, ఇతర సౌందర్య చికిత్సలు చేసేటప్పుడు మెడను ఎక్కువసేపు మంచాల్సి వస్తే.. దాన్ని సౌకర్యవంతమైన సపోర్ట్‌ని అందించడం, మధ్యమధ్యలో సాధారణ స్థితికి వచ్చి రిలాక్స్ వడం.. వంటివి చేయడం తప్పనిసరి.
- తలస్నానానికి మరీ వేడిగా, మరీ చల్లగా కాకుండా.. గోరువెచ్చగా ఉండే నీళ్లను ఉపయోగించాలి.
- పైనపేర్కొన్న అనారోగ్యాలున్న వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తపడడం మంచిది. ❑

# పిల్లలకు చక్కని 'బొమ్మ' బ్యాగులు











పిల్లలకు నచ్చిన బొమ్మలు, ఆటవస్తువులు ఉంటే చాలు చుట్టూ ఉన్న వారిని మర్చిపోతారు. వాటిని రోజూ కిందేసి, పైనేసి ఇష్టం వచ్చినట్లు ఆడుకుంటారు. ఆటలయ్యాక ఆ వస్తువులన్నింటినీ దచి పెట్టడానికి, అందమైన ఆకర్షణీయమైన, ప్రత్యేకమైన బొమ్మల బ్యాగులను చూస్తే చిన్నారులే వాళ్ల బొమ్మలన్నింటినీ వీటిలో వేసేస్తారు. మరి ఆ బ్యాగులను మీరూ చూసేయండి.







# మీ పిల్లల హోంవర్క్ మేం చేయిస్తాం..

పిల్లలు పాఠాలు నేర్చు కోవడంలో వెనుకబడతే ప్రత్యేక తరగతుల్లో చేర్పిస్తాం. ఒకవేళ అక్కడా అర్థం కావడం లేదంటే.. ట్యూషన్లు, పెట్టిస్తాం. మరి హోం వర్క్‌లూ, ప్రాజెక్టలూ, అసైన్‌మెంట్‌ల పరిస్థితో అని అడిగితే.. అమ్మో అది మాత్రం మాకు పెద్ద సమస్యే అనే తల్లిదండ్రులే ఎక్కువ. ఇక ఈ ఇబ్బంది మీకు అక్కర్లేదు, మేం అవన్నీ చేయిస్తా అంటున్నారు హోంవర్క్ ట్యూటర్లు. ఒక్కో సబ్జెక్టుకీ ఒక్కో ట్యూటర్ ఉండటం తెలి సిందే.. కానీ ఇలా హోంప్రాజెక్టు వర్కులూ చేయించే ట్యూటర్లు ఎవరో తెలుసుకుందాం.

వెకటి రోజుల్లో పిల్లల చదువులకు సంబంధించి ఉపాధ్యాయుల పాత్ర ఎక్కువగా, తల్లిదండ్రుల పాత్ర తక్కువగా ఉండేది. కానీ ఇప్పటి పరిస్థితి వేరు. మార్కులకూ, ర్యాంకులకూ ప్రాధాన్యం పెరగడంతో, ఇప్పుడు అందరూ తమ పిల్లలకు కెజి నుంచే ఐఐటి చదువులకు పునాదులు వేయాలను కుంటూన్నరు. ఎంత కష్టమైనా సరే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లోనే చేర్పిస్తున్నారు. అయితే, ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. మరో వైపు బడికెళ్లిన పిల్లలు అక్కడ ఏం నేర్చుకుంటున్నారో తెలియదు కానీ.. ఇళ్లకు మాత్రం ప్రాజెక్టులంటూ..



వర్క్‌షీట్లటూ బోలెడు హోం వర్క్‌ను వెంట తెస్తున్నారు. ఇక, స్కూళ్లేమో రోజుకో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. దాంతో ఇపల్లల రైస్‌డే, రోజ్‌డే, మిల్క్‌డే, హ్యాండ్‌లూమ్ డే, గ్రాండ్‌పేరెంట్స్ డే.. అంటూ ప్రత్యేక దినోత్స వాలెన్నో జరిపే సైకుంటు న్నారు. టీచర్లేమో సంబరాలతో సరిపెట్టకుండా ఆయా అంశాల ప్రత్యేకతలూ తెలిపే వివిధ ప్రాజెక్టులను హోం వర్క్‌గా ఇచ్చేస్తున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ.. సాదాసీతా చదువులు చదివిన కొందరు పేరెంట్స్ ఈ అసైన్‌మెంట్లను ఏదోలా పూర్తి చేయించాలనుకున్నా, సామర్థ్యం చాలక తంటాలు పడితే, ఉద్యోగస్తులైన తల్లిదండ్రులేమో ఇవన్నీ చేయించే తీరిక మాకెక్కడిది అని వాపోతున్నారు. పాఠాలైతే ఏదోలా చెప్పి చదివించొచ్చు. కానీ, రోజూ ఇలా చిన్నారులతో హోంవర్క్ చేయించడం మాత్రం కష్టమే. అందులోనూ కాస్త పెద్ద క్లాసు పిల్లలతో చేయంచడం మరింత ఇబ్బంది. ఆ హోంవర్క్‌లూ, ప్రాజెక్టులూ సరిగా చేయకపోతేనేమో మార్కులతో పాటు అవార్డులూ, రివార్డులూ కోల్పోవాల్సి రావొచ్చు. అందుకే తల్లిదండ్రులకు ఈ విషయంలో అంత దిగులు. ఈ ఇబ్బందులను గుర్తించిన బ్యూటర్ సంస్థలు. హోంవర్క్ చేయించేందుకు కూడా ఇప్పుడు ట్యూటర్లను ఇంటికి పంపిస్తు న్నాయి. టీచరాన్, లెర్న్ పిక్, ఆర్బన్‌ప్రొ, సూపర్ ప్రొప్, హోం శిక్ష వంటి సంస్థలన్నీ ఈ తరహా సేవలు అందిస్తునత్నవే. వీటిల్లో కొన్ని హోంవర్క్ చేయంచడంతోపాటు, ప్రాజెక్టులనూ, వర్క్‌షీట్లనూ కూడా సృజనాత్మకంగా నేర్చుకోగలగడంతోపాటు తల్లిదండ్రులకు ఎంతో శ్రమ తప్పుతోంది. అందుకే ఈ ట్యూటర్లకు రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోంది. ❑

# నిత్యాగ్నిహోత్రం

**హోమం, యజ్ఞాలు** ఒకప్పుడు దేవతలు చేసేవారు. ఆ తరువాత రాజ్యం సుభిక్షంగా ఉండటంకోసం రాజులు ప్రజల యొక్క మేలుకోరి, రాజ్యం ఎప్పటికి పచ్చగా పాడి పంటలతో కళకళలాడుతూ ఉండాలని కరువుకాటక లు రాకూడదని చేసేవారు. రానురాను యజ్ఞ యాగాదులు, హోమాలు నిర్వహించ డం చాలా తక్కువై పోయింది. ఎక్కువగా దేవాలయాల్లో పండుగలు, పుణ్యదినా ల్లోనే చేయడం చూస్తు న్నాము. హోమాలు, యజ్ఞ యాగాదులంటే పెద్ద ఎత్తున వ్యయంతో కూడుకున్నవి. సాధారణ మానవుడు వీటిని చేయడం కొంచెం కష్టమే అయినప్పటికీ వారికున్నటువంటి కిడు తొలగి పోయి ఆయురారోగ్యాలతో , కీర్తి సంపదలతో విలసిల్లాలని కొంత మంది హోమాలు చేస్తున్నారు. ఇలా హోమాలు నిర్వహించినపుడు బ్రాహ్మణులతోపాటు నల్గురికీ, చుట్టాలు, బంధువులు, ఆత్మీయులు, అనా ర్థులకు భోజనం కడుపు నిండా పెట్టడం ఆచారం, అన్న దానం చేయడమనేది హోమాలు, యజ్ఞ యాగాదులు చేసినదానితో సగం పుణ్య కార్థం, అందుకే 'అన్నం పరబ్రహ్మస్వరూ పం' అంటాము. ప్రతీ మనిషి కూడా ఆకలితో ఎదురుచూడకుండా ఏ పూటకాపూట (రెండు పూటలు) అన్న తిటున్నట్లయితే (దొరికితే) జీవితంలో సగం ఇబ్బందులు తొలగి ఎంతో కొంత సాధించినట్లటే అంతటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత, పవిత్రత అన్న ప్రసాదానికి ఉంటుంది. హోమాలు, యజ్ఞ యాగాదులు జరిపించి అన్నదానాలు చేసినట్లయితే ఆ పరమాత్మునికి నైవేద్యం పెట్టి ఆయన ఆకలి తీర్చినట్లే. ఇక చెప్పుకుంటూ పోయినట్లయితే ప్రతి ఇళ్లూ ఒక నిత్యాగ్నిహోత్రమే అవుతుంది. ఎందు కంటే ప్రతీ నిత్యం ప్రతి ఇంట్లో వంట చేయడానికి పొయ్యి వెలిగిస్తూనే ఉంటారు. అననదాని చేయడం చాలా గొప్పదే అయితే ఒక స్త్రీ ప్రతిరోజూ వంటచేసి భర్త, పిల్లకు, కుటుంబసభ్యులకు, బంధువులకు, పండుగలు, పర్వదినాల్లో వచ్చే అతిథులకు, అనార్థులకు, సాధువులకు భజనం వండి పెట్టే శక్తి స్త్రీకే ఉంటుంది. యజ్ఞ యాగాదులు, హోమాలు చేసినటువంటి పుణ్యం, వేద మంత్రోచ్చారణ చేసినంత ఫలితం వస్తుంది. వంట చేసేడప్పుడు శూచి, శుభ్రతలు పాటించాల్సి ఉంటుంది. మైల అంటకూడదు. ఇంకా కొన్ని కొన్ని కుటుంబాల్లో మడి కట్టుకుని మరీ మంటలు చేస్తుంటారు. మనిషి తినే ప్రతీది దైవ ప్రసాదమే అలాగే భావించాలి కూడా అలాంట పవిత్రమయిన వంటను స్త్రీలు బహిష్ఠ సమయాల్లో చేయరాదు. చేసినప్ప టికి సాధువుల లాంటివారికి పెట్టకూడదు. వీలయితే మగవారు ఆ రోజుల్లో వంట చేస్తే మంచిది. అయితే ఇప్పుడూ పరిస్థితుల్లో నూటికి అరవై నుండి డబ్బై శాతం మందికి వంట చేయడం తప్పదంలేదు. ఇప్పటికీ ఉమ్మడి కుటుంబాల్లో పెద్దవారు బహిష్ఠ వచ్చిన స్త్రీలను వంట చేయనివ్వరు. అలా చేయడం కాస్త యిబ్బందిగానే ఉంటుంది. కానీ ఆచారాలు, వ్యవహారాల పేరుతో అలాటును మార్చుకోలేని పరిస్థితి. అగ్ని అనేది పంచభూతాల్లో ఒకటి. అతి పవిత్రమయినదికూడా కాబట్టి అంతాటి మహాత్తుగల అగ్నిని అపవిత్రం చేయడం ధర్మంకాదు. ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదా యాలను కొన్ని కట్టుబాట్లు బ్రతికించగలవు. భారత దేశంలో హిందూ మతానకి సంబంధించి స్త్రీకి గొప్ప ప్రాధాన్యత ఉంది. ఇలాంటి విషయాల్లో స్త్రీని కించపరచడం లేదా తక్కువ చేయటం కాదుగానీ, సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగమేనని చెప్పుకోవడంలో అతిశయోక్తి ఎంత మాత్రమూ లేదు. కాబట్టి ప్రతీ ఇళ్ల, ఇంట్లోని పొయ్యి ఒక నిత్యాగ్నిహోత్రమే అదే విధంగా వంట చేసే ప్రతీ స్త్రీ ఒక వేదమంత్రాలు చదివే ఒక వేదాలు నేరితత్పన మహిళగానే చెప్పుకోవచ్చు. అంతటి గొప్పతనం స్త్రీదే. ❑

ఆధ్యాత్మికం

# ఇది చర్మానికి రక్షణ కవచం..

చర్మంపై మచ్చలు ఉంటే .. టీ ట్రీ ఆయిల్ ట్రై చేస్తే సరి అంటున్నారు నిపుణులు. ఎందుకో తెలుసుకుందాం..

**టీ ట్రీ ఆయిల్** అనే పదాన్ని మనం టీవి యాడ్స్‌లో ఎక్కువగా వింటూ ఉంటాం. ఈ పేరు కాస్త భిన్నగా ఉంటుంది. నిజానికి దీనికీ.. టీ (తేయాకు)కీ సంబంధం లేదు. ఈ ఆయిల్‌ని మెలాల్యుకా అని కూడా అంటారు. ఎందుకంటే.. ఈ తైలాన్ని ఆస్ట్రేలి యాలోని మెలాల్యుకా అల్టెర్నోఫోలియా మొక్క నుంచి తీస్తారు. ఈ తైలాన్ని షాంపూలు, స్కిన్ కేర్ ప్రొడక్ట్స్, షేవింగ్ లోషన్లు, వెట్ వైప్స్, సోప్స్, క్రీమ్స్, యాంటీ ఫంగల్ లోషన్లలో వాడతారు. అందుకే ఈ ఆయిల్‌కి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది. టీ ట్రీ ఆయిల్ చలవ చేస్తుంది. ఇంట్లో వేడిని తగ్గిస్తుంది. గాయాల్ని మాన్పుతుంది. యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. చర్మంపై మచ్చలు పోగొడుతుంది. ఔచంద్రుకు చెక్ పెడుతుంది. గోళ్లకు వచ్చే రకరకాల అనారోగ్యాలు పోగొడుతుంది.





ఈ టీ ట్రీ ఆయిల్ అనేది అన్ని రకాల చర్మాలకూ పనిచేస్తుందని నిపుణులు తెలిపారు. కాకపోతే.. వాడే ముందు ఓ సారి కొద్దిగా చర్మంపై రాసుకొని టెస్ట్ చేసుకుంటే మంచిదే అంటు న్నారు. టీ ట్రీ ఆయిల్ మంచిది కదా అని మరీ ఎక్కువగా స్కిన్‌పై రాసుకుంటే.. లేనిపోని దురదలు తెస్తుంది. అందుకే దీన్ని వాడేటప్పుడు.. డాక్టర్ల సూచనల్ని పాటంచాలి. దీనికి ఉన్న అమోఘమైన గుణాల కారణంగా.. డాకటర్ల సలహాలు తీసుకొని మరీదీన్ని వాడేవాళ్లప్రపంచమంతా ఉన్నారు. ❑







## నిర్దిష్టమైన విజన్ గల నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి : ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన గ్రామ సచివాలయ వ్యవస్థ పరిపాలనలో ప్రజానీకానికి చేదోడు వాదోడుగా నిలిచిందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఈ వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు అందుబాటులో లభిస్తున్నాయన్నారు. ఆదివారం సరుబుజ్జిలి గ్రామంలో సుమారు 40 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనాల సముదాయాన్ని ప్రారంభించారు. 21.80 లక్షల అంచనాలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామం సర్వాంగ సుందరంగా రూపు దిద్దించడమే తన అభిమతమన్నారు. సరుబుజ్జిలి మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేశానన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృతమైన సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఖరీఫ్, రబీ సీజన్‌ల్లో రైతులకు మేలైన సాగుకు రైతు భరోసా కేంద్రాలు సాయంగా నిలుస్తున్నాయన్నారు. పంట ప్రారంభ కాలంలో విత్తనాలు, ఎరువులు వంటివి రైతులకు సబ్సిడీతో కూడిన ధరలకు అందుబాటులో ఉన్నాయన్నారు. పంటకు మెరుగైన మద్ధతుధర కూడా ఆర్‌బికేల ద్వారా దక్కుతున్నాయన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో నాడునేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులు కొత్త రూపును సింగారించుకుంటున్నాయన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ప్రాథమిక వైద్యం ప్రజలకు అందుబాటులో లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, ఎంపీపీ కేవిజి సత్యన్నారాయణ, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ శివానంద బాబు, పిఎసిఎస్ అధ్యక్షులు కొవిలాపు చంద్రశేఖర్, జిల్లా పార్టీ కన్వీనర్ బాన్నా రాము, బీసీ సెల్ డైరెక్టర్ ముడడ్ల రమణ, ఎస్‌సి సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, మండల మహిళా అధ్యక్షురాలు బొడ్డేపల్లి చామంతమ్మ, స్థానిక సర్పంచ్ బొడ్డేపల్లి వెంకట సూర్య చాందిని, స్థానిక ఎంపీటీసీ ఇళ్లకుల సూర్యప్రకాష్, స్థానిక నాయకులు బొడ్డేపల్లి హరి తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పలు పరామర్శల్లో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు

పాతపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



పాతపట్నం మండలం రతనాలపేటవీధికి చెందిన శాసనపురి రామ్మోహన్‌రావు భార్య శాసనపురి వెంకటరత్నం ఇటీవల మరణించారు. ఆ కుటుంబ సభ్యులను ఆదివారం సిరిపురం తేజేశ్వరరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మండలం లాబర గ్రామానికి చెందిన ధర్మాన హిమగిరినాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మాన వరప్రసాద్, బైపోతు రాజేష్, గేదెల శ్రీకాంత్ సురవరపు ప్రసాద్, సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

## మేడపై నుంచి జారిపడిన ధర్మరాజు మృతి



పాతపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

పాతపట్నంలోని బ్రాహ్మణవీధికి చెందిన కొండాల ధర్మరాజు (18) ఈ నెల 26వ తేదీ అర్ధరాత్రి సుమారు 1 గంట సమయంలో ఇంటి మేడ మీద నుంచి మూత్ర విసర్జన చేస్తూ నిద్రమత్తులో ప్రమాదవశాత్తు తూలి మేడపై నుంచి కిందకి పడిపోయాడు. అతని కేక విని తల్లి చూసి వెంటనే వీధిలోని వారి సహాయంతో పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పగా శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లి జాయిన్ చేయగా అప్పటి నుంచి చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి తల్లి కాంతమ్మ, అన్నయ్య శశి రాజు ఉన్నారు. మృతుని తల్లి ఇచ్చి ఫిర్యాదు మేరకు పాతపట్నం ఎస్సై కేసు నమోదు చేశారు. మృత దేహానికి పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందని మీడియాకు తెలిపారు.

## మర్చిపోనివి... మరల రానివి ఆ జ్ఞాపకాలు

### బూర్జలో పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

బూర్జ, అక్టోబర్ 27, ప్రభాతవార్త



ఆ రోజులు మర్చిపోనివి... మరల రానివి అంటూ ఊహల్లో తేలిపోయారు పూర్వపు విద్యార్థులు. బూర్జ జెడ్పీహెచ్ పాఠశాలలో 1994–95వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకుని ఉపాధి రీత్యా దేశ విదేశాల్లో ఎక్కడెక్కడో స్థిరపడిన 141 మంది పూర్వపు విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో కలుసుకు న్నారు. 25 సంవత్సరాల తర్వాత పూర్వపు విద్యార్థుల అపురూప ఆత్మీయ కలయికతో, హోరెత్తించిన పూర్వపు విద్యార్థులతో మారుమోగింది. ఒకరికొకరు అప్యాయంగా పలకరించుకుని పరిచయం చేసుకు న్నారు. గత మధుర స్మృతులను తలచుకుంటూ ఆనందంతో పొంగిపోయారు. ఆడ, మగ తేడా లేకుండా సరదాగా ఊసులాడుకున్నారు. ఒకరింటికి ఒకరు కుటుంబంతో సహా తప్పనిసరిగా రావాలంటూ సెల్‌ఫోన్ నెంబర్లు తీసుకుని ఆహ్వానించుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సామూహిక విందు భోజనాలు చేశారు.

**గురువులకు సన్మానం...**

పూర్వపు విద్యార్థులకు విద్యాబోధన చేసి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి ఉన్నత స్థానంలో నిలిపిన గురువులకు అంగరంగ వైభవంగా మేళతాళాలతో ఆహ్వానించి పూలమాలలు వేసి సాలువతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయులతో బాల్యంలోని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఆటపాటలతో, నృత్యాలతో ఆనందాన్ని పండగలా మార్చుకున్నారు. ఒకరికొకరు వీడి వెళ్లడానికి బాధ పడ్డారు. చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోవాలని పూర్వపు విద్యార్థులు 50వేల రూపాయలు నగదును ప్రస్తుత హెచ్ఎం హరినాథ్‌కు అందజేశారు. ఈ అపూర్వ కలయికకు కృషి చేసిన ముఖ్యులలో వావిలపల్లి అచ్యుతరావు, శ్రీనివాసరావు, తిరుమల, సురేష్‌కుమార్, విజయ్ గణపతి, వెంకటేష్, ప్రసాద్, సంతోష్, బాలచంద్ర, కల్పన, వినీత్, కుమారి, రూప, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## నిజం గెలవాలి ... తెలుగుదేశం పార్టీ నాయకులు

కంచిలి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నిజం గెలవాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్తకంఠంతో నినదించారు. ఆదివారం సాయంత్రం 7 గంటల సమయంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిజం గెలవాలని నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బంగారు కురయ్య, మాదిన రామారావు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మద్రిపాటి పూర్ణ తదితరులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎటువంటి ఆధారాలు లేని తప్పుడు కేసులు పెట్టి అన్యాయంగా ఇరికించారని అన్నారు. 51 రోజులు గడచినా ఇంత వరకు నిరూపించలేకపోతున్నారని అన్నారు. వైఎస్సార్ పార్టీకి కాలం దగ్గర పడిందని చెప్పారు. వైఎస్సార్ పార్టీ నాయకులు గుండాలుగా వ్యవహరిస్తున్నారని ఎక్కడ పడితే అక్కడ ప్రజలపై తిరుగుబాటు చేసి దాడులు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం అధికారంలో కూరుకుపోయిందని కల్తీ మద్యం అమ్మకాలతో డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. వాసాల రమేష్, టి.వి.రమణ, బొడ్డ రామ్‌కుమార్, బొడ్డ హరిబాబు, మద్దిల కేశవరావు, మద్దిల ఆనంద్, పిలక చిన్నబాబు, మాదిన ప్రదీప్, పూర్ణ, రవికుమార్‌తో పాటు కంచిలి, ఎంఎస్‌పల్లి, కత్తివరం, శ్రీరాంపురం, డీజీపురం, బూరగాం, తలతంపర, పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పెట్రోల్ మంటల్లో గాయాలపాలైన వ్యక్తి

రాజాం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



రాజాం మండలం ముద్దాడ జోగువలస గ్రామానికి చెందిన వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై పెట్రోల్ పట్టుకు వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా పెట్రోల్ మండి మంటలు ఏర్పడి తీవ్రగాయాలు పాలయ్యాడు. ఈ సంఘటన రాజీపేట వద్ద శనివారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు ప్రాణాలను కాపాడుకోవడానికి దగ్గర్లో ఉన్న కాలువలో దూకాడు. ఇది గమనించిన స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

## ప్రకృతి వ్యవసాయ విధానాల వలన కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన



కొత్తూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని మాకవరం గ్రామంలో ప్రకృతి సాగు వలన కలిగే ప్రయోజనాలపై ఆదివారం రైతులకు అవగాహన కల్పించినట్లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జగన్ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు ఆయన రైతులతో మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల కలుగు ప్రయోజనాల గురించి రైతులకు వివరించి పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల జాబితాలు సేకరించి వారు పండించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కూడా కల్పిస్తామని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జగన్ భరోసా ఇచ్చారు. అలాగే వరి పంట కోత అనంతరం భూమి సారం కొరకు అపరాలతో పాటు తీగజాతి, ఆకుకూరలు, చిరుధాన్యాలు, కలిపి నాటడం వలన రైతుకు ఆదాయంతో పాటు భూమి సారవంతమవుతుందని జగన్ వివరించారు. కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు ధనలక్ష్మి, పూనమ్, గోవింద్‌లతో సహా రైతులు కూడా పాల్గొన్నారు.

## బాలభాస్కర శర్మ ఆధ్వర్యంలో షష్టిపూర్తి

రేగిడి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



ఎచ్చెర్ల మండలం కుంచాల కురమయ్యపేటలో గల శ్రీరాజరాజేశ్వరి జ్యోతిషాలయం వ్యవస్థాపకులు ఆరవెల్లి బాలభాస్కరశర్మ ఆధ్వర్యంలో శ్రీకాకుళం పట్టణంకి చెందిన పొట్నూరు వెంకటరమణ నాగరాజు గుప్తా, స్వాతి దంపతుల షష్టిపూర్తి కార్యక్రమంలో భాగంగా పలు రకాల కార్యక్రమాలు బాల భాస్కరశర్మ శిష్య బృందం 15 మంది రుత్వికులతో కలిసి పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల భాస్కర శర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, పంచగవ్య ప్రాసన, రుద్రాభిషేకం, సూర్య నమస్కారములు, అస్వత్థ ప్రదక్షిణ, మహా విద్య పారాయణ, సప్తశతి పారాయణ, మృత్యుంజయ సప్తశతి హోమం, నవగ్రహ హోమం, నారాయణహోమం, తదితర హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగిదని తెలిపారు. అలాగే మంగళవారం మహాపూర్ణాహుతితో కార్యక్రమం ముగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌కుమార్, సుమ దంపతులు, భాస్కరరావు, శాంతికుమారి, జగదీష్ శర్మ 15 మంది రుత్వికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న స్నేహితునికి సహాయం

రాజాం,అక్టోబర్ 27, ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చాకలివీధిలో తన స్నేహితుడు విష్ణుపాత్రులు శ్రీను క్యాన్సర్ వ్యాధితో రెండు నెలల కంటే ఎక్కువ రోజులు బతకడని తెలిసి 1994–95 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన తన స్నేహితుల హృదయం చలించి తన స్నేహితుడి కోసం ఏదో ఒక రూపంలో సాయం చేద్దామని ఆలోచించి తమ వంతుగా లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. బాధితుడుకు భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. ఈ విధంగా సహకరించిన మిత్రులకు కుటుంబ సభ్యులు ఎంతగానో కృతజ్ఞతలు చెప్పి కన్నీటి పర్యంతమయ్యారు.

## సీనియర్ నాయకులు సిరిపురంను కలిసిన పైడి సంఘం సభ్యులు

కొత్తూరు,అక్టోబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, రామకృష్ణాపురం గ్రామాలకు చెందిన పైడి సంఘం ఉపాధ్యక్షులు గొర్లె యాకాసి, కార్యదర్శి గంట శాంతారావు, జిల్లా కన్వీనర్ నీలాపు ఎరకయ్య, నీలాపు రాజాలు ఆదివారం ప్రముఖ విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావును ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వీరంతా తమ తమ గ్రామాలకు చెందిన పలు సమస్యలను సిరిపురం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వివరించినట్లు తెలిసింది. అనంతరం సిరిపురం తేజేశ్వరరావుకు వీరంతా తమ మద్ధతును తెలిపినట్లు ఒక ప్రకటనలో సిరిపురం వర్గాలు స్థానిక విలేకర్లకు వెల్లడించాయి.

## కళ్లకు గంతలు కట్టుకుని చంద్రబాబుకు మద్దతుగా కోండ్రు నిరసన

శ్రీకాకుళం,అక్టోబర్ 27, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌చార్జ్ కొండ్రు మురళీమోహన్ చంద్రబాబుకి వేసిన సంకెళ్లు బద్దలు కావాలి. అది జరగాలంటే జగనాసురునికి కనువిప్పు కావాలి అనే నినాదంతో ఆదివారం నాడు రాత్రి 7 గంటలకు 5 నిమిషాల పాటు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబుపై అక్రమ స్కిల్ డెవలప్‌మెంట్ కేసు నమోదు చేయించడం సిగ్గు చేటన్నారు. వైసీపీ ప్రభుత్వంకు సిఐడి కొమ్ము కాయడం పట్ల సిఐడి వ్యవస్థపై ప్రజలకు పూర్తిగా విశ్వాసం పోయిందన్నారు. రాష్ట్రంలో నియంత పోకడతో వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి కోసం నిత్యం పరితపించే రాజకీయ చరిత్ర కలిగిన నాయకుడు చంద్రబాబుపై ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం హేయమైన ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని కోండ్రు అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతో పాటు ప్రతిపక్షం కూడా ముఖ్యమే. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నాయకుల్ని బలహీన పరిచే రాజకీయ కుట్ర జరుగుతుందన్నారు. గతంలో బీహార్ మాఫియా గ్యాంగ్, ఫ్యాక్షనిజం గురించి విన్నాం. నేడు అదే రీతిలో వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. తమ తప్పున్ని ప్రశ్నించకూడదన్న రీతిలో వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం, అక్రమ కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసం? ఇలా అయితే ప్రజాస్వామ్య మనుగడ పరిస్థితి ఏంటి ప్రజలు ఆలోచించాలని అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని మానసికంగా కృంగదీయాలని నిరాధారమైన ఆరోపణలో అక్రమ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఇరికించారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటే నైపుణ్యవంమైన యువత ఉండాలనే చంద్రబాబునాయుడు నాడు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఏర్పాటు చేశారు. చంద్రబాబునాయుడికి మంచి పేరు వస్తుందన్న కుట్రతోనే అక్రమ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులు పెట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా 2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చారని కోండ్రు గుర్తు చేశారు. చంద్రబాబునాయుడు గొప్ప విజన్ ఉన్న నేత, అక్రమ కేసులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. భవిష్యత్తులో తెదేపా జనసేన కూటమితో ప్రభుత్వాన్ని స్థాపించి తెదేపా అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తామని కోండ్రు అన్నారు.

## ఓటు ఆయుధంతో వైసీపీకి శిరచ్ఛేదన తప్పదు

### బెయిల్‌పై పదేళ్లుగా ఉన్న మీరు సత్మీలు : టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

ఆముదాలవలస, అక్టోబర్ 27, ప్రభాతవార్త



అధికారాన్ని అడ్డం పెట్టుకుని విర్రవీగుతున్న వైసీపీకి ఓటు అనే ఆయుధంతో శిరచ్ఛేదం చేయడం తప్పదని టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. అధిష్టానం పిలుపు మేరకు ఆదివారం గాంధీ విగ్రహం వద్ద కళ్లకు గంటలకు కట్టుకుని అధికార వైసీపీపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజం నిప్పులాంటిదని చంద్రబాబు అక్రమ అరెస్ట్‌లపై నిజం గెలుస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఓటు అనే ఆయుధంతో జగనాసుర వధ తప్పదని తెలిపారు. స్కిల్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి 50 రోజులు గడుస్తున్నప్పటికీ నేటికి ఒక్క ఆధారాన్ని ప్రభుత్వం, సిఐడి అధికారులు చూపించలేదని విమర్శించారు. అక్రమ కేసులు ఎన్ని బనాయించినా చివరకు నిజమే గెలుస్తుందని స్పష్టం చేశారు. కళ్లకు గంటల కట్టి ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంపతిరావు మురళీధరరావు, తమ్మినేని గీత, బోర గోవిందరావు, జీడి ప్రసాద్, బోయిన బాల, మాలిక్, నాగరాజు, తమ్మినేని అప్పలనాయుడు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కళ్లు తెరిపిద్దాం

కొత్తూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం మాతల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి సూచనలతో ఆదివారం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కళ్లకు గంతలు కట్టుకుని కళ్లు తెరిపిద్దాం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిజం గెలవాలి సైకో పోవాలి అనే నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో మండలానికి చెందిన తెదేపా శ్రేణులు, కార్యకర్తలు, తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త

## ఎస్ఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత డా.సూర శ్రీనివాసరావు

ఎచ్చెర్ల, అక్టోబర్ 29, ప్రభాతవార్త



అన్నదానం మహాదానంతో సమానం అని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. ఎచ్చెర్ల మండలంలోని కుశాలపురం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రులు ముగింపు ఉత్సవాలు పురస్కరించుకుని సూర శ్రీనివాసరావు, సరితారాణి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక విలువలు కలిగి భక్తిశ్రద్ధలతో మెలగాలన్నారు. దుర్గామాతను భక్తితో పూజించిన వారికి ఎల్లప్పుడూ శుభం కలుగుతుందని చెప్పారు. అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనదని చెప్పారు. ఏది లోపించినా బ్రతకగలం కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం అన్నారు. దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న. అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని పెద్దలు చెబుతారన్నారు. మనిషి ఆశకు అంతులేదని, అదుపు అంతకన్నా ఉండదని, ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుందని కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్నవారు ఇంకా చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారని వివరించారు. 2వేల మంది పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## ప్రధాన రహదారిలో మురికినీరు నిల్వ సమస్యపై ముగిసిన రిలే దీక్షలు

కొత్తూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త




ఆర్అండ్‌బి ఖానాను తెరిపించి మురికినీరు నిల్వ సమస్య పరిష్కారంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ అధ్యక్షతన స్థానిక నివాస ప్రజానీకం నేతృత్వంలో జరిగిన మూడు రోజుల నిరసనలు,రిలే దీక్షలు ఆదివారంతో ముగిసినట్లు సిర్ల ప్రసాద్‌తో సహా స్థానిక ప్రజానీకం వెల్లడించారు. ఈ సందర్భంగా వీరంతా మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుంచి నిలిచిపోయిన మురికినీరు సమస్యపై అనేక పోరాటాలు చేసినా పట్టించుకునే నాధుడే లేకపోవడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. గడచిన మూడు రోజులుగా ఇదే సమస్యపై దీక్షలు చేపట్టినా ఇటు అధికార యంత్రాంగం గానీ, ఇటు ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకునే పరిస్థితులు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాల పట్ల చులకన భావం తగదన్నారు. దీనిపై ఎన్నో పర్యాయాలు ఫిర్యాదులు చేసినా అరణ్య రోధనగానే మిగులుతుందని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఇప్పటికైనా అధికారులు సమస్యపై త్వరితగతిన స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నవంబర్ 4వ తేదీన ఏబి రహదారిని దిగ్భందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిర్ల ప్రసాద్‌తో సహా స్థానిక నివాస ప్రజానీకం ఉన్నారు.

## లక్ష రూపాయల చెక్కు అందజేత

కోటబొమ్మాళి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మండలం కురుడు గ్రామానికి చెందిన చిన్నారి మెండ షర్మిలశ్రీ ఇటీవల ఆటో ప్రమాదంలో ఒక కాలు కోల్పోయిన సంగతి విధితమే. అయితే విషయం తెలుసుకున్న సినీ నటుడు విజయ్ దేవరకొండ ఆమె కుటుంబానికి లక్ష రూపాయల చెక్కు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. గతంలో ఒకసారి పరామర్శకు వచ్చామని కుటుంబ సభ్యులు జరిగిన సంఘటనపై బాధ పడ్డారని ఆ రోజే ఆ కుటుంబానికి మేమంతా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. విజయ్ దేవరకొండకు ఎంపీ చిన్నారి షర్మిలశ్రీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), బోర నాగభూషణరావు, వాన భాస్కరరావు, చింతల సింహాచలం, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, సిమ్మ సింహాచలం తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకుని నిరసన



కోటబొమ్మాళి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో టీడీపీ శ్రేణులు కళ్లకు గంతలు కట్టుకుని ఆదివారం రాత్రి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. కళ్లు తెరిపిద్దాం కార్యక్రమంలో భాగంగా నిజం గెలవాలని ప్లేకార్డులు పట్టుకుని గట్టిగా నినదించారు. నిమ్మాడలో టెక్కలి శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సతీమణి విజయమాధవి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు (న్యాయవాది) గ్రామస్తులు, కార్యకర్తలు, మహిళలు నిరసన వ్యక్తం చేయగా కోటబొమ్మాళిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, కోరాడ పెదగోవింద, చిన్న గోవింద, గుండ లక్ష్మణరావు, మండవెల్లి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ బాడాన రమణమ్మ, సిమ్మ సింహాచలం, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), దేవాది సింహాద్రి, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, అచ్చయ్యరెడ్డి, దుబ్బ శివాజీనాయుడు, నౌపడ రామారావు తదితరులు ఉన్నారు.

## మాజీ జెడ్పీటీసీని పరామర్శించిన ఎంజీఆర్

పాతపట్నం,, అక్టోబర్ 27, ప్రభాతవార్త



హిరమండలం మండలం అవలంగి గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ లోలుగు లక్ష్మణరావు ఇటీవల ద్విచక్ర వాహనం ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు ఆదివారం శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు.




# నీకునచ్చిన కారు ఎంచుకో 'బంగారు' తల్లీ

## ఆర్చర్ శీతల్‌దేవికి ఆనంద్ మహీంద్ర ఆఫర్

**ముంబాయి:** ప్రతిభనుగుర్తించడంతో మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహేంద్ర ముందుంటారు. గతంలో ఆయన పలుసార్లు క్రీడాకారులు, సామాన్యుల్లో ప్రతిభను గుర్తించి బహుమానాలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ముగిసిన పారా ఆసియాక్రీడల్లో తనదైన ప్రతిభతో సత్తాచాటిన అర్చర్ శీతల్‌దేవికి సైతం ప్రత్యేక కారును బహుకరిస్తామని మాటిచ్చారు. తమకంపెనీ అందిస్తున్న కార్లలో దేన్నైనా ఎంచుకోమని చెప్పారు.దాన్ని ఆమె ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది అందజేస్తామని హామీ ఇచ్చారు. కాగా శీతల్‌దేవీ పారా ఆసియా క్రీడలు అర్చరీలో పలువిభాగాల్లో భారత్‌కు మూడు పతకాలు (2స్వర్ణం, 1రజతం ) సాధించి పెట్టింది. ఆమె స్ఫూర్తి, ప్రతిభకు మంత్రముగ్ధుడైన ఆనంద్ మహీంద్ర ప్రశంసలు కురిపిస్తూ ..శీతల్ జీవిత కథను చెప్పే ఒక ప్రత్యేక వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశాడు. ఆమె ప్రతిఒక్కరికీ ఒక టీచర్ అని వ్యాఖ్యానించాడు. ఇకపై తాను చిన్నచిన్న సమస్యలపై ఫిర్యాదు చేయబోనని.. పరోక్షంగా ఆమెకు ఉన్న అవరోధాల ముందు మనసమస్యలు చాలా చిన్నవని చెప్పకనే చెప్పారు. వాటన్నింటినీ సునాయసంగా అధిగమించి పతకాలు నెగ్గిన తీరుకి ఆయన మంత్ర ముగ్ధులయ్యారు.

# ఇంగ్లండ్‌పై ఇండియా సూపర్ విక్టరీ

## సెమీస్ బెర్తు ఖాయం!



**లక్నో:** నిన్నటిదాకా ఓ లెక్క, ఇవాళ మరో లెక్క. ప్రపంచకప్ టోర్నీలో టీమిండియా వరుసగా అయిదు విజయాలు సాధించినా ఎక్కడో ఏదో అనుమానం. గెలిచిన అయిదు మ్యాచ్‌లలోనూ ఛేజింగ్‌లే. మరి ఫస్ట్ బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఏంటి పరిస్థితి అని. కానీ ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో టీమిండియా బౌలర్ల ప్రదర్శనతో అనుమానాలన్నీ పటాపంచలు అయ్యాయి. లక్నో వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సత్తా చాటింది. వంద పరుగుల తేడాతో గెలుపొంది టోర్నీలో వరుసగా ఆరో విజయాన్ని నమోదు చేసుకుంది. 230 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 129 పరుగులకు ఆలౌట్ అయింది. మరోవైపు ఈ విజయంతో టీమిండియా సెమీస్ బెర్తు దాదాపుగా ఖాయంకాగా టోర్నీలో అయిదో ఓటమిని చవిచూసిన ఇంగ్లండ్ సెమీస్ అవకాశాలు దాదాపుగా మూసుకుపోయాయి. ఈ మ్యాచ్‌లో టాస్‌గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ బట్లర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో టోర్నమెంట్‌లో తొలిసారి ఫస్టు బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి229 పరుగులు చేయగలిగింది. బౌలింగ్‌కు సహకరిస్తున్న పిచ్ మీద టీమిండియా బ్యాటర్లు తడబడ్డారు. రోహిత్ శర్మ (87), సూర్యకుమార్ యాదవ్ (49) మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. శుభ్‌మన్‌గిల్ 9 పరుగులు చేయగా, కోహ్లి డకౌట్ అయ్యాడు. అయ్యర్ నాలుగు పరుగులకే వెనుదిరిగాడు. ఈ సమయంలో రాహుల్‌తో కలిసి రోహిత్ బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. అయితే సెంచరీకి కాస్త దూరంలో రోహిత్ శర్మ (87) అవుటైనప్పటికీ, సూర్యకుమార్ యాదవ్ (49), బుమ్రా (16) పోరాడటంతో టీమిండియా 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 229 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో డేవిడ్ విల్లీ 3 వికెట్లు, క్రిస్ వోక్స్, ఆదిల్ రషీద్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

230 పరుగుల స్వల్ప లక్ష్యం, ఎదురుగా డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ పైపెచ్చు ఎనిమిదో నవంబర్ వరకూ బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఉన్న జట్టు. దీంతో 2023 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియాకు తొలిదెబ్బ తప్పదా అని ఇండియన్ ఫ్యాన్స్ భయపడిన సమయం అది. భారత అభిమానులు భయపడినట్లుగానే ఇంగ్లండ్‌కు అదిరే ఆరంభం లభించింది. ఇద్దరు ఓపెనర్లు జోరు ప్రదర్శించడంతో 5 ఓవర్లలోపే ఇంగ్లండ్ స్కోరు బోర్డులో 30 పరుగులు వచ్చి చేరాయి. కానీ ఆ తర్వాతే అసలు మజా ప్రారంభమైంది. ఓ చక్కటి డెలివరితో మలన్‌ను (16) బౌల్డ్ చేసిన పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా ఆ తర్వాతి బంతికే జో రూట్‌ను (0) ఎల్బీడబ్ల్యు చేసి ఇంగ్లండ్‌కు డబుల్ షాక్ ఇచ్చాడు. ఆ తర్వాత భారతల బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఇంగ్లండ్‌కు పరుగులు చేయడం కష్టంగా మారింది. ఇక సీన్లోకి షమీ ఎంటరయ్యాక ఇంగ్లండ్ పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఎనిమిదో ఓవర్లో ఓ చక్కటి డెలివరీతో డేంజరస్ బెన్ స్టోక్స్‌ను (0) క్లీన్ బౌల్డ్ చేసిన షమీ ఆ తర్వాతి ఓవర్లో బెయిర్‌స్టోను (14) కూడా క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో 39 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి ఇంగ్లండ్ కష్టాల్లో పడింది. అయితే ఆ తర్వాత ఏడు ఓవర్లపాటు ఇంగ్లండ్ బ్యాటర్లు వికెట్ల పతనాన్ని అడ్డుకోగలిగారు. కానీ ఇన్నింగ్స్ 16 ఓవర్లో కుల్‌దీప్ యాదవ్ వేసిన ఓ సూపర్ డెలివరీకి కెప్టెన్ జోస్ బట్లర్ (10) క్లీన్ బౌల్డ్ కావడంతో 52 పరుగులకే ఇంగ్లండ్ సగం వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత లివింగ్ స్టోన్ (27), మెయిన్ అలీ (15) పోరాడినా భారత బౌలర్లు పట్టువిడువలేదు. 23వ ఓవర్లో మరోసారి బౌలింగ్‌కు వచ్చిన షమీ మెయిన్ అలీని అవుట్ చేయడంతో ఇంగ్లండ్ ఓటమి దాదాపుగా ఖాయమైపోయింది. ఆ తర్వాత ఇంగ్లండ్ బ్యాటర్లు పోరాడినప్పటికీ అది ఓటమి అంతరాన్ని తగ్గించేందుకు ఉపయోగపడింది. 34.5 ఓవర్లలో ఇంగ్లండ్ 129 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో మహ్మద్ షమీ సూపర్ స్పెల్‌తో ఇంగ్లండ్ వెన్ను విరిచాడు. షమీ 22 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. బుమ్రా 3, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడిన రోహిత్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

# ఆ ముగ్గురు బ్యాట్స్‌మెన్ నాకిష్టం

## పరిస్థితులకు అనుగుణంగా రాణిస్తారు: బాబర్



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్‌కు ప్రస్తుత తరం క్రికెటర్లలో ముగ్గురు బ్యాట్స్ మెన్స్ అంటే ఇష్ట మట. వారిలో ఇద్దరు భారతస్టార్లే కావడం గమనార్హం. మరొకరు కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అని బాబర్ అజామ్ వెల్లడించాడు. వన్డే ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాపై పోరాడి ఓడినపాక్‌సెమీస్ అవకాశాలను దాదాపు చేజార్చుకుంది. దీంతోబాబర్ అజామ్‌పై విమర్శలు తీవ్రంగా వచ్చాయి. తాజాగా బాబర్ మాట్లాడిన వీడియోను స్టార్‌స్పోర్ట్స్ తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టు చేసింది. విరాట్,రోహిత్, కేన్ బ్యాటింగ్‌ను ఇష్టపడటానికి కారణం ఉందని బాబర్ తెలిపాడు. "ప్రస్తుతం ప్రంచక క్రికెటర్లలో ముగ్గురు బ్యాటర్లు నాఫేవరేట్. విరాట్ కోహ్లి, రోహిత్‌శర్మ, కేన్ విలియమ్సన్ , ఎందుకంటే వారి ఆటతీరు ఆస్థాయిలో ఉంటుంది. వీరు టాప్‌ప్లేయర్లు. పరిస్థితులను అంచనా వేసి ఆడటంతో వీరి తర్వాతే ఎవరైనా అనేది నాఅభిప్రాయం. వారి ఆటను ఆరాధిస్తా. క్లిష్టమైన పరిస్థితుల్లోనూ పరుగులు ఎలా చేయడమనేది వారి ఆటను చూస్తే చాలు. కష్టాల్లో నుంచి జట్టును బయటపడేయగలన్న ధైర్యం వస్తుంది. నేను కూడా ఇలాంటి విషయాలను వారి నుంచి నేర్చుకుంటా "అని బాబర్ వ్యాఖ్యానించారు.

# నేను వందశాతం కివీస్ ఆటగాడినే..



## కానీ భారతీయ వారసత్వం పట్ల గర్వపడుతున్నా

### న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్ర

**న్యూఢిల్లీ :** భారత మూలాలు కలిగిన న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్ర అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. తాజాగా వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియాపై సెంచరీ సాధించాడు. ఈమ్యాచ్‌లో అసీస్‌చేతిలో కివీస్‌త్రుటిలో ఓడినా ..రచిన్ ఆటతీరు మాత్రం ఆకట్టుకుంది. సచిన్, రాహుల్ ద్రవిడ్ ఆటతీరు లక్షణాలను అందిపుచ్చుకుని మరీ చెలరేగుతున్నాడు. ఈవరల్డ్‌కప్‌లో రెండు సెంచరీలు చేసి జోరుమీదున్నాడు. అసీస్‌తో మ్యాచ్ అనంతరం ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో రచిన్ మాట్లాడాడు. భారత మూలాలు కలిగి కివీస్ తరపున భారీ టోర్నిలో ఆడేటప్పుడు తీవ్ర ఒత్తిడికి గురి కావడం సహజమేనని వ్యాఖ్యానించారు. అయితే,కీలక ఇన్నింగ్స్‌లు ఆడటం మరింత గర్వకారణంగానూ ఉందన్నారు. "భారత్‌లో ఆడేటప్పుడు ఒత్తిడి గురించి ఇప్పటికే చాలాసార్లు నన్ను అడిగారు. నేనుకూడా సమాధానం ఇచ్చా. మరోసారి చెబుతున్నా నేను వందశాతం కివీస్ ఆటగాడినే..అయితే నాభారతీయ వారసత్వం పట్ల గర్వంగానూ ఉంది. నాతల్లిదండ్రులు పుట్టిపెరిగిన దేశం. కుటుంబసభ్యులు సైతం ఉన్న భారత్ వేదికగా జరుగుతున్న ప్రపంచకప్‌లో ఇలాంటి ఆటతీరు ప్రదర్శించడం మరింత ఆనందంగా ఉంది. ఇక ఆటతీరు విషయానికివస్తే ..భారత్‌లో పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటాయి. గతంలో నేను ఇక్కడ పర్యటించినప్పుడు గొప్ప ప్రదర్శన చేయలేదు. ఎంతో మెరుగుపడేందుకు తీవ్రంగా ప్రయత్నించా. ఇప్పుడది ఈటోర్నిలో సాయపడుతుంది. ధర్మశాలలో అభిమానుల మద్దతు అద్భుతంగా ఉంది. భారత్‌లో ఎక్కడ ఆడినా ఫ్యాన్స్ ఉత్సాహపరుస్తున్న తీరు బాగుంది. మైదానంలో అభిమానుల అరుపులు, సందడి ఎప్పుడూ బాగుంటాయి. క్రికెట్ ఆడేవారికి స్టేడియంలో మనపేరును ఫ్యాన్స్ హోరెత్తిస్తుంటే కలిగే అనుభూతి ఆస్వాధించడం ఒక అద్భుతం "అని రచిన్ రవిచంద్ర వెల్లడించారు.

# ఈ వారం మార్కెట్ తీరుతెన్నులు..

**ముంబై, అక్టోబరు 29:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధభయాలు ఉన్నా, ఇతర మిడిల్ ఈస్ట్ దేశాల జోక్యం చేసుకోనంత వరకు



మార్కెట్లపై పెద్దగా ప్రభావం ఉండదు. యుద్ధానికి సంబంధించి వేరే దేశాలు నిర్ణయాలు తీసుకున్నా, వాటి విధానాలు మార్చుకున్నా మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఇప్పటికే చమురు ధరలు పెరిగాయి. రూపాయితో పోలిస్తే డాలర్ ఇంకా బలపడుతుంది. దాంతో ఆర్‌బిఐ విదేశీ రిజర్వ్‌లను విక్రయించి రూపాయి ఇంకా పడిపోకుండా చేసే వీలుంది. కానీ పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరింత ప్రమాదం పొంచి ఉంటుంది. యుఎస్ ట్రెజరీలు అనిశ్చితిలో ఉన్నాయి. భవిష్యత్తులో మార్కెట్ సంక్షోభానికి సంబంధించి పెట్టుబడిదారులు ఎలా స్పందిస్తారనే అంశాన్ని గమనించాలి.

ఇటీవల ఫెడ్‌చైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యల ద్వారా అమెరికాలో రానున్న రోజుల్లో వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉందని స్పష్టం అవుతుంది. అమెరికా వడ్డీరేట్లు పెంచడంతో ఇన్వెస్టర్లు తమ సొమ్మును భద్రంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నారు. దాంతో దేశీయ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలి పోయే అవకాశం ఉంది. అయితే కేంద్రం అదిస్తున్న ప్రయోజనాల మూలంగా దేశీయ స్టాక్ మార్కెట్లు బలంగా ఉన్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కావడంతో తాత్కాలికంగా కొంత ఒడుదుడుకులు నెలకున్నా దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనం ఉంటుంది. గత వారం మార్కెట్లు పతనం తర్వాత ఓవర్‌సోల్డ్ జోన్‌లోకి వెళ్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న జోన్‌లో కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంది. కానీ అంతర్జాతీయ అనిశ్చితులను దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌లో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అది నిత్యం మారుతూ ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం గ్లోబల్‌గా ఆర్థిక వ్యవస్థను మరింత తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దాంతో మార్కెట్లు ఒడుదుడుకులకు లోనవుతుంటాయి. పెట్టుబడిదారులు తమ నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఫండమెంటల్స్‌పై దృష్టిపెట్టాలి. మార్కెట్ కదలికలను అంచనా వేయడానికి బదులుగా ప్రాథమికంగా బలమైన కంపెనీలను విశ్లేషించాలి. మంచి ఫండమెంటల్ కంపెనీలను ప్రతి మార్కెట్ డిప్‌లో కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంటుంది.

## ఐపిఒలతో రూ.15వేల కోట్లు సమీకరించే సంస్థలివే..

**ముంబై, అక్టోబరు 29:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నవంబరులో దాదాపు 12 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు రానున్నాయి. వీటి ద్వారా వచ్చే నెల రోజుల్లో దాదాపు రూ.15వేల కోట్ల సమీకరణకు సిద్ధమవుతున్నాయి. ఈ రూ.15వేల కోట్లు సమీకరించే వీలుంది. రూ.19వేల కోట్ల సమీకరణ లక్ష్యంతో వస్తో న్న సెల్లో వరల్డ్ ఐపిఒ అక్టోబరు 30న ప్రారంభమైన నవంబర్ 1 వరకు కొనసాగ నుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.617-648 గా నిర్ణయించింది. మరో వైపు ఇప్పటికే ప్రారంభమైన బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఐపిఒ అక్టోబరు 27 వరకు కొనసాగుతోంది. ఈ కంపెనీ రూ.840 కోట్లు సమీకరించనుంది. చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్న లోని బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఫెడ్ బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐపిఒకు రానుంది. రూ.1,200 కోట్ల సమీకరణ లక్ష్యంతో ప్రోటీన్ ఇగవ్ టెక్, 000 కోట్ల రూపాయల సమీకరణ కోసం ఎఎస్‌కు ఆటో మోటావ్ కూడా నవంబర్‌లోనే ఐపిఒకి

డజన్ కంపెనీల్లో ఇప్పటికే బ్లూ జెట్ హెల్త్ కేర్ ఐపిఒ ప్రారంభం అయింది. సెల్లో వరల్డ్ ఇష్యూతేదీలను ప్రకటించింది. టాటా టెక్నాలజీస్, మామాఎర్త్, ఎఎస్‌కె ఆటోమేటివ్, ప్రోటీన్ ఈగవ్ టెక్, ఫెడ్‌బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇఎస్ఎఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు, ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్, క్రెడో (బ్రాండ్స్ మార్కెటింగ్ పబ్లిక్ ఆఫర్లు నవంబరులో రానున్నాయి. వీటితో మొత్తం దాదాపు టాటా టెక్నాలజీస్ ఐపిఒ నవంబర్ రెండు లేదా మూడో వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 20యేళ్ల లో టాటా గ్రూప్ నుంచి వస్తున్న తొలి ఐపిఒ ఇది. దీని ఒక్కో షేరు ధరల శ్రేణి రూ.400 నుంచి రూ.500 మధ్య ఉండొచ్చని మార్కెట్ నిపుణుల అంచనా. చివరగా 2004లో టాటా సంస్థల నుంచి టిసిఎస్ ఐపిఒగా వచ్చింది. హోనాస కన్జూమర్ (మామాఎర్త్ మాతృసంస్థ) పబ్లిక్ ఇష్యూకు త్వరలో రాబోతోంది. ఈ యేడాది ఇప్పటి వరకు ఐపిఒకు వచ్చిన 36 కంపెనీలు దాదాపు రూ.28,330 కోట్లు సమీకరించాయి. ఫెడరల్ బ్యాంకు ఆధ్వర్యం రానున్నాయి. వచ్చే నెలలోనే 1400 కోట్ల రూపాయల సమీకరణ లక్ష్యంతో ఆ సంస్థ పబ్లిక్ ఇష్యూకి సిద్ధమవుతుంది. రూ.750 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు మరో 70.3 మిలియన్ల షేర్లు ఒఎఫ్ఎస్ కొంత జారీ చేయనున్నారు. గతేడాది మొత్తం 40 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వచ్చాయి. ఫలితంగా రూ.59 వేల కోట్ల నిధులు కూడ గట్టాయి.

## ఈక్విటీలో పెట్టుబడులు సురక్షితమే!

**ముంబై, అక్టోబరు 29:** ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న గందరగోళం కారణంగా పెట్టుబడిదారులు అయోమయంలో పడిపోయారు. బిఎస్ఇ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ ఆరు వరుస సెషన్‌ల పతనం తర్వాత 3వేల పాయింట్లకుపైగా క్రాష్ అయింది. పెట్టుబడిదారులు ముఖ్యంగా 2020లో కొవిడ్-పతనం నుంచి మార్కెట్లు కోలుకున్న తర్వాత పెట్టుబడులు పెట్టడం ప్రారంభించిన వారు భయాందోళనలకు గురవుతున్నారు. మార్చి 2023, సెప్టెంబరు 2023 మధ్య ఈక్విటీ మార్కెట్ వేగవంతమైన వృద్ధిని సాధించింది. ప్రధానంగా స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్‌లలో ర్యాలీ కనిపించింది. ద్రవ్యోల్బణం, ఇటీవలి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తల పరిస్థితుల కారణంగా మార్కెట్లో ఒడుదుడుకులు కొనసాగుతున్నాయి. 'ఈ ప్రపంచ స్థూల ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ, ఆదాయాల వృద్ధి స్థితిస్థాపకతను ప్రదర్శిస్తుందని భావిస్తున్నారు. గృహ నిర్మాణ రంగంలో పెరిగిన పెట్టుబడులు, బలమైన కార్పొరేట్, బ్యాంకు బ్యాలెన్స్ షీట్లు, సేవ మరియు తయారీ ఎగుమతులకు కొత్త అవకాశాలు, గ్రామీణఆర్థిక వ్యవస్థ



లో సంభావ్య మెరుగుదల ఉంది' అని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. బహుశా ఈ క్లిష్ట వాతావరణం మరో రెండు-మూడు నెలల పాటు కొనసాగవచ్చు. ధర సవరణ చాలాకాలం పాటు ఉంటుందని నేను అనుకోను. అందువల్ల ఈ కాలంలో మీ పెట్టుబడులను అస్థిరపరచండి' అని నిప్పాన్ ఇండియా మ్యూచువల్ ఫండ్‌లోని సిఐఒ- ఈక్విటీ, శైలేష్ రాజ్ భాన్ అన్నారు. మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లో నిర్ణీత మొత్తాన్ని క్రమ వ్యవధిలో పెట్టుబడి పెట్టగల సిప్‌లు, గత మూడు సంవత్సరాలలో భారతీయ మార్కెట్ల స్థితిస్థాపకతకు కీలకమైన కారణాలలో ఒకటిగా మారాయన్నారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా విడుదల చేసిన డేటా ప్రకారం, సిప్‌ల ద్వారా పెట్టుబడి సెప్టెంబరు 2023లో మొదటిసారిగా రూ.16వేల కోట్ల మార్కును దాటింది. ప్రస్తుతం మార్కెట్లు సవాళ్లను ఎదుర్కొంటున్న క్రమంలో ఈక్విటీలో పెట్టుబడులు తగ్గే అవకాశం ఉంది.

## దీపావళికి గంట ముహూరత్ ట్రేడింగ్..

**ముంబై, అక్టోబరు 29:** ప్రతి యేడాది మాదిరిగానే దీపావళికి కేవలం గంట పాటు నిర్వహించేందుకు దేశీయ స్టాక్ మార్కెట్లు సిద్ధమవుతున్నాయి. దీనిని ప్రత్యేకంగా ముహూరత్ ట్రేడింగ్ అని పిలుస్తారు. ఈ ముహూరత్ ట్రేడింగ్ సమయంలో ట్రేడింగ్ పెట్టుబడిదారులకు శ్రేయస్సును తెస్తుందని అనేకమంది నమ్ముతారు. ఈ సీజన్‌లో వ్యాపారం చేయడం వల్ల యేడాది పొడవునా లాభాలు వస్తాయని అనేక మందిట్రేడర్లు నమ్ముతారు. ఈ క్రమంలో నవంబరు 12న దీపావళి సందర్భంగా బిఎస్ఇ, ఎన్ఎస్ఇ స్టాక్‌మార్కెట్‌లో ప్రత్యేకంగా ఒక గంట 'ముహూరత్ ట్రేడింగ్' సెషన్‌ను నిర్వహిస్తాయి. కేవలం గంట పాటు నిర్వహించే ముహూరత్ ట్రేడింగ్ సెషన్ సాయంత్రం 6 గంటల నుంచి 7.15 గంటల వరకు మాత్రమే జరుగుతుందని స్టాక్ ఎక్ఛేంజీలు అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ఇందులో 15 నిమిషాల ప్రీ-ట్రేడింగ్ సెషన్ కూడా ఉంటుంది. హిందూ కేలండర్ సంవత్సరం దీపావళి నుంచి ప్రారంభమవుతుంది. దీనిని సంవత్ అని పిలుస్తారు. ఏదైనా కొత్తగా ప్రారంభించేందుకు దీపావళి సరైన సమయమని మార్కెట్‌విశ్లేషకులు చెబుతుంటారు. దీపావళి బలిప్రతిపాదసందర్భంగా నవంబరు 14న స్టాక్‌మార్కెట్లు మూసివేయబడతాయి. గతేడాది ముహూర్తపు ట్రేడింగ్‌లో మార్కెట్ 26 అక్టోబరు 2022న నిర్వహించబడింది. ఈ ప్రత్యేక ట్రేడింగ్‌లో పెరుగుదలతో ముగిసాయి.


# వాణిజ్యం

## ఖరీఫ్‌లో తగ్గిన బియ్యం ఉత్పత్తి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో దేశంలో బియ్యం ఉత్పత్తి గత యేడాది కంటే 3.79 శాతం తగ్గి 106.31 మిలియన్ టన్నులుగా నమోదవుతుందని మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఇది గత యేడాది ఇదే సీజన్‌లో 110.5 మిలియన్ టన్నులుగా ఉంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా ముందస్తు అంచనాల ప్రకారం, ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న ఉత్పత్తి 22.48 మిలియన్ టన్నులుగా ఉంది. ఇది గతేడాది 23.6 మిలియన్ టన్నులుగా నమోదైంది. పప్పు ధాన్యాలు, తుర్రు ఉత్పత్తి 3.42 మిలియన్ టన్నులకు పెరుగుతుందని, నూనె గింజల ఉత్పత్తి 26.15 మిలియన్ టన్నుల నుంచి 21.53 మిలియన్ టన్నులకు తగ్గుతుందని మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. వాణిజ్య పంటల విషయానికి వస్తే చెరకు ఉత్పత్తి గత యేడాదితో పోలిస్తే తగ్గనుంది. ఇది 490.53 మిలియన్ టన్నుల నుంచి 434.7 మిలియన్ టన్నులకు తగ్గుతుందని అంచనా. అలాగే పత్తి ఉత్పత్తి 33.6 మిలియన్ బేళ్ల నుంచి 31.65 మిలియన్ బేళ్లకు, జనపనార 9.39 మిలియన్ బేళ్ల నుంచి 9.19 మిలియన్ బేళ్లకు తగ్గుతుందని అంచనా వేశారు. గత యేడాది ఖరీఫ్ సీజన్‌లో ఆహార్ ధాన్యాల మొత్తం ఉత్పత్తి 155.7 మిలియన్ టన్నులు కాగా, ఈ సారి అది 148.56 మిలియన్ టన్నులుగా నమోదవుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది.

## బిఒబి 'లైఫ్‌టైమ్ జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ బ్యాంకు అకౌంట్'

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ బరోడా బిఒబి లైట్ సేవింగ్స్ అకౌంట్ పేరిట లైఫ్‌టైమ్ జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌ను తీసుకొచ్చింది. బిఒబి పండుగ క్యాంపెయిన్‌లో భాగంగా ఈ అకౌంట్‌ను ప్రకటించింది. మినిమమ్ బ్యాలెన్స్ అవసరం లేకుండానే ఈ ఖాతాతో బ్యాంకింగ్ సేవలను ఆనందించొచ్చని బ్యాంకు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ అకౌంట్‌తో పాటు కస్టమర్లు లైఫ్‌టైమ్ ఉచిత రూపే ప్లాటినమ్ డెబిట్ కార్డును కూడా పొందొచ్చు. దీనికి త్రైమాసికంలో సగటు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయాలి. అలాగే అర్హత ఆధారంగా లైఫ్‌టైమ్ ఫ్రీ క్రెడిట్ కార్డును కూడా జారీచేస్తారు. ఇప్పటికే వివిధ కన్స్యూమర్ బ్రాండ్లతో ఒప్పందం చేసుకున్న బ్యాంకు ఆఫ్ బరోడా ఈ యేడాది డిసెంబరు 31 వరకు వివిధ బ్రాండ్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తోంది. రిలయన్స్ డిజిటల్, క్రోమా, మేక్ మై ట్రిప్, అమెజాన్, బుక్ మై షో, మింత్రా, స్విగ్గీ, జొమాటోలో కొనుగోళ్లపై స్పెషల్ ఆఫర్లు లభిస్తాయని బ్యాంకు ఆఫ్ బరోడా ఓ ప్రకటనలో తెలిపింది. ఇది లైఫ్‌టైమ్ జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ అకౌంట్ 10 యేళ్లు పైబడిన వారు మొదలుకొని భారతీయ పౌరులెవరైనా ఈ ఖాతాను తెరవవచ్చు. ఫ్రీ రూపే ప్లాటినమ్ డెబిట్‌కార్డు అందిస్తారు.



## డీఫాల్ట్ సెర్చింజన్‌కు 28 బిలియన్ డాలర్లు ఖర్చు

**ముంబై, అక్టోబరు 29:** సెర్చింజన్ మార్కెట్లో గూగుల్ ఆధిపత్యంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇదే విషయంపై యుఎస్ ప్రభుత్వం, గూగుల్ మధ్య యాంటీట్రస్ట్ కేసు కొనసాగుతోంది. తాజాగా జరిగిన ఈ కేసు విచారణలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఈ సందర్భంగా మొబైల్స్, వెబ్‌బ్రౌజర్లలో గూగుల్‌ను డీఫాల్ట్ సెర్చింజన్‌గా ఉంచేందుకు 2021లో ఆ సంస్థ పలు కంపెనీలకు 26.30 బిలియన్ డాలర్లు చెల్లించినట్లు తెలుస్తోంది. ఒక నివేదిక ప్రకారం, డీఫాల్ట్ సెర్చింజన్ స్టేటస్ కోసం గూగుల్ చెల్లింపులు 2014 నుంచి మూడింతలు పెరిగాయని గూగుల్ సెర్చ్ అండ్ అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా ప్రభాకర్ రాఘవన్ ఇదే విషయాన్ని తెలిపారు. సెర్చ్ యాడ్స్ ద్వారా గూగుల్‌కి 2021లో 146.4 బిలియన్ డాలర్లు రెవెన్యూ వచ్చిందని, అందులో ఎక్కువ మొత్తం డీఫాల్ట్ సెట్టింగ్ కోసమే ఖర్చవుతున్నట్లు చెప్పాలంటూ నివేదించింది. అయితే ఈ విచారణ సందర్భంగా ఆదాయ వాటా, ఒప్పందాలు, చట్టబద్ధమైనవిగా గూగుల్ తెలిపింది. సెర్చింగ్, అడ్వటైజింగ్ విభాగంలో పెరిగిపోతున్న పోటీని తట్టుకునేలా పెట్టుబడి పెట్టినట్లు వాదించింది. ప్రజలు డిఫాల్ట్ సెర్చింజన్ పట్ల అసంతృప్తిగా ఉంటే, వారు మరొక సెర్చ్ ప్రొవైడర్ మార్చుకోవచ్చు అని విజ్ఞప్తిచేసింది. అదే సమయంలో ఇలా చెల్లింపులకు సంబంధించిన వివరాలు బహిర్గతం చేయడం వల్ల భవిష్యత్తులో తాము కుదుర్చుకునే కాంట్రాక్టులపై ప్రభావం చూపుతుందని గూగుల్ అభ్యంతరం వ్యక్తం చేయగా, కోర్టు మాత్రం ఆ వివరాలు వెల్లడించాల్సిందేనని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆ కేసు విచారణ ఇంకా కొనసాగుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.